సంపుటము : VII
నెం.4

29, సెప్టెంబరు, 1996
ఆదివారము
(శక సం.1918 ఆశ్విన్ - 7)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజి. నెం.

1. సభా కార్యక్రమము. - వాయిదా తీర్మానం గురించి 465
2. ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు 469
3. సభా కార్యక్రమము 491
4. రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకవచ్చిన విషయములు : 501
   (1) మెదక్ జిల్లా శివంపేట మండలంలో పేదల ఆధీనంలో గల వందలాది ఎకరాల భూమిని భూదురాక్రమణదారులు అధికారులతో కుమ్మక్కై ఆక్రమించు కొనుటను గూర్చి
   (2) మెదక్ జిల్లాలోని కంది గ్రామంలో శ్రీ పట్యాల మహిపాల్‌రెడ్డి భూసంస్కరణల చట్టం క్రింద సేకరించిన మిగులు భూమిని పేదలకు, దళితులకు పంపకం చేయకుండుటను గూర్చి. ఆ భూమిని భూదురాక్రమణదారులు ఆక్రమించుట గూర్చి.
5. సభాసమక్షములో ఉంచిన పత్రములు 510
6. కమిటీల నివేదికల సమర్పణ : 510
   1. అనుగత చట్ట నిర్మాణ కమిటీ నివేదికల సమర్పణ
   2. ప్రభుత్వ హామీల కమిటీ నివేదికల సమర్పణ
   3. మెనుకబడిన తరగతుల సంక్షేమ కమిటీ నివేదిక సమర్పణ
7. ప్రభుత్వ బిల్లులు : 510
   (1) 996, హైదరాబాద్ మహానగర నీటిసరఫరా మరియు మురుగుపారుదల (సవరణ) బిల్లు
   (ప్రవేశపెట్టబడినది)
   (2) 1996, ఆంధ్రప్రదేశ్ ధనవినియోగ (2 వసెం) బిల్లు.
   (ఆమోదించబడినది)
8. చట్టబద్ధ తీర్మానం : 646
   1996 ఆగస్టు 1 వతేదీన గవర్నరు జారీ చేసిన, 1996, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకపు పన్ను (సవరణ) ఆర్డినెన్సు (1996 సంవత్సరపు 19 వసెం ఆంధ్రప్రదేశ్ ఆర్డినెన్సు) ను ఈ సభ నిరాకరిస్తున్నది.

(తరువాయి మూడవ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ
ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది

J.64

1997

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ యనమల రామకృష్ణుడు
ఉప సభాపతి	:	శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి
		శ్రీ ఎం. రాజయ్య
		శ్రీమతి వై. సీతాదేవి
		శ్రీ జి. అప్పల సూర్యనారాయణ
		శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్
		శ్రీ డి. రాజగోపాల్
ప్రత్యేక కార్యదర్శి	:	శ్రీ సి. వెంకటేశన్
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ బి. సుబ్బారావు
		శ్రీ ఎస్.డి. కమలాకర్
ఉప కార్యదర్శులు	:	శ్రీ బి.వి. శర్మ
		శ్రీ ఎమ్.వెచ్. కేశవరావు
		శ్రీ కె. తుల్జానందసింగ్
		శ్రీ అహమద్ అతావుల్లా
		శ్రీమతి టి. అంజనిబాయి
సహాయ కార్యదర్శులు	:	శ్రీ టి.వి. సత్యనారాయణ
		శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్
		శ్రీ ఖాజామొయినుద్దీన్
		శ్రీ ఆర్. భాస్కరన్
		శ్రీ లైకూర్ రెహమాన్ అన్సారి
		శ్రీ ఆర్. అంబయ్య
		శ్రీ సయ్యద్ అహమద్
		శ్రీ ఎస్.వి. రామిరెడ్డి
		శ్రీమతి వి. జయకుమారి
		శ్రీమతి ఇందిరాగాంధి
చీఫ్ రిపోర్టర్		శ్రీ పి. కాశిరాజు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార ప్రచురణ

పదవ శాసనసభ

(ఏనిమిదవ సమావేశము : తదుపరి సమావేశములు)

ఆదివారము, 29 సెప్టెంబరు, 199-

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

సభాకార్యక్రమము

వాయిదా తీర్మానం గురించి

(సభ సమావేశం కాగానే కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవసభ్యులు వారి, వారి స్థానాలలో నిలబడి మాట్లాడుటకు ప్రయత్నించసాగారు)

శ్రీ పి.జనార్ధనరెడ్డి (ఖైరతాబాదు):- అధ్యక్షా, మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం ఒరగంది. తెలుగుగంగ ప్రాజెక్టు క్రింద రాయలసీమకు 5 లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తామన్న తెలుగుదేశం ప్రభుత్వం డైరెక్టుగా మద్రాసు సిటీకి నీరు ఇవ్వడం మరీ అన్యాయం.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి :- ఆ నీరంతా దొడ్డిదారిన పోతున్నది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ముఖ్యమంత్రిగారు మద్రాసుకు వెళ్లారంటే ఇది ఎంతో సిగ్గుచేటు అయిన విషయం. రాయలసీమ ప్రజలకు తీరని అన్యాయం.

Mr. Speaker :- I have received Adjournment Motion given by S/ Sri P.Janardhan Reddy, Dr. D.L. Ravindra Reddy, N. Varadarajula Reddy, J.C. Diwakara Reddy, E.Pratap Reddy, Y.S. Vivekananda Reddy, M.Sikhamani, K.Rambhupal Reddy, Gade Venkata Reddy, M.Kodanda Reddy, K.R.Suresh Reddy and D.Nagender with regard to providing of water to Madras City through Telugu Ganga totally ignoring the Rayalaseema area. I dis-allowed it. If you want to raise you can raise after Question Hour.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు వారి, వారి స్థానాలలో నిలబడి తీవ్ర అభ్యంతరం తెలుపసాగారు.)

శ్రీ డి. నాగేందర్ :- ఇంతకంటే ముఖ్యమైనది ఏమిటి సర్.

MR. SPEAKER :- You must have seen the Agenda of today.

There are two important issue for debate. One is Appropriation Bill. It has to be passed as per Constitutional obligation. Another is, passing of Bills. Theyz are going to lapse today. They have to be made Acts with effect from tomorrow. Even if the House goes smoothly, it will go upto 7.0 clock. Please co-operate with the Chair.

శ్రీ పి. జనార్దనరెడ్డి:- సమావేశాలు జరుగుతున్నాయి. మరి ముఖ్యమంత్రిగారు ఇదేరోజు ప్రారంభోత్సవం ఎందుకు పెట్టుకోవాలి? ఇవన్నీ ముఖ్యమంత్రిగారికి పట్టడం లేదు. రాయలసీమ ప్రజలకు అన్యాయం జరుగుతున్నది.

MR. SPEAKER :- Even though today is Sunday, we are having this session in view of the importance of the Agenda slated for today. Please co-operative with the Chair.

(Interruptions)

(At this juncture, Sri Gade Venkata Reddy rose attempting to speak)

MR. SPEAKER :- If you want to mention, it will be after Question Hour. Not now.

శ్రీ పి. జనార్దనరెడ్డి :- ఒక అవకాశం యివ్వండి సర్. సజెషన్ ఇస్తాను.

మిస్టర్ స్పీకర్ :- ఇప్పుడుకాదు. క్వశ్చన్ అవర్ అయినతరువాత ఛాన్స్ ఇస్తాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి :- దయచేసి ఒక మాట వినండి. సజెషన్ చేస్తాను.

మిస్టర్ స్పీకర్ :- ఏమి సలహానో చెప్పండి.

శ్రీ పి. జనార్దనరెడ్డి :- అధ్యక్ష, తెలుగుగంగ ప్రాజెక్టునుంచి మద్రాసుకే నీళ్ళు ఇవ్వకుండా ముఖ్యంగా రాయలసీమ ప్రజలకు సాగునీరు ఇస్తాము అన్నారు. 5 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇస్తామని చెప్పి, ఇవ్వకుండా ఈ రోజు చంద్రబాబునాయుడుగారు మద్రాసువారికి నీరు ఇవ్వడానికి వెళ్ళారు. అందుకొరకు అజర్న్మెంట్ మోషన్ యివ్వడం జరిగింది. రాయలసీమకు సాగునీరు ఇస్తామని చెప్పి ఈరోజు చంద్రబాబునాయుడుగారు మరి ఎందుకో రాష్ట్ర ప్రజల మీద ప్రేమ లేకుండా, మద్రాసు ప్రజలపైన ఎక్కడలేని ప్రేమ వచ్చింది.

మిస్టర్ స్పీకర్ :- నేను మాట్లాడడానికి ఎలౌవ్ చేయడం లేదు.

శ్రీ పి. జనార్దనరెడ్డి:- మైక్ కట్ చేశారు సర్. నేను ముఖ్యమంత్రిగారి పేరు తీయగానే మైక్ కట్ అవుతుంది. తమరు పర్మిషన్ ఇచ్చిన తరువాతనేగదా నేను మాట్లాడుతున్నాను.

MR. SPEAKER :- I have cut it. I have got remote control here. If you deviate, I will cut it. I have permitted to cut it.

శ్రీ పి. జనార్దన రెడ్డి:- తమరి దగ్గర కంట్రోల్ బోర్డ్ లేదు గదా?

మిస్టర్ స్పీకర్:- ఈ రోజు ముఖ్యమంత్రిగారు హౌస్‌లో లేరు. తమరు సజషన్ చెప్పండి.

శ్రీ పి.జనార్దన్ రెడ్డి: అధ్యక్ష, మన్నాను పెట్టే ప్రతి [illegible] తీసుకుపోవడం జరుగుతూ ఉన్నది. వాళ్ళకు ఏదో యివ్వాలనే ఉద్దేశం తప్ప అసలు దీనితోటాటు పెట్టడానికి సాధ్యపడని విషయం కూడా [illegible] ఎకరాలకు సాగునీరు యివ్వాలని గత ప్రభుత్వాలు నిర్ణయించడం జరిగింది. గత ముఖ్యమంత్రులు ఎన్.టి.రామారావు గారు, నేదురుమల్లి జనార్దన్ రెడ్డి గారు వున్నప్పుడు 1990 వ సంవత్సరంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇప్పుడు ఇది చాలా ముఖ్యమైన విషయం కాబట్టి మిగతా సబ్జక్ట్ ను ప్రక్కకు పెట్టి దీనిమీద చర్చ చేయాలి. ముఖ్యమంత్రిగారు ముద్దాడు సీఎం ఎప్పుడు వదలడానికి వెళ్లినందుకు దానిని మేము గట్టిగా ప్రొటెస్ట్ చేస్తున్నాము.

MR. SPEAKER:- Please don't go into that subject. I am not allowing.

శ్రీ పి. జనార్దన్ రెడ్డి:- మేము మాట్లాడుతూ వుంటే మైక్ కట్ అవుతున్నది. మా మాటలు రికార్డులలోకి రాకపోతే ఎలా? మాను, మాచుకు మైక్ కట్ చేస్తే ఎలా? మమ్మల్ని చెప్పినంతసేపు చెప్పి పోతాము.

MR. SPEAKER :- I cannot take up that subject Today, we have got constitutional obligation.

శ్రీ పి. జనార్దన్ రెడ్డి :-తమరినే ఇబ్బంది పెట్టాలని కాదు. ముఖ్యమంత్రి పేరు తీయగానే మైక్ కట్ అవుతుంది. రమరితో మాట్లాడవలయునా, లేక మైక్ వుందో, కట్ అయిందో అనేది చూసుకోవలయునా ? అధికార పార్టీ వాళ్ళు మాట్లాడుతూ వుంటే మైక్ కట్ అవదు. అన్నీ రికార్డులలోకి వెడతాయి. అదే మేము ప్రతిపక్షం వాళ్ళం మాట్లాడడానికి లేచిన దగ్గరనుంచి మైక్ కట్ చేస్తారు. రికార్డులలోకి వెళ్లదు. రాయలసీమకు అన్యాయం జరుగుతున్నది.

(అధికార పక్షం నుంచి నవ్వులు)

రాయలసీమకు అన్యాయం జరుగుతూ వున్నదంటే వాళ్లకు నవ్వులాటగా వున్నది. మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది. రాయలసీమ ప్రజలమ కానీ, రాష్ట్ర ప్రజలమ కానీ దృష్టిలో పెట్టుకొని మిగతా సబ్జక్ట్‌ను ప్రక్కకు పెట్టి దయచేసి చర్చకు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి :- రాయలసీమకు అన్యాయం జరుగుతూ వున్నది. ఈ పక్షపాత వైఖరి తగదు.

SRI P. ASHOK GAJAPATHI RAJU :- Speaker Sir, I may be permitted to set the records straight. ..

MR. SPEAKER :- Your leaders spoke please (purporting to Sri N.Varadarajulu Reddy)

SRI P. ASHOK GAJAPATHI RAJU :-Speaker sir, if you give me two minutes time... I won't take much time. Sir, Telugu Ganga project was supposed to give water for irrigation to Rayalaseema and drinking

water for [illegible] when the foundation stone was laid, Smt. Indira Gandhi...

MR. SPEAKER :- Are you giving reply ?

SRI P. ASHOK GAJAPATHI RAJU :- No, I want to set the records straight...

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి - చర్చ జరగనియ్యండి సర్. ఆలౌ చేయండి సర్.

SRI P. ASHOK GAJAPATHI RAJU :- The Project is still not completed. There [illegible]...

(Interruptions)

MR. SPEAKER :- I am not allowing any discussion now.

SRI P. ASHOK GAJAPATHI RAJU :- ...we are not going to neglect Ravalaseema...

(Interruptions)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- ఆయన రిక్వెస్ట్ చెబుతున్నారు సర్.

మిస్టర్ స్పీకర్ :- నేను ఎలౌ చేయడం లేదు.

శ్రీ జక్కా వెంకయ్య :- సమయం వృథా అవుతున్నది. 10 సంవత్సరాల నుంచి లేని బాధ యిప్పుడు ఎందుకు.

(అంతరాయం)

శ్రీ కె.రామకృష్ణ :- కాంగ్రెస్ ప్రభుత్వం రాయలసీమకు ఏమి చేసిందో చెప్పమనండి?

శ్రీ గాదె వెంకటరెడ్డి :-ఏమి చేశామనేది చెబుతాము.

శ్రీ జక్కా వెంకయ్య :- ఏ పాయింట్‌మీద వాళ్లను మాట్లాడడానికి ఎలౌ చేస్తున్నారు?

శ్రీ పి. జనార్దన రెడ్డి :- చర్చ పెట్టండి. ఏమి చేశామనేది చెబుతాము.

శ్రీ జక్కా వెంకయ్య :- టైమ్ వేస్ట్ అవుతున్నది. కావాలంటే ఒక రోజు చర్చకు ఎలౌ చేయండి.

MR. SPEAKER :-Already 15 minutes over. Please hear me. 15 minutes allotted for Question Hour is wasted. I have dis-allowed the Adjournment Motion. I won't take up anything except Agenda items. I request all the Members to co-operate with the Chair. If you want to raise, you raise tomorrow. Tomorrow also session is there.

శ్రీ గాదె వెంకటరెడ్డి :- తమరు ఎలౌ చేశారు. ఒకమాట మాట్లాడనియ్యండి.

MR. SPEAKER :- After question Hour, if you want to mention it, you mention it. I allow for mention. We have already wasted 15 minutes. What is your suggestion?

SRI GADE VENKAT REDDY :- It is important day..

(At this point of time Sri Narra Raghava Reddy and Sri Jakka Venkaiah rose to speak)

MR. SPEAKER :- Let him suggest. He is telling how to bail out of the problem.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- వాళ్లకు సమయం ఇస్తే మాకు కూడా అవకాశం యివ్వాలి.

MR. SPEAKER :- I am not allowing anything...

శ్రీ గాదె వెంకటు రెడ్డి (పరుచూరు) :- ఈ రోజు ఎప్రోప్రియేషన్ బిల్ పాస్ కావాలి. ఆ విషయం మాకు తెలుసు. మేము కాదనడం లేదు. మేము తమరితో కో ఆపరేట్ చేయాలి. తమరు ప్రామిస్ చేసిన ప్రకారం మాకు ఒక అరగంట అవకాశం యివ్వండి.

MR. SPEAKER :- You cann't say like that. If you want to mention, you mention after Question Hour. But, I have to go to Appropriation Bill.

SRI GADE VENKATA REDDY :- Definitely we co-operate with the Chair. You are kind enough to permit us to mention after Question Hour. I request for an Hour time to discuss on the issue and also about the interests of the people...

ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

సౌర విద్యుదుత్పాదన

261

★ 3448 - సర్వశ్రీ ఎస్.వెంకటేశ్వరరావు (ఎల్లవరం), జి.విజయ రామారావు (గజ్వేలు) సి.కృష్ణయాదవ్ (హిమాయత్‌నగర్) కె.విశ్వనాధం (ఉంగుటూరు), బి.నిత్యానందరావు(కొత్తపేట) కె.సదాశివరెడ్డి (సంగారెడ్డి) ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) రాష్ట్రంలో విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్న సౌర విద్యుత్ యూనిట్ల మొత్తం సంఖ్య ఎంత;

(ఆ) వచ్చే 5 (ఐదు) సంవత్సరాల కాలంలో నెలకొల్పబడగలవని ఆశిస్తున్న అట్టి యూనిట్ల సంఖ్య ఎంత?

ముఖ్యమంత్రి తరపున మద్యనిషేధ లమలు మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు) : (అ) రాష్ట్రంలో విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్న సౌర శక్తి యూనిట్ల మొత్తం సంఖ్య 5,572

(ఆ) రాబోయే 5 సంవత్సరాల కాలంలో మరో 36,340 యూనిట్లను నెలకొల్పాలని ప్రతిపాదించడమయింది. వీటిలో కలుపుకొని సౌరశక్తి యూనిట్లు

మొత్తం సంఖ్య 41,912 యూనిట్లుగా ఉంటుంది.

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు - అధ్యక్షా, సౌరశక్తి యూనిట్లు విద్యుత్ వెళ్లని గ్రామాలకు ఎక్కువగా ఉపయోగిస్తారు. ఈ సౌర శక్తి యూనిట్లు వేసిన మొదటి రోజు. కానీ, లేక మొదటి వారంలో కానీ ఏమీచేయకుండా పోతున్నాయి అందువలన అసలు ఒక్కొక్క యూనిట్‌కు ఏ ఖర్చు పెడుతున్నారు? మనకు ఎత్తు అయిన ప్రదేశాలు, బాగా గాలి వీచే ప్రాంతం వున్న చోట ఈ ఖర్చు పెట్టిన సబ్సిడీలతో గాలిమర ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నది?

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- యూనిట్ ఖర్చు, స్ట్రీట్ లైట్స్‌కు 23,000 రూపాయలు, ఇండోర్ లైట్స్‌కు రు 13,500, లాంధరన్‌కు రు.4,000, ఎడ్యుకేషనల్ కిట్‌కు రూ 8,000, మినీ పవర్ ప్లాంట్‌కు రు 4,000 అవుతుంది. ఇంకా పవర్ నుంచి తీసుకోవడానికి ఏలున్న చోట్ల తీసుకుంటున్నాము.

G. VIJAYA RAMA RAO (GAJWEL) :- Speaker Sir, solar energy is a non-conventional type of energy. It is non-exhaustive power. The manufacturers of these units are not getting encouragement. They don't have infrastructural facilities So, I want to ask the Minister whether there has been any proposal to give subsidy for providing infrastructural facilities to the solar energy and Wind-power manufacturers?

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు - అధ్యక్షా, రు.23,000 ఖర్చు అయ్యే స్ట్రీట్‌లైట్స్‌కు రు 10,375 సబ్సిడీ ఇస్తున్నాము. ఇండోర్ లైట్స్‌కు రు.5,500, లాంధన్‌కు రు.1,500, మినీ పవర్ ప్లాంట్‌కు 50 శాతం సబ్సిడీ ఇస్తున్నాము. గౌరవ సభ్యులు వాటిని తయారు చేసే మాన్యుఫాక్చరర్స్‌కు, ఫ్యాక్టరీస్‌కు సంబంధించి అడిగారు. వాటి వివరాలు తెలుసుకొని గౌరవ సభ్యులకు తెలియజేయడం జరుగుతుంది.

(8.50 ఉ.)

శ్రీ కె.విశ్వనాధం - అధ్యక్షా, యీ సౌరశక్తి యూనిట్లు యిక్కడ మన ప్రభుత్వం గాని, ఏ పి ఎస్.ఇ.బి గాని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వారికి ప్రొవైడ్ చేయకపోవడం వల్ల బయట రాష్ట్రాలకు గుజరాత్, మద్రాసుకు వెళ్లిపోయిన మాట వాస్తవమా? గౌరవ మంత్రిగారు తెలియజేయాలిసిందిగా కోరుచున్నాను. రాబోయే 5 సంవత్సరాలలో 36340 యూనిట్లను నెలకొల్పడానికి ప్రతిపాదించడం జరిగింది. ఏ బేసిస్ మీద 36340 యూనిట్లు మాత్రమే నెలకొల్పాలని ఎన్నుకున్నారో గౌరవ మంత్రిగారు తెలియచేయాల్సిందిగా కోరుచున్నాను. అదే విధంగా, ఏఏ ప్రదేశాలలో యీ సౌరశక్తి యూనిట్లను ఉపయోగించడానికి అనువైన ప్రదేశాల కొరకు సర్వే ఏమైనా చేశారా తెలియచేయాలి.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- స్ట్రీట్ లైట్స్‌కు సంబంధించి విశాఖపట్నం, ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్లు, గిరిజన ప్రాంతాలలో ఎస్టిమేట్ చేసి సెలక్షన్ చేశాము. విద్యుత్తుకు అవకాశాలు లేనిచోట్ల ఫారెస్ట్ క్లియరెన్సు గ్రామాలలో సెలెక్టు చేయడం జరిగింది. సోషల్ వెల్‌ఫేర్ హాస్టల్స్‌లోగాని, జిల్లా కలెక్టరుతో సంప్రదించి,

ప్రభుత్వ కార్యాలయాలలో, అవసరం ఉన్నచోట దీనిని ప్రతిపాదించడం జరుగుతున్నది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్) :- సార్, సోలార్ ఎనర్జీ ఎంత ఉత్పత్తి అవుతున్నది? ఎంత ఖర్చు అవుతున్నది? మొత్తం ఆ యూనిట్‌ను స్థాపించి ఉత్పత్తి చేయడానికి ఎంత ఖర్చు అవుతుంది. బొగ్గుతో మూడు కోట్లకు ఒక వెయ్యి మెగావాట్లు ఉత్పత్తి అవుతుంది. సౌరశక్తితో ఎంత ఉత్పత్తి అవుతున్నది? ఎంత ఖర్చు అవుతుంది? అలాగే, గాలితో ఎంత ఉత్పత్తి అవుతుంది? ఎందుకంటే, దీనిని ఒకసారి స్థాపించిన తరువాత ఖర్చు ఉండదు. దీనివల్ల కాలుష్యం కూడా ఉండదు. కాబట్టి దీనికి ఎక్కువ ప్రయారిటీ భవిష్యత్తులో యివ్వాలి. దాని గురించి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా?

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- కిలోమీటరుకు 4 లక్షలు ఖర్చు అవుతుంది. 50 పర్సెంటు ఎక్స్‌ట్రా వర్క్స్ అయ్యే అవకాశం వున్నది. రాఘవ రెడ్డిగారు చెప్పినది దృష్టిలో పెట్టుకుని సిటీలో కూడా వాటర్ హీటర్స్‌ను అన్ని హోటల్స్‌లో కంపల్సరీగా వాడాలని ప్రభుత్వం జీవో యిచ్చింది. తప్పలితంగా విద్యుచ్ఛక్తి ఆదా చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. అంతే గాకుండా వాతావరణ సమతౌల్యాన్ని కాపాడవచ్చునని ఆలోచనతో భవిష్యత్తులో ఎంకరేజ్ చేయాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి వున్నది.

శ్రీ ఆర్.దామోదర్ రెడ్డి (తుంగతుర్తి) :- సార్, సౌర విద్యుత్ పంప్‌సెట్సుకుగాని, తతిమా చిన్నచిన్న యూనిట్లకు ప్రభుత్వం ఎంత సబ్సిడీ యిస్తున్నది. మల్టిస్టోరీడ్ బిల్డింగ్స్ తరువాత 5 స్టార్ హోటల్స్ గురించి యిపుడు మంత్రిగారు చెప్పారు. వాటిలో వాటర్ హీటర్స్‌కు ఉపయోగిస్తే మనం విద్యుత్తును పాదుపు కూడా చేసుకోవచ్చు అని అన్నారు. హైదరాబాద్ పట్టణం, పైజాగ్ మునిసిపాలిటీస్‌లలో అదే విధంగా, మునిసిపల్ కార్పొరేషన్‌లో ఎన్ని బిల్డింగ్స్ మీద ఈ సోలార్ ఎనర్జీ యూనిట్స్ పెట్టారో మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. అలాగే, సబ్సిడీ ఏ విధంగా యిస్తున్నారు? సబ్సిడీ యిచ్చే వివరాలు టేబుల్ మీద పెడతారా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- పైలట్ ప్రాజెక్టు కింద హైదరాబాద్ మరియు గిరిజన ప్రాంతాలలో యీ సిస్టాన్ని డెవలప్ చేయడం జరిగింది. రాబోయే రోజుల్లో పరిశీలించిన తరువాత అన్ని ఫైవ్ స్టార్ హోటల్స్‌లో మరియు ఎవరికి కావాలంటే వారికి ఏర్పాటు చేయాలనే ఆలోచన వున్నది. సబ్సిడి విషయాలు తీసుకుని టేబుల్‌మీద పెట్టడానికి సిద్ధంగా వున్నాను.

శ్రీ సి.హెచ్. రాజిరెడ్డి :- అధ్యక్షా, ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నెలకొల్పిన యూనిట్లు ఎన్ని? ఎంతవరకు ప్రొడ్యూస్ చేయగలుగుతాము? రెండవది - దీనికి సంబంధించి ప్రభుత్వం ఏమైనా డబ్బు కేటాయించిందా ప్రత్యేకంగా? ఇప్పటికే ఉత్పత్తి చేసిన యూనిట్లు ఎన్ని? భవిష్యత్తులో దీనివల్ల ఉత్పత్తి చేసే యూనిట్లు ఎన్ని? యీ మూడు ప్రశ్నలకు సమాధానం చెప్పాలి.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- అధ్యక్షా సౌరశక్తి యూనిట్లు ఇంతవరకు 5,572 యూనిట్లు పనిచేస్తున్నాయి. 113 కి.వాట్లు ఉత్పత్తి అవుతున్నది. ఖర్చు 300.15 లక్షలు ఖర్చు చేయాలని వుంది. కేంద్ర ప్రభుత్వం 177 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం 123 లక్షలు దీనికి సంబంధించి ఖర్చు చేయడం జరిగింది.

శ్రీ పి.పురుషోత్తమ రావు (సిద్దిపేట) అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెప్పుతూ, ఎక్కడ అయితే కన్వెన్షనల్ లైన్స్ లేవో అక్కడ సోలార్ ఎనర్జీ పానెల్స్ పెట్టడం జరిగింది అన్నారు రెవెన్యూ విలేజ్‌లలో సోలార్ ఎనర్జీతో ఎలక్ట్రిఫైడ్ అని క్లియర్ చేయడం జరిగింది. అవి పెట్టిన రెండవ రోజునుంచి పనిచేయడం లేదు. ఇది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? గ్రామాలలో మీరు ఏ విధంగా రెక్టిఫై చేస్తారు?

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- అధ్యక్షా, గతంలో ఏవి అయితే ఎలక్ట్రిఫికేషన్ లేని గ్రామాలను ఎలక్ట్రిసిటీ బోర్డు ఆధ్వర్యంలో నెలకొల్పడం జరిగింది. కొన్ని కోళ్లు, గిరిజన ప్రాంతాలలో బ్యాటరీ కి ఛార్జి చేయడానికి వీలు లేక, వారు మెయిన్‌టెయిన్ చేయలేక, శక్తి లేక చాలా గ్రామాలలో యివి పని చేయని మాట వాస్తవమే. అవసరం వున్నచోట ఎలక్ట్రిఫికేషన్ చేయడం, తరువాత గ్రామ పంచాయితీలకుగాని అక్కడ వున్న ఐటిడిఎ ప్రాజెక్టు ఆఫీసర్లకు రెవ్యూ చేసే బాధ్యత అప్పగించడం జరుగుతుంది గిరిజన ప్రాంతాలలోని సంస్థలకు అప్పగించడం జరుగుతోంది.

శ్రీ పి.పురుషోత్తమరావు - ఎంత అన్యాయం? పెట్టిన తెల్లారి నుంచే పనిచేయడం లేదు. దాని తరువాత చూడడం లేదు. రిపేర్ చేసేవారు లేరని పడేశారు. వేల గ్రామాలలో ఎలక్ట్రిసిటీవారేమో ఎలక్ట్రిఫైడ్ అని పబ్లిసిటీ చేస్తున్నారు; నోటిఫై చేశారు. వీటిని రెక్టిఫై చేయాలంటే 10 సంవత్సరాలు పడుతుంది. దయచేసి, యిప్పుడైనా కన్వెన్షనల్ లైన్స్ వేసి, తరువాత చేస్తారా?

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- ఏవి అయితే పని చేయని ప్రాంతాలు వున్నాయో, అక్కడ కన్వెన్షనల్ లైన్స్ వేయాలని ఎలక్ట్రిసిటీ బోర్డుకు ఆదేశాలు యివ్వడం జరిగింది. పూర్తిగా పనిచేయని గ్రామాలలో, ప్రాంతాలలో 335 గ్రామాలలో కన్వెన్షనల్ లైన్స్ వేయడం జరిగింది. 750 గ్రామాలలో 335 గ్రామాలకు వేయడం జరిగింది.

శ్రీ గాదె వెంకటరెడ్డి :- మొత్తం యూనిట్లు రాష్ట్రంలో యిన్ని వున్నాయని మంత్రిగారు చెప్పారు. అసలు ఎంత పవర్ జెనరేట్ అవుతున్నది? యూనిట్స్ చెప్పారు కాని ఎంత జనరేట్ అవుతున్నది. ఎన్ని మె.వా తయారవుతున్నది? రాష్ట్రంలో ఎన్ని చోట్ల యీ సోలార్ యూనిట్లను పెడుతున్నది? ఎన్ని యూనిట్లద్వారా ఎన్ని మె వా తయారు చేయాలని ప్రభుత్వ ఆలోచనలో ఉన్నది?

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- అధ్యక్షా, కి.వా.కు 4 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుంది. 17 కోట్ల రూపాయలు యీ సంవత్సరం ఖర్చు చేయడం జరుగుతుంది. దానికి సంబంధించిన వివరాలు అన్ని ఏరియా వైజ్

ఇవ్వాలి. ఏ గ్రామానికి ఎక్కడెక్కడ ఎన్ని ట్యూబ్‌వెల్స్ ఉన్నాయి, ఎన్ని ఎత్తిపోతల పథకాలు ఉన్నాయి, ఎన్ని చెరువులు ఉన్నాయి అనే వివరాలు కూడా పెట్టుకోవలసి వస్తుంది. అందుకే ఆలస్యం అవుతుంది.

శ్రీ గాడె వెంకటరెడ్డి :- ఎంత ఎంత జనరేట్ చేస్తున్నారు?

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- [illegible] ఇవ్వబడుతుంది అని సమాధానం చెప్పడం జరిగింది.

శ్రీ కుందూరు జానారెడ్డి (భువనగిరి) :- మా నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య ఎంతో ఉందని మీకు తెలుసు. కొన్ని గ్రామాలలో, ఫ్లోరైడ్ ఎక్కువ ఉన్నటువంటి ప్రాంతాలలో మీరు ఎన్ని సోలార్ పంపులు ఇచ్చినా అవి పనిచేయడం లేదు. అక్కడ కరెంట్ కూడా ఎక్కువ గంటలు ఇస్తున్నారు. అయినా కూడా మీరు ఆ గ్రామాలలో కూడా మరిన్ని సోలార్ పంపులు పెట్టడానికి ప్రయత్నం చేయడం లేదు. అక్కడ కూడా పని చేయడం లేదు. ఎప్పుడు మంత్రులు ఫోటోలకు ఫోజులు ఇచ్చి ఫోటోలు దిగి పంపిస్తే సోలార్ పంపులు వెంటనే వస్తాయని సమాధానం చెప్పారు. ఎన్ని గ్రామాలలో ఫోటోలు దిగి పంపారు? ఎన్ని గ్రామాలలో పంపులు వచ్చాయి? ఆ వివరాలు మీ ద్వారా తెలుసుకోవచ్చునా?

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- ఖమ్మం, ఫ్లోరైడ్ విషయానికి వస్తే ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాలు, ఖమ్మం కార్పొరేషన్, అడిగారు, నిజామాబాదు, నిజామాబాదు, శ్రీకాకుళం, వరంగల్లు, కరీంనగర్ మున్సిపాలిటీలకు సంబంధించి ఇప్పటివరకు 254 గ్రామాలలో రూ 32.19 లక్షల ఖర్చుతో ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీ కుందూరు జానారెడ్డి గారు చెప్పినట్లు ఆ వాస్తవం కొన్ని గ్రామాలలో పనిచేయని మాట వాస్తవం. అప్పుడు మొట్టమొదటిసారి ఎలక్ట్రిసిటీ బోర్డు ద్వారా ఏర్పాటు చేసినప్పుడు ఏజెన్సీని ఫిక్సు చేయని మాట వాస్తవం. ప్రస్తుతం అన్నిటిని ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసరుకు రెక్వెస్టు చేసి వారి ద్వారా చేయాలనే ఆలోచన ఉన్నది. ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ ద్వారా రెవ్యూ చేయమని చెప్పి ఏక్షన్ తీసుకుని, కన్వెన్షనల్ ఎసర్జీ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగింది.

9.00 ఉ. శ్రీ పి.జనార్దన రెడ్డి :- అధ్యక్షా, రాష్ట్రంలో 5572 సౌరశక్తి యూనిట్లు ఉన్నాయని మంత్రిగారు చెప్పారు. ఈ యూనిట్లనుండి మ్యాగ్జిమమ్ ఎంత పవర్ జనరేట్ అవుతుంది? అయితే ఈ యూనిట్లను ఎలక్ట్రిసిటీ బోర్డువారే ఎస్టాబ్లిష్ చేసారా? లేకపోతే సెంట్రల్ గవర్నమెంట్ వాళ్లు చేశారా? లేకపోతే ప్రయివేట్ వాళ్లకు సబ్సిడీ ఇచ్చి ఎస్టాబ్లిష్ చేయించారా? ప్రయివేట్ వాళ్లకు ఇవ్వమన్నట్లయితే అందుకు గైడ్‌లైన్స్ ఏమైనా ఉన్నాయా? గైడ్‌లైన్స్ లేకుండా ఎవరికైనా ప్రయివేట్ వాళ్లకు ఇచ్చినట్లైతే, వారిపేర్లు, ఏ యే జిల్లాల్లో ఎన్నెన్ని ఇచ్చింది వివరాలు తెలుపవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- అధ్యక్షా, నేను ఇంతకు ముందే చెప్పాను. స్ట్రీట్‌లైట్స్‌కు సంబంధించి, ఇంటీరియల్ లైటింగ్ గురించి వివరాలు జిల్లా వారీగా, ఏ యే గ్రామాలలో ఎలక్ట్రిఫికేషన్ చేసింది మొత్తం సమాచారం గౌరవ సభ్యుల టేబుల్ మీద ఉంచడం జరుగుతుందని చెప్పడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ :- క్వశ్చన్ నెం. 2250....

శ్రీ పి. జనార్దన రెడ్డి :- సార్ ఇది చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్. సార్, ప్రయివేట్ వాళ్లకు ఇచ్చినట్లయితే వారి పేర్లు చెప్పమనండి అధ్యక్షా.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- ఆ వివరాలు లేవు.

శ్రీ పి. జనార్దన రెడ్డి :- వివరాలు దగ్గర పెట్టుకోకపోతే ఎట్లా? సార్, పురుషోత్తమరావుగారు చెప్పినట్లు ఈ రోజు పవర్ ప్రాజెక్టు పెడితే రెండవరోజుకల్లా పనిచేయడం లేదు. ఆ డబ్బు అంతా ప్రయివేట్ వాళ్లు తినేస్తున్నారు. ప్రయివేట్ వాళ్లకు ఇచ్చిన సబ్సిడీ వివరాలు, వారి పేర్లు చెప్పమంటున్నాను. తమకు కావలసిన కొంతమంది ప్రయివేట్ వాళ్లకు ఇచ్చారు. వారు డబ్బుల్ని మిస్‌యూజ్ చేయడం, వారి స్వంతానికి వాడుకోవడం జరుగుతున్నది. ఎవరెవరికి ప్రయివేట్ వాళ్లకు ఇచ్చింది వారి వివరాలు చెప్పమనండి అధ్యక్షా.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- ప్రయివేట్ వాళ్లకు ఇవ్వలేదు. కాబట్టి మిగతా వివరాలు అవసరం లేదు.

శ్రీ పి. పురుషోత్తమ రావు :- సార్, ఇవి గ్రామాల్లో యూజ్‌ఫుల్‌గా లేవు. పెట్టిన దగ్గర ప్రాజెక్టులు పనిచేయడం లేదు. దయచేసి వాటినన్నింటిని వాపసు తెప్పించుకొని, హాస్టల్స్, స్ట్రీట్‌లైట్స్ కొరకు ఉపయోగించుకోండి. డబ్బు అంతా వేస్ట్ అవుతున్నది. కాబట్టి వాటిని తీసేసి, కన్వెన్షనల్ లైన్స్‌తో గ్రామాల్ని ఎలక్ట్రిఫై చేయండి.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- పురుషోత్తమరావు గారు చెప్పిన సలహాను ఇప్పటికే పాటిస్తున్నాం. 335 గ్రామాల్లో ఆ పరికరాల్ని రిమూవ్ చేసి, వేరే ప్రాంతాల్లో వాడుకొంటున్నాం. మిగతా చోట్లకూడ తీయడానికి ప్రయత్నం చేస్తున్నాం.

వెల్దుర్తి మండలంలో పైలెట్ ప్రాజెక్టుల పథకం

262-

★2250 - సర్వశ్రీ ఇ.ప్రతాప రెడ్డి (ఆత్మకూరు), డి.ఎల్.రవీంద్రా రెడ్డి (మైదుకూరు), ఎన్.వరదరాజులు (ప్రొద్దుటూరు): ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఆ) కర్నూలు జిల్లా, వెల్దుర్తి మండలంలోని 'పైలెట్ ప్రాజెక్టు పథకం' ప్రస్తుతం ఏ దశలో ఉన్నది;

(ఆ) దానికోసం ఏవైనా టెండర్లను పిలిచారా; దానికోసం కేటాయించిన మొత్తమెంత;

(ఇ) ఆ పథకంవల్ల లబ్ధిపొందు మండలాల సంఖ్య ఎంత?

ముఖ్యమంత్రి తరపున మధ్య నిషేధ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- (ఆ) కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలంలోని పైలట్ ప్రాజెక్టు పథకం కొరకైన అంచనా పరిశీలనలో ఉన్నది.

(ఆ) నిధుల కొరతవల్ల పిలిచిన టెండర్లను రద్దు చేయడమైనది.

(ఇ) పైలట్ ప్రాజెక్టువల్ల డోన్, బేతంచర్ల, వెల్దుర్తి మండలాలు లబ్ధిపొందగలవు.

శ్రీ ఇ.పుల్లారెడ్డి :- అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్. కర్నూలు జిల్లాలో సుమారు 12 వేల బోర్లు వేయడం జరిగింది. కాని ప్రతి సంవత్సరం వేసంగి మూడు నెలలు బోర్లు పనికిరాకుండా పోతున్నాయి. ఎందుకంటే గ్రౌండ్ వాటర్ డెప్త్ తగ్గిపోవడంవల్ల అలా పరిస్థితి ఏర్పడుతున్నది. అందుకోసం గ్రౌండ్ వాటర్‌ను అభివృద్ధి చేసుకునేందుకు గత ప్రభుత్వం వెల్దుర్తి మండలంలో పైలట్ ప్రాజెక్టు పథకం రూపొందించడం జరిగింది. ఇందుకు సంబంధించి మంత్రివర్యులు ఏమి చెబుతున్నారంటే,''కర్నూలు జిల్లా, వెల్దుర్తి మండలంలోని పైలట్ ప్రాజెక్టు పథకం కొరకు అంచనాలు పరిశీలనలో ఉన్నాయని, గతంలో ఈ ప్రాజెక్టు కొరకు సర్వే చేయడం, సుమారు 90 చెక్‌డ్యాంలు నిర్మించాలని, అదేవిదంగా మైనర్ ఇరిగేషన్ పనులు చేపట్టాలి అని నిర్ణయించిన మాట వాస్తవమేనా? రెండవ ప్రశ్నకు సమాధానంగా ఏమి చెపుతున్నారంటే నిధుల కొరత వల్ల పిలిచిన టెండర్లను రద్దు చేయడం జరిగిందని మొదటి ప్రశ్నకేమో అంచనాలు పరిశీలనలో ఉన్నాయని చెపుతూ, రెండవ ప్రశ్న దగ్గరకు వచ్చేసరికి టెండర్లు క్యాన్సిల్ చేయడం జరిగిందని చెపుతున్నారు. ఇంతకుముందే ప్రాజెక్టుకు 4 కోట్ల రూ.లు కేటాయించిన మాట వాస్తవమేనా? ఆ నిధుల్ని మీరు రెండు రూపాయల కిలో బియ్యం పథకానికి మళ్లించిన మాట కూడ వాస్తవమేనా? ఈ పైలట్ ప్రాజెక్టు వల్ల డోన్, బేతంచెర్ల వెల్దుర్తి మండలాలు బెనిఫిట్ పొందుతాయని మూడవ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. మూడు మండలాలు బెనిఫిట్ పొందుతాయన్నప్పుడు మరి ఎందుకు ఈ ప్రాజెక్టును నిర్లిప్తం చేస్తున్నారు?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- అధ్యక్షా, ప్రతాపరెడ్డిగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా 1994-95లో ప్లాన్ వర్క్స్‌లో ఇన్‌క్లూడ్ చేయలేదు. పైలట్ ప్రాజెక్టుకు సంబంధించి (కర్నూలు) 402 లక్షల రూ.ల అంచనాతో 26-9-94నే టెండర్స్ పిలిచారు. అప్పుడే రూ.29.9 లక్షల విలువగల పనుల కొరకు ఇన్-యాంటిసిపేషన్‌తో టెండర్స్ పిలవడం జరిగింది. అయితే ఆ సంవత్సరపు బడ్జెట్‌లో ప్రావిజన్‌లేని సందర్భంలో, ఆ ప్రభుత్వ కాలంలోనే, అంటే ఎప్పుడయితే యాంటిసిపేట్ చేసి ప్రాజెక్టు ప్రవేశపెట్టి, టెండర్లు పిలిచారో ఆ ప్రభుత్వ కాలంలోనే రద్దుచేయడం జరిగింది. ఇప్పుడు ఈ ప్రభుత్వ కాలంలో ఆ ప్రాజెక్టుకు సెపరేట్ బడ్జెట్ అలొకేషన్ చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉన్నది.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి :- భూగర్భ జలాలను అభివృద్ధి చేయడానికే ఈ పైలట్ ప్రాజెక్టు రూపొందించబడింది అని ప్రభుత్వం ఏమైనా భావిస్తున్నదా? ప్రభుత్వం ఈ స్కీమ్ మంచిదని భావిస్తే, కరవు పీడిత ప్రాంతమైన రాయలసీమలోని అన్ని ప్రాంతాలకు ఈ స్కీమ్‌ను వర్తింపచేసేందుకు ఏమైనా ఆలోచిస్తారా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- రవీంద్రారెడ్డిగారు చెప్పింది సత్యం. గ్రౌండ్ వాటర్ అభివృద్ధి చేయాలనే ఈ పథకం తయారుచేయబడింది. ఇ.ఎ.ఎస్. వచ్చిన తరువాత, చెక్‌డ్యామ్స్‌గాని, పర్‌క్యులేషన్ ట్యాంక్స్ నిర్మాణం గాని ఆయా జిల్లా యంత్రాంగాలే ఆయా ప్రాంతాల్లో చేపట్టుతున్నాయి. దానిని దృష్టిలో పెట్టుకొని,

అవసరమైన నిధుల కొరకు వరల్డ్ బ్యాంకును కోరడం జరిగింది. ఎంత డబ్బు అయినా ఖర్చు చేసి, దీనికొరకు సెపరేట్ అలాకేషన్ చేసి, ఈ పనిని పూర్తిచేయాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి :- స్పీకర్ సార్, ఈ పైలట్ ప్రాజెక్టును ఎంతకాలంలోపల్ పూర్తి చేస్తారో మంత్రిగారు అస్యూరెన్స్ ఇస్తారా? మంచినీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి వెంటనే నిధులు ప్రొవైడ్ చేసి, ఈ ప్రాజెక్టు చేకప్ చేస్తే బాగుంటుంది. కాబట్టి వెంటనే ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టేటందుకు టెండర్స్ పిలిపించవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ దుమ్మాల నాగేశ్వరరావు :- వరదరాజులురెడ్డి గారు చెప్పారు. ఈ ప్రాజెక్టు త్వరితగా చేపట్టాలనే ఆలోచనతోనే ఉన్నాం. అయితే ప్లాన్ వర్క్స్ క్రింద చేయడం సాధ్యం కాదు. దీనికి సెపరేట్ నిధులు సంపాదించి ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణాన్ని కొనసాగిస్తున్నది.

నాగార్జున విశ్వవిద్యాలయంలోని విద్యార్థులకు విద్యార్థివేతనాలు

263-

★3505 - సర్వశ్రీ జి.ఎం.ఎన్.వి.ప్రసాద్ (తాడికొండ), కె.సుబ్బరాజు (విజయవాడ-పశ్చిమం) :- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా?

(అ) నాగార్జున విశ్వవిద్యాలయంలోని న్యాయశాస్త్ర విద్యార్థులకు విద్యార్థివేతనాల నిమిత్తం 1993లో మంజూరు చేసిన రూ.1.30 లక్షల మొత్తాన్ని, జాబితా పోయినందువలన సాంఘిక సంక్షేమ శాఖవారు చెల్లించని విషయం వాస్తవమేనా;

(ఆ) అందుకు బాధ్యులైన వ్యక్తులపై తీసుకున్న చర్య ఏమి;

(ఇ) విద్యార్థి వేతనాలు అందని విద్యార్థులకు కనీసం ఇప్పుడైనా వాటిని చెల్లిస్తారా?

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కె. శ్రీహరి):- (అ) లేదండీ. నాగార్జున విశ్వవిద్యాలయం పరిధి క్రిందికి వచ్చే కళాశాలల్లో లా చదువుతున్న షెడ్యూలు కులాలు, దళిత క్రిస్టియన్ల నుండి 1993-94 సంవత్సరంలో క్రొత్తగా 49 దరఖాస్తులు, నవీకరణ కోసం 102 దరఖాస్తులు అందాయి. వారందరికీ స్కాలర్‌షిప్‌లు మంజూరు చేసి, స్థానికేతర విద్యార్థులకు ఏడాదికి రూ.2,400/- స్థానిక విద్యార్థులకు ఏడాదికి రూ.1900/-ల వంతున మొత్తం స్కాలర్ షిప్‌లకు గాను రూ.3,26,330/-లను చెల్లించడమయింది.

(అ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) నాగార్జున విశ్వవిద్యాలయం పరిధి క్రిందకు వచ్చే కళాశాలల్లో చదువుతున్న షెడ్యూలు కులాలకు చెందిన లా విద్యార్థులందరికీ 1993-94 సంవత్సరానికి స్కాలర్‌షిప్ మొత్తాలను ఇదివరకే చెల్లించడమయింది.

9.10 ఉ. శ్రీ జి.ఎం.ఎన్.వి.ప్రసాద్ :- అధ్యక్షా, నేను పెట్టిషెంట్ క్వశ్చన్ అడిగేను. నాగార్జున యూనివర్సిటీ పరిధిలోకి వచ్చే కాలేజీలు అనికాదు నా ప్రశ్న. తెలుగులో 'యూనివర్సిటీలోని' అని వుంది. ఇంగ్లీషులో 'ఆఫ్ ద యూనివర్సిటీ' అని వుంది. నాగార్జున యూనివర్సిటీలో లా కాలేజీలో చదివే విద్యార్థులకు 1993-94 సంవత్సరానికి గ్రాంట్ అయిన స్కాలర్‌షిప్పులను పే చేయలేదు. వారు ఆందోళన చేశారు యూనివర్సిటీ అధికారులు చూస్తామన్నారు.చూడలేదు. 1994లో వున్నవాళ్లు యిప్పుడు చివరి సంవత్సరానికొచ్చారు. స్కాలరుషిప్పులు శాంక్షను చేసికూడా ప్రభుత్వంవద్ద పెండింగు వున్నాయి. ఇంతవరకూ అవి పే చేయలేదు. ఈ స్కాలరుషిప్పులు అందేటట్లు చూడాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె.శ్రీహరి :- నాగార్జున యూనివర్సిటీ పరిధిలో 3 లా కాలేజీలు పని చేస్తున్నాయి. ఒకటి యూనివర్సిటీ క్యాంపస్ కాలేజీ. రెండవది జాగర్లమూడి చంద్రమౌళి కాలేజీ ఆఫ్ లా,గుంటూరు. తర్వాత ఎ.సి. కాలేజీ ఆఫ్ గుంటూరు. యూనివర్సిటీ క్యాంపస్‌కాలేజీలో 1993-94లో 43 మందిని చేర్చుకోవడం జరిగింది. 43 మందికీ స్కాలరుషిప్పులు మంజూరు చేయడం జరిగింది. రూ. లక్షా 32 వేలు మంజూరు చేయడం జరిగింది. ఆ మొత్తాన్ని డిసెంబరు 1994లో యిచ్చాం. డిస్‌బర్స్ చేయడం కూడా జరిగింది.

శ్రీ కె. సుబ్బరాజు :- అధ్యక్షా, నాగార్జున యూనివర్సిటీ క్యాంపస్ కాలేజీలో లబ్ధిదారులయొక్క లిస్టు మిస్ అయిన విషయం వాస్తవమా కాదా? స్కాలరుషిప్పులు పే చేయడానికి జాప్యం జరుగుతోంది. వారు ఆందోళన కూడా చేశారు. జాప్యం జరగకుండా భవిష్యత్తులో చర్యలు తీసుకుంటారా? 1993వ సంవత్సరానికి సంబంధించి వాటిని పే చేశారా?

శ్రీ కె. శ్రీహరి :- అధ్యక్షా, యిందులో రెండు ప్రధానమైన యిష్యూలున్నాయి. క్యాంపస్ కాలేజీకి సంబంధించినది. ఎ.సి. కాలేజీకి సంబంధించింది. క్యాంపస్ కాలేజీకి సంబంధించి, 1994లో గవర్నమెంటే 'ఫీ' ఫిక్సు చేసింది. 43 మంది విద్యార్థులున్నారు. వారికి స్కాలరుషిప్పులు పే చేయడం జరిగింది. ఎ.సి.కాలేజీకి సంబంధించినంతవరకూ గవర్నమెంటు ఫిక్సు చేసినదానికి, కాలేజీ ఫిక్సు చేసిన రేటుకు తేడా వుంది. విద్యార్థులు కోర్టుకు వెళ్లి కాలేజీ ఫిక్సు చేసిన రేటే తమకు పే చేయాలని కోరారు. కోర్టు డైరెక్షను మేరకు, కాలేజీ నిబంధనల మేరకు డిఫరెన్సు ఎమౌంటు కూడా సెప్టెంబరు 1996లో పే చేయడం జరిగింది.

శ్రీ పి.పురుషోత్తమ రావు :- ప్రైవేటు కాలేజీలకు స్కాలరుషిప్పులు పంపిస్తున్నాము. ఆ కాలేజీల మేనేజిమెంటు విద్యార్థుల అటెండెన్సు తక్కువ వుందని నెలల తరబడి స్కాలరుషిప్పులు యివ్వడం లేదు. అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? స్కాలరుషిప్పులను డొనేషను రూపంగా ఆపి, విద్యార్థుల నుంచి సంతకాలు తీసుకుంటున్న సంగతి ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

శ్రీ కె.శ్రీహరి :- స్కాలరుషిప్పుల డిస్ట్రిబ్యూషన్‌లో అక్కడక్కడ అవకతవకలు జరుగుతున్నాయని ప్రభుత్వ దృష్టికి వచ్చింది. నల్గొండ, రంగారెడ్డి

జిల్లాలకు ఈ విషయంలో హాస్టల్ కమిటీ సుదర్శన్‌గారి నేతృత్వంలో వేశాము. వారు రిపోర్టు కూడా యిచ్చారు. ఈ సంవత్సరంనుండి స్కూలులో గాని, డిస్ట్రిబ్యూషనులోగాని జాప్యం జరగకుండా, కొన్నిచిట్టచివరి చర్యలు తీసుకుంటున్నాం. అందుకు సంబంధించి ఇంజనీర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

'కటోరా హౌజ్'ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుట

264-

*2626 - సర్వశ్రీ సి.కృష్ణ యాదవ్, జి.విజయరామారావు, కె.జానారెడ్డి ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలియజేతురా:

(అ) కులీకుతుబ్‌షా రాజవంశంవారు గోల్కొండ సమీపాన పది ఎకరాల స్థలంలో 'కటోరా హౌజ్' అనే ఈతకొలనును అభివృద్ధి చేసినారా;

(ఆ) హైదరాబాద్ పురపాలకసంఘం వారు అనేక సంవత్సరాల తరబడి ఆ చెరువులోకి మురుగు నీటిని వదలి, దానిని మురికి గుంటగా మార్చినారా;

(ఇ) 'కటోరా హౌజ్'కు దాని తొలి హోదాను తిరిగి కల్పించి, దానిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుటకు ప్రభుత్వము చర్యలు తీసుకుంటుందా;

(ఈ) అయినచో, అది ఎప్పటికి కార్యరూపం దాల్చగల అవకాశమున్నది?

ముఖ్యమంత్రి తదుపరి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కె.శ్రీహరి) :-

(అ) అవునండి.

(ఆ) లేదండి.

(ఇ) 'కటోరా హౌజ్' కేంద్ర ప్రభుత్వ భారతీయ పురావస్తు సర్వే శాఖ నియంత్రణ క్రింద వుంది. ప్రాధాన్యత ప్రాతిపదికపై దశలవారీగా దానిని పునరుద్ధరించి ఒక రక్షిత స్మారక చిహ్నంగా రక్షించడానికి చర్యలు చేపడుతున్నట్లు వారు తెలియజేశారు.

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ సి.కృష్ణ యాదవ్ :- అధ్యక్షా, హైదరాబాద్‌లో చారిత్రాత్మకమైన ప్రదేశాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి చేస్తామని చెబుతున్నారు. కులీకుతుబ్‌షా రాజులు వందల సంవత్సరాల క్రితం స్విమ్మింగ్‌పూల్‌ను వారి కోసం తయారు చేశారు. ఈ రోజు అక్కడ కేంద్ర ప్రభుత్వ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారుల దృష్టికి ఎందుకు రాలేదు? సుమారు 10 ఎకరాలలో వున్న ఈ కటోరా హౌజ్‌ను ఎందుకు యింతవరకూ గుర్తించలేదు? దానిలోకి చుట్టుప్రక్కల యిళ్లనుంచి డ్రైనేజీ నీళ్లు వస్తున్న విషయం అధికారులు గుర్తించారా? ఈ 10 ఎకరాల స్థలంలో అక్రమ కట్టడాలు వస్తున్న దానిపై ఏమి చర్యలు

తీసుకుంటున్నారు? కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ ఆర్కియాలజీ డిపార్టుమెంటు దీనిని పరిరక్షించడానికి తగు చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె. శ్రీహరి :- అధ్యక్షా, ఒక్కమాటలో చెప్పాలంటే ఈ ప్రశ్నకు, టూరిజం శాఖకు సంబంధం లేదు. కారణం కటోరా హౌజ్ నిర్మాణం, పునరుద్ధరణ పూర్తిగా ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా వారి పరిధిలో ఉంది. దీనికి చుట్టుపక్కల కాలనీల నుంచి డ్రైనేజీ వస్తోందంటే, అది మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు వారు చూడవలసిన సమస్య అది. ఏది ఏమయినప్పటికీ ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా వారికి టూరిజం డిపార్టుమెంటు ద్వారా లేఖ వ్రాయడం జరిగింది. ఇది చారిత్రాత్మక ప్రాశస్త్యం కలిగిన ప్రదేశం. దీనిని పునరుద్ధరించి, పరిరక్షించాల్సిన అవసరం వుందని వ్రాశాము. త్వరలోనే దానిని డెవలప్ చేయడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రశ్న రాగానే, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదువారికి లేఖ వ్రాశాము. రేష్మాబాగ్ తదితర ప్రాంతాల నుంచి డ్రైనేజీ వాటర్ వస్తున్నదని, దానిని డైవర్టు చేయాలని వ్రాశాము.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్) :- అధ్యక్షా, నా నియోజకవర్గంలో గోల్కొండ వుంది. ఇది చారిత్రాత్మకమైన ప్రదేశము. కులీకుతుబ్‌షాహి వంశస్తులు నిర్మాణం చేసిన ఈ కటోరా హౌస్‌లో రాజులు, రాణులు స్నానం చేసేవారు. రేషం బాగ్ వంటి బస్తీలు అక్కడ వెలిశాయి. వందల యిళ్లున్నాయి. వాటినుంచి డ్రైనేజీ వాటర్ యిందులోకి వస్తోంది. ఆర్కియా లజీవారు వచ్చి ఆపివేయడం, కాలవ త్రవ్వడం,. అక్కడ యాక్సిడెంటులో లక్ష్మణ్‌సింగ్ అనే వ్యక్తి చనిపోవడం జరిగింది. కార్పొరేషన్ వారు రాఘవమ్మ కంచెవరకూ డ్రెయిన్ నిర్మాణం గురించి ఎస్టిమేటు చేశారు. కాని ఇంతవరకూ అది పూర్తి కాలేదు. దానిని పూర్తి చేయడానికి ముందుకు వస్తారా? ఆర్కియాలజీ సెంట్రల్ గవర్నమెంటుకు సంబంధించింది అయినప్పటికీ స్టేటు గవర్నమెంటులో కూడా ఆ డిపార్టుమెంటు వున్నది. ఈ రెండూ సమన్వయంగా వుండి అభివృద్ధి చేస్తే,వేలాదిమంది టూరిస్టులు వస్తున్నారు. కటోరా హౌజ్‌ను డెవలప్ చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా లేఖ వ్రాసిందా? దానిని పరిరక్షించడానికి ప్రయత్నం చేస్తారా?

9.20 ఉ. **శ్రీ కె.శ్రీహరి** :- అధ్యక్షా, బాల్‌రెడ్డిగారు, కృష్ణయాదవ్ గారు సూచించిన విధంగా చర్య తీసుకోవడం జరుగుతుంది. డైవర్టు చానల్ ఎగ్జిక్యూటివ్ వేసి పూర్తిచేయమని ఎం.సి.హెచ్.కి తెలియజేయడం జరుగుతుంది. ఆర్కియాలజీకి సర్వే ఆఫ్ ఇండియా వారికి దాని మరమ్మత్తులకు, పునరుద్ధరణకు, చర్యలు వెంటనే తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం మరో లేఖ వ్రాయడం జరుగుతుంది.

***శ్రీ పి.జనార్దన రెడ్డి** :- అధ్యక్షా, టూరిజం మంత్రిగా ప్రశ్నకు సమాధానం చెబుతూ ఈ ప్రశ్న నాది కాదు మునిసిపల్ శాఖమంత్రిగారిది అని ఏదో మెహర్బానీకి చెప్పినట్లు చెబుతున్నారు. మీ ప్రశ్న కాకపోతే సంబంధిత మంత్రిగారి దగ్గరకు పంపించాలి. మీది కొల్లెక్టివ్ రెస్పాన్సిబిలిటీ కాదా? జవాబుకు సంబంధించి మంత్రిగారు ఇర్రెస్పాన్సిబుల్‌గా మాట్లాడడం మంచిది కాదు. కటోరా హౌజ్‌ను

సుమారు 400 సంవత్సరాల క్రితం కట్టడం జరిగింది. అది బాలరెడ్డి గారి నియోజకవర్గం. అక్కడ ఒక బస్తీ వస్తే డ్రైనేజీ వస్తుందని చెప్పడం జరిగింది. ఆ డ్రైనేజీని ఆపు చేయండి. ఆ ప్రాంతాన్ని డెవలప్ చేసేందుకు సెంట్రల్ ఆర్కియాలజీ డిపార్టుమెంటుమీద ఆధారపడకుండా స్టేటు ఆర్కియాలజీ డిపార్టుమెంటు ఏమి చేయబోతోంది ? రాష్ట్ర ప్రభుత్వం తరపున అక్కడ ఏమైనా డెవలప్ చేస్తారా? లేదా? అక్కడ ప్రజలకు ఇబ్బంది కాకుండా చూడండి. ఇది ఎంతో పురాతనమైనది. టూరిస్టులను ఆకర్షించేది. రాష్ట్రానికి మంచి పేరువస్తుంది. 10 ఎకరాల స్థలాన్ని డెవలప్ చేయడానికి ఏమైనా చర్యలు తీసుకుంటారా?

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట) :- మంత్రిగారు ఏ ప్రశ్నకు అవునండి అన్నారు. కటోరా హౌజ్ అక్కడ ఏమి లేదు డైలాపిడేటెడ్ కండిషన్‌లో ఉన్నది. టూరిజం డిపార్టుమెంటువారు డైరెక్టుగా ఇన్‌వాల్వ్ అయి అక్కడ టూరిజం గురించి మంచిగా ఏర్పాటు చేయండి.

శ్రీ కె.శ్రీహరి :- అధ్యక్షా, ఈతకొలను నిర్మాణం జరిగిందా లేదా అంటే దానిమీద అవునండి అని సమాధానం చెప్పాను. 10 ఎకరాలు ఎందుకు వేదంటే ఆ విషయం మీకు బాలరెడ్డిగారికి బాగా తెలుసు.

(అంతరాయం)

ఈతకొలను 1560లో నిర్మాణం జరిగింది. ఆనాడు 10 ఎకరాల స్థలంలో దీనిని నిర్మాణం చేశారు. ఈ రోజు ఆక్రమణలు జరుగుతున్నాయి. రేషన్‌బాగ్ అనే కొత్త కాలనీ అక్కడ వచ్చింది. దానివల్ల ఈ 10 ఎకరాల స్థలంలో ఈతకొలను లేదు. అయితే ఆ రేషన్ బాగ్ ఇళ్లనుంచే కటోరా హౌజ్‌లోకి డ్రైనేజీ వస్తుంది. దానిని డైవర్టు చేయడానికి మునిసిపల్ వాళ్లు కాలువలు త్రవ్వుతున్నారు. అది అర్ధాంతరంగా ఆగిపోయింది. ఆ పనిని వెంటనే చేపట్టమని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది. ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియాతో మాట్లాడి స్టేటు గవర్నమెంటు కొంత చొరవ తీసుకుని కటోరా హౌజ్‌ను పరిరక్షించడానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది. గౌరవ సభ్యులు జనార్ధనరెడ్డిగారు చెప్పారు. కల్లెక్టివ్ రెస్పాన్సిబిలిటీ మాకు బాగా తెలుసు. దానిని దృష్టిలో పెట్టుకొని ఈ రోజు సమాధానం చెప్పడం జరిగింది.

ఆజంజాహీ మిల్లును స్పిన్నింగ్ మిల్లుగా మార్చుట

265-

★1760 - శ్రీ కోనేరు నాగేశ్వరరావు (కొత్తగూడెం):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) 28 కోట్ల రూపాయలు ఖర్చుతో ఆజంజాహీ మిల్లును స్పిన్నింగ్ మిల్లుగా మార్చిబోలున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఎప్పుడు?

ముఖ్యమంత్రి తరపున రెవెన్యూ శాఖమంత్రి (శ్రీ టి.దేవేందర్ గౌడ్)

(అ)(ఆ) ఆజం జాహి మిల్స్, జాతీయ జౌళి పరిశ్రమ సంస్థ మిల్లు. ఇది ఒక కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ. 1994 ఫిబ్రవరిలో, దక్షిణ భారత జౌళి పరిశ్రమ పరిశోధన సంఘం (సిత్ర), రూ.5,911 లక్షల అంచనా వ్యయంతో, అవసర ప్రాతిపదిక ఆధునికీకరణ, ఆర్థిక సహాయ పునర్‌నిర్మాణం తరువాత, స్పిన్నింగ్ యూనిటులోకి మార్పు చేయడం కోసం వరంగల్లులోని ఆజం జాహీ మిల్స్‌తో పాటు తమ మిల్లుల పునరుద్ధరణ మరియు ఆధునికీకరణ నివేదికను సమర్పించినట్లు బెంగుళూరులోని జాతీయ జౌళి పరిశ్రమ సంస్థ జనరల్ మేనేజరు తెలియజేశారు.

శ్రీ కోనేరు నాగేశ్వరరావు :- అధ్యక్షా, ఈ మిల్లు గవర్నమెంటు ఆఫ్ ఇండియాతో నడుస్తుంది. ఇది చాలా రోజుల నుంచి సిక్ ఇండస్ట్రీగా ఉన్నది. దీని మీద చాలా సార్లు మన అసెంబ్లీలో చర్చ జరిగింది. దీని పునరుద్ధరించడం కాని కనీసం అక్కడ ఉన్న వర్కర్సుకు జీతాలు ఇచ్చేటటువంటి పరిస్థితిలో కాని ఇవాళ ప్రభుత్వం లేదు. 1994 సౌత్ టెక్స్‌టైల్స్ వీవర్స్ అసోసియేషన్ వాళ్లు దీనిని స్పిన్నింగ్ మిల్లుగా మార్చాలని రికమెండు చేయడం జరిగింది. ఇంతవరకు దానికి ఎటువంటి చర్యకూడా తీసుకోలేదు. దానిని తొందరగా స్పిన్నింగ్ మిల్లుగా మార్చి సుమారు రూ.59.11కోట్లు చేస్తామని మంత్రిగారు చెప్పారు. ఈ మిల్లుకు సంబంధించి కాదు, మొత్తం సౌత్ ఇండియాలో ఉన్న మిల్సు అన్నిటిని కూడా మార్చే విధంగా చెబుతున్నారు. 28 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి దీనిని పునర్నిర్మించడం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఇప్పుడైనా దానిని తొందరగా చేసి వర్కర్సుకి జీవనోపాధి కల్పించాలని చెప్పి మంత్రిగారిని కోరుతున్నాను. ఎప్పటిలోగా చేస్తారో చెప్పవలసిందిగా మంత్రిగారిని సభాముఖంగా చెప్పమని కోరుతున్నాను.

9.30 ఉ. **శ్రీ టి. దేవేందర్ గౌడ్** :- అధ్యక్షా, ఇది బి.ఐ.ఎఫ్.ఆర్‌లో ఉంది. గవర్నమెంటు ఆఫ్ ఇండియా అండర్ టేకింగ్. ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వారిని నియమించడం జరిగింది. సౌత్ ఇండియా టెక్స్‌టైల్స్ వీవర్సు అసోసియేషన్ వారు అయితే రికమెండేషన్ చేశారు. దానిని ఎవాల్వు చేస్తున్నారు. వాళ్లు 59 కోట్ల 11 లక్షల రూపాయలు కావాలని చెప్పారు. మిషనరీని ఆధునీకరించాలని చెప్పారు. ఐ.ఎఫ్.సి.ఐ. వాళ్లు ఇచ్చినటువంటి నివేదిక బి.ఐ.ఎఫ్.ఆర్ పరిశీలనలో ఉంది. గవర్నమెంటు ఆఫ్ ఇండియా అండర్ టేకింగ్ బెంగళూరు వారు ఎన్.డి.సి. వాళ్లు తీసుకోవలసిన డెసిషన్ అని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం) :- అధ్యక్షా, వరంగల్ జిల్లాలో కేంద్ర ప్రభుత్వ రంగంలో ఉన్న ఏకైక పరిశ్రమ. అక్కడ ఉన్న పరిశ్రమ మూత పడింది. 30 మంది ఆకలి చావులకు గురై చనిపోయినారు. శ్రీ వెంకటస్వామి గారు కేంద్రంలో మంత్రిగా ఉన్నప్పుడు అది బి.ఐ.ఎఫ్.ఆర్ నుంచి రిఫర్ చేయించి మళ్లీ రివైవ్ చేస్తామని చెప్పారు కాని కాలేదు. అజాం జాహి మిల్సుకి చాలా ల్యాండు ఉన్నది. ఆ ల్యాండ్ అమ్మి ఇతర చోట్ల సౌత్ ఇండియా పరిశ్రమలు రివైవ్ చేయడం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని నాకు తెలిసింది. అజాం జాహి

మిల్లు మొక్క్ లాండును అమ్మి దానిని మోడర్నైజేషన్ చేయడం కోసం స్పిన్నింగ్ మిల్లు పెట్టి ఖర్చు చేయడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకొంటుందా, లేదా చెప్పమని కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, నేను గతంలో కూడా చెప్పాను. ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు బి.ఐ.ఎఫ్.ఆర్ వారికి ఒక ఆపరేటింగ్ ఏజన్సీ ఉన్నారు. వారు ఒక రిపోర్టు ఇచ్చారు. వారు బి.ఐ.ఎఫ్.ఆర్‌కు ఇచ్చిన ప్రపోజల్స్, సౌత్ ఇండియా టెక్స్‌టైల్స్ అసోసియేషన్ వారు ఇచ్చిన ప్రపోజల్స్ ఆధారంగానే మేము అతి త్వరలోనే చర్య తీసుకుంటామని తెలియజేశారని మీకు నేను తెలియజేస్తున్నాను. మేము కూడా ప్రభుత్వ పరంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పైన ప్రెజర్ తీసుకురావడం జరుగుతోంది. తొందరలో దీనిపైన డెసిషన్ వచ్చేటట్లుగా, రివైవ్ చేసేటట్లుగా, వర్కర్స్‌కు న్యాయం జరిగేటట్లుగా చర్య తీసుకోవడం జరుగుతుంది. వరంగల్లు జిల్లాలో, తెలంగాణాలో ఇది ప్రతిష్టాత్మకమైన ఫ్యాక్టరీగా గుర్తించి, దానిని ఎలాగైనా స్టార్ట్ చేయించాలని చేస్తున్న కృషిగా, దీని గురించి కేంద్ర ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకువచ్చి చర్యలు తీసుకుంటామని మీకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం.ఎ.గఫూర్ (కర్నూలు) :- అధ్యక్షా, ఇది వరంగల్లు జిల్లాకు సంబంధించినది. చాలా ఆందోళనలు కూడా జరిగాయి. కార్మికులు ఆకలి చావులకు గురవుతున్నారు. ఈ అజాం జాహి మిల్లు గురించి 1994లో 'సిట్రా' వారు రిపోర్టు ఇచ్చారని చెబుతున్నారు. 1996 ఎండింగ్‌లో మనం ఉన్నాం. 'సిట్రా' వారు రిపోర్టు ఇచ్చి 2 సంవత్సరాలైంది. ఈ 2 సంవత్సరాలనుంచి, ప్రభుత్వంవైపు నుంచి ఏమి చర్యలు తీసుకున్నారు? ఎందుకంటే, ఇండస్ట్రీస్ డిపార్టుమెంటువారు మాకు సంబంధం లేదు, ఎన్.టి.సి. అనే పేరుతో దాట వేస్తున్నారు. అలా కాకుండా ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్ వారిని ఇన్‌స్ట్రక్ట్ చేసి, పార్టీగా బి.ఐ.ఎఫ్.ఆర్‌లో చేరి, సిట్రా రిపోర్టును ఇంప్లిమెంట్ చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు?. సిట్రా రిపోర్టు ప్రకారం రు.59 కోట్లు అవుతుందని అన్నారు. దానిని మాడర్నైజ్ చేసి స్పిన్నింగ్ మిల్లుగా చేస్తే, మొత్తం కార్మికులకు ఉపాధి దొరుకుతుందా?

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :- అజాం జాహి మిల్లును ఓపెన్ చేయించడంలో మీకు ఎంత ఇంటరెస్టు ఉందో, మాకూ అంతే ఇంటరెస్టు ఉంది. మీకంటె కొంచం ఎక్కువే ఉంది మాకు. ముఖ్యమంత్రి గారు 3 సార్లు లెటర్స్ వ్రాసారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. టెక్స్‌టైల్ మినిస్ట్రీలో కూడా ఉంది. ఎన్.టి.సి. వారు డెసిషన్ తీసుకోవాలి. బి.ఐ.ఎఫ్.ఆర్ వారు ఏమైతే డెసిషన్ ఇచ్చారో, దానిని కూడా త్వరలో పరిశీలించి డెసిషన్ తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మీద ప్రెజర్ తీసుకు వస్తోంది. వారు కూడా మేము తొందరలో చేస్తామని చెప్పడం జరుగుతోంది. కనుక మేము రాష్ట్ర ప్రభుత్వం తరపున తీసుకోవలసిన అన్ని చర్యలూ తీసుకున్నామని, కేంద్ర ప్రభుత్వాన్ని రిక్వస్ట్ చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. టెక్స్‌టైల్ మినిస్టర్ జాలప్పగారు వచ్చిన తరువాత జిల్లా ఎం.ఎల్.ఏలు ఒక డెలిగేషన్‌గా వెళ్లారు. సి.ఎం.గారు 2 సార్లు లెటర్స్ వ్రాశారు. ఆయన పర్సూ్యా చేస్తున్నారు. ఎన్.టి.సి వారు డెసిషన్

తీసుకోవలసి ఉంది. వారు త్వరగా డెసిషన్ తీసుకోగలరని నేను ఆశిస్తున్నాను. వారేమో, ఇది అండర్ కన్సిడరేషన్, ఇది ఒకటే మిల్లు కాదు, దేశ వ్యాప్తంగా ఇంకా చాలా మిల్లులున్నాయి, దానిపైన సమగ్రమైన నివేదిక ఇచ్చి రివైవల్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని చెబుతున్నారు. ఆ విషయాన్ని మీ ద్వారా హౌజ్ కు తెలియజేస్తున్నాను.

శ్రీ పి.జనార్దన రెడ్డి :- అధ్యక్షా, అజాం జాహి మిల్లు మూతపడక ముందు ఎంత మంది కార్మికులు మస్టర్ రోల్‌లో ఉన్నారు? అజాం జాహి మిల్లు నేషనల్ టెక్స్‌టైల్ కార్పొరేషన్‌కు సంబంధించిందని చెబుతున్నారు. కార్మికులు మన రాష్ట్రానికి సంబంధించిన వారు. అందులో ఉండే కార్మికులు ఆకలి చావులకు గురవుతున్నారు. చాలా మంది చనిపోవడం జరిగింది. తినడానికి తిండి లేక ఇబ్బంది పడుతున్నారు. నేను అడిగేది ఒక్కటే.అక్కడ కార్మికులకు క్వార్టర్లు ఉన్నాయి. ఫ్యాక్టరీ మూసి వేసిన తరువాత, క్వార్టర్స్‌లో ఉండే వర్కర్స్‌ను ఖాళీ చేయించి వెళ్లగొట్టేస్తున్నారు. దానిని ఆపాలి. టెక్స్‌టైల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ఈ అజాం జాహి మిల్లు సంబంధించిందని, దానికి సుమారు రు.52.00 కోట్లు మాడర్నైజేషన్‌కు కావాలని మంత్రిగారు అన్నారు. ఫ్యాక్టరీ డెవలప్ చేయడానికి ఇక్కడ స్థలం ఏమైనా అమ్మాలని ప్రతిపాదన ఉందా? బెంగళూరులో టెక్స్‌టైల్ కార్పొరేషన్‌కు సంబంధం ఉన్న ఫ్యాక్టరీలపై ఈ స్థలం అమ్మిన సొమ్మును ఖర్చు చేస్తారా లేక ఇక్కడ మన ఫ్యాక్టరీపై ఖర్చు చేస్తారా? స్థలం అమ్మే ప్రపోజల్ ఉందా? ఉంటే ఎన్ని రోజులలో చేస్తారు?

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :- సర్, టోటల్ వర్కర్స్, జనార్దనరెడ్డిగారు అడిగినట్లుగా 754 మంది ఉన్నారు. పర్మనెంట్ వర్కర్లు 340 మంది.సబ్‌స్టిట్యూట్ వర్కర్లు 322 మంది, క్యాజువల్ వర్కర్స్ 21 మంది, మినిస్టీరియల్ స్టాఫ్ 30 మంది, మినిస్టీరియల్ స్టాఫ్ సబ్‌స్టిట్యూట్ 7 మంధి, మిల్ స్టాఫ్ 20 మంది, ఆఫీసర్స్, సూపర్‌వైజర్స్ 14 మంది, మొత్తం 714 మంది వర్కర్స్ ఉన్నారు. అదే విధంగా ఇది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అండర్ టేకింగ్ కావడం మూలంగా మీరు అన్నట్లుగా ల్యాండ్ యొక్క ప్రపోజల్స్.... అక్కడ ఉన్న వర్కర్స్‌ను క్వార్టర్స్‌నుంచి ఖాళీ చేయిస్తున్నారని జనార్దనరెడ్డి గారు అన్నారు. కాని అలాంటిది ఏమీ జరగడం లేదని మా ఆఫీసర్స్ ఇచ్చిన ఇన్‌ఫర్‌మేషను. ఒకవేళ అటువంటిది జరుగుతుంటే, అలా జరగకుండా చేస్తామని చెబుతున్నాను. టోటల్ ప్యాకేజీలో ల్యాండ్ రీసేల్, మిగతా విషయాలను రెయిజ్ చేశారు. ఇది బి.ఐ.ఎఫ్.ఆర్ టోటల్ ప్యాకేజీలో అండర్ కన్సిడరేషన్‌లో ఉంది. వారు ఏ విధమైన ఫైండింగ్స్ ఇస్తారో, దానిపైన ఫైనల్ చర్య తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ పి.పురుషోత్తమ రావు :- సర్, తెలంగాణాలో, వరంగల్లులోని అజాం జాహి మిల్లుగాని, కాగజ్‌నగర్ సరసిల్క్ ఫ్యాక్టరీగాని, ఒక వైపు రివైవల్ ప్రాబ్లమ్ ఉంటే కార్మికులను ఖాళీ చేయించడం లేదని మంత్రిగారు చెబుతున్నారు. అక్కడ క్వార్టర్లలో పవర్ గాని, వాటర్ సప్లయ్‌గాని, ఇటువంటి సౌకర్యాలను తీసివేసి

కార్మికులను ఇబ్బంది పాలు చేస్తున్నారు. రు.10 కోట్లు, 5 కోట్లు శాంక్షన్ అయ్యాయని,2 సంవత్సరాలనుంచి, 3 సంవత్సరాలనుంచి ప్యాకేజ్, మాడర్నైజేషను, ఇవన్నీ చెబుతున్నా, కేంద్ర ప్రభుత్వం కాని, మరే ప్రభుత్వం కాని, ఆ ప్రాంతాలలో కొత్త పరిశ్రమలను పెట్టే పరిస్థితి లేదు. ఉన్న పరిశ్రమను కూడా కాపాడుకోలేని దుస్థితి ఉంది. 5 సంవత్సరాలనుంచి ఆఫీసర్స్ రావడం, తలకాయ ఊపడం, వెళ్లడం జరుగుతోంది. ఇదేమంటే, కేంద్ర ప్రభుత్వం మీద చెప్పడం జరుగుతోంది. ఉన్నవారిని క్వార్టర్స్ ఖాళీ చేయించకుండా చూస్తామని అన్నారు కాని కరెంటు, వాటర్ సప్లయ్ తీసివేయడం పామ్మనలేక పాగ పెట్టినట్లుగా ఉంది. వాటర్, కరెంటు కనెక్షన్లు తీసివేసి వారిని కష్టపెడుతున్నారు. పి.ఎఫ్. కాని,. గ్రాట్యుటీ కాని ఇవ్వరు, జీతాలు లేవు. క్వార్టర్స్ ఖాళీ చేయకపోతే, కరెంటు సప్లయి, వాటర్ సప్లయి తీసివేస్తామని చెబుతున్నారు.

(అంతరాయం)

శ్రీ బండి పుల్లయ్య (మహబూబాబాద్) :- అధ్యక్షా, వరంగల్లు జిల్లాలో ఏకైక పరిశ్రమగా ఉంది. ఎవరు గవర్నమెంటులో ఉన్నారో, వారు ఒక స్లోగను మాత్రం విసురుతున్నారు. ఏమిటంటే,అక్కడ ల్యాండ్‌ను ఏదో పద్ధతులలో సేల్ చేసి, దాంట్లో కొంత భాగస్వామ్యం తీసుకోవాలనే ఆలోచనతో లీడర్స్ పార్టిసిపేట్ చేస్తున్నారు. ఆ ల్యాండ్‌ను అమ్మాలని గతంలో కాంగ్రెస్ గవర్నమెంట్ ఉన్నప్పుడు ఆర్.సురేందర్ రెడ్డిగారు స్లోగన్ చేశారు. ఇప్పుడు తెలుగు దేశం ప్రభుత్వం వారుకూడా అదే పద్ధతిలో కార్యక్రమాలు చేస్తున్నారు. ప్రజలు ఏ పద్ధతిలో ఉన్నారంటే, ల్యాండ్ డిస్పోజ్ చేయకుండా, అదే పద్ధతిలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి ఆ డబ్బు తీసుకుని దానిని పునరుద్ధరించాలనే ఆలోచనలో ఉన్నారు. అది ఏకైక పరిశ్రమ. అక్కడ స్టేషన్ దిగగానే కార్మికులంతా 20 సంవత్సరాల క్రితం కనబడేవారు. ఇప్పుడు అది మూతపడిన తరువాత అక్కడికి పోయే పరిస్థితి లేదు. అది పునరుద్ధరించి కార్మికులని ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

9.40 ఉ.

(అంతరాయం)

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :- ఇది కర్రక్ట్ చేశారు. ఉన్న వాస్తవాలు మేము అంతా సభ ముందు పెట్టాము. ఇది ఎన్.టి.సి.వారు చేసుకోవాలి. బి.ఐ.ఎఫ్.ఆర్. పరిశీలనలో ఉంది. ఎస్.ఐ.టి. అసోసియేషన్‌వారు దానిని రివైవ్ చేయాలని ప్రపోజల్ ఇచ్చారు. 59 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని ప్రపోజల్ ఉంది. కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రెండుసార్లు ముఖ్యమంత్రి లేఖలు వ్రాశారు. పర్సనల్‌గా మట్లాడారు. అక్కడి ప్రజా ప్రతినిధులు వెళ్లి కలిసారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున వర్క్స్ చేసి త్వరగా ఓపెన్ అయ్యేట్లు అన్ని చర్యలు గైకొంటామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వర్కర్స్ అందరిని బలవంతంగా ఖాళీ చేయించడం జరగడంలేదు. ల్యాండ్ సేల్ చేస్తారా అని అడుగుతున్నారు. బి.ఐ.ఎఫ్.ఆర్.టోటల్ ప్యాకేజ్‌లో అన్ని ఉంటాయి. వారు ఏమి ఫైండింగ్ ఇస్తారో దాని ద్వారా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

(అంతరాయం)

శ్రీ పి. జనార్దనరెడ్డి :- వాటర్ కనెక్షన్ కట్ చేశారు. కరెంటు లేదు. అన్నింటిని ఇప్పించమనండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- అజాంజాహీ మిల్స్‌లో 5,000 మంది ఉన్నారు. సర్‌సిల్క్‌లో ఆకలిచావులు ఉన్నాయి. ఏ ఫ్యాక్టరీచూసినా ఇలాగే ఉంది. నీరులేక, కరెంటులేక వారంతా బాధపడుతున్నారు. ఎన్నో ఇబ్బందులపాలవుతున్నారు.

(Number of Opposition Members rose to speak)

MR. SPEAKER :- I will give to everybody. Let us close today's business with this question. Everybody is serious about his own question and nobody is bothered about questions and other agenda.

శ్రీ పి. నాగేశ్వరరావు :- ఈ ప్యాకేజ్ డీల్‌లో బి.ఐ.ఎఫ్.ఆర్ దానిలో ఈ అజాంజాహి మిల్లులో ఉన్న అదనపు ల్యాండ్ అమ్మాలనే మాట ఉంది. ఆ ల్యాండ్ కాస్ట్‌తో ఇతర చోట్ల అంటే ఇతర రాష్ట్రంలో పెట్టే ఆలోచన ఉంది.

మిస్టర్ స్పీకర్ :- అది అమ్మడానికి ప్రపోజల్ రాలేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు :- ఆ ప్రపోజల్ దయచేసి వెరిఫై చేయమనండి. అమ్మితే ఆ ల్యాండ్ కాస్ట్‌తో దీన్ని రివైవ్ చేయడానికి ఏమయినా చర్యలు తీసుకుంచారా? ఒక వేళ ఆ విధంగా అయితే చెప్పమనండి. ప్రభుత్వం ఆ మాత్రం మోరల్ రెస్పాన్సిబిలిటీ తీసుకోదా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- ఈ ల్యాండ్ సేల్ బి.ఐ.ఎఫ్.ఆర్. ప్యాకేజ్‌లో ఉంది. వారి పరిశీలనలో ఇది ఉంది. వారు ఏమి నిర్ణయం తీసుకుంటారో, ఆ తరువాతనే డెసిషన్ తీసుకోవచ్చు. అంతవరకూ ఏమీ చేయడానికి వీలులేదు.

(Interruptions)

MR. SPEAKER :- He has categorically said that the proposal is not with the Government. It is before the BIFR. Let BIFR decide.

శ్రీ పి. జనార్దనరెడ్డి :- అక్కడ ఉన్న ఇళ్లలో నీరు, కరెంటు లేదు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :- బలవంతముగా ఎవరిని ఖాళీ చేయించకూడదని చెబుతున్నాను. వారికి సంబంధించి వాటర్, ఎలక్ట్రిసిటీ గురించి చెప్పారు. మా అధికారులు అలాంటిది ఏమీ చేయలేదని చెప్పారు. అలాంటిది ఉంటే పవరకట్ ఏదయినా ఉన్నట్లయితే అలాంటిది లేకుండా చూడాలని చెబుతాను.

వరదబాధిత ప్రాంతాలకు ఆర్థిక సహాయం

266-

★ **3364** – శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్వూర్) – రెవిన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

అ) రాష్ట్రంలోని వరద బాధిత ప్రాంతాలకు అదనపు ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం 06-01-1996 తేదీన భారత ప్రభుత్వమును కోరినదా;

(అ) అయినచో, రాష్ట్ర ప్రభుత్వమునకు సి.ఆర్.ఎఫ్. క్రింద ఇప్పటివరకు విడుదలైన మొత్తమెంత?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :- అ) అవునండి.

ఆ) విపత్తు సహాయంకొరకైన జాతీయ నిధి నుండి, 23-8-1996 తేదీ, నెం.ఎఫ్. 43(4) పి.ఎఫ్./96-25 ఉత్తరువుద్వారా రూ. 21.00 కోట్ల అదనపు మొత్తం విడుదల అయింది.

శ్రీ గాదె వెంకటరెడ్డి :- అధ్యక్షా, 1995లో వరదలు వచ్చాయి. సైక్లోన్ వచ్చింది. భారీవర్షాలు కురిసాయి. రాష్ట్ర ప్రభుత్వం అంచనావేసి రు. 592కోట్లు నష్టం జరిగింది. ఇవ్వమని కేంద్ర ప్రభుత్వానికి వ్రాయడం జరిగింది. కాని వారికి ఉన్న గైడ్‌లైన్స్ ప్రకారం కొంతవరకు అంటే రు. 8,295 ఇండ్లకుగాను ఐ.ఏ వై క్రింద ఎంత మొత్తం శాంక్షన్ చేయడం జరిగింది? ముఖ్యమంత్రిగారు నిన్న అసెంబ్లీలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈనాడు సరయిన సహాయం చేయడంలేదు, ఆంధ్రప్రదేశ్‌కి ఇబ్బంది అనే విధంగా మట్లాడారు. దానిని బట్టి లెటర్ వ్రాయడం జరిగింది. కెలామిటి రిలీఫ్ ఫండ్ ప్రతి సంవత్సరం రు. 120కోట్ల వరకు వాదాపు వస్తుంది. 9వ ఫైనాన్స్ కమీషన్ రికమెండేషన్ వస్తుంది. దాని గురించి కాదు. వీరు ఈనాడు అడిషనల్ ఫండ్‌కావాలని అన్నారు. కేంద్రప్రభుత్వం ఇవ్వలేదనే మాట ముఖ్యమంత్రి అసెంబ్లీలో చెప్పారు. వీరు అధికారంలోకి వచ్చిన తరువాత అడిషనల్ ఫండ్ అడిగితే ఆనాడు పి.ఆర్.పి.ఎఫ్. క్రింద అడ్వాన్స్‌గా రు. 21 కోట్లు 1996-97కి అడ్జస్ట్ చేసుకోమని ఇంతకుముందు ప్రభుత్వం చెప్పడం జరిగింది. The answer given by the Hon.Minister is not relevant to the question I put. జనరల్‌గా సి.ఆర్.పి.ఎఫ్.ఫండ్ వస్తుంది. అడిగినా, అడగకపోయినా అది ఉంటుంది. అదిగాక అడిషనల్ ఫండ్ ఏమయినా ఇచ్చారా? అడిషనల్‌గా ఇవ్వలేదని అన్నారు. అడిషనల్‌గా సంపాదించడానికి ఏమయినా ప్రయత్నం చేసిందా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :- అడిషనల్ గ్రాంట్ గురించి మాట్లాడుతున్నారు. గత సంవత్సరం వచ్చిన ఈ తుఫాను మూలంగా రు. 582 కోట్లు నష్టం వచ్చింది. నేషనల్ ఫండ్ ఫర్ కెలామిటి పండ్ మీ దగ్గర ఉంది. దాని నుండి అదనంగా మాకు గ్రాంటు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాము. ముఖ్యమంత్రి వెళ్లి అడిగారు. నేను వెళ్లాను. ప్రధానమంత్రిగారు ఇస్తామని పబ్లిక్‌గా చెప్పారు. ఆ తరువాత రిలీజ్ చేయలేదు. మొన్న మాత్రం రు. 21కోట్లు టోటల్లీ ఏ గ్రాంట్ ఇన్ అడిషన్ టు ది రెగ్యులర్ ఫండ్ ఇచ్చారు. 10వ ఫైనాన్స్ కమీషన్ చెప్పిన రెగ్యులర్ ఫండ్‌కన్నా రు. 21కోట్లు అడిషనల్ గ్రాంటు రిలీజ్ చేశారు. అదే తెలియజేసాను. సభ్యులు ఏదయితే ప్రస్తావించారో అది రు. 24 కోట్లు ఈ సంవత్సరానికి రావలసిన గ్రాంటు. గత ప్రభుత్వం ఒక క్వార్టర్ అమౌంట్‌ని అడ్వాన్స్‌గా తీసుకోమని ఇవ్వడం జరిగింది. అది ఈ సంవత్సరంలో తగ్గించారు. జవాబులో ఇచ్చిన రు. 21 కోట్లు అడిషనల్‌గా నేషనల్ కెలామిటి ఫండ్ రిలీఫ్ నుండి ఇవ్వడం జరిగిందని తమద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి :- దీనిలో నేను అడిగిన ప్రశ్న క్లియర్‌గా ఉంది. కాని జవాబులో విపత్తు సహాయం కొరకై జాతీయ నిధి నుండి అదనపు మొత్తం అని ఇచ్చారు. Calamity Relief Fund is a Fund decided by the 9th Finance Commission. 9వ ఫైనాన్స్ కమీషన్‌లో ఈవిధంగా వచ్చింది. Our State Government is entitled to the tune of Rs. 174 crores. Are you going to get additional funds of Rs. 21 crores in addition to the funds agreed to by the Government? I don't think it is a correct answer. I request the Hon. Minister to check up.

9.50 ఉ. *శ్రీ టి. దేవేందర్‌గౌడ్* :- ఈ విషయంలో కొంత కన్‌ప్యూజన్ ఉందే తప్ప మరేమీ లేదు. 10వ ఫైనాన్స్ కమీషన్ ప్రకారంగా రాష్ట్రాలకు 75 శాతం వాళ్లు రిలీజ్ చేస్తున్నారు. 25 శాతం మనం పెట్టుకొంటున్నాము. ఆవిధంగా గత సంవత్సరం 117 కోట్ల రూపాయలను మనం బడ్జటులో కేటాయించుకొన్నాము. అది రిలీఫ్ ఫండ్. ఇది అన్ని రాష్ట్రములలోనూ ఉంటుంది. మన రాష్ట్రంలో 19 జిల్లాలలో సైక్లోన్ వచ్చింది కాబట్టి అది మనకు సరిపోవడం లేదు. నేషనల్ కలామిటీస్ రిలీఫ్ ఫండ్ అని గత సంవత్సరం నుంచి పెట్టుకొన్నాము. దీనికి సెపరేట్ ఫండ్స్ ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వాలకు డబ్బు సరిపోకపోతే కేంద్ర ప్రభుత్వం కొంత డబ్బు అదనంగా ఇవ్వడానికి అది పెట్టుకొన్నారు. గత సంవత్సరం 140కోట్ల రూపాయలు పెట్టారు. ఈ సంవత్సరం 700 కోట్ల రూపాయలు పెట్టారు. గత సంవత్సరంలో కేటాయించిన 140 కోట్ల రూపాయల నుంచి 21 కోట్ల రూపాయలను మనం పదే పదే అడుగగా 25.8.96న 21 కోట్ల రూపాయలు రిలీజ్ చేశారు. 10వ ఫైనాన్స్ కమీషన్ చెప్పినట్లుగా ఈ సంవత్సరం ఇవ్వాల్సిన 24కోట్ల రూపాయలను లాస్ట్ ఇయర్ క్వార్టర్‌లో అడ్జస్ట్ చేసుకోమని చెప్పారు. ఆవిధంగా ఆ డబ్బు వచ్చిందని తెలియజేస్తున్నాను.

టి.టి.డి.వారు అనాధ శరణాలయాలను నడుపుట

267-

★ 3414 సర్వశ్రీ జి. విజయ రామారావు, ఎన్. ఆంజనేయులు (ఎల్లారెడ్డి) : దేవాదాయ శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

అ) తిరుమలను సందర్శిస్తున్న తీర్థయాత్రీకుల మొత్తం సంఖ్య ఎంత; గత మూడు సంవత్సరాలుగా సాలీనా వచ్చిన ఆదాయమెంత;

ఆ) రాష్ట్రంలో అనాథశరణాలయాలను నడపాలని తిరుమలతిరుపతి దేవస్థానమువారు నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

ఇ) అయినచో, అందుకు సంబంధించిన వివరములెవ్వి;

దేవాదాయ శాఖమంత్రి (శ్రీ సింహాద్రి సత్యనారాయణ) :- అ) తిరుమల సందర్శిస్తున్న యాత్రికుల మొత్తం సంఖ్య, గత మూడు సంవత్సరాలుగా ప్రతి

సంవత్సరం లభిస్తున్న ఆదాయం వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

సంవత్సరం	సందర్శించిన యాత్రికులు	ఆదాయం (రు. లక్షలలో)
1993-94	1,37,88,673	14,384.10
1994-95	1,69,76,364	17,815.35
1995-96	2,05,18,152	21,766.50

ఆ) తిరుమల తిరుపతి దేవస్థానం వారు రాష్ట్రంలో అనాథ శరణాలయాలను నిర్వహించే ప్రతిపాదన ఏదీ లేదు.

ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

DR. D.VIJAYA RAMA RAO :- As per the reply given by the Minister, every year 1½ crore piligrims are visiting the whone shrine of Tirumala. Out of their faith and commitment, they are offering money to Lord Venkateshwara. Some people, particularly those who are making illegal money, are offering huge amounts of money to Lord Venkateshwara. On the other hand, there are hundreds and thousands of orphans and physically handicapped people not being looked after by anybody. Some voluntary organisations are doing some service to these orphans and physically handicapped people. There is some special component in the plans of various Government Departments. This year the TTD got an income of Rs.21,766.50 lakhs. Will the Government allocate some money from these accumulations for the welfare of orphans and physically handicapped people?

శ్రీ సింహాద్రి సత్యనారాయణ :- ఫిజికల్లీ హ్యాండీకాప్ట్ వారికొరకు ఒక ఆసుపత్రిని నడిపిస్తున్నారు. ఒక్క తిరుపతిలోనే ఎస్.పి. బాలమందిర్ అని కూడా రన్ చేస్తున్నారు. రెండువందల మంది ఆర్ఫన్స్ కూడా ఉన్నారు. మిగతా విషయాల గురించి సభ్యులు ప్రస్తావించారు. వేరే ప్రశ్న వేస్తే వాటికి సమాధానం చెపుతాను.

పి.డబ్ల్యు.ఎస్. పథకాల నిర్వహణ

268-

★ *2895 - సర్వశ్రీ పి. నాగేశ్వరరావు, కె.రామకృష్ణ (అనంతపూర్), కె.బిక్షం (బూర్గంపహాడ్), జి. మల్లేష్ (ఆసిఫాబాద్), ఎం.ఆంజనేయులు (పెందుర్తి), చిక్కాల రామచంద్రరావు (తాళ్లరేవు)* :-

పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :-

(అ) రాష్ట్రంలోని రక్షిత నీటి పథకాల నిర్వహణను ప్రభుత్వం చేపడుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో అందుకుగల కారణములెవ్వి?

పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె.విద్యాధర రావు) :- (అ) ప్రస్తుతం, వ్యక్తిగత రక్షిత నీటి సరఫరా పథకాలను సంబంధిత గ్రామ పంచాయితీలు తమ స్వంత నిధులతో ఏర్పాటు చేసి, నిర్వహించడం వాటి పూర్తి బాధ్యత. అయినప్పటికీ, కామన్ హెడ్‌వర్క్స్ (సమ్మర్ స్టోరేజి ట్యాంకులు, ఫిల్టర్లు, క్లియర్ వాటర్ పంప్రలు, పంపింగు మెయిన్లు, మిషనరీ వంటి)తో గ్రామ సముదాయాలకు వర్తించే పిసిడబ్ల్యుఎస్ పథకాల విషయంలో గ్రామ వార్డు మున్నగునటువంటి వాటి వరకు బ్యాలెన్సింగు రిజర్వాయర్ల నిర్మాణ, నిర్వహణ పనులకు శాఖ బాధ్యత వహిస్తుంది.

(ఆ) సిపిడబ్ల్యుఎస్ పథకాలను ఒక పంచాయితీ కంటే ఎక్కువ పంచాయితీలకు వర్తింపచేయడమవుతుంది. ఇటువంటి కేసులలో సింగిల్ పంచాయితీకి పనులను లేదా నిర్వహణను అప్పగించడం సమస్యగా తయారవుతున్నది. అందుచేత ఈ పనులను శాఖ చేపడుతున్నది.

శ్రీ కె.రామకృష్ణ :- రాష్ట్రంలో రక్షిత నీటి సరఫరా పథకాలు సరిగా లేకపోవడం వల్ల ఫ్లోరైడ్ నీరు త్రాగి అనేక గ్రామాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఎప్పటిలోగా ఈ గ్రామాలకు రక్షిత మంచినీటి పథకం ద్వారా నీరు అందిస్తారు. అనంతపురం జిల్లాలో దాదాపు 3వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి శ్రీ సత్యసాయిబాబాగారు అనేక గ్రామాలకు మంచినీటి సరఫరా చేశారు. వీటిని పంచాయితీ రాజ్ శాఖ వారు ఎప్పటిలోగా హ్యాండోవర్ చేసుకుంటారు. రక్షిత మంచినీటి పథకం సక్రమంగా జరగడం లేదు. పనులు పెండింగ్ పడుతున్నాయి. విలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిలకి ఇచ్చి సర్పంచులకి అప్పజెపితే వారు చేయలేని పరిస్థితులు ఉన్నాయి. వీటిని కూడా ఎం.ఎల్.ఏల ఆధ్వర్యంలో చేయడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకొంటుండా? దయచేసి మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె.విద్యాధరరావు :- అధ్యక్ష, 10,323 ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ హ్యాబిటేషన్స్‌ని ఇంతవరకు గుర్తించడం జరిగింది. వీటిలో 2800 సాంక్షన్ కాగా వాటిని పూర్తిచేయడం జరిగింది. ఇటీవల కాలంలో మరొక 10 పథకాలు ఈ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు పొందాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి టేకప్ చేయడానికి దాదాపు 3500 హ్యాబిటేషన్స్‌కి 26 ప్రాజెక్టులు ఉన్నాయి. అందులో 10 సాంక్షన్ అయినవి. 16 సాంక్షన్ కావాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వ సపోర్టివ్ ప్రాజెక్టుల రూపంలో కేంద్ర ప్రభుత్వ సహాయానికి పంపించడం జరిగింది. మొదటి దశగా 10 స్కీమ్స్ మంజూరైనాయి. రెండవ దశలో కేంద్ర ప్రభుత్వ అధికారులు రాబోతున్నారు. వారు పరిశీలన చేసి సహాయం అందిస్తామని చెప్పారు. మన రాష్ట్రానికి సంబంధించిన కేంద్రమంత్రి శ్రీ ఎర్రం నాయుడు సహాయం చేస్తానని చెప్పి హామీ ఇవ్వడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అనంతపూర్ జిల్లాలో శ్రీ సత్యసాయిబాబా సంస్థల ఆధ్వర్యంలో చేసిన స్కీమ్ గురించి చెప్పారు. వారు మాకు అప్పగిస్తామనే చెప్పారు. మేము ఏమన్నామంటే దయచేసి మొత్తం స్కీమ్ పూర్తి అయిన తరువాత, పైప్ లైన్స్ అన్ని పూర్తి చేసినాక

చేకప్ చేస్తామని చెప్పడం జరిగింది. ఇప్పటికే మన ఇంజనీర్లు ఆ స్కీమ్స్ ని పర్యవేక్షిస్తున్నారు. తద్వారా వారు అనుభవం పొందిన తరువాత హ్యాండోవర్ చేసుకొని సక్రమంగా మెయిన్‌టేన్ చేయడం జరుగుతుంది. అధ్యక్షా, గ్రామ ప్రతినిధులు ఎవరైతే గ్రామాలకు ఎన్నుకోబడ్డారో వారికి ఇస్తే బాధ్యతతో పూర్తిచేస్తారన్న ఉద్దేశ్యంతో ఆలోచనతో ఈ విలేజ్ డెవలప్‌మెంటు కౌన్సిల్‌కి ఇవ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను. కాంట్రాక్టర్లకు ఇస్తే ఎస్.ఎస్.ఆర్. మ్టుబాటుకాక సగంలో వదిలేస్తున్నారు. అందుకనే గ్రామ డెవలప్‌మెంట్ మిటీలకు ఇవ్వడం జరుగుతోంది. ఈ మంచినీటి పథకాలు సక్రమంగా మీమీ యోజకవర్గాలలో అమలు జరుగుతున్నాయా, లేదా అన్నది మాకు తెలియజేస్తే తప్పకుండా అధికారులను మందలించి ఆ స్కీమ్స్ అన్నీ సక్రమంగా పనిచేసే విధంగా మానిటర్ చేస్తాము. కేవలం అధికారుల పర్యవేక్షణే కాకుండా ఎప్పటికప్పుడు మనమందరం పర్యవేక్షించి ఒక మోడల్ పద్ధతి ద్వారా ఈ డ్రింకింగ్ వాటర్ కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

పశువైద్య విద్యాలయాన్ని ప్రారంభించుట

269-

★ *3553 - సర్వశ్రీ బి.వెంకటేశ్వరరావు (మధిర), పి.రామయ్య (నిడుమోలు), ఎన్.రాఘవరెడ్డి (నకిరేకల్), ఎన్.నరసింహారెడ్డి (నల్గొండ), ఎం.ఏ.గఫూర్ (కర్నూలు), సి.హెచ్.రాజిరెడ్డి* :- పశుసంవర్ధక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) రాష్ట్రంలో పశువైద్య విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించాలను ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలెవ్వి?

పశుసంవర్ధక శాఖ మంత్రి (శ్రీ బి.వీరారెడ్డి) :- (అ) అవునండి. ఈ ప్రతిపాదన పరిశీలనలో ఉన్నది.

(ఆ) ఈ విషయం ఇంకా ప్రాథమికదశలో ఉన్నందున వాటి వివరాలు తెలియజేయడానికి ఇప్పట్లో వీలుకాదు.

10.00 ఉ. **శ్రీ బి.వెంకటేశ్వర రావు** :- అధ్యక్షా, 'పరిశీలనలో ఉంది' అన్నారు. మొదటి దానికి 'అవును' అన్నారు. గత రెండు సార్లు చర్చ వచ్చినప్పుడు తప్పకుండా పరిశీలించి ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రక్కన వున్న తమిళనాడులో యిలాంటి విశ్వవిద్యాలయం ఉంది. పశ్చిమ బెంగాలులో కూడా ఈ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయబోతున్నారు. మన దగ్గర ఈ విశ్వ విద్యాలయం కావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. మరి ఈ ప్రాధమిక పరిశీలన ఎప్పుడు పూర్తి చేస్తారు. వివరణ యివ్వవలసిందిగా కోరుతున్నాను. దీనిని తొందరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బి. వీరారెడ్డి :- అధ్యక్షా, కొత్తగా పశువైద్య విశ్వవిద్యాలయాన్ని స్థాపించేందుకు ఎంత డబ్బు అవసరమవుతుంది? ఎంత స్థలం కావాలి? ఎక్కడ పెట్టాలనే విషయాలు పరిశీలనలో ఉన్నాయి. ఈ విషయాలను గూర్చి ముఖ్యమంత్రిగారితో చర్చించి వీలైనంత త్వరలో దానిని ఏర్పాటు చేసేందుకు నిర్ణయం చేపట్టడం జరుగుతుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వర రావు :- గతంలో కూడా యిలాగే చెప్పారు. ఎంతకాలం పరిశీలన చేస్తారు? ఎంతకాలం పడుతుంది? ప్రాథమిక పరిశీలన అన్న పేరుతో ఎన్ని సంవత్సరాలు చేస్తారు? మంత్రిగారు ఈ విషయం ఆలోచించాల్సి ఉంది. తమిళనాడులో యిది వుంది. పశ్చిమబెంగాలులో దీనిని పెట్టాలనుకుంటున్నారు. రెండు సార్లుగా పరిశీలన చేస్తాము అంటున్నారు. మరి యింకా ఎంతకాలం పడుతుందన్నది స్పష్టంగా తెలపాలి.

శ్రీ బి. వీరారెడ్డి :- గౌరవ సభ్యులు యిచ్చిన సలహాలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రిగారితో చర్చించి వీలైనంత త్వరలో ఈ విశ్వవిద్యాలయాన్ని స్థాపించడానికి ప్రయత్నం చేస్తాము.

మిన్నర్ స్పీకర్ :- సభ్యుల కోరికపై ప్రశ్న 270 (828) పోస్టుపోను చేయబడినది.

సభాకార్యక్రమము

శ్రీ పి.జనార్దన రెడ్డి :- అధ్యక్షా, మొన్న ప్యానల్ స్పీకర్ శ్రీ అప్పల సూర్యనారాయణగారు ఛైర్‌లో ఉండగా హౌస్ ఎడ్జర్న్ చేయబడింది. వారు లోపలికి వెళ్లిపోయారు. దానిపైన యిక్కడ జరిగిన సంఘటనలపై వారు బాధపడినట్లుగా మా దృష్టికి వచ్చింది. ఆరోజు మా పార్టీ తరపున ముఖ్యమంత్రిగారిని అవకాశం మాకు యివ్వవలసిందిగా అడిగాము. అలాగే ఒక సందర్భంలో హౌస్‌లో కోరం లేదని ఎడ్జర్న్ చేయమని కూడా వారిని అడిగాము. అప్పుడు వారు చేయలేదు. కానీ ఎవరో ఉన్నత వ్యక్తి ఒక స్లిప్ పంపిస్తే, హౌస్‌లో కోరం వుండగా కూడా, సభ ముఖ్యమైన విషయాన్ని గూర్చి చర్చిస్తూ ఉండగా, ఎవరో రాసిపంపిన స్లిప్ ఆధారంగా మధ్యలో హౌస్‌ను ఎడ్జర్న్ చేశారు. అప్పుడు ఒక ట్రైబల్ ఆఫీసర్‌పై ఎస్.ఐ. చేయి చేసుకోవడాన్ని గురించి గౌరవ సభ్యులు ప్రొటెస్ట్ చేస్తున్నారు. ఆ రోజు మరల ప్యానల్ స్పీకరు గారు వచ్చారు. ఆనాడు జరిగిన దానికి ఇక్కడ మా సభ్యులు ఏదో కామెంట్ చేశారని, వారు బాధ పడుతున్నట్లుగా తెలిసింది. ఎటువంటి దురుద్దేశ్యంతో ఆనాడు మా వారు అనలేదు. వారు బాధపడుతున్నట్లుగా తెలిసింది. వారిని ఆ విషయంలో పరితాపం చెందవలసిన అవసరం లేదని, వారిని బాధ పడవద్దని తమ ద్వారా కోరుకుంటున్నాము.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) :- శ్రీ అప్పల సూర్యనారాయణగారు సహృదయులు. వారు హౌసును బాగా కండక్టు చేస్తారు. దురదృష్టవశాత్తు మినిస్టరుగారు రిప్లయి చెప్పేముంది ఆయన అలా చేశారు. ఆయనకు ఆ అధికారం వుంది. వారి అధికారాన్ని మేము ప్రశ్నించడం లేదు.

మినిస్టరుగారి రిప్లయికాక ముందు ఎడ్జర్న్ చేశారని అనడం జరిగింది. ట్రైబల్ ఆఫీసరు అన్యాయానికి గురి అవుతున్నారు. కనుక అలా మాట్లాడడం జరిగింది. ఏది ఏమైనా సూర్యనారాయణగారి ఎడల గాని, చైర్ ఎడల గాని మాకు సదభిప్రాయము, గౌరవం వున్నాయి. ఆనాటి సంఘటనలకు వారు చాలా బాధ పడుతున్నారని తెలిసి మేము కూడా చాలా మూవ్ అయ్యాము. అయాం సారీ, ఆ సంఘటనకు స్పందించి వారు ఏ రకమైన నిర్ణయం తీసుకోరాదని, రాజీనామా చేయరాదని కోరుతున్నాము. వారు తిరిగి రంగంలోకి రావాలని కోరుకుంటున్నామని తమ ద్వారా మనవి చేసుకుంటున్నాము.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి (తుంగతుర్తి) :- ఆ రోజు ప్యానల్ స్పీకరు సభను ఎడ్జర్న్ చేశారు. తరువాత వెంటనే సభను ఏర్పాటు చేశారు. మాకు సభ అంటేను, ప్రత్యేకంగా ప్యానల్ స్పీకరు అంటేనూ పూర్తి గౌరవం వుంది. అందువల్ల చాలా సీనియర్ శాసనసభ్యుడు అయిన వారు ఆనాటి సంఘటనవల్ల స్పందించి రాజీనామా చేయాలని ఏదైతే కఠినమైన నిర్ణయం తీసుకున్నారో దానిని విత్‌డ్రా చేసుకోవలసిందిగా మా పార్టీ తరపున విజ్ఞప్తి చేస్తున్నాను. వారు రాజీనామా పత్రం యిచ్చారని తెలిసింది. వెంటనే వారు దానిని విత్‌డ్రా చేసుకోవలసిందిగా మనస్ఫూర్తిగా కోరుతున్నాను. ప్యానల్ స్పీకరుగానే వారిని కొనసాగించాలని మీ ద్వారా కోరుతున్నాను. సమయం యిచ్చినందుకు ధన్యవాదాలు.

శ్రీ బి.వెంకటేశ్వరరావు :- గౌరవ ప్యానల్ స్పీకరు అప్పల సూర్యనారాయణ ప్రజాస్వామ్య సాంప్రదాయాలపట్ల వాటి విలువల పట్ల విశ్వాసం వున్నవారు. ఆనాడు సభను వాయిదా వేయడం జరిగినా, వెంటనే మళ్లీ సభను ఏర్పాటు చేశారు. మా వాళ్లు ఎవరూ ఏమీ కామెంట్ చేయలేదు. అయినప్పటికీ కొన్ని సందర్భాలలో యిలా జరుగుతూ వుంటాయి. దానికి బాధపడవలసిన అవసరం లేదు. ఆయన ఆ విషయానికి బాధపడవలసిన అవసరం లేదని మా పార్టీ తరపున కోరుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- ఆ రోజు 304 క్రింద అంశం తీసుకోవడం జరిగింది. ఒక గిరిజన అధికారిపై పోలీసు అత్యాచారం గూర్చి చర్చించడం జరుగుతున్నది. మాకు స్పీకరు, డిప్యూటీ స్పీకరు, ప్యానల్ స్పీకరుపై గౌరవం వుంది. సభాధ్యక్షులపై మేము ఎటువంటి అపనిందను వేయడానికి సాహసించము. ఆనాడు నాలుగు గంటలకు చర్చ ముగిస్తామని చెప్పడం జరిగింది. చాలా స్పష్టంగా ఆ విషయాన్ని మేము వారికి చెప్పాము.

10.10 ఉ. కాని మీకు తెలుసు. నిన్నకూడా 4.00 గంటలకు ముగిస్తాము అనుకొంటే సాయంత్రం 6.00 గంటల వరకు కొనసాగుతుంది. చర్చలతో ఎంతో ఎక్కువ సమయం తీసుకోవడం జరుగుతోంది. అంతమాత్రం చేత రాజీనామా చేయాల్సిన అవసరం లేదు. బాధపడవలసిన అవసరం లేదు. అన్నిపార్టీల సభ్యుల తరపునుండీ కోరుతున్నాను. ఈరోజు సూర్యనారాయణ గారిని ప్యానల్ స్పీకర్‌గా కూర్చోబెట్టి కొనసాగించే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. దయచేసి ప్యానల్ స్పీకర్‌గా వారి రాజీనామాను అనుమతించవద్దని కోరుతున్నాను.

శ్రీ టి. గోపాల కృష్ణారెడ్డి (శ్రీకాళహస్తి) :- అధ్యక్షా, ఇది ఎట్లావుందంటే గిల్లి చిన్నపిల్లల చేతిలో చాక్‌లెట్ పెట్టినట్లు వుంది. సూర్యనారాయణగారు మూడు సార్లు నుండి ఎం.ఎల్.ఏగా, మంత్రిగా, ఉండి ఎడ్వకేటుగా పనిచేస్తూ ఎంతో సౌమ్యుడయిన వ్యక్తి. నేను కూడా ఆరోజు ఇక్కడ వున్నాను. ఆరోజు వారు చెప్పిన మాట వినే ప్రశ్న లేదు. చైర్‌మీద రెస్పెక్ట్ లేదు.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన రెడ్డి :- అది అనసరం సార్.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- స్పీకర్‌స్థానంలో ఎవరున్నా గౌరవిస్తాము. ఇది చాలా అభ్యంతరకరమయిన మాట.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి :- సూర్యనారాయణ గారు కానీ, గోపాల కృష్ణా రెడ్డిగానీ చైర్‌ను గౌరవించడం మంచి సంప్రదాయమని తెలియజేస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఆర్. చంద్రశేఖర రెడ్డి (వనపర్తి) :- మొన్న మూడు గంటల ప్రాంతంలో ఎక్స్‌టెండెడ్ సెషన్, లంచ్ లేదు. ఆ డేట్స్ ఫైనలైజ్ చేస్తూ బయట స్టే అయ్యాను. వారు సున్నితమయిన మనస్తత్వం ఉన్నవారు. సూర్యనారాయణగారు సీనియర్ మెంబర్. సబ్జక్టు మీద మాట్లాడమంటే కూడా ప్రిపేర్ కాకుండా మాట్లాడరు. అంత సున్నితంగా, జాగ్రత్తగా కార్యక్రమాలలో పాల్గొనే ఆయన ఈ విషయంలో హర్ట్ అయినట్లు రెండు రోజులనుండి సభకు రావడంలేదు. అసెంబ్లీకి వచ్చినా లోపలకు రావడం లేదు. జరిగిన దానిని మనసులో పెట్టుకోకుండా సహృదయంతో సభకు హాజరయి ఈ రోజు చైర్లో కూర్చొని సభ నడిపించే కార్యక్రమం చూడాలని మా అందరి తరపున కోరుతున్నాను.

SRI P.ASHOK GAJAPATHI RAJU :- Sir, that is the greatness of Democratic Process. Sometimes, in the heat of the moment, we do get carried away, which in turn creates a problem for the Chair. Sir, you are well experienced. I am also very, very happy that we are able to rise and express to the Chair the regrets for the inconvenience caused by us. Sir, these are the things which do take place at the heat of the moment. We all request Sri Appala Suryanarayana to withdraw his resignation as Panel of Chairmen. This is a whole hearted gesture which came from the bottom of our hearts and this is the thinking of the House Sir.

MR. SPEAKER :- It is very nice to hear such words from all Hon'ble Members. I think it is pertinent here to remind the House about the power of the Speaker. "As per Rule-16- the Speaker shall have the power to adjourn the House whenever he deems necessary but he shall not exercise his power to adjourn the House Sine Die without the consent of the House.

Provided that, when he adjourns the House for a perticular time it shall not exceed a period of one week.

Provided that, when he ajourns the House for a particular time it shall not exceed a period of one week

Provided further, that the Speaker may, if he thinks fit, call a sitting of the House before the date of time to which it has been adjourned or at any time after the House has been adjourned sine die ordinarily after giving three dany notice to the Members."

So, the Speaker's power is supreme and he can adjourn the House at any time.

Announcement

A Working lunch has been arranged from 1.30p.m. today, at Committee Hall No. 1 of the Assembly Buildings. All the Hon'ble Members are requested to attend the Lunch.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి (తాడిపత్రి) :- అధ్యక్షా, ఈరోజు నగరానికి నీళ్లు ఇస్తున్నారనే మాట పత్రికల ద్వారా తెలుస్తోంది. తెలుగుగంగ అసలు 125 కిలోమీటర్ల పొడవు కాలువ కడప జిల్లాలో ప్రారంభించి ఈ కాలువ ద్వారా కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలలో 5 లక్షల 70 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలనే తలంపుతో 83 సంవత్సరంలో కాలువ ప్రారంభించడం జరిగింది. ఆనాడు ఇది 760 కోట్లు అనుకుంటే ఇప్పుడు సుమారు 2 వేల కోట్లకు వెళ్లింది. మొదటి నుండి తెలుగుగంగ కేవలం మద్రాసుకు నీళ్లు ఇవ్వడానికే కాదు. దీనితోపాటు రాష్ట్రంలోని మూడు జిల్లాలకు సాగునీరు ఇవ్వాలనే తలంపుతో ప్రవేశపెట్టిన కార్యక్రమం. అయితే దీనికి భిన్నంగా ఈరోజు తెలుగుదేశం ప్రభుత్వంవారు రాజకీయ లబ్ధికోసం స్ట్రెయిట్‌గా తెలుగుగంగ ద్వారా మద్రాసుకు మాత్రమే నీళ్లు ఇస్తున్నారు. ఈనాడు పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్, బనకచర్ల క్రాస్, వెలుగోడు రిజర్వాయరు మూడు పూర్తి కాలేదు. దొంగదారి ద్వారా నీళ్లు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారు. 86లో కూడా రామారావుగారు ప్రయత్నం చేస్తే ఆనాడు ప్రజలు అడ్డుకొన్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రభుత్వానికి మేము చెబుతున్నాము. రాష్ట్రంలో సాగునీరు ఇచ్చిన తరువాత మద్రాసుకు నీళ్లు తీసుకుపోతామని చెబుతున్నారు. సాగునీరు ఎక్కడా ఇవ్వలేదు. మొన్న వెలుగోడుకు ముఖ్యమంత్రిగారు వెళ్లి అక్కడ జాతికి అంకితం చేశారని అన్నారు. ఎక్కడా జాతికి లేదు, అంకితం లేదు. ఆయన ఇచ్చినవి వర్షపు నీళ్లు. శ్రీశైలం నీళ్లు కృష్ణాజలాలు కాదు. అధ్యక్షా, అక్కడ నీళ్లు వదిలితే అక్కడవున్న వాగులకు వంకలకూ పోయాయి గాని తెలుగుగంగ ద్వారా ఆ కెనాల్ ద్వారా పోయే పరిస్థితి లేదు. ప్రభుత్వం మరి 25 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చామనే మాట చెబుతున్నారు. అక్కడ పంట కాలువలు లేవు. లేనప్పుడు ఏవిధంగా రైతులు వేసుకొంటారు? ప్రభుత్వం రాజకీయ లబ్ధికోసం దీనిని చేస్తోంది. నిప్పులవాగు, కుందునది, పెన్న నదుల ద్వారా మద్రాసుకు నీళ్లు తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నారు. చిత్తూరు జిల్లాలో వ్యవసాయం వున్నా అక్కడ కట్టివేసి కేవలం మద్రాసుకు త్రాగునీరు ఇచ్చేదానికి ఇన్నికోట్ల ఖర్చుపెట్టారు. ఇది రాయలసీమ ప్రజలు క్షమించరు. గత

ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ఈ ప్రభుత్వం నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ఇది బర్నింగ్ ప్రాబ్లం. చర్చ జరగాల్సిన అవసరం ఉంది. దీనికి అవకాశం ఇవ్వాలనీ, ఈ సంగతి దయచేసి చెప్పాలనీ కోరుతున్నాను. ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌కు ఇచ్చాము కాబట్టి చర్చకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

10.20 ఉ. **శ్రీ కె. రామకృష్ణ** :- మాకు కూడా రెండు నిముషాలు ఇవ్వండి. మా పార్టీ అభిప్రాయం చెపుతాము. ఈ తెలుగు గంగ విషయం వచ్చినప్పుడు మేము బడ్జెట్ పద్దులపైన మాట్లాడినప్పుడు కూడా రు. 100 కోట్ల కాకుండా రు. 200 కోట్లు ఇవ్వమని కోరడం జరిగింది. అదే విధంగా బ్రహ్మంగారి మఠం రిజర్వాయర్‌కు ఈ తెలుగు గంగకు కేటాయించిన మొత్తములో ఇన్సుర్‌మార్క్ చేయాలి. ఆ రకంగా కడప, కర్నూలు జిల్లాలలో ఉన్న రైతులకు ఒక నమ్మకం ఏర్పడుతుందని చెప్పడం జరిగింది. అయితే ఈరోజు మద్రాసుకు మంచినీరు ఇవ్వడం దాదాపు అన్ని పక్షాలు హర్షిస్తూ ఉన్నాయి. మా పార్టీ కూడా హర్షిస్తూ ఉంది. మరి కడప జిల్లాలో ఉన్న రైతుల ఆందోళనను దృష్టిలో పెట్టుకొని మనము కూడా వారికి ఇమ్మీడియట్‌గా న్యాయం జరిగే పద్ధతిలో ప్రభుత్వం వారికి క్లారిఫై చేయవలసిన అవసరం ఉంది. అయితే మద్రాసుకు మంచినీరు ఇస్తున్న ఈ శుభ సందర్భముగా దీనిని రాజకీయం చేయడం మాత్రం సమంజసం కాదు. ముఖ్యంగా నేను మనవి చేసేది ఈవేళ రైతులను రెచ్చగొట్టడానికి ఒక ప్రయత్నం జరుగుతూ ఉంది రాయలసీమ ప్రాజెక్టములో. నేను మీ ద్వారా అన్ని పక్షాలకు మనవి చేస్తున్నాను. ప్రత్యేకించి మరి గతములో ఐదేళ్లు అధికారములో ఉన్న పెద్దలకు మరింత మనవి చేస్తున్నాను. మీరు అధికారములో ఉన్నప్పుడు ఏమాత్రం చేయలేదు....

(ఇంటరప్షన్స్)

మైసూరారెడ్డిగారు మంత్రిగా ఉన్నప్పుడు ఐదేళ్లు ఏమీ చేయలేదు. అధికారం పోయిన తరువాత మా రక్తం పారుతుందని చెప్పి రెచ్చగొడుతూ ఉన్నారు. అధికారములో లేనప్పుడు మాత్రమే మీరు రక్తం పారిస్తూ ఉన్నారు. అధికారంలో ఉన్నప్పుడు రాయలసీమకు ఏమీ చేయలేదు. వీరు అధికారములో లేనప్పుడు...

(ఇంటరప్షన్స్)

MR. SPEAKER :- I am not allowing anybody. Please take your seats.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- ఏ గవర్నమెంటులో ఎంత ఖర్చయింది శ్వేతపత్రం పెట్టమనండి.

MR. SPEAKER :- Mr. P. Janardhana Reddy, I am requesting you to take your seat.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- మద్రాసుకు మంచినీళ్లు ఇచ్చేదానికి ఎవరికి అభ్యంతరం లేదు. మేము వ్యతిరేకం కాదు...

శ్రీ కె. రామకృష్ణ :- రాయలసీమకు సంబంధించి చర్చ పెట్టండి...

MR. SPEAKER :- Anyhow you can discus it later.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- గౌరవ సభ్యులకు లేవదీసినటువంటి తెలుగు గంగ సమస్య ప్రతి తెలుగువాడికి తెలిసిన సమస్యే. దాని గురించి ఎవరు భుజాలను ఎవరు తడుముకోవలసిన అవసరంలేదు. 1976లో జరిగినటువంటి అగ్రిమెంటులో కేవలం 15 టిఎమ్‌సి మద్రాసుకు మంచినీళ్ల కోసం ఆనాటి పాలకులు కాని ప్రభుత్వాలు కాని నిర్ణయం చేశాయి. 1983లో ముఖ్యమంత్రిగా ఎన్.టి. రామారావుగారు వచ్చిన తరువాతనే మన ప్రాంతములో కరువుపీడిత ప్రాంతాలను, కడప, కర్నూలు, రాయలసీమ జిల్లాలు నెల్లూరు, కడప, కర్నూలు, రాయలసీమ జిల్లాలు నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు త్రాగునీరు, సాగునీరు ఇవ్వాలనే ఉద్దేశంతోటి దానిని రీమోడల్ చేసి ఆరోజునే ఆ రాష్ట్రములో సాగునీటికోసం ప్రవేశపెట్టినటువంటి ఏకైక ప్రాజెక్టు తెలుగు గంగ అని చెప్పి గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. దాని తరువాత...

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- అగ్రిమెంటు కాపీ ఉంది. 1977...

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- ఆనాడు రాయలసీమ కోసం ఒక్క పైసా కాని ఒక్క ప్రాజెక్టు కాని నిర్మాణం చేయలేనటువంటి వారు ఈనాడు రాయలసీమ ప్రజలకోసం మొసలి కన్నీళ్లు కార్చేటటువంటి అవకాశం లేదని చెప్పి ఈ సందర్భముగా వారికి మనవి చేస్తున్నాను. కేవలం....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :- ఆయనను చెప్పనివ్వండి మీరు అడిగిన దానికి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- ఈ సంవత్సరం రాయలసీమలో 47 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చేటటువంటి ప్రోగ్రాము ఏర్పాటు చేశాము. రు. 100 కోట్లు బడ్జెటులో ప్రవేశపెట్టాము. కడప, కర్నూలు ప్రాంతాలకు కాలవలు త్రవ్వి, మీకు తెలుసు, నాగార్జునసాగర్ కట్టి 30 ఏళ్లు అయినా కూడా ఇప్పటికీ కాలవలు పూర్తికాలేదు. కేవలం మనము మద్రాసు దగ్గర రు. 512 కోట్లు వాడుకున్నాము. మనము సుమారుగా ఇప్పటికి రు. 1072 కోట్లు ఖర్చుపెట్టాము. ఈ ఒక్క సంవత్సరం రు. 100 కోట్లు ఖర్చు పెట్టాలని, రాయలసీమ ప్రాంతములో నీళ్లు ఇవ్వాలనే ఆలోచనలోటి ఈ సంవత్సరం బడ్జెట్‌లో రు. 100 కోట్లు పెట్టాము. కాబట్టి గతాన్ని కూడా మరచిపోకుండా ఎవరు కూడా దీని గురించి ఆక్షేపణ చెప్పకండి. కేవలం 3 టిఎమ్‌సి నీళ్లు ఈ రోజు మద్రాసుకు ఇస్తున్నాము. అందులో మహారాష్ట్ర 5 టిఎమ్‌సి, కర్నాటక 5 టిఎమ్‌సి, మనది 5 టిఎమ్‌సి. మన నీళ్లు ఒక చుక్క కూడా మద్రాసుకుపోయే అవకాశం లేదు. కాబట్టి గౌరవసభ్యులు రేపు చర్చలో ఎవరూ కూడా దాని గురించి ఆవేదన పడవలసిన అవసరంలేదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- ఎవరిది పోతోంది. ఆల్‌మట్టి డామ్.....

MR. SPEAKER :- You Please take your seat. Do not get irritated.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- 20 సంవత్సరాలు పట్టేటటువంటి ఆల్‌మట్టి డామ్ కాని....

MR. SPEAKER :- Please confine to the subject.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- ఈ సంవత్సరంగా 37వేల ఎకరాలు కర్నూలులో, 10వేల ఎకరాలు కడపలో ఇవ్వాలని నిర్దేశించడం జరిగింది. ఇంకా మిగిలిన ప్రాంతాలకు రు. 100 కోట్లు ఖర్చుపెట్టి ఈ సంవత్సరం రాయలసీమలో నీళ్లు ఇచ్చుకుంటూ సాధ్యమైనంతవరకు మన రాష్ట్రాన్ని మన రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

SRI P. JANARDHAN REDDY :- Sir,...

MR. SPEAKER :- I am requesting you to take your seat.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపురం) :- ఇప్పుడు ఈ సమస్య చర్చకు పెట్టలేదు. చర్చకు పెడితే అందరికీ అవకాశం ఇచ్చేవారు. వారు వారి అభిప్రాయం చెప్పారు. మన మంత్రిగారు చెప్పారు. రామకృష్ణగారు కూడా వారి అభిప్రాయం చెప్పారు. ఇంతటితో ఈ సమస్యను ఆపేయండి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- సమస్య ఏమీలేదు. ఒక సెన్‌టెన్స్ చదివి వినిపిస్తాను....

MR. SPEAKER :- I am not allowing. Let the Minister answer first.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు (మెట్‌పల్లి) :- ఈ సమస్యకు సంబంధించి రాయలసీమ ప్రాంతానికి తెలుగుగంగ నీళ్లను తీసుకొని పోవడం, తెలుగు గంగ నీటిని మద్రాసు నగరానికి మంచినీళ్ల కోసం తీసుకుపోవడం అనేది ఇది కేవలం చంద్రబాబు నాయుడుగారో లేక దివాకరరెడ్డిగారో కాదు మన అందరికి సంబంధించిన విషయమిది. శ్రీమతి ఇందిరాగాంధీ కూడా కన్న కలలు అవి. వారి నేతృత్వంలో అగ్రిమెంటు అయింది. ఏది ఏమైనా దివాకరరెడ్డిగారి ఆర్గ్యుమెంట్స్‌లో ఎస్కేప్ ఫ్యాక్టర్ అక్కడి భూమిచి కాకుండా, మిగతా లక్షలాది ఎకరాలు సాగుచేయవలసిన అవసరం ఉంది. మద్రాసుకు నీళ్లు ఇవ్వడంతోపాటు రాయలసీమ కరవు ప్రాంతాలకు నీళ్లు ఇవ్వాలనేటటువంటి ఆర్గ్యుమెంట్‌తో మేము ఏకీభవిస్తున్నాము. కాని ఈనాడు మన ఆంధ్రప్రదేశ్ ఆ నీళ్లను మద్రాసుకు అందించే సందర్భములో దానిని వ్యతిరేకిస్తున్నట్లుగా మనము ఏదో చర్చ చేయడం అది సమంజసం కాదు. శ్రీమతి ఇందిరాగాంధీ, శ్రీఎన్.టి.రామారావు వారందరి అభిప్రాయానికి భిన్నముగా ఉంటుంది కాబట్టి దివాకర రెడ్డిగారు చెప్పిన విషయం కానివ్వండి, మంత్రిగారు చెప్పిన విషయం కానివ్వండి ఖచ్చితముగా దానికి వేరే సమావేశం ఏర్పరచండి. రాయలసీమలో లక్షలాది ఎకరాలకు సైమల్‌టేనియస్‌గా సాగుచేయడంకోసం తగు చర్యలు ప్రభుత్వం తీసుకొనే హామీ ఇవ్వాలని, ఇస్తే అందరికి సంతోషంగా ఉంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జె.సి.దివాకరరెడ్డి :- కె.ఎన్. శంకరరావు, డెప్యూటీ సెక్రటరీ, ఇరిగేషన్, మహారాష్ట్ర, విజయరాఘవన్, డెప్యూటీ సెక్రటరీ, తమిళనాడు, గోపాలకృష్ణ, డెప్యూటీ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్, ఆనందకృష్ణ, కర్ణాటక అట్లాగే పి.సి. పాటిల్, అగ్రికల్చర్ ప్రమ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు అగ్రిమెంటు 1977 అక్టోబర్ 28న ప్రాసివ దానిలో చెప్పారు.

MR. SPEAKER :- Any how, tomorrow, there is going to be a Short Discussion on this. Please take your seat.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- మంత్రిగారు సభను తప్పుత్రోవను పట్టిస్తున్నారు.

10.30 ఉ. శ్రీ ఎన్. నరసింహారెడ్డి (నల్గొండ) :- అధ్యక్షా, తెలుగుగంగకు సంబంధించి గతంలోనే వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికీ, అదేవిధంగా మద్రాసుకు నీళ్లు ఇవ్వాలని ఒప్పందం ఉంది. ఆనాటి ప్రధాన మంత్రి, మన ముఖ్యమంత్రి, అదేవిధంగా తమిళనాడు ముఖ్యమంత్రి - ఈ ముగ్గురి మధ్య ఒప్పందం జరిగింది, ఆనాడు చెక్ కూడా తీసుకొన్నారు. మహారాష్ట్రనుంచి 5 టిఎంసిలు, కర్ణాటక నుంచి 5 టిఎంసిలు, ఆంధ్రప్రదేశ్ నుంచి 5 టిఎంసిలు - మొత్తం 15 టిఎంసిల నీటిని మద్రాసుకు ఇవ్వాలని బచావత్ ట్రిబ్యునల్‌లోనే పేర్కొనడం జరిగింది. ఆ తరువాత ఎన్.టి. రామారావు ప్రభుత్వంపోయి, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆ ఎగ్రిమెంటును గౌరవిస్తూ వారి దగ్గరనుంచి డబ్బు తీసుకొని ఈ ప్రాజెక్టును పూర్తిచేయడానికి ప్రయత్నం చేశారు. ఎగ్రిమెంట్‌లో భాగంగానే వారికి నీళ్లు ఇవ్వడం జరుగుతోంది, దానిని మేము బలపరుస్తున్నాం. అదేవిధంగా రాయలసీమకు నీరు ఇవ్వడం జరగుతుందని ప్రభుత్వం ప్రకటించింది, ప్రభుత్వం ఆప్రకటనకు కట్టుబడి కడపకు, మిగతా ప్రాంతాలకు నీటిని సరఫరా చేయడానికి ప్రాజెక్టులను పూర్తిచేయడం జరుగుతుంది కాబట్టి ఆ సమస్య పరిష్కారమవుతుంది. అందువల్ల ఈ అంశాన్ని రాజకీయం చేయవలసిన అవరం లేదు. గతంలో విజయభాస్కర రెడ్డిగారు వుండగా తెలుగుగంగ ద్వారా మద్రాసుకు నీరు ఇవ్వాలని ఎన్నో సందర్భాలలో చెప్పారు. కాబట్టి ఈనాడు దానిని వక్రీకరించి ఈ దేశ ప్రజలూ, రాష్ట్ర ప్రజలూ అపార్థం చేసుకొనేవిధంగా చర్చించడం మంచిది కాదు. పరిస్థితిని యథాతథంగా తెలియజేయడం అవసరం...

(కాంగ్రెస్ పక్షం నుంచి అంతరాయము)

శ్రీ పి. జనార్దనరెడ్డి :- అధ్యక్షా :-

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :- అధ్యక్షా, నీళ్లు రాజకీయం చేస్తున్నారు, తెలంగాణాకు, రాయలసీమకు అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ....

శ్రీ పి. జనార్దనరెడ్డి :- మీరు రాజకీయం చేస్తున్నారు...

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :- మాకు అన్నీ తెలుసు. కాంగ్రెస్ పార్టీ చరిత్ర ఉంది...

మిస్టర్ స్పీకర్ :- ప్లీజ్, ప్లీజ్ - ఇక్కడ నేను ఉన్నాను....

శ్రీ గాదె వెంకటరెడ్డి :- ఈ పద్ధతి బాగాలేదు. ప్రభుత్వం చెప్పవలసింది చెప్పాలి కాని వారు మధ్యలో ఈవిధంగా చెప్పడం మంచిదికాదు...

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :- మా అభిప్రాయం చెప్పే హక్కు మాకు ఉంది...

(Interruptions)

SRI GADE VENKATA REDDY :- Sir, nobody has any objection for giving water to the Madras City. Instead of misleading the House, he can say that.

MR. SPEAKER :- Just now, you all spoke about the problems faced by the Chair. What is the use of repeating them again?

శ్రీ ఆర్. దామోదరరెడ్డి :- అధ్యక్షా, మీకు సహకరించేందుకు ప్రయత్నం చేస్తున్నాం. తెలుగుగంగ ద్వారా ఈరోజు మద్రాసుకు నీళ్లు ఇస్తున్నారు, చాలా సంతోషం. మద్రాసుకు నీరు ఇవ్వవలసిన అవసరం ఉంది. అందుకు అగ్రిమెంట్ కూడా ఉంది. అయితే రాయలసీమ ప్రజలలో అపోహ ఉంది. మా ప్రాంతం ద్వారా నీరు పోతున్నది కాని కరువు ప్రాంతమైన మా ప్రాంతానికి వ్యవసాయం కోసం నీరు ఇవ్వడంలేదని ఆందోళన చెందుతున్నారు. కాబట్టి దీనిపై చర్చపెట్టండి...

MR. SPEAKER :- Please take your seat. I already tol....

శ్రీ ఆర్. దామోదరరెడ్డి :- మేము కోరేది చర్చ పెడితే ఈ సమస్య పరిష్కారమవుతుంది...

MR. SPEAKER :- There is going to be a discussion on the Backward Areas in the State tomorrow. You can discus the same in that. I have already put it for tomorrow.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, ఒక సబ్మిషన్, మద్రాసు సిటీకి నీళ్లు ఇవ్వడానికి మేము వ్యతిరేకం కాదు, మేము గతంలో కూడా చెప్పడం జరిగింది. ఆనాటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ, శంకుస్థాపన చేసిన సంగతి మనందరికీ తెలుసు. బచావత్ ఎవార్డ్ వచ్చిన తరువాత 1976లోనే కర్ణాటక నుంచి 5 టిఎంసిలు, మహారాష్ట్రనుంచి 5 టిఎంసిలు, ఆంధ్రప్రదేశ్‌నుంచి 5 టిఎంసిల నీటికి మద్రాసుకు ఇవ్వాలన్న నిర్ణయం జరిగింది. అయితే ఆ సిటీని క్లోజ్‌డ్ ఛానల్‌ద్వారా తీసుకురావాలని మద్రాసువారు కోరడం జరిగింది. అయితే ఈ విషయంలో ప్రభుత్వం 1976 నుంచి చర్చలు జరిపి 1977లో ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. మేము క్లోజ్‌డ్ ఛానల్‌ద్వారా పంపితే మధ్యలో రైతులు పగలగొట్టి నీటిని ఇరిగేషన్‌కు వాడుకొంటే అందుకు మేము బాధ్యులంకాదు, అందువల్ల ఓపెన్ ఛానల్‌ద్వారానే నీటిని పంపుతామని చెప్పడం జరిగింది. ఆ ప్రకారం 1977లో ఎగ్రిమెంట్ జరిగింది. మద్రాసుకు నీరు తీసుకుపోవడంతోపాటు వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమలోని 5 లక్షల ఎకరాలకు కూడా సెమ్ల్టేనియస్‌గా నీటిని ఇవ్వాలని ఎగ్రిమెంట్ జరిగిన విషయం మీ దృష్టికి తెస్తున్నాను....

మిస్టర్ స్పీకర్ :- డిస్కషన్‌కు ఎలా చేయడం లేదు...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- డిస్కషన్ కాదు, క్లారిఫికేషన్ ఇస్తున్నాను, ఎలా చేయండి. 1977, అక్టోబర్ 28వ తేదీన న్యూఢిల్లీలో ఎగ్రిమెంట్ జరిగింది. అప్పుడు వున్న గోపాలకృష్ణన్, సెక్రటరీ, ఇరిగేషన్ అండ్ పవర్ డిపార్ట్‌మెంట్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, కె. శంకరరావు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇరిగేషన్, మహారాష్ట్ర గవర్నమెంట్, అదేవిధంగా ఆనందకృష్ణ, కమిషనర్ అండ్ సెక్రటరీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ వర్క్స్ అండ్ ఎలక్ట్రిసిటీ, గవర్నమెంట్ ఆఫ్ కర్నాటక,

విజయ రాఘవన్, కమిషనర్ అండ్ సెక్రెటరీ, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్, గవర్నమెంట్ ఆఫ్ తమిళనాడు, వీరి మధ్య ఎగ్రిమెంట్ జరిగింది. ఓపెన్ ఛానల్‌ద్వారా తీసుకువెళ్లాని ఎగ్రిమెంట్ జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున కూడా ఎగ్రిమెంట్ అయింది, వారు ఒప్పుకోవడం జరిగింది. అందులోని రెండు పాయింట్స్ చదివి వినిపిస్తాను...Sir, that draft agreement was ratified by the Govt. of Andhra Pradesh. It says:

"The agreement confirmed only to the scheme of taking 15 TMC of water, to the Madras City. They restricted to use applicable only between the agreed off-take point line channel upto Somasila and do not in any way affect the rights of the state of Andhra Pradesh to utilise the water of Krishna River for its irrigation and other conceptive uses in any area in future in confirmity with the decision of the Krishna Water Tribunal".

మద్రాసు సిటీతో పాటు రాయలసీమకు కూడా ఇరిగేషన్‌కొరకు నీటిని ఇవ్వాలని ఒప్పందం జరిగింది. ముఖ్యమంత్రిగారు వేలుగోడు ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తూ కూడా ఈ విషయం చెప్పారు. కాని ఈరోజున డైరెక్టుగా మద్రాసుకు డెరెక్టుగా నీటిని తీసుకువెళ్లడం జరుగుతోంది, కాని రాయలసీమకు మాత్రం ఎందుకు నీరు ఇవ్వడంలేదని మేము అడగడం జరుగుతోంది. మద్రాసుకు నీరు ఇస్తే మేము అభ్యంతరం చెప్పడంలేదు, కాని రాయలసీమకు నీరు ఇవ్వకుండా నిప్పులవాగు ద్వారా డైరెక్టుగా మద్రాసుకు తీసుకువెళ్లడమే అభ్యంతరకరమైన విషయం...

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :- చర్చలేదు కదా, ఏమిటిది?...

10.40 ఉ. శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- అధ్యక్షా, 15మే, 1983న, మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆనాటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ సమక్షంలో 15 టి.ఎం.సి.ల కృష్ణావాటర్‌ని మెడ్రాస్‌కు తరలించడమే కాకుండా ఈ ప్రాంతంలో గల కరువు పీడిత ప్రాంతాలకు నీరు అందించేందుకు గాను ముఖ్యంగా - 2.75 లక్షల ఎకరాలకి కడప, కర్నూలు జిల్లాలలో, 3 లక్షల ఎకరాలకి నెల్లూరులో ఇచ్చేందుకు గాను చెక్స్ మార్చుకున్నారు. అగ్రిమెంట్ చేసుకున్నారు. రూల్స్, రెగ్యులేషన్స్ ప్రకారం చేసుకున్నారు. వర్క్స్ లెట్ అవుట్ చేశారు. ఈ సంవత్సరం రు. 100 కోట్లు పెట్టి రాయలసీమకు వాడుకోవాలనేది ఆలోచిస్తున్నాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన రెడ్డి :- ఎప్పుడిస్తారు? కడప, కర్నూలుకి ఇవ్వాలి. ఎన్ని ఎకరాలకు ఇస్తున్నారు? అగ్రిమెంటుకి నిలబడతారా, లేదా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- ఒక మాట చెబుతున్నాను. తెలుగు గంగ గురించి మాట్లాడే నైతిక హక్కులేదు. తెలుగుగంగ ప్రారంభించింది మేము. పూర్తి చేసింది మేము. నీరు ఇచ్చేది మేము. వారికి హక్కు లేదు. రాయలసీమలో ఆదుకోడానికి ఎట్టి అనుమానం లేదు. తప్పకుండా ఆదుకుంటాము.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :- 1977లో వారెక్కడున్నారో చెప్పమనండి. పేరు పెట్టుకున్నారు.

(ఇంటరప్షన్స్)

MR. SPEAKER :- "Implementation of Kalwakurthy Lift Irrigation Scheme in Mahaboobnagar District" was postponed at the request of the Minister.

రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకుని వచ్చిన విషయములు:

(1) మెదక్ జిల్లా శివంపేట మండలంలో పేదల ఆధీనంలోగల వందలాది ఎకరాల భూమిని భూదురాక్రమణదారులు అధికారులతో కుమ్మక్కై ఆక్రమించుకొనుటను గూర్చి.

(2) మెదక్ జిల్లాలోని కంది గ్రామంలో శ్రీ పట్వాల మహారాజు నుండి భూసంస్కరణల చట్టం క్రింద సేకరించిన మిగులు భూమిని పేదలకు దళితులకు పంపకం చేయకుండుటను గూర్చి ఆ భూమిని భూదురాక్రమణ దారులు ఆక్రమించుటగూర్చి.

మిస్టర్ స్పీకర్ :- ఇప్పుడు రెండింటిని కలిపి డిస్కషనుకు తీసుకుందాము.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :- అధ్యక్షా, మీ ఆదేశం ప్రకారం కొన్ని విషయాలు టైం పాటించి చెబుతాను. శివంపేట మండలంలో గుండ్లపల్లిలో సర్వే నెం. 132, 143, 224లలో 436.26 ఎకరాల భూమి 13126 ఫసలీలో, నేత్వారీలో, వసూలు బాకీలో ఇది గవర్నమెంట్ భూమి అని స్పష్టంగా రాసి ఉంది. ఈ భూమిని తరువాత నారాయణ ప్రసాద్‌గారు హైదరాబాదు నుంచి ఉద్భవించి కాజేయడానికి వచ్చారు. వారికేరికార్డూ లేదు. పట్టాలు లేవు. సంబంధం లేదు. లేకపోయినా హైదరాబాదులో రఘునాథ ప్రసాద్ అనే చుట్టం ఉంచే అతడిని పిలిచి రిజిస్టర్ చేసుకున్నారు. గవర్నమెంట్ ల్యాండ్‌ని రిజిస్టర్ చేసుకున్నారు. రఘునాథ ప్రసాద్ మరణించిన తరువాత రఘునాథప్రసాద్‌కి కూడా కాలేదు. ఆ పట్టా యధావిధిగా ఉంది. 1955-56 ఫసలీలో పేర్లు వ్రాసి పట్టా చేశారు. కానీ భూసంస్కరణల చట్టానికి అనుగుణంగా 1973లో డిక్లరేషన్ ఇచ్చారు. ఇది గవర్నమెంట్ ల్యాండ్. వారు డిక్లరేషన్ ఇచ్చిన తరువాత ఎటువంటి విచారణ చెయ్యలేదు. భూమి ఎవరిదో, ఎవరికి సంబంధమో చూడకుండా లేం లేకుండానే 10 ఎకరాల భూమిని సర్ప్లస్ చేసి, మిగతా భూమికి పట్టాచేశారు. దానిని ఆధారంగా అప్పటి కలెక్టరు విచారణ చెయ్యకుండానే పక్షపాత వైఖరితో వారికి పోడు చెయ్యడానికి డైరెక్ట్‌గా రాయడం జరిగింది. ఇది సంపూర్ణంగా చట్ట వ్యతిరేకం. నేను స్పష్టంగా చెబుతున్నాను. అప్పుడు గల గవర్నమెంట్ దోహదం చెయ్యడం, కలెక్టర్ పక్షపాత ధోరణి ఇవన్నీ ఉన్నాయి. ఇందులో సుమారు 134 మంది సేద్యం చేస్తున్నారు. వారంతా పేదలు, దళితులు, బలహీన వర్గాల వారు. బావులు

త్రవ్వుకుని, సేద్యం చేస్తున్నారు. ఎప్పటి నుంచో చేస్తున్నారు. గవర్నమెంట్‌ల్యాండ్ కనుక వెంటనే విచారణ చేసే బాధ్యత ప్రభుత్వం మీద ఉందని మనవి చేస్తున్నాను.

రెండవది. దొంతిలో 136 సర్వే నెంబరులో 177 ఎకరాల 31 కుంటలు ఉంది. పహానీలో ఉంది. మక్తాలో ఉంది. 'సిన్న'లో ఉంది. ప్రభుత్వ భూమిగా ఎందులో చూసినా వుంది. ఇదెక్కడికి పోయిందో తెలియదు. ఎక్కడుందని నేను అడుగుతున్నాను. అక్కడ దేవాదాయ భూములున్నాయి. 65 ఎకరాల 29 కుంటలు ఉంది. బెంపుల్ పేరుతో రిజిస్టర్ చేసుకున్నారు. దేవాలయ శాఖ వారు చేసుకున్నారు. 177 ఎకరాల భూమిలో 1984లో దేవాదాయ శాఖ వారు కూడా ఆక్రమణ మొదలుపెట్టారు. పేదలు ఉన్నారు. గవర్నమెంట్ ల్యాండ్. సగం గవర్నమెంటుది. సగం మక్తా ల్యాండ్. దానిని కూడా దేవాలయ శాఖవారు ఆక్రమణ చెయ్యడానికి పూనుకున్నారు. అందులో 109 మంది పేదలు సేద్యం చేస్తున్నారు. బావులు త్రవ్వుకున్నారు. దళిత వర్గాలకు చెందిన వారు. దేశ్‌ముఖ్ అనే ఆయన 10వేల ఎకరాలు ఉన్న వ్యక్తి. అతను ఈ గందరగోళం అంతా సృష్టిస్తున్నారు. ప్రభుత్వ భూమి కనుక పేదలు సేద్యం చేసుకుంటున్నారు కనుక వారిని రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది.

మూడవది. ఇదెంత ఘోరంగా ఉందో అర్థం చేసుకోవాలి. రత్నాపూర్‌లో సర్వే నెం. 210, 218, 269లలో 269 ఎకరాల 33 గుంటలు ఇప్పటికి కూడా ప్రభుత్వ భూమిగా ఉంది. సేత్వారీలో ఉంది. వసూలు బాకీలో ఉంది. రత్నాపూర్, పిల్లుట్లలో 222 సర్వే నెంబరులో 344 ఎకరాల 34 గుంటలు సర్కారు భూమి. నర్సాపూర్ నుంచి వచ్చారు. సుమారు 12 మంది భూ ఆక్రమణదారులు వచ్చి అక్కడున్న గ్రామ పరిపాలనాధికారులను కూడగట్టుకుని 55-56లో మక్తా భూమి అని వ్రాసుకున్నారు. దాని మీద అప్లయ్ చేశారు. తెలంగాణా ఇనాం అబాలిషన్ యాక్ట్ క్రింద 12 మంది అప్లయ్ చేశారు. చేస్తే ఆర్.డి.వో రిజెక్ట్ చేశారు. కలెక్టర్ రిజెక్ట్ చేశారు. హైకోర్టు డిస్‌మిస్ చేసింది. కానీ ఆ 12 మంది భూ ఆక్రమణదారులు ఏం చేశారంటే ఇనాం అబొలిషన్ యాక్ట్ క్రింద పట్టాలు తీసుకున్నారు. ఆర్.డి.వో. సంతకం లేదు. ఆయన మోర్ (స్టాంప్)తో తీసుకున్నారు. ఎంత మోసం జరిగిందో అర్థం చేసుకోవాలి. 112 మంది బావులు త్రవ్వుకున్నారు, సేద్యం చేసుకుంటున్నారు. బోర్స్ వేసుకున్నారు. కనుక ఇది కూడా విచారించాలి.

నాలుగవది. నర్సాపూర్ కేంద్రంలో సర్వే నెం. 734లో 43 ఎకరాల భూమి ఉంది. సేత్వారీలో గవర్నమెంట్ భూమి ఉంది. వసూలు బాకీ క్రింద కూడా గవర్నమెంట్ ల్యాండ్‌గానే ఉంది ఇప్పటికీ అంతే. 11 ఎకరాలను అన్యాక్రాంత గల వారికి అప్పటి తహసిల్దారు పట్టాలిచ్చారు. 734 (2) అని వేసి మక్తా అని రాశారు. తెలంగాణా ఇనాం అబాలిషన్ యాక్ట్ క్రింద 54-55-56-57 లలో పట్టాలు పొందడానికి పూనుకున్నారు ఇదెంత ఘోరమో అర్థం చేసుకోవాలి. ఈ భూబకాసురులను ఏవిధంగానయినా పూర్తిగా వెళ్లగొట్టాలి. ఈ రికార్డ్ అంతా పరిశీలించాలి. లోతుగా పరిశీలించాలి. హౌస్ కమిటీ వేస్తే రిపోర్టు తయారుచేసి,

ప్రభుత్వానికి అందిస్తారు. దానిని బట్టి చర్యలు తీసుకోవచ్చు. అయిదవది. మరొక 304 అంశం క్రింద వచ్చింది. దీని చరిత్ర చెబుతాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :- రెండు 304 అంశాల మీద కలిపి తీసుకుందాము.

10.50 ఉ. *శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి* :- పాటియాల మహారాజుగారి 300 ఎకరాల భూమి చాలా విలువైనది. హైదరాబాదు టు సంగారెడ్డి పోయే మార్గంలో మెయిన్ రోడ్ మీద ఉంది. ఒక ఎకరానికి లక్ష రూపాయలు వస్తాయి. కాని ఎలాంటి తీర్పు ఇచ్చింది? 148 ఎకరాల 74 గుంటలు మిగులు భూములని సరెండర్ చేయమని అంటే దాని పర్యవసానంగా సరెండర్ చేశారు. 25.2.76న గవర్నమెంటు ఆధీనంలోకి తీసుకుంది. అయితే అప్పుడే దానిని పేదవారికి పంచినా, ప్రభుత్వం తీసుకుని కార్యక్రమం నిర్వహించినా భూమి దక్కేది. సరెండర్ చేసిన భూమిపైన రంగంలో షంషీర్ గంజ్‌లో స్టేట్ బ్యాంగ్ ఆఫ్ ఇండియా ఉంది. ఈ భూమిని కాజేయడానికి మొదలు పెట్టారు. వారు అపీల్ చేశారు. సరెండర్ చేసిన భూమి మాకు బాకీ ఉన్నారని సుమారు రు. 5,74,618లకు మాకు ఈ భూమి కావాలని మా ఆధీనంలో ఉన్న భూమి అని అపీల్ చేశారు. చట్ట విరుద్ధం. ఎప్పుడయితే సరెండర్ చేసిన ల్యాండ్ ఉంటుందో అది డిక్రీ కాని లేకుంటే ఇతరత్రా కార్యక్రమాలు కాని రావడానికి వీలులేదు. ఇంకా మిగులు భూమి 150 ఎకరాలు ఉంది. దాని మీద డిక్రీ తీసుకోవచ్చు. మినహాయింపు చేసుకోవచ్చు. కాని ఒక్క ఎకరానికి లక్ష రూపాయలు విలువ వచ్చే దానినిఅపీల్ చేసి కోర్టు నుంచి ఏమి ఆర్డర్ తీసుకున్నారు? ఎకరానికి రు. 3,600లు ప్రైవేట్ ప్రకారంగా విక్రయించామన్నారు. మిగిలినది పోగా దానిలో తేలినది ఈ సరెండర్ చేసిన ల్యాండ్ కూడా ఇవ్వమన్నారు. చాలా ఘోరమైన విషయం. లక్ష రూపాయల విలువ గల భూమి. ఇవన్నీ రికార్డులను పరిశీలన చేసి దీనికోసం మీరు హౌస్ కమిటీ వేస్తే భూ బకాసురులు చట్ట విరుద్ధంగా ఆక్రమణ చేసినా కాని, సరెండర్ చేసిన ల్యాండ్ కాని పరిశీలన చేసి ఒక రిపోర్టు తయారు చేసి సమగ్రమైన రిపోర్టు చేయడానికి, ప్రభుత్వానికి అందించడానికి, ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి అవకాశం కలుగుతుంది. మంత్రిగారు ఎలాంటి సంశయం లేకుండా హౌస్ కమిటీకి ఒప్పుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను. ఈ సెషన్‌లో మీరు స్పీకర్‌గా ఉండడం భూ బకాసురులు ఎక్కడయితే ఉన్నారో వారి నుంచి భూమి బయటకు రావడం, వేలాది ఎకరాల భూమి బయటకు రావడం, మంత్రిగారు సకాలంలో స్పందించి హౌస్ కమిటీలకు ఒప్పుకోవడం హౌస్‌లో ఇది చారిత్రాత్మకమైన విషయంగా నేను భావిస్తున్నాను. వేలాది ఎకరాల భూమి భూ బకాసురుల నుంచి మనం తీసుకుని పేద వారికి పంచే అవకాశం మనకు కలిగింది. మీకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ప్రధానంగా ఇందులో కూడా మంత్రిగారు స్పందించి వెంటనే హౌస్ కమిటీకి ఒప్పుకుంటే బాగుంటుంది. అస్సీ పరిశీలన చేసి భూ బకాసురుల నుంచి భూమిని తీసుకుని పేదవారికి బలహీన వర్గాల వారికి, దళితులకు, వారి కుటుంబాల అభివృద్ధికి మనం అందరం కృషి చేయవలసిన బాధ్యత ఉంది. మంత్రిగారు హౌస్ కమిటీకి ఒప్పుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. పురుషోత్తమ రావు :- అధ్యక్షా, మెదక్ జిల్లాలో శివంపేట, నర్సాపూర్ మండలాల్లోని భూమి గురించి గౌరవ సభ్యులు ఇచ్చిన 304 నోటీసుకు ప్రభుత్వం ఇచ్చిన ఆన్సర్‌లోనే ఉంది. ఏవిధంగా మానివ్యులేట్ చేయడం జరిగింది. 1954-55 వరకు ప్రభుత్వ భూమిగా ఉండి తరువాత పట్టా భూములుగా మారి సీలింగ్ యాక్ట్‌లో డిక్లేర్ చేసుకున్నట్లు ఉన్న వైనం. అది మొదటి నుంచి కూడా అసలు కాస్తున్నారా. లేదా? ఆరోజు సీలింగ్‌లో డిక్లేర్ చేసినప్పుడు ఒక దిక్కు పట్టాలు అయ్యాయి. 10 ఎకరాలు సీలింగులో విడిచిపెట్టినా కాంపెన్సేషన్ కూడా ఇవ్వడం జరిగింది. క్లియర్ కట్‌గా రెవిన్యూ డిపార్ట్‌మెంట్ ఇదే కాదు ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో 38 వేల ఎకరాల మేరకు ల్యాండ్ విషయంలో కాని అప్పుడున్న ప్రభుత్వ అధికారులు, విలేజ్ అధికారులు కుమ్మక్కయ్యారు. కాస్తులేని వారు ఒక దిక్కు రైతులు కబ్జా చేస్తారు. కాస్తు లేని వారు హైదరాబాదులో ఉన్న వారు పోయి పట్టాలు తెచ్చుకునే పరిస్థితి దాపురించింది. రత్నాపూర్ విలేజ్ దానిలో ఇవన్ని క్లియర్‌కట్‌గా ఉన్నాయి. ఇదివరకు భూముల మీద హౌస్ కమిటీ చేశారు. మంత్రిగారు అనేక విషయాలు చెప్పారు. ఇది కూడా థరోగా చేసి కాస్తులో ఉన్న పేద రైతులకు ప్రొటెక్షన్ కల్పించాలని కోరుతున్నాను. విఠల్‌రెడ్డిగారు చెప్పినట్లు పాత హౌస్ కమిటీకి అప్పచెబుతారో లేక కొత్త హౌస్ కమిటీ వేస్తారో వేసి ఎస్.సి. ఎస్.టి. వారి హక్కులను కాపాడాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :- అధ్యక్షా, మెదక్ జిల్లాలో శివంపేట మండలానికి సంబంధించి గుండ్లపల్లి గ్రామంలో 436.26 ఎకరాల పోరంబోకు భూమిని పట్టాభూములుగా సృష్టించి రఘురాజ్ ప్రసాద్ అనే అతను వారసత్వంలో కాజేయాలని ప్రయత్నం చేశారు. రికార్డులన్నీ తారు మారు చేసి స్థానిక పట్వారీలు భూ కబ్జా దారులు అందరూ కలసి ఈ ప్రయత్నం చేసి భూమి ఆక్రమణ చేయడానికి ప్రయత్నం చేశారు. శ్రీధర్ రాజ్ ప్రసాద్ అనే అతను ఏ సంబంధం లేకుండా రికార్డులలోకి ఎలా వచ్చారు? నరహరి ప్రసాద్ నుండి కొనుగోలు చేసినట్లు ఆయనకు వారసులు ఉన్నట్లు పేరు మార్పిడి చేసి తద్వారా ఈ భూమిని కాజేయాలని ప్రయత్నం చేశారు. దాని విషయంలో సమగ్రమైన విచారణ చేయవలసిన అవసరం ఉంది. అదే విధంగా ఈ భూమికి 134 మంది దరఖాస్తు చేసుకుని వీరి స్వాధీనం చేసినట్లు ఉంది. వీరు కొనుగోలు చేశారో, అమ్మితే కొనుక్కున్నారో కాని అర్హులైన పేద వారు భూమిలో ఉన్నారని మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో పేర్కొనలేదు. ఒకవేళ నిజమైన పేద వారు భూమలో అంటే వారికి భూమి ఇవ్వవలసిన అవసరం ఉంది.

దొంతి గ్రామంలో 177 ఎకరాలు బంచరాయి భూమి అయితే వేణుగోపాల స్వామిదేవాలయం పేరు మీద ఉన్నట్లు రికార్డు చేశారు. ఈ భూమి దేవాలయానికి సంబంధించిన వారు కొంత మంది అమ్ముతుంటే రిజిస్టరు చేసినట్లుగా ఉంది. దీని విషయం చాలా జాగ్రత్తగా విచారణ చేయవలసి ఉంది. అదే విధంగా రత్నాపూర్ 269 ఎకరాలు రెండు సర్వే నెంబర్లలో ఈ భూమి ఉన్నందువల్ల రత్నాపూర్ భూమి 65 మంది సాగుచేస్తున్నట్లు రిపోర్టులో వ్రాయడం జరిగింది. పి. రామయ్య మరో 9 మంది కలసి మాకు పట్టా కావాలని కోర్టుకు వెళ్లారు.

ఆర్.డి.ఒ. కు అపీల్ చేశారు. ఆర్.డి.ఒ. కాని హైకోర్టు కాని ఎలాంటి హక్కులు లేవని స్పష్టంగా రిపోర్టు చేసింది. పేళ్ల పేరు మీద రికార్డులు మార్చమని అన్నారు. తిరిగి హైకోర్టులో అపీల్ చేస్తే వారు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వకుండా విచారణ చేయమని మాత్రం చెప్పింది. ఇది ఎమ్.ఆర్.ఒ దగ్గర విచారణ గురించి ఉంది. విచారణ పేరుతో వారి పేర్లు రికార్డు చేసి వారికి హక్కులు జరిగే విధంగా చేయకుండా దీనికి ప్రత్యేకమైన అధికారుల ద్వారా బంచరాయ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని అర్హులైన వారికి పేద వారికి ఈ భూమి దక్కేట్లుగా చేయవలసిన అవసరం ఉంది.

పిల్లుట్లలో 222 సర్వే నెం.లో 210 ఎకరాల భూమి ఉంది. దీనికి సంబంధించి కూడా అదే పరిస్థితి ఉంది. దీని విషయంలో పరిశీలన చేయాలి. నర్సాపూర్‌లో 734 సర్వే నెం.లో 47 ఎకరాల భూమిని కబ్జా చేసుకోవడం కోసం సబ్ డివిజన్ చేసి ఒక భాగాన్ని కాజేయాలనే ప్రయత్నం చేశారు. అదే విధంగా దీనిలో [illegible] అధికారులు ఎంక్వయిరీ చేసిన తరువాత బ్రహ్మారావు, నాగేశ్వరరావు అక్రమంగా ఉన్నారనీ, అనర్హులని రిపోర్టులో పేర్కొన్నారు. వారిని ఆ భూమి నుంచి ఎవిక్ట్ చేయవలసిన అవసరం ఉంది. ఈరోజు వరకూ ఎవిక్ట్ చేయకుండా రికార్డులో మాత్రం తొలగించామన్నారు. ఈ భూమికి వారు అనర్హులుకాబట్టి అది ప్రభుత్వ స్వాధీనంలో ఉందా, లేక ఎవరి స్వాధీనంలో ఉన్నదో మంత్రిగారు దానికి సంబంధించి వివరణ ఇవ్వలేదు, ఇవ్వాలి. ఈ భూములు ఇట్లా ఉండడం వల్ల క్రింది స్థాయిలో అధికారులు తారుమారు చేసే అవకాశం ఉంది. స్పెషల్ ఆఫీసర్ ద్వారా మొత్తం రికార్డులు పరిశీలన చేసి ప్రభుత్వ స్వాధీనం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇప్పుడున్న హౌస్ కమిటీకి దీనిని నివేదించి సమగ్రమైన విచారణ జరిపించి పేద వారికి ఇవ్వవలసిదిగా కోరుకుంటున్నాను.

11.00 ఉ. **శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు** :- అధ్యక్షా, ఇందులో వున్న రెండు 304 లు విషయంలో రెండు సూచనలు చేస్తాను. మెదక్ జిల్లాలోని శివంపేట, నర్సాపూర్ మండలాల్లోని భూముల విషయంలో ప్రభుత్వం చాలా స్పష్టంగా వివరించింది. ఖాస్రా పహాని ప్రకారం 1954కు ముందు ఈ భూములు ప్రభుత్వ భూములుగా వున్నాయి. ఒక వ్యక్తి ఈ భూములను తన పట్టా భూములుగా చిత్రీకరించి లక్ష రూపాయలకు మరొక వ్యక్తికి అమ్మి, రెండు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ క్రియేట్ చేయడంవల్ల లిటిగేషన్ ప్రారంభమైనది. ప్రభుత్వం వుద్దేశం ఏమయినప్పటికీ, ఫ్యాక్ట్స్ ఏమయినా, భూమి ఎవరి పొసెషన్‌లో వుందీ, ఎంత మంది సాగుచేస్తున్నదీ, అందులో యస్సీ, యస్టీ, బిసి ఎంతమంది అనేది వేరు - ప్రభుత్వం చాలా స్పష్టంగా సమాధానం యిచ్చింది. ఖాస్రా పహానీ ప్రకారం యివి ప్రభుత్వ భూములే. ఈ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంలో, లేదా పేదవారి సాగుబడిలో వున్న భూములను ప్రభుత్వం ఎస్సయిన్ చేయడంలో ఎటువంటి అభ్యంతరాలు లేవు. ఇదివరకే వున్న హౌస్ కమిటీకి దీన్ని ఎటాచ్‌చేస్తే ఛిచ్ఛితంగా చర్య తీసుకునే అవకాశం వుంటుంది. కండి విలేజ్‌కి చెందిన మరొక అంశం వుంది. అది పూర్తిగా లిటిగేషన్స్‌లో వుంది. ప్రభుత్వం అమ్మడం, బ్యాంకర్స్ అమ్మడం, ప్రభుత్వం కేసులు పెట్టడం, సరెండర్

భూములను ఆమ్మడం, బ్యాంకు తమ డబ్బు రాబట్టుకోవడం కోసం కోర్టుద్వారా ఆక్షన్ చేయడం, యివన్నీ లిటిగేషన్‌తో కూడిన అంశాలు. రెండవ 304కి సంబంధించి మంత్రిగారు సమావేశం ఏర్పాటు చేసి సంబంధిత అధికారుల ద్వారా సమాచారం సేకరించిన తరువాత నిర్ణయం తీసుకోవాలి. మొదటి 304కి సంబంధించి హౌస్ కమిటీకి రిఫర్ చేయవలసిందిగా కొరుతున్నాను. విఠల్‌రెడ్డిగారు మనవి చేసినట్లు మెదక్ జిల్లాలో, జంటనగరాల్లో, రంగారెడ్డి జిల్లాలో కోట్లాది రూపాయల విలువచేసే భూకుంభకోణాలు వున్నాయి. నేను శాసనసభ్యునిగా 11 సంవత్సరాలుగా వుంటున్నాను ఈ శాసన సభలో గతంలో గాదె వెంకటరెడ్డిగారు వున్నప్పుడు నిజాం ప్రాపర్టీస్‌కు సంబంధించిన అంశం వచ్చింది. వారు హౌస్ కమిటీలో ప్రభుత్వానికి రికమండ్ చేశారు. వెంటనే ఒక రెవెన్యూ విభాగం, పోలీసు విభాగం ఏర్పాటు చేసి, వివాదాస్పదమైన భూములను స్వాధీనం చేసుకునే పక్షంలో ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆస్తి వస్తుంది. ఇప్పటివరకు యిల్లీగల్ పొసెషన్‌లో వున్నవారు, వారికి మునిసిపల్ పర్మిషన్స్ వచ్చాయి కాబట్టి, వారి విషయంలో ప్రభుత్వం ఒక చట్టాన్ని రూపొందించి, వారి ద్వారా కోట్లాది రూపాయలను రాబట్టుకునే అవకాశం వుందని చెప్పడం జరిగింది. విఠల్‌రెడ్డిగారు చెప్పినట్లుగా భూబకాసురుల నుండి భూమిరాలేదు. వాటిని హౌస్ కమిటీ ద్వారా పరిశీలిస్తున్నాము. పరిశీలించడం, కమిటీలు పెట్టుకోవడం, రిపోర్టు యివ్వడం వరకు మాత్రమే పరిస్థితి ఉంది. మంత్రిగారికి ఒక విషయం మనవి చేస్తున్నాను. కర్నాటకలో 'నాడా కచేరి' అనేది వుంది. ఇటువంటి వివాదాస్పదమైన భూములు వుంటే సంబంధిత అధికారులు, చట్టపరమైన అధికారం వున్నవారు స్పాట్‌లో ఒకటి, రెండురోజులు వుండి ఆ సమస్యను పరిష్కారం చేయడం జరుగుతోంది. అదే పద్ధతిని యిక్కడ కూడా అనుసరించాలి. మంత్రిగారు ఒక పద్ధతిని ఆలోచించి, శాశ్వతంగా పరిష్కారం అయ్యే విధంగా విధానం రూపొందిస్తే తప్ప, కోట్లాది రూపాయల విలువ గల భూమిని ప్రభుత్వం తీసుకునే అవకాశం లేదు. చట్టపరమైన ఆలోచన మంత్రిగారు చేయాలి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, గౌరవసభ్యులు చాలా మంది 304లు యిచ్చారు. ఒకటి మెదక్ జిల్లాలోని శివంపేట భూములపైన. అదే విధంగా పాటియాలా మహారాజా వారి ల్యాండ్స్ పైన మరొకటి యిచ్చారు. ఇంటుమించు సబ్జెక్టు వేరయినా ఒకేసారి రెండు 304లు కలిపి తీసుకున్నందుకు ముందుగా తమకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. అధ్యక్షా, శివంపేట మండలంలో 436 ఎకరాల 26 గుంటల ల్యాండ్ సర్వే నం. 132, 143, 244లో వుంది. ఈయొక్క భూమి 1915లో పోరంబోకుల్యాండ్‌గా రికార్డయింది. అప్పటి రికార్డుల ప్రకారం 1945 నాటికి సీంచంద్ బహదూర్ జాగీర్‌లోని పట్టాదారు శ్రీనరహరి ప్రసాద్‌గారి ల్యాండ్స్‌గా వుండి, 1945లో నరహరి ప్రసాద్ నుండి రఘురాజ్ ప్రసాద్ అనే వ్యక్తి కొనుక్కోవడం జరిగిందని, వాళ్లు తాము 1945లో కొనుక్కున్నట్లుగా చెప్పారు 1953లో రఘురాజ్ ప్రసాద్ యొక్క పట్టాభూములుగా రికార్డులో నమోదు చేశారు. 1962 నాటికి వారి వారసులకు మార్పు చేయడం, 1973లో రఘురాజ్ ప్రసాద్ వారసులంతా కలిసి ల్యాండ్ సీలింగ్‌లో డిక్లరేషన్ యివ్వడం,

10 ఎకరాల భూమిని వారు సర్ప్లస్ ల్యాండ్‌గా ప్రకటించడం ఇవన్నీ జరుగుతూ వున్నాయి. కానీ యాక్చువల్‌గా ఈ ల్యాండ్స్ 134 మంది పేద ప్రజలు, అంటే యస్సీ, బిసి వారి ఆధీనంలో వున్నాయి. వారు భూములను దున్నుకుంటూ వున్నారు. జరుగుతున్న వ్యవహారం వారికి తెలియదు. ఈ ల్యాండ్స్ ఎవరు కొన్నారో, ఎవరు డిక్లరేషన్ యిచ్చారో, ఎవరు సర్ప్లస్ లాండ్స్ డిక్లేర్ చేశారో గ్రామస్థులకు ఈ జరుగుతున్న వ్యవహారం తెలియదు. వారు ఆ భూములను సాగుచేస్తున్నారు. కానీ రికార్డుల ప్రకారం వారు భూమిపైన లేరు. పహానీలలో పేద ప్రజల పేర్లు వున్నట్లు రికార్డులో వుంది. ఆనాడు, ఈయొక్క పట్టాలు యిచ్చేటప్పుడు అధికారులు వెరిఫై చేయవలసి వున్నది. ఆనాడు వారసత్వం యిచ్చేటప్పుడు అయినా ల్యాండ్స్ ఎవరి కన్ఫిస్కేషన్‌లో వున్నాయనేది అధికారులు వెరిఫై చేయకుండా, ఏదైతే డిక్లరేషన్ యిచ్చారో దాన్ని ఒప్పుకొని 10 ఎకరాలు సర్ప్లస్‌గా ప్రకటించడం జరిగింది. 134 ఎకరాల భూమిని గురించి తమ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. ఈ యిస్యూలో సమగ్రంగా విచారణ జరిపించి పేద ప్రజలకు న్యాయం జరిగేటట్లు చూస్తామని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. హౌస్ కమిటీ వేయండని అడుగుతున్నారు. గవర్నమెంట్‌లో ప్రస్తుతం వున్న అధికారులు పొరబాట్లు చేయడానికి అవకాశాలు వుండివుంటే, హౌస్ కమిటీలో థరోగా ఎగ్జామిన్ చేసి దానిపైన రికమండేషన్స్ చేయడానికి అవకాశం వుంటుంది. ఇక్కడ ప్రభుత్వ పరంగా అధికారులు తీసుకోవలసిన చర్యలు ఏవయితే వున్నాయో వాటిని ఖచ్చితంగా తీసుకొని, సీనియర్ ఆఫీసర్‌ను నియమించి ఈ భూములను పేద ప్రజలకు అందజేస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను. హౌస్ కమిటీని వేయవలసిన అవసరంలేదు. నాకు అభ్యంతరం లేదు. మీరు ఆలోచన చేయాలని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

దొంతి గ్రామంలో 1928లో నేత్యారీలో మక్తా యీనాంగా తీసుకొనబడిన ల్యాండ్ వుంది. ఈ భూమి 177 ఎకరాలు. 1987లో ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్ వారు వేణుగోపాలస్వామి ఆలయం పేరు మీద వున్నందున ఆ ల్యాండ్‌ను తీసుకున్నామని 1987లో చెప్పారు. ఈ భూమిని 109 మంది పేద ప్రజలు సేద్యం చేస్తున్నారు. దీన్ని ప్రభుత్వం ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్‌తో చర్చించి, న్యాయంగా వారికి చెందేటట్లు ఆలోచన చేసి తగు నిర్ణయం తీసుకుంటామని తమ ద్వారా తెలియజేస్తున్నాను. అదే విధంగా కండి గ్రామంలో పాటియాలా మహారాజాకు సంబంధించినంతవరకు వున్న వివరాలు, నర్సాపూర్ విలేజ్‌లో కూడా తెలియజేసిన 40 ఎకరాల పాలం వివరాలు డిటెయిల్డ్‌గా ఆన్సర్‌లో తెలియజేశాను. 11 ఎకరాల భూమి మాత్రం ఈనాడు ఆరుమందికి యిచ్చారు. అందులో యినెలిజిబుల్ పర్సన్స్ వున్నారని గవర్నమెంటు చెబుతోంది. పేరా వైజ్‌గా ఎక్కడెక్కడ ఏది జరిగిందనేది క్లారిటీ వుండే విధంగా జవాబును క్లారిఫైచేస్తూ, సర్వే నంబర్స్‌ను ఏవిధంగా మార్పుచేశారో, గవర్నమెంట్ ఆఫీషియల్స్ తప్పు చేశారా? కోర్టులో వున్న వ్యవహారం ఏమిటి మొదలైనవన్నీ చాలా ఎలాబరేటెడ్‌గా సమాధానం యిచ్చాను. అందులో కొందరు యినెలిజిబుల్ పర్సన్స్ వున్నారు. వారి విషయంలో క్యాన్సిలేషన్ కొరకు చర్యలు తీసుకోవాలి. కేసు హైకోర్టులో పడింది.

క్వరలో సెటిల్ అయ్యే విధంగా చూస్తాము. పాటియాలా మహారాజుకు సంబంధించిన ల్యాండ్స్, కండి గ్రామంలో 300 ఎకరాలు వున్నాయి. సర్ప్లస్ లాండు 148 ఎకరాలు వున్నట్లుగా తెలియచేయడం జరిగింది. దీనిని పట్టాలుగా మార్చి రు. 5 లక్షలకు ఎస్‌బిఐకి మార్టగేజ్ చేశారు. మార్టగేజ్ చేసిన ల్యాండ్సు ఎస్‌బిఐ వారు సరెండరు చేశారు మాకు 5 లక్షలకు మార్టిగేజ్ చేశారు. అమ్ముకోవడానికి ఎలా చేయాలని ఎస్‌బిఐ వారు అప్పీలు చేసుకోవడం జరిగింది. ఎల్ఆర్ఎటిలో బ్యాంకువారు అప్పీలు చేశారు. సరెండరు చేయని లాండు వున్నది; 152 ఎకరాలు వాటినికూడా అమ్ముకోండి, అమ్ముకున్న తరువాత మీ డబ్బులు పూర్తిగా చెల్లించకుంటే, మీ డబ్బులు రావలసింది రాకుంటే, అప్పుడు అమ్మడానికి అవకాశం కల్పించారు. యీ సందర్భంలో 152 ఎకరాలు అమ్మడం దానికి తగినట్లు సరైన డబ్బు రాగానే 152 ఎకరాలు అమ్మడం యిది అంతా జరిగింది. దీంట్లో ఒకవిషయం ఏమిటంటే, ఎల్ఆర్ఎటి సర్ప్లస్ లాండు ఇంతవరకు ఏవిధంగా తీసుకోవాలని; ఎల్ఆర్ఎటి అమ్ముకోండని, సివిల్ లిటిగేషన్‌కు ఎందుకు పోయిందని అర్థం కావడంలేదు. ఆర్డర్స్ ఇచ్చారు అప్పుడు. ఇమ్మీడియేట్‌గా, ఆర్‌డివో 145 ఎకరాలు పేదలకు పంచాలని నిర్ణయం తీసుకున్నాము; ఎంఆర్‌వోకు ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. యిన్ని ఎకరాలు వున్నదని మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. యీ విషయంలో మొత్తం పకడ్బందీగా వున్నాము. 145 ఎకరాలు పేదవారికి పంచే విధానంలో చర్య తీసుకుంటామని మీద్వారా తెలుపుకుంటున్నాను. హౌసు కమిటి పెద్దగా అవసరంలేదు. మీటింగు ఏర్పాటు చేస్తాను రండి. టైమ్ ఇవ్వండి. సీనియర్ అధికారిని ఇన్‌వాల్వ్ చేసి న్యాయం చేస్తామని మీద్వారా మనవిచేస్తున్నాను.

11.10 ఉ.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్) :- రికార్డ్సు మాయం అయ్యాయి. దొంతిలో రికార్డ్సు సరిగాలేవు. దత్తాపూర్‌లో, పిలుట్లలో లేవు; నర్సాపూర్‌లో తారుమారు చేశారు. యివన్ని వుండాలి. కాబట్టి వాటిని బయటకు తీయాల్సిన బాధ్యత వున్నది. ప్రభుత్వాన్ని స్ట్రెంథెన్ చేసుకోవడానికి చర్యలు తీసుకోవడానికి అవకాశం కలుగుతుంది. మీరు హౌసు కమిటి వేస్తేనే సాధ్యమవుతుంది. కాదు అని చెపుతూనే అవినీతి అధికారులున్నారు. వారు రికార్డును చక్కగా చూపడంలేదు. మీకు ఉపయోగకరంగా వుండాలని కోరుచున్నాము. మీరు చర్యలు తీసుకోవడానికి విశ్వాసం యిస్తున్నాము. మీకు రికార్డు కావాలి. వివరాలు కావాలి. అన్నీ రికార్డ్సు వచ్చిన తరువాత సమగ్రమైన రిపోర్టు మీ చేతికి యిస్తే దానిపై చర్య తీసుకోవడానికి అవకాశం వుంటుంది. కంది అదే విధంగా వున్నది. మీరు అనుకుంటున్నారు. హైకోర్టులో వున్నాయనీ, అప్పీలులో ఉన్నాయని అనుకుంటున్నారు. ఒకటి, సరెండు చేసిన లాండును గుంజుకుంటున్నారు. లేని లాండు ఏమో విడిచిపెట్టారు. మీరు అర్థం చేసుకోవాలి. మీకు ఉపయోగకరంగా ఉండేందుకు మేము చెపుతున్నాము. అన్ని రికార్డ్సును చూసి కనుక్కొని, అన్ని క్రోడీకరించి సమగ్రమైన రిపోర్టు వ్రాసి మీ చేతిలో పెడతాము. ప్రభుత్వంచేతిలో పెడతాము. మీరు సందేహించవలసిన అవసరంలేదు. చాలా వ్యయం అవుతుంది. డబ్బులు ఖర్చు చేయాలి అని అనుకుంటే ఇప్పుడు ఉన్న కమిటీకి ఏడ్ చేయండి?

అభ్యంతరం లేదు. అది కూడా టైమ్ లిమిట్ పెట్టండి? నెల రోజుల్లో యిది పూర్తి చేసి రిపోర్టు యివ్వండని, లేదా రెండు నెలల్లో చేయండని చెప్పండి? అప్పుడు ఏమైనా సాధ్యం అవుతుంది. మంత్రిగారికి ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. హౌసు కమిటి వేసి తరువాత ఎన్నో అవినీతి పద్దులు బయటకు వచ్చాయి. ఎప్పుడు రానివిధంగా వచ్చాయి; ఇప్పుడున్న హౌసుకమిటికి ఎటాంటి సందేహం లేకుండా ఏడ్ చేయండి? అంగీకరించండి. మేము రెండు నెలల్లో రిపోర్టు యిస్తాము. దానిపై చర్య తీసుకోవడానికి అవకాశం వుంటుంది. వెంటనే హౌసు కమిటికి అంగీకరించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- నేను, దీంట్లో లఫిషల్‌గా ఒక సీనియర్ ఐఎఎస్ ఆఫీసర్‌ను అడుగుతున్నాను. స్పీకర్ సార్ ఆల్‌రెడీ హౌసు కమిటీ ఒకటి వున్నది. ఒక సీనియర్ ఆఫీసరును వేసి, టోటల్‌గా ఇది సెటిల్ అయ్యేటట్లుగా చూడడం జరుగుతుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఇప్పటికే చాలా హౌసు కమిటీలు అయ్యాయి.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :- ఉన్నదానికి ఏడ్ చేయండి?....

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి) :- వెయ్యి ఎకరాలు వున్నది..... ఐఎఎస్ ఆఫీసర్‌ను వేస్తామంటున్నారు. జవాబులోనే యిది ప్రభుత్వ భూమి అని వున్నది. యింత మంది కబ్జాలో వున్నారు. అంటే, ప్రభుత్వంగాని, ఆఫీసర్లుగాని ఏమిచేశారు? ఏమి చర్యలు తీసుకున్నారు? హౌసుకమిటీకి పంపిస్తే సజేషన్ యిచ్చే అవకాశం వుంటుంది. ఇదివరకు వున్నదానికి ఎటాచ్‌చేయండి. లేకుంటే, కొత్తదానిని వేయండి. రెండవ 304 కూడా వున్నది. అది వేరు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- తమరిని రెక్వెస్టు చేసేది ఒకటి - ఇందులో కొన్ని వాస్తవాలు బయటకు వచ్చాయి. దానిపై ప్రత్యేకంగా చర్యతీసుకుంటామని నా ఉద్దేశ్యం. కొద్దిగా ఫాస్టుగా కావాలని మా ఉద్దేశం వుంది. మీరు తొందరగా రిపోర్టు యిస్తే అభ్యంతరం లేదు. ప్రాసీడ్ కాకుండా, హౌసు కమిటి వున్నది; రిపోర్టు వచ్చేదాకా వెయిట్ చేయకుండా వుండాలి...

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- మంత్రిగారు తొందరగా రిపోర్టు రావాలి అంటున్నారు. మంత్రిగారి అధ్యక్షతన హౌసుకమిటీని వేయండి? ఒక్క రోజులో చేస్తాము.

MR. SPEAKER :- The first 304 (i.e., with regard to encroachment of government lands at Narsapur Mandal, Sivampet Mandal situated in Medak District) will be referred to the existing House Committee and I will ask the Chairman to give his report within a period of two months.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :- రెండింటిని వేయండి...

SRI T.DEVENDER GOUD :- I am accepting.

MR. SPEAKER :- The Papers to be laid on the Table of the House are deemed to have been laid. Presentation of the Reports of the Committees are deemed to have been presented.

సభా సమక్షములో ఉంచిన పత్రములు

The copies of the Annual Reports and Accounts of the A.P. State Minorities Finance Corporation Limited for the years ended 31st March, 1992 and 31st March, 1993 together with the Audit Report and comments of the Comptroller and auditor General of India thereon, in compliance with Section 619(3) of the Companies Act, 1956.

కమిటీల నివేదికలు సమర్పణ

SRI R.S.D.P. APPALA NARASIMHA RAJU :- Mr. Speaker Sir, I beg to present:

"The First and Second Reports of the Committee on Subordinate Legislation (1995-96)."

MR. SPEAKER :- Reports presented.

SRI M.VENKATESHWARA RAO :- Mr. Speaker Sir, I beg to present:

"The First Report of the Committee on Government Assurances (1995-96)."

MR. SPEAKER :- Report presented.

SRI K. VENKATRAO :- Mr. Speaker Sir, I beg to present:

"The First Report of the Committee on Welfare of Backward Classes (1995-96)."

MR. SPEAKER :- Report presented.

ప్రభుత్వ బిల్లులు

(1) 1996 హైదరాబాద్ మహానగర నీటి సరఫరా మరియు మురుగుపారుదల (సవరణ) బిల్లు.

SRI T. SEETHARAM :- Mr. Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Hyderabad Metropolitan Water Supply and Sewerage (Amendment) Bill, 1996."

MR. SPEAKER : Motion moved. The question is:

"That leave be granted to introduce the Hyderabad Metropolitan Water Supply and Sewerage (Amendment) Bill, 1996.

(PAUSE)

The motion was adopted and the bill was introduced.

(2) 1996, ఆంధ్రప్రదేశ్ ధనవినియోగ (2వ నెం.) బిల్లు

Sri P. ASHOK GAJAPATHI RAJU :- Mr. Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No. 2) Bill. 1996."

MR. SPEAKER :- Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1996."

(PAUSE)

The motion was adopted and the bill was introduced.

SRI P. ASHOK GAJAPATHI RAJU :- Mr. Speaker Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No.2) Bill, 1996 be taken into consideration."

MR. SPEAKER :- Motion moved. Now, discussion on the bill.

శ్రీ కె. బాపిరాజు (అత్తిలి) :- అధ్యక్షా, మీ అనుమతితో ఎప్రాప్రియేషన్ మీద మాట్లాడే అవకాశం దొరికింది. గతంలో కూడా 1995లో కూడా మాట్లాడే అవకాశం కలుగచేశారు. అప్పటి నుంచి యీనాటివరకూ - మళ్లీ ఎప్రాప్రియేషన్ బిల్లుపై మాట్లాడే రోజుకూ కొంతైనా మార్పు తీసుకురాగలుగుతాడేమోనని ఆశ నాకు వుండేది. కాని ఆశ నిరాశ అయిపోయింది అధ్యక్షా. గతంలో 1995-96లో ఎన్నడు లేనంత బడ్జెట్‌ను మనం ప్రతిపాదించుకున్నాం అని సగర్వంగా అప్పటి ఫైనాన్సు మినిస్టరుగారు శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుగారు ఎంతో ఉత్సాహంతో చెప్పారు. ఆనాడు యీ రాష్ట్రంలో గతంలో ఎప్పుడూ, ఎన్నడూ ఎరుగని పద్ధతిలో 3159కోట్ల రూపాయలను ప్రతిపాదించగలుగుతున్నాని ఆనందంగా చెప్పడం జరిగింది. ఏరకంగా అంటే, నాకు 750 కోట్లు అధికంగా ప్లానింగు కమీషన్ వారు యివ్వబోతున్నారని - ప్లానింగు కమిషన్‌ను కలిసానని, ప్రధానమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లామని, ప్లానింగు కమీషన్ నుంచి ఎక్కువ నిధులు వస్తున్నాయని యీ రకంగా ఎంతో ఉత్సాహంగా ఎన్నో కార్యక్రమాలను చేసుకోవాలని విన్నవించారు. ఎన్నో కార్యక్రమాలు చేసుకోవాలి కాబట్టి నాకు అవకాశం యివ్వాలని ప్లానింగు కమీషన్‌ను అడగడం జరిగింది. అది సాధ్యం కాదు నాయనా? ''ఎక్కడ అయినా బావగారు కాని వంగ తోట దగ్గర బావకాదు''. సాధ్యపడదు అన్నారు. ఎందుకంటే, ప్లానింగు కమీషన్‌కు స్టర్టెన్ రూల్సు అండ్ కండిషన్స్ ఉన్నాయి. వి ఆర్ గైడెడ్ బై స్టర్టెన్ రూల్సు. మనకు గాడ్గిల్ ఫార్ములా వుంది. దాని ప్రకారం నడచుకోవాలి. మనకు వున్న రిసోర్సెస్‌ను దృష్టిలో పెట్టుకుని ఇవ్వగలుగుతామా లేదాయని ప్లానింగు కమీషన్ ఆలోచిస్తుంది. కాని, ప్రధాన

11.20 ఉ. మంత్రిని ఎప్రోచ్‌నుబట్టి వుండదు. అక్కడ ప్లానింగు కమీషన్‌లో సాధ్యపడదు. ప్రత్యేకంగా ప్లానింగ్ కమీషన్ విషయంలో మీరు

అనవసరంగా ఎన్నో ఆశలు పెట్టుకున్నారు తప్ప, అది సాధ్యంకాదని చెప్పినప్పటికీ, వారి నాయకుడితో, ఏదో వచ్చేసినట్లు చెబుతూ ఎంతో సంతోషపడుతూ వుండేవారు తరువాత కూడా ఆయన మాట్లాడుతూ చెప్పారు. పొరపాటయింది. నేను ఆశించిన మేరకు యివ్వలేక పోయారు. ఇచ్చిన మాటను ఉపసంహరించుకోవడం వల్ల యిబ్బంది అయిపోయింది అని ఆయన అసెంబ్లీలో కూడా చెప్పారు. ఇప్పుడు కనీసం ఆ అనుభవంతో జాగ్రత్తగా వుంటే సరిపోయేది. అశోకగజపతిరాజు గారు రూల్స్ బాగా తెలిసిన వ్యక్తిగా ఈ ప్లానులో అయినా ఎంత ఆశిస్తే అంతే పెట్టుకుంటాడని ఆశించాను. ముఖ్యమంత్రి, ఆయన కలిసి వెళ్లారు. అక్కడ అడుగుతూ వున్నారు. గతంలో రు. 780కోట్లు అడిగాము కదా. అప్పుడు ఇవ్వలేకపోయినా, అడిషనల్ గ్రాంట్ రు. 114కోట్లు యిచ్చారు కదా. ఈనాడు అది తగ్గించి రు. 636 కోట్లు యివ్వగలిగితే, మా రిసోర్సెస్ ద్వారా ఈ రకంగా బడ్జెట్ పెంచుకునే అవకాశం వుంటుంది. రు. 2989 కోట్లకు ఈరకంగా అవకాశం వుంది కాబట్టి సహకరిస్తారనే ఆశతో అక్కడికి వెళ్లారు. మరలా వారు (కేంద్రం) చెప్పారు 'ఇది సాధ్యం కాదండీ' అని. We are guided by rules. According to Gadgil formula we cannot..... రూపాయి కాదు కదా నయాపైస కూడా యివ్వలేమని క్లియర్‌గా చెబితే, యింకా అర్థం చేసుకోకుండా, కనీసం రు. 636కోట్లు కాకపోయినా రు. 400 కోట్లయినా యివ్వండని, ఆ రకంగా చెప్పడం జరిగింది. 'ఎన్నో ప్రామిస్‌లు చేసి వున్నాము''. అధికారంకోసం చేశారో, మరెందుకోసం చేశారో వారు చెప్పుకోవాలి. 'ఆ ప్రామిస్‌లకు కనీసం రు. 400 కోట్లయినా యిచ్చి ఆదుకోవాలి. 'అప్పుడు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వుంది'. 'వారిని ఆమాట, ఈమాట అని దాటవేయగలము. నేను కన్వీనర్‌గా వున్నాను. ఈ ప్రభుత్వం మా ద్వారా సృష్టించబడిందని గర్వపడుతున్నాను. నేను ప్రజలకు ఏమి సమాధానం చెప్పుకోవాలి? అందుకని కనీసం రు. 400 కోట్లు యివ్వకపోతే ఏమొహం పెట్టుకొని జవాబు చెప్పాలి'. అని ప్రాధేయపడి అడిగితే అదికూడా సాధ్యపడదని చెప్పినట్లు మా దృష్టికి వచ్చింది. ఇప్పుడు అశోకగజపతిరాజు గారు 2989 కోట్ల రూపాయలకు ప్లానింగ్ కమీషన్ అనుమతించినట్లుగా చెప్పారు. అనుమతించినా That may come down. గతంలో రు. 3158 కోట్లు పెట్టినా తరువాత దాన్ని రు. 2721కోట్లకు కుదించవలసి వచ్చింది. ఈనాడు నా అనుభవం ఏమంటే, ఆనాడు అప్రాప్రియేషన్ మీద మాట్లాడినప్పుడు క్లియర్‌గా చెప్పాను. 'మీరు ఆశించేది వాస్తవంకాదు. అనుభవం లేని మాట. ఏది ఏమైనా తగ్గించి తీరాలి' అని చెప్పినా వారికి ఎక్కలేదు. ఇప్పుడు కూడా చెబుతున్నాను. మీరు పెట్టిన 2989కోట్ల రూపాయలు, ఆమోదం కోసం పెట్టిన దాన్ని కూడా తగ్గించుకోక తప్పదు. ఎందుకంటే పోయిన సంవత్సరం మీరు ఆశించారు రు. 636కోట్లు రాకపోతాయా అని. ఇప్పుడు రు. 400 కోట్లు రాకపోతాయా, మన యిన్‌ప్లూయెన్సు ఉపయోగపడకపోతుందా అనుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం మన చేతిలోనే వుంది కదా అని భావించారు. అది భావన తప్ప యదార్థం కాదని కొద్ది రోజులకే మీకు తెలిసింది కాబట్టి ఈ బడ్జెటులో తగ్గించి తీరవలసిందే. అధ్యక్షా, ఈయొక్క గాడ్గిల్ ఫార్ములా ప్రకారం యిది వస్తుందా? ఆ ఫార్ములా ప్రకారం 30 శాతం గ్రాంటుగా, 70శాతం లోన్‌గా

వస్తుంది. కాబట్టి యిది దృష్టిలో వుంచుకొని, ఆలోచన చేయాలి. లేనట్లయితే మనం బడ్జెట్ డిమాండ్స్ మీద డిస్కషన్ చేసినా, ఈరకంగా ఆమోదం తెలిసినా ప్రయోజనం వుండదు. ఎందుకంటే బడ్జెట్ విషయంలో వుయ్ ఆర్ ఫైనల్ యిన్‌డిసిప్లిన్డ్. మనం డిసిప్లిన్ అనే మాట మరచి పోయినాము. డిసిప్లిన్ ఎక్కడ లేకపోయినా ఫరవాలేదు కానీ ఫైనాన్షియల్‌గా లేకపోతే దాన్ని తిరిగి నేర్చుకొని సరిచేసుకోవడానికి సమయం సరిపోదు. నేను అప్పుడు చంద్రబాబునాయుడు గారికి చెప్పాను. ఇప్పుడు అశోక్ గజపతిరాజుగారికి చెబుతున్నాను. అశోక్‌గజపతిరాజు గారు రూల్స్ తెలిసినవారు. సెల్ఫ్ డిసిప్లిన్ పర్సన్. అందువల్ల యిందులో కూడా కొద్దిగా అయినా డిసిప్లిన్ వుంటుందనే ఆశ నాకు ఉంది. పేకాట ఆడడానికి కూడా కొన్ని రూల్సు వున్నాయి. మనం ఈ బడ్జెటు ద్వారా, డిమాండ్స్ ద్వారా ఖర్చుపెట్టేదానిలో, ఖర్చుపెట్టే విధానంలో, శాసన సభ ద్వారా శాసనసభ్యులమైన మనం ఏదయితే ఆమోదించామో, ఆ ఆమోదం ప్రకారం ఖర్చు జరగడంలేదు. పొలిటికల్ యిన్‌ప్యూయెన్సు వల్లనో, మరొక రకంగానో జరుగుతున్నాయి తప్ప వాస్తవంగా బడ్జెట్ మీద ఓటు చేసిన దాని ప్రకారం, మచ్చుకైనా ఆ రకంగా లేకపోవడం దురదృష్టకరం. కంటిన్‌జెన్సీ ఫండ్స్ ఎందుకు పెట్టుకుంటున్నాము? అడిషనల్ ఎమౌంటు అవసరాలు వచ్చినప్పుడు వాడుకోవచ్చుననే వుద్దేశంతో పెట్టుకుంటున్నాము. ఎప్పుడైనా డ్రౌట్, సైక్లోన్, ఎక్స్‌ట్రీమిస్టుల ప్రాబ్లం, లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ వచ్చినప్పుడు డైవర్షన్ ఆఫ్ ఫండ్స్ అవసరమైనపుడు వుయ్ ఆర్ హ్యావింగ్ దిస్ ప్రావిజన్. సప్లిమెంటరీగా ఆమోదించే అలవాటు వుంది. సప్లిమెంటరీ అంటే 5శాతం, 10శాతం మనం ఖర్చు చేయడానికి వీలుంటుంది తప్ప అవకాశం వుందని ఏదో ఒక రకంగా, లేక అన్ని రకాలుగా ఖర్చు చేయడం కుదరదు. అశోక గజపతిరాజు గారు ఒకేసారి ఆరు డిమాండ్సు డీమ్డ్‌టు వ్యాప్ బీచ్ అప్రూవ్డ్ అన్నట్లు, ఈ ధోరణిలో వస్తే What we are doing? శాసన సభ్యుల పని ఏమిటి? ఈ బడ్జెట్ డిమాండ్స్ విషయంలో మన యొక్క ఆలోచనలు గానీ, మన యొక్క సలహాలుగానీ పాటిస్తున్నారా అంటే లేదు. Are we doing justification? Where are we standing? ఈ శాసనసభ్యుల యొక్క గౌరవం కాపాడాలంటే, మనం ఆమోదించిన దాన్ని అనుసరించి మన గౌరవం కాపాడాలి. ఆమోదంతో సంబంధం లేకుండా ఏదో వచ్చారు, మాట్లాడారు అనిపించుకుంటున్నారు. ప్రభుత్వం మాది. మాకు మంచి మెజారిటీ వుంది. ఎంత మెజారిటీ అంటే జీవితంలో వూహించనంత మెజారిటీ వుంది. ఏరకంగా అయినా పాస్ అవుతుంది అనేది వారి కాన్ఫిడెన్సు. It is not so. It is not the strength which is required. The quality is required. మనకు కావలసింది స్ట్రెంగ్త్ కాదు, క్వాలిటీ. అటువంటి ఆలోచనతో ముందుకు వెళ్లాలి. అశోక్ గజపతిరాజుగారు మాట్లాడితే పాలసీ పెడతారు. మా రేషియో ఇంత, మీ రేషియో అంత, మేము యింతమంది సభ్యులమంటే మీరు అంతమంది సభ్యులు వున్నారు అంటూ వుంటారు. ఏవో క్రొత్త పాలసీలు పెట్టి ఏదో ఒకరకంగా రిస్ట్రిక్ట్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. It is not the question of size.

మనకు కావలసింది కన్‌స్ట్రక్టివ్ ఐడియాస్ శాసనసభ్యులు యిస్తున్నారా లేదా

అనేది. ఆ ఆలోచనతో ముందుకు రావాలి. మనం ఎవరకి ఎంత సమయం ఛాన్స్ యిచ్చామనేది ముఖ్యంకాదు. డిస్కషన్‌లో ప్రాధాన్యత ఏమిటనేది ముఖ్యం. తమ ద్వారా అశోక్ గజపతిరాజు గారికి చెప్పేది ఏమంటే, ఫైనాన్స్ విషయంలో ఏరకంగా ఆశించి ప్లానింగ్ కమీషన్ ద్వారా తేవడానికి ప్రయత్నం చేస్తున్నారో నాకు అర్థం కావడంలేదు. సైక్లోన్ విషయంలో గాదె వెంకటరెడ్డి గారు అడిగినప్పుడు రెవిన్యూ మంత్రిగారు ఒక మాట చెప్పారు. రు. 24కోట్లు వారు అడిషనల్‌గా యిచ్చినప్పటికీ ఈ సంవత్సరంలో కట్ చేశారు అని చెప్పారు. ఫ్లడ్స్ విషయంలో రు. 21కోట్ల అడిషినల్‌గా యిచ్చినట్లుగా చెప్పారు. మీ యిన్‌ఫ్లూయెన్సు ఉపయోగించి, మీ డిఫికల్టీస్ చెప్పి, వారిని కన్విన్స్ చేసి తెచ్చారు. I do not say that influence is bad in the sense. రైట్‌వేలో అప్రోచ్ అయి రు. 21కోట్లు తెచ్చారు. సిమిలర్‌గా

11.30 ఉ.

లాస్ట్ టైమ్ రు. 114కోట్లు అట్లాగే వచ్చింది. అధ్యక్షా, ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కోసం మొన్న దేవగౌడ గారు కర్ణాటక రాష్ట్రానికి ప్రత్యేకంగా 100కోట్ల రూపాయలు ఇప్పించడం జరిగింది. అది ఈ ప్రభుత్వ దృష్టికి వచ్చింది. అందులో భాగంగానే మన రాష్ట్రానికి కూడ 70 కోట్ల రు. లు అప్రూవ్ చేసినట్లు కూడ మా దృష్టికి వచ్చింది. సిమిలర్‌గా ఇంకో 70, ఇంకో 100 కోట్ల రూపాయలు ఆ రకంగా తెచ్చుకొని చేసుకోవలసిన అవసరం ఉంది. It is not the question of performing.... కన్‌విక్షన్‌తో పనిచేసుకోవాలని తమరి ద్వారా మంత్రివర్యులకు తెలియజేస్తున్నాను.

నేను ఈ బడ్జెట్ విషయంలో మాత్రం తమరి ద్వారా ప్రత్యేకంగా మనవి చేసేదేమిటంటే ఈ డిమాండ్స్ విషయంలో మనం మాట్లాడుకొనేటప్పుడు, లేకపోతే డిమాండ్స్ మీద చర్చలు అనంతరం కూడా అవసరమయితే కూర్చొని మాట్లాడుకొని దేనికి ఎంత ఖర్చు అవుతున్నదీ అనే విషయాలు కూడా చర్చించుకోవాలి. మొన్ననే మనం సబ్జెక్ట్స్ కమిటీల గురించి వెస్ట్‌బెంగాల్ అసెంబ్లీ స్పీకర్‌ను పిలిపించుకొని మాట్లాడుకొన్నాం. అశోక్‌గజపతిరాజుగారు డయాస్ మీద ఉన్నారు. ఇక్కడ డిమాండ్స్ మీద మాట్లాడుకొని నేరుగా ఇంటికి వెళ్లిపోకుండా, అవసరమయితే సబ్జెక్ట్స్ మీద డిస్కస్ చేసుకొని మనం ఆమోదించుకోవాలని వెస్ట్ బెంబాల్ స్పీకర్‌గారు చెప్పడం జరిగింది. ఆ రీతిగా మనం కూర్చొని చర్చించుకొని, మంత్రికి చెక్ పెట్టాలని వాళ్లు మన దృష్టికి తీసుకొని వచ్చారు. కాబట్టి దానిని అవలంభించాలంటే అశోక్‌గజపతిరాజుగారు కన్సల్టేటివ్ కమిటీలను పెట్టి శాసనసభ్యుల గౌరవాన్ని పెంచాలని కోరుతున్నాను. 'ఇట్ ఈజ్ నాట్ ది క్వశ్చన్ ఆఫ్ గౌరవం'. దానివల్ల ఒక న్యాయమైన శాంక్షిటీ వస్తుందనే విశ్వాసం నాకు వుంది.

తమరిద్వారా మంత్రిగారికి మరొక విషయం మనవి చేసేదేమిటంటే, బ్యాంకింగ్ వాళ్లు ఏమి చేస్తున్నారంటే, ఎం.ఎల్.ఏ. వచ్చాడు కదా, అతను ప్రివిలేజ్డ్ పర్సన్, ఆ విధంగా మనం రాజ్యాంగంలో పెట్టుకున్నాం, కాబట్టి మనం బ్యాంక్‌కు వెళ్లితే, చాల జాగ్రత్తగా కాళ్లమీద లేచి గౌరవంగా మాట్లాడి, కాఫీ, టీలు ఇచ్చి, తిరిగి వెళ్లి పోయేటప్పుడు వీలయితే తిరిగి లేచి నిలబడి గేటుదాకా లేకపోతే మరి వీలైతే కారుదాకా వచ్చి వీడ్కోలు ఇచ్చి, డబ్బులు మాత్రం ఇవ్వనని చెపుతాడు. ఆ

విధంగా బ్యాంక్ వాళ్లకు ట్రైనింగ్ ఉంది. మోస్ట్ ప్రివిలేజ్డ్ పీపుల్ కాబట్టి గౌరవం ఇస్తాడే తప్ప వారు చెప్పినట్లు లోన్స్ ఇస్తే మనకు వీలుకాదు అని వాళ్లు అనుకొంటున్నారు. ఎం.ఎల్.ఏలను గౌరవించడం మన ధర్మంగాని, డబ్బులు ఇవ్వడం ధర్మంకాదు అని వారు అనుకుంటున్నారు. ఎక్కడైనా బావ గాని వంగతోట కాడ బావ కాదన్నట్లు వాళ్లు ఉంటారు. ఎం.ఎల్.ఏల గురించే బ్యాంక్ వారు అంత జాగ్రత్త పడితే, మరి ముఖ్యమంత్రి సైగా చంద్రబాబు నాయుడు వంటి మనిషి ఎస్తే ప్లానింగ్ కమీషన్ వాళ్లు జాగ్రత్త పడరా? చాల జాగ్రత్త పడతారు. ఆ రకంగా మనం ఏదో ఆశించి, ఊహించి రాజ్యాన్ని నడపాలంటే సాధ్యం కాదు. ఎంతో చేయగల్గినా, టెక్నికల్‌గా మనకు ఉన్నటువంటి రీతిలో, మనకు ఉన్నటువంటి అధికారాల్ని జాగ్రత్తగా ఉపయోగిస్తూ చేసుకొనిపోవాలని తమరి ద్వారా చెపుతున్నాను. ఏమైనా చెపితే అశోక్‌గజపతిరాజు గారు రిసోర్స్ ఎమెబలైజేషన్ అని చెప్పి పన్నులు వేసేస్తుంటారు. అంటే ట్యాక్స్‌లు వేయడమేకాదు. మీరు ఉన్న దానిని తగ్గించుకొని, సరే మీరు ఏదో ఖర్చులు తగ్గిస్తామని అన్నారు, మీరు ఏది తగ్గించారో నాకు కనబడటం లేదు. నా కంటికి ఎక్కడా కనబడటం లేదు. నాకు ఈ మధ్యే సైట్ వచ్చింది కాబట్టి ప్రత్యేకంగా చూసుకోవలసి వస్తున్నది. నేను క్లియర్‌గా సోదరులకు చెప్పాను. పన్నులు విపరీతంగా పెంచడం వల్ల రిసోర్సెస్ పెరగవు. దయచేసి ఉన్న పన్నులను పకడ్బందీగా ఎఫ్ఫెక్టివ్ విజిలెన్స్ పెట్టుకొని వసూలు చేసుకోవాలి. With lower taxes, and effective vigilance, we get more revenue. అశోక్‌గజపతిరాజుగారు చదువుకున్నంత నేను చదువుకోకపోయి ఉండవచ్చును కాని అనుభవంతో చెపుతున్నాను. ఎందుకంటే మేమిద్దరం పోటీపడి ఆయన అక్కడ (ట్రెజరీ బెంచీలవైపు చూపిస్తూ) నేను ఇక్కడ (ప్రతిపక్షం వైపు చూపిస్తూ) ఉండటం, ఆయన ఇక్కడ ఉంటే నేను అక్కడ వుండటం ఆ విధంగా మారుతూ ఉన్నాం. కాబట్టి సంహా ఇస్తున్నాను. దయచేసి పన్నులు విపరీతంగా పెంచవద్దు. చివరికి నిస్సహాయుడిగా బయట పడతానేమోనని అనిపిస్తున్నది. తొందరపడి కోట్ల రూపాయలు వస్తాయని పన్నులు వేయవద్దు. కె.జి. రెండురూపాయల బియ్యం ప్రొహిబిషన్, హర్స్ పవర్ 50 రూ.లకే ఇస్తామని చెప్పినపుడు, ఏవిధంగా మీరు నిధులు ఈ రాష్ట్రానికి సమకూరుస్తారు అని అడిగితే ''టైమ్ వచ్చినపుడు చెపుతాం'' అన్నారు. అప్పుడైనా ఎట్లా చెపుతారని అడిగితే, Where there is a will there is a way అన్నారు. ఆ మహానుభావుడి ఈ రోజున లేడు చనిపోయాడు. ఆయన పదవి చేపట్టిన అర గంటలోనే ప్రొహిబిషన్ మీద ఫతేమైదాన్‌లో ఆర్డర్ ఇచ్చేశాడు. How is it possible? He only gave the assurance. But, what about implementation? మా టైమ్‌లో మేము ఏదైనా చేయండయ్యా అని ఆఫీసర్స్‌ను అడిగితే, సాధ్యపడదు అని చెప్పేవాళ్లు ఆ మహానుభావుడు చెప్పేసరికి చేసేశారు. ఆయన ఇప్పుడు లేడు కాబట్టి ఆయన గురించి మట్లాడితే మంచి చెప్పుకోవాలి లేకపోతే నోరు మూసుకోవాలి. ఆయన ఎంత స్పిరిట్‌తో అయితే ఈ రాజకీయాల్లోకి వచ్చాడో, అంతే స్పిరిట్‌తో అంతమయిపోయాడు. మోస్ట్ అన్‌ఫార్చ్యునేట్. అటువంటి దురదృష్టకరమైన పొలిటికల్ ఎండ్ ఎవరికీ రాకూడదు. ఎంత బాధాకరం అంటే అంత బలం ఉండి, ఒకే వ్యక్తి ఈ ప్రజాస్వామ్యంలో ఒక పార్టీని పుట్టించి, నడుం కట్టి అధికారంలోకి

తీసుకొని రావడం ఆయనకే చెల్లింది. ఒకసారి ప్రజలు వద్దని తిప్పికొట్టినా, తిరిగి ఆ ప్రజలందర్నీ ఒప్పించి, మళ్లీ రెండవసారి ముఖ్యమంత్రి అయ్యాడు. ఆ మహానుభావుడికి ఆత్మ శాంతి చేకూరాలి. ఇది నేను ఎందుకు చెపుతున్నాను అంటే ఆనాడు రామారావుగారు ఎవరి మీద పన్నులు వేయమని ఎస్యూరెన్స్ ఇచ్చారు. ఆయన ప్రభుత్వం ఏది చేయాలో అదే చేసేది. అప్పుడు అశోక్‌గజపతిరాజుగారు కమర్షియల్ టాక్సెస్ మినిస్టర్‌గా ఉన్నారు. ఆయన వస్తూనే ఏదో వెల్‌కమ్ బోర్డు కట్టినట్లుగా 183కోట్ల రూపాయలు.... 183 కోట్లేనా? మా రోశయ్యగారు అయితే బాగా చెపుతారు... 183కోట్ల రూపాయల మేరకు పన్నులు వేసేశారు. ఫైనాన్స్ మినిస్టర్‌గా ఇప్పుడు ఆయన ఏమి చెపుతున్నారంటే, నేను జాలిపడితే ఈ రాష్ట్రాన్ని ఎలా నడపాలి అని. కాబట్టి జాలిపడితే కుదరదు ప్లానింగ్ కమీషన్ జాలిపడితే దేశం బాగుపడుతుందా. అలాగే నేను అని అంటున్నారు. బాపిరాజు కంటే చాల జాలి గల మనిషిని నేను కాని డబ్బులు దగ్గర మాత్రం కుదరదు పన్నులు వసూలు చేయవలసిందేనని అంటున్నారు. విశ్వేశ్వరయ్యగారు చీఫ్ ఇంజనీరుగా ఉన్నప్పుడు పాపం ఆయన ఏ ప్రాజెక్టు కావాలన్నా గాని వెంటనే అప్రూవ్ చేయడం కోసం ఆయన ఏమి చేసేవారంటే సి.ఇ. ఆఫీసులో కూర్చొని ఏ ప్రాజెక్టుకు ఎన్ని లక్షలు కావాలి, ఎన్ని కోట్లు కావాలి అని చాల పకడ్బందీగా రిపోర్టు తయారుచేసి, సెక్రటేరియేట్‌కు పంపించేవాడు. సెక్రటేరియట్‌లో ఇరిగేషన్ సెక్రటరీగా కూర్చొని ప్రాజెక్టులను ఆమోదించేవాడుకాదు. అంటే, ఆ కుర్చీలో ఉన్నప్పుడు అది ధర్మం, ఈ కుర్చీలో కూర్చొన్నప్పుడు ఇది ధర్మం. ఈ అశోక్‌గజపతిరాజు ధర్మం ఏమిటంటే పన్నులు వేయడమే.

(అధ్యక్ష స్థానంలో గౌరవ ఉపసభాపతి ఉన్నారు)

కాని వారు ఆశించినంత ఆదాయం రాలేదు. అందువల్ల ఇప్పుడు కొత్త కొత్త పన్నులు వేయడానికి ఆయన సిద్ధపడుతున్నారు. అదేదో ''వ్యాటీ'' అంట. నేను ఏదో వ్యాట్ సీసాలు అనుకున్నాను. హాస్పిటల్స్ బెడ్స్ మీద, హోటల్స్ మీద లగ్జరీ ట్యాక్స్‌లు వేయబోతున్నాడు. వీటి గురించి రేపు బిల్ వచ్చినపుడు మాట్లాడుతాను, ఇప్పుడు టైమ్ వేస్ట్ చేయను. అశోక్‌గజపతిరాజు ఈజ్ ఇన్ సర్చ్ ఆఫ్ మనీ, ట్రస్ట్ ఆఫ్ మనీ. ఏది అయినా ఫరవాలేదు పన్నులు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. మొన్న ఎప్పుడో చెప్పారు గుట్కా మీద కూడా పన్ను వేయడానికి సిద్ధంగా ఉన్నామని. ఎం.ఎల్.ఏ వంటి పెద్దవాడు, మొన్నటిదాకా సర్వీస్ కమీషన్ ఛైర్మన్‌గా చేసిన ఆయన ఈ విషయం తెలుసుకొని గుట్కా లేకపోతే నేను ఉండలేను చనిపోవడానికి అయినా ఒప్పుకొంటాను అని చెప్పాడు. వాళ్లే కాకుండా ఈ గుట్కాను చిన్న చిన్న రిక్షా వాళ్లు ఉపయోగించే ఈ గుట్కా మీద కూడా పన్నులు వేసి డబ్బులు రాబట్టుకోవాలంటే వేర్ ఏ ఆర్. అటువంటి దురదృష్టకరమైన వాతావరణంలో ఉన్నాం. అధ్యక్షా, ఇక రైతుల విషయానికి వస్తే మనం పాలిటికల్‌గా I don't say any party, whether we or you or anybody... కె.జి. రెండు రూ.ల బియ్యం పథకం గాని, రు. 1.90లు అనిగాని, హార్స్‌పవర్ 50 రూ.లు పథకం గాని ఇవన్నీ ఎందుకు చేస్తున్నాం? మన మనుగడ కోసం.

మనం రాజకీయంగా బలం సంపాదించుకోవడంకోసం, మన స్టెబిలిటీ కోసం మనం రూపొందించుకొంటున్నాం. ప్రజలు వచ్చి మనల్ని ఎవరూ అడగలేదే రెండు రూ.లకు ఇవ్వమని. ప్రజలు ఎవరూ ధర్నా చేయలేదే హార్స్ పవర్ 50రూ.లకు ఇవ్వమని. వారు ఎవరు కోరకపోయినా, వారికి ఆశలు పెట్టి పథకాలు అమలుపెట్టాం. గత అసెంబ్లీలో కూడా నేను చెప్పాను. ఇందిరాగాంధీగారు ప్రత్యేకంగా చెప్పారు.

11.40 ఉ. బాధ్యత గల తల్లి తన బిడ్డ ఏడ్చినపుడు ఎందుకు ఏడుస్తున్నాడో, ఆకలితో ఏడుస్తున్నాడా, మరింకో కారణం వల్ల ఏడుస్తున్నాడా అని తెలుసుకుని బిడ్డని రక్షించుకుంటుంది. బాధ్యత లేని తల్లి అయితే బెల్లం ముక్క నోట్లో పెట్టి ఏడుపు ఆపుతుంది. పాపం ఆ తల్లి ప్రధానమంత్రిగా వున్నపుడు ఒకసారి చెప్పింది. బాధ్యత గల మనుషులం మనం. తాత్కాలికమైన పాజిషన్ల కోసం, మ్యూజికల్ చెయిర్సు కోసం మనం ఆత్మవంచన చేసుకుంటున్నాం. ఆ విధంగా ప్రజలు అడగని దానిని యిచ్చి, ఫాల్సు ప్రామిస్ చేస్తున్నాం. అవసరం లేదు. పన్ను వేయకుండా ప్రపంచంలో ఏ ప్రభుత్వమూ నడవలేదు. ఇది వాస్తవం. అయితే మనం అన్న మాటకు క్రెడిబిలిటీ ఎక్కడ వుంటుంది? ఎందుకు తొందరగా అనాలి. ఎం.పి. ఎలక్షన్లు లోపల ఏదో కాంగ్రెసు వస్తే 5 రూపాయలు, మీరిస్తే 2 రూపాయలు అని అన్నాం కానీ అన్నాక చేయగలమా, చేయలేకపోతున్నాం కదా? మినిస్టరుగారి దృష్టికి తెస్తున్నాను. It is not to criticise you, we have to criticise ourselves.

అంతరాత్మ సాక్షిగా బాధపడతే తప్ప. ఏదో చెప్పి తాత్కాలికంగా సంతృప్తి చెందితే నా అంత దురదృష్టవంతుడు ఎవడూ వుండడు. తాత్కాలికంగా ఎప్యూరెన్సు యిచ్చి మన క్రెటిబిలిటీని పోగొట్టుకుంటున్నాం. అధ్యక్షా, రైతులు ఉద్యమం చేస్తున్నారు. మా స్నేహితుడు చంద్రమోహనరెడ్డి గారు నేను లేనపుడు అన్నారు. తర్వాత ఉన్నపుడు కూడా ఆరోపణలు చేశారు.

అయ్యా అలా కాదు. ఈ రాజకీయం వల్ల యిప్పటికే సఫీషియంటుగా మన దేశాన్ని మనం పాడుచేసుకున్నాం. పాలిటికల్‌గా నిందించుకుని, నమ్మకం లేకుండా పాడయ్యాం. ఇంకా ఫరదర్‌గా క్రిటిసైజు చేసి బెనిఫిట్ పొందాలనుకోవడం లేదు. Ultimate losers are the people. It is neither Telugu Desam nor the Congress or any other party. The losers are the people.

ఇప్పటికే తగినంతగా మనం సమాజానికి దూరం అయిపోయాం. రైతుల విషయంలో న్యాయం చేయలేకపోయాం. వాళ్లకు కావలసిన పవరు విషయంలో I only request the Chief Minister to take them into confidence.

వాళ్లు ఎమ్మెల్యేలను రానివ్వడం లేదు. రాజకీయనాయకులను వద్దంటున్నారు. నేను యాక్సిడెంటల్‌గా పక్కన వుంటే, చాలా సంతోషం, వెళ్లిపోండని, రైతులుగా మా హక్కులను మేమే రక్షించుకుంటామని రెక్వెస్టు చేసి బయటకు పంపించడం జరిగింది. కొంత మంది హార్షుగా చెప్పడం జరిగింది. రాజాగారూ వ్యక్తిగతంగా మీమీద గౌరవం వుంది కానీ ఈ స్థలంలో యిప్పుడు మీరు ఉండవద్దు అని చెబితే, దానిని కూడా రాజకీయంగా భావించి రైతులకు దూరమయ్యే పరిస్థితిలో

అమాయకులైన యిద్దరిని పొట్టన పెట్టుకున్నాం. ఫైరింగు జరిగింది. ప్రొహిబిషను మంత్రి నాగేశ్వరరావుగారు వెళ్లారు. ధైర్యం చేసి జనంలోకి వెళ్లాడు. భవిష్యత్తులో అన్యాయం ఫ్లేర్ అప్ కాకుండా, బాధపడుతూ, కాంపెన్సేషను యిచ్చుకుంటూ, వారిని మానసికంగా మార్చడానికి ఆయన ప్రయత్నం చేశాడు. కాని ఫరదర్‌గా యాక్షను ఏమి తీసుకున్నాం? What action you have taken? మనం ఏం చేస్తున్నామంటే మనకు కావలసిన ఎస్.ఐ., సి.ఐ.లను వేసుకుంటూ We are damaging the police system. పోలీసు సిస్టంను డ్యామేజి చేస్తున్నాం. పొలిటికల్‌గా మనం వీక్ అయినాం. ఎడ్మినిస్ట్రేషనులో అధికారులను వీక్ చేశాం. సమాజంలో పోలీసులంటే, వాళ్లకుండే ఫ్లేర్స్ అంటే, వాళ్ల యూనిఫాం అంటే, గన్ అంటే భయం వుంది. వాళ్లను మనం మిస్‌యూజ్ చేస్తున్నాం. మనం వాళ్లను వీక్ చేస్తే, ఎస్.ఐ., సి.ఐ.లు అంటే నిర్భయంగా వుంటారు. మనం గాడ్‌ఫాదర్సులా పనులు చేస్తాం. ఏ ఎస్.పి. క్రింద కంట్రోల్‌లో వున్నారు? ఎస్.పి. ఇన్స్‌పెక్షనుకు వస్తున్నాడంటే, ఎస్.ఐ.మీద యాక్షను తీసుకుంటాడంటే వాళ్లకు భయం వుండేది. కాని ఆభయం లేదిపుడు, మా ఎమ్మెల్యే కాపడతాడు. బాస్ కాపడతాడు. లోకల్ లీడర్ కాపాడతాడని. ఆ భయంపోతే ఎలా? మూడేళ్లు వుంటాయి మన పదవులు. కాని సిస్టం డిస్ట్రాయ్ అయిపోతుంది. ఎస్ పీలు నిస్సహాయులు అయిపోతారు. అధ్యక్షా, మేము సోదరులు జనార్ధనరెడ్డి గారు, సాంబయ్యగారు అక్కడకు ఎస్‌పి, డిఐజి, కలెక్టరు కంటే ముందుగా వెళ్లడం జరిగింది. దీనికి ముందు ఏలూరులో లాఠీఛార్జి సంఘటన జరిగితే రైతులను పలకరించడానికి వెళ్లినపుడు, అక్కడకు వెళ్లాం. వెడితే కలెక్టరుగారు అవుట్‌రైట్‌గా మైకు ద్వారా ఎనౌన్సు చేసి చెబుతున్నారు. నేను కలెక్టరుగా గాని, సబ్‌కలెక్టరుగాని, డెప్యూటీ కలెక్టరుగాని, ఎమ్మార్వోగాని, ఎస్.పి., డిఐజి గాని ఎవ్వరం ఉత్తర్వులు యివ్వలేదు. వాళ్లే నేరుగా కాల్చినారని చెప్పారు. నిర్మొహమాటంగా కలెక్టరుగారు ఎనౌన్సు చేసి చెప్పారు. పోలీసులు ఫైరింగు చేయాలంటే ఆర్డర్సు యివ్వకుండా చేయకూడదు. ఎక్స్‌ట్రార్డినరీగా చేసుకుంటే జస్టిఫికేషను చేసుకోవాలి. లాఠి చార్జిలేదు, టియర్‌గ్యాసు లేదు, నేరుగా కౌబాయిస్‌లాగా వచ్చేసి, గుర్రాలు లేవుగాని, జీపుల్లో దిగిపోయి టకటకా కాల్చుకుంటూ పోయారు. అంటే, మనం ఎక్కడున్నాం? ప్రజాస్వామ్యం ఎట్లా బ్రతుకుతుంది? ఇది ఎంత బాధపడాల్సిన విషయం? Where are we? There are no words to mention. నా దృష్టిలో యిప్పటికీ తగిన న్యాయం జరగలేదని. ఫైరింగు జరిగినచోట సి.ఐ.ని పోస్టింగు యింతవరకూ చేయలేదు. ప్రజలేమనుకుంటారు? మళ్లీ అదే సి.ఐ. రాబోతున్నాడని ప్రజలనుకుంటారు. ఫైరింగు జరిగితే, ముఖ్యమంత్రిగారు అసెంబ్లీలో తాను బాధపడుతున్నానని, ప్రభుత్వం తరపున చింతిస్తున్నానని చెప్పేరు. అయినా యిప్పటివరకూ అక్కడ సి.ఐ.ని రీపోస్టింగు చేయలేకపోతే అసలు గవర్నమెంటుందా? ఎడ్మినిస్ట్రేషనుందా? గుండెమీద చెయ్యి వేసుకుని చెప్పండి. We are very lenient. బ్యాడ్ ఎలిమెంట్సుకు హెల్పు చేస్తే మటుకు Let the department take proper action.

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

ప్రతివారికీ సహాయం చేసుకుంటూ పోతే, We don't know where we stand. రైతుల విషయంలో జరిగిన అన్యాయం, ఎల్‌క్టిసిటీ విషయంలోకాని, నీటి తీరువా విషయంలో గాని ఎష్యూరెన్సు యిచ్చాము.

శ్రీ ఎస్. చంద్రమోహనరెడ్డి (సర్వేపల్లి) :- పాయింటాఫ్ ఆర్డర్ అధ్యక్షా, ఎప్రాప్రియేషను బిల్లు మీద గాని, బడ్జెటు మీద గాని, ఏ సమయంలో శాసన సభలో మాట్లాడిన విషయంలో మళ్లీ మట్లాడకూడదని రూల్సు చెబుతున్నాయి. Kindly see Rule 137 (4) "The Debate on an Appropriation Bill shall be restricted to matteres of public importance or administrative policy implied in the grants covered by the Bill which have not already been raised while the relevant demands for grants were under consideration.' దీనిని బట్టి క్లియర్‌గా ఏ సమయంలోనైనా మాట్లాడిన విషయాన్ని రిపీట్ చేయకూడదనివుంది. కాల్వరి విషయంలో గౌరవనీయులు బాపిరాజు గారు సభలో మాట్లాడిందే మాట్లాడుతున్నారు. అందువల్ల దీనిని రికార్డుల నుంచి తొలగించాలని కోరుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు :- అందుకే చెప్పాను. నా ఒకటిన్నర దశాబ్దాల శాసన సభ్యుడి అనుభవంలో నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డిగారు రూలు చెప్పి, రూలును అందరిచేత ఒప్పించేవాడు. ఆయన తర్వాత ఈయన రూలు పొజిషను ఏ టైములో చెప్పాలో చెప్పకుండా చెప్పే ఆయనను చూశాను. నాయనా యిప్పుడే ఎమ్మెల్యేవి అయ్యావు. యింకా చాలా టైముంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకరు :- ఈయన వారి అల్లుడేనండి.

11.50 ఉ. **శ్రీ పి. అశోక్ గజపతి రాజు** :- నేను చెబితే బాధ పడతారు.

MR. DEPUTY SPEAKER :- Please don't disturb.

శ్రీ కె. బాపిరాజు :- స్పీకర్‌గారు చెప్పారు. కూర్చోండి. You honour his word.

SRI P. ASHOK GAJAPATHI RAJU :- There are certain accepted parliamentary practices. Hon'ble Member has raised a point of order.

SRI K. BAPI RAJU :- Hon'ble Deputy Speaker has already asked you to sit down. You always say that Speaker is supreme. When he said "sitdown' you sit down. No more rule. స్పీకర్ మాటకంటే రూల్ లేదు. స్పీకర్ ఆర్డర్ సైనల్. దయచేసి చీఫ్ విప్‌గారూ, మీకు కూడా అదే రూల్ వర్తిస్తుంది. ఇప్పుడు చంద్రమోహన్ రెడ్డిగారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీశారు. వారు మా సోదరులే. మొన్న డిస్కషన్ జరిగింది. ఆ డిస్కషన్‌లో ఆనాడు నేను పాల్గొనలేకపోయాను. పత్రికల ద్వారా చదవాను. నిజాయితీ, అవినీతుల గురించి ఆందోళన పడి డిస్కషన్ జరిగింది. నేను మీద్వారా అశోక్ గజపతిరాజు గారికి, ముఖ్యమంత్రిగారికి చెప్పాలని కోరుతున్నాను. చంద్రబాబు నాయుడుగారు ఉంటే బాగుండేది. ఆయన ఉండగా మాట్లాడడం నాకు చాలా ఇష్టం. ఆయన చాలా స్నేహితుడు, కావలసిన వాడు. మొన్నకూడా స్పీకర్‌గారి ద్వారా అడిగాను. ఆయన

ప్రత్యేకమయిన ప్రోగ్రాంలో వెళ్లారు కాబట్టి - బాబుగారు బాపిరాజు గారు హానెస్ట్ అయిలే ఈ ప్రపంచంలో కర్ప్ట్ అయ్యేవాళ్లు ఎవరు? I am more well-wisher of Chandrababu Naidu than you. You don't know that. You please wait.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవసభ్యుడు శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి అభ్యంతరం తెలిపారు)

నా మాట వినండి. మీరు ఆయన స్నేహితులే. నాకు తెలుసు. మీకంటే ముందు నేను స్నేహితుడిని. ఇది మీకు వెంటనే అర్థం కాదు. దయచేసి కృష్ణారెడ్డిగారు అర్థం చేసుకోవాలి. I know you are going to enter into the Cabinet straight-way. నేనుకామెంట్ చేయదలచలేదు. బయటవాళ్లు అనేబదులు డియార్ట్ కాకుండా పాలిటికల్‌గా మాట్లాడదలచుకుంటే - సరే రియలైజ్ కావడంలో తప్పులేదు. దేనిమీద రిఫామ్స్ పెట్టాలని స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇరిగేషన్ మీద రిఫామ్స్ చేస్తామని...

శ్రీ టి. గోపాలకృష్ణారెడ్డి :- కరప్షన్ మీద సూచనలు ఇవ్వండి.

శ్రీ కె. బాపిరాజు :- నీకు భక్తి ఎక్కువ అయింది. ఇక వినపడదు. ఆనెస్టీ గురించి ఎప్పుడూ మాట్లాడవచ్చు. ఆనెస్టీగా వుండడానికి ప్రయత్నం చేద్దాము. చేసిన పొరబాటు వుంటే కట్ చేద్దాము. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో లూప్ హోల్స్ వున్నాయి, కట్ చేద్దామని అన్నారు. Let us go in that direction.

మనం పాలిటికల్‌గా సెటిల్ అయ్యాము. ఫైనాన్షియల్‌గా సెటిక్ అయ్యాము. ఇప్పుడు ఆనెస్ట్ అంటే కాదు. అది మాట్లాడినా కూడా శంకరాచార్యులు ఏది మాట్లాడినా ఆనెస్టీ గురించి ప్రయత్నం చేయమన్నారుగానీ నోటితో తొందరపడి చెప్పేవారు కాదు. శాసనసభ్యులుగా పాలిటికల్‌గా మనం మనస్ఫూర్తిగా ట్రైచేద్దాము.There is nothing wrong. We have to try.I appreciate for the initiation. మొత్తం ఇప్పుడు ఎక్కడినుండో పుట్టినట్లు వద్దు. మనం అలాంటి వాళ్లం కాము. పాలిటికల్ సిస్టం కర్ప్ట్. అందులో పుట్టివచ్చాము. నామినేషన్ వేసినప్పటినుండీ మనం పాలిటికల్‌గానే వుంటున్నాము. మారడానికి మానసికంగా ప్రయత్నం చేద్దాము. అందుకనే మనలో ఉనాన లోపాలు తెలుసుకొంటే జాగ్రత్తగా కర్ప్ట్ చేయడానికి ప్రయత్నం చేద్దామనే నా భావం.We appreciate for visiting and reacting and also for allocating funds.

హెల్త్ డిపార్ట్‌మెంట్ విషయంలో ముఖ్యమంత్రిగారు హాస్పిటల్స్‌ను చాలా సార్లు విజిట్ చేశారు. ఆ సడన్ విజిట్స్‌లో బాధపడి ఆ జిల్లాల్లో 50 లక్షల ఎమౌంటు ఇవ్వడం, బెడ్స్, మ్యాట్రెస్‌లు, తగినమందులు ఇవ్వడానికి ఎనౌన్స్ చేశారు. ఎనౌన్స్ ప్రాక్టికల్‌గా ఇవ్వడానికి ప్రయత్నం చేయాలి. We have to try. కడప జిల్లాలో పాలఫ్యాక్టరీకి 50 లక్షలు ఇస్తానని అన్నట్లు ఉంది. డబ్బు చేరిందా లేదా? ఎస్యూరెన్స్ ఇవ్వడానికి ఏ పెట్టుబడీ అవసరంలేదు. రియాక్షన్ వేరు. యాక్షన్ వేరు. When we act we have to react. When you cannot act don't react. That is very essential for us.అందుకనే హాస్పిటల్స్ విషయంలో తగిన మందులు లేవు. ఈ హాస్పిటల్స్‌కు వెళ్లిన డాక్టర్లు వున్నారు. టోటల్‌గా

గవర్నమెంట్ డాక్టర్లంతా ఈ రకంగానే వున్నారని అనుకోలేము. There are several doctors who are dedicated.

మత్తు డాక్టరు వుంటారు. ఆపరేషన్ థియేటర్ 6 మాసాల నుండే రిపేరులో వుంది. క్యాన్సర్ హాస్పిటల్ యూనిటరీ ఇచ్చారంటే జపాన్ యిడ్‌తో ఇచ్చినదానికని ఎంక్వ్ చేయడానికి సంవత్సరం పడుతుంది. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేయాలంటే 10 లక్షలు కావాలి. ఈ రూమ్ ఒక షేప్‌లో తయారుచేయాలంటే ఇంజనీరు లేరు. ఇటువంటివి రెక్టిఫై చేసుకొని మీరు గవర్నమెంటును నడిపితే సలహా ఇవ్వడానికి సిద్ధంగా వున్నామని మనవిచేస్తున్నాము.

అధ్యక్షా, ఇంకొక విషయం, పవర్ యూనిట్స్ గురించి ఎన్నోరోజులుగా చేస్తామని 2 వేల ఎం.వికి మనం ఆశచూపిస్తున్నాము. Ashok, you need not consult the Revenue Minister. Leave him alone. రెండువేల ఎం.వి. 6 మాసాలలో ఇస్తామని ఎస్యూరెన్స్ ఇచ్చారు. 2000 ఎం.వి. ఇవ్వాలని అనుకున్నారు. 1500 ఎం.వి ఇచ్చారని అనుకున్నారు. అది కనస్ట్రక్టివ్‌గా అబ్జక్షన్ రాకుండా చేయాలనే సలహా తప్ప ఇంకొకటి లేదు.

12.00 ము. మీ సమయం నేను ఎక్కువగా తీసుకోను. ఇప్పటికే 2,3 సార్లు బెల్ కొట్టారు, బెల్ కొట్టించుకునే అలవాటు నాకు లేదు. ప్రొహిబిషన్ గురించి చెప్పవలసివస్తే, సోదరులు నాగేశ్వరరావుగారు ఎక్కడున్నరో నాకు తెలియదు కాని, నా మాట విని ఎక్కడున్నా డెఫినిట్‌గా రియాక్ట్ అయి వస్తారని అనుకుంటున్నాను. ప్రొహిబిషన్ విషయంలో ఎంత దురదృష్టమంటే, ఈవాళ ఆయన పేపర్ స్టేట్‌మెంట్ చూశాను. పెద్ద చేపలను పట్టుకోమన్నారట. చాలా సంతోషించాను. అధికారులకు కబురు చేశారట, పెద్ద చేపలను పట్టుకోమన్నారట. I appreciate the spirit of the MInister. చిన్న చేపలు అక్కరలేదు. పెద్ద చేపలు పట్టుకుంటే, క్రిందికి సన్నయి ఉంటుంది. నేను అనేది, మన ముఖ్యమంత్రిగారు ప్రతిదీ కంప్యూటరైజ్ చేస్తున్నారు. ఎలా చేస్తున్నారంటే, పిట్ హోల్స్‌తోసహా. నేను ఏమి అనుకున్నానంటే, రాత్రంలో 45,000 కి.మీ. పాడవున్న రోడ్లలో ఉన్న పిట్ హోల్స్‌ను వ్రాయగలిగిన ముఖ్యమంత్రి 40 మంది స్మగ్లర్ల పేర్లను కంప్యూటర్లలోకి ఎక్కించలేకపోయారా అని. ఈ 40మందిని పట్టుకుంటే, - ఈ మినిస్టర్‌గారు ప్రమాణ స్వీకారం చేసిన 3వ రోజునే ఖమ్మంలో రోడ్డు మీద తాగి తిరుగుతున్నవాడిని చావగొట్టారు. తరువాత లాకప్‌డెత్ అన్నారు. ఇదేమిటంటే ఇక్కడకు వచ్చిక చచ్చాడన్నారు. వచ్చిక చస్తే? నీ స్టేషనులో చస్తే, నీదే బాధ్యత. అక్కడొకడు చచ్చిపోతే, వారికి 50,000 ఇచ్చారు. ఇక్కడొకడు చచ్చిపోతే, వీడికి 10,000 ఇచ్చారు. ఇదేమిటంటే... ఇంక నేను చెప్పలేను.

ప్రొహిబిషన్ విషయంలో మనం ఎన్నో చెప్పాము. ప్రజలవద్దకు పాలన ఏమి ఇచ్చిందో నాకు తెలియదు కాని, గడప లోపలకు వచ్చేసింది సీసా. పూర్వం కొనుక్కోవలసి వచ్చేది, కాట్లంపట వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడలా కాదు. సన్నయి సీట్‌గా - ఏ సరుకు కావాలంటే ఆ సరుకు డోర్ డెలివరీ. అది నిజంగా చాలా బాధాకరంగా ఉంది. టోటల్‌గా ఆదాయం ఎలాగూ పోయింది. కాని ఈవాళ మందు విచ్చల విడిగా అమ్ముతున్నారు. ఎంత విచ్చల విడి అంటే, చెప్పడానికి

ేలు లేదు. మనం అంతరాత్మ సాక్షిగా ఆలోచించుకుని, ఏదైనా సరే ఇది కర్బ్ చేయాలంటే, క్రింది స్థాయిలో చేస్తే సరిపోదు. అక్కడ త్రాగేవాళ్లను, ఇక్కడ త్రాగేవాళ్లను పట్టుకుని కేసులు పెడితే సరిపోదు.

ప్రాహిబిషన్ ఉన్న రోజులలో, పూర్వకాలంలో సబ్ కలెక్టరుగారు కోర్టుకు వెళ్లేవారు. ఒకసారి ఆయన కోర్టుకు వెళ్లినపుడు అక్కడ ముద్దాయి బోన్‌లో ఉండగా - ఆ రోజులలో రు. 100/- ఫైన్ అంటే చాలా ఎక్కువ, ముద్దాయికి రు. 100/- ఫైన్ వేయడానికి ప్రయత్నిస్తే, అతను సినిమా యాక్టర్‌లాగ, హాయిగా బోన్‌లో నించున్నాడు కాని, ఏమీ ఫీల్ కావడంలేదు. సబ్ కలెక్టర్‌గారు అనుకున్నారు, వీడికి రు. 100/- ఫైన్ వేసినా, ఎక్స్‌ట్రార్డినరీ ఫైన్ వేసినా వీడు ఫీల్ కావడంలేదని ఆ ప్రక్కకీ, ఈ ప్రక్కకీ చూస్తే, ఎక్సైజు సబ్ ఇన్‌స్పెక్టరుగారి ముఖం చెమట పట్టిందట. ఇదేమిటి, బోన్‌లో ఉన్నవాడు హాయిగా ఉన్నాడు అని- సబ్ కలెక్టరు ఐ.ఎ.ఎస్. అయినా ఆకాశం నుంచి పుట్టుకొచ్చినవాడు కాదు కదా, అతనికి కూడా ఎక్స్‌పీరియన్స్ కావాలి - సి.సి. ను అడిగాడట. ఎంత పెద్ద డాక్టరైనా కాంపౌండర్‌ను ఎలా అడుగుతారో, ఐ.ఎ.ఎస్. వారు సి.సి.ను అడగవలసిందే. ఏమయ్యా, ఇక్కడ చూస్తే, వీడు హాయిగా ఉన్నాడు రు. 100/- ఫైన్ వేసినా కాని, ఎస్.ఐ. ముఖం చూస్తే చెమట పట్టి ఉన్నాడు అని అడిగితే, మీరు వేసిన ఫైన్ రు 100/- ఎస్.ఐ కట్టుకోవాలి అన్నాడట సి.సి. ఎందుకంటే, వీరేమి చేస్తారంటే, మినిమమ్ ఇన్ని కేసులని టార్గెట్ ఇస్తారు. ఆ సైకిలూ వాడిదే, ట్యూబూ వాడిదే. ఇది చాలా రొటీన్.

(బెల్)

అధ్యక్షా, ఆపమంటే ఆపేస్తాను. ఎందుకంటే, ప్రతివారికీ అవకాశం ఇవ్వాలి. I will conclude. I should know the importance of the legislators. I should confine myself. I should not exceed my limits. I know that, Sir. మా ప్రాహిబిషన్ మినిస్టర్‌గారు ఇప్పటికైనా రియాక్టయి వస్తారని అనుకుంటున్నాను. దయచేసి ఈ స్మగ్లింగ్ వ్యవహారాలలో - పెద్ద చేపలను పట్టడానికి వెళితే సంతోషమే. ఇది మన ప్రిస్టేజ్‌కు సంబంధించింది. ఎందుకంటే, మనమందరమూ ప్రాహిబిషన్ గురించి ఎంతో ఆందోళన చెందుతున్నాం. ఎన్ని రూపాయలు పోయినా పరవాలేదని మన అశోక్‌గజపతి రాజుగారు చెప్పిన మాటలు నాకు ఇంకా గుర్తున్నాయి. ఎంతో మంది సంసార పక్షంగా ఇంటికి వెళ్లి అన్నం తింటున్నారు, వారి భార్యలు హాయిగా ఉన్నారని ఆయన చెప్పిన మాటలు నాకు గుర్తున్నాయి, అది అలాగే గుర్తుంచుకుని, ప్రాహిబిషన్ ఎత్తివేయడానికి ప్రయత్నం చేయవద్దని మంత్రిగారిద్వారా సి.ఎం. గారి దృష్టికి తీసుకు రాదలచుకున్నాను. ఇది అందరికీ సాధ్యం కావిపని. మనమందరం ఎం.ఎల్.ఎ.లం సహకరిస్తే, దీనికి దేశ వ్యాప్తంగా, అంతర్జాతీయంగా కూడా గౌరవం సంపాదించుకునే అవకాశం ఉంటుందని తమద్వారా నేను మనవి చేసుకుంటూ, ఆఖరుగా అర్చకుల గురించి మీకు ఒక మాట చెప్పాలనుకుంటున్నాను.

ఆర్చకుల విషయంలో - తమకు తెలియదు, ఎందుకంటే మీరు వక్ఫ్ బోర్డు మంత్రిగా చేశారు. నేను దేవాదాయ శాఖా మంత్రిగా ఉండగా కూడా చేయలేక

పోయాను. ఏమైనా అంటే మినిస్టర్‌గారికి కోపంగా ఉంటుంది. నేను మంత్రిగా ఉన్నపుడు కూడా చేయలేకపోయానని ఒప్పుకుంటున్నాను సభముందు.

అర్చకుల విషయంలో తగిన నిర్ణయం తీసుకుని, వారి ఉద్యోగం ఏమిటి, స్కేలు ఏమిటి అనేది చూడండి. అంతా అస్తవ్యవస్తంగా ఉంది. సుప్రీంకోర్టు డైరక్షన్ ఇచ్చింది. రు 75.00కోట్లు కనుక మొబిలైజ్ చేయగలిగితే, వచ్చిన ఇంటరెస్టు మీద వారికి అవకాశం ఉంటుందని సలహా ఇచ్చింది. దానికి సుమారు రు. 10.00కోట్ల వరకు మొబిలైజ్ చేసినట్లుగా మా దృష్టికి వచ్చింది. ప్రతి వారికి, గెలిచిన వాడికీ, ఓడిన వాడికి అసెంబ్లీకి రావాలంటే, అర్చకుల సహాయం తీసుకుంటున్నాము కాబట్టి అర్చకులను గౌరవించాలనే బాధతో మాట్లాడుతున్నాను. వారు మన కూడా తిరగడం ధర్మం కాదు. వారి విషయంలో తగిన శ్రద్ధ తీసుకుని, తగిన డబ్బులు మొబిలైజ్ చేయగలుగుతారని విశ్వసిస్తున్నాను.

ఆఖరుగా ఒక మాట తమరు చెప్పమంటే చెబుతాను. ఇప్పటిదాకా ఏదో చెప్పి, సవ్యంగా వెళ్లిపోతే ఫరవాలేదు కాని చివరన ఒక మాటంటే చంద్రమోహన్‌రెడ్డిగారు నా మీద ఎగురుతాడని ఒదిలేస్తున్నాను. ఎందుకంటే, ఆయనేమో.... మా లీడర్‌గారు ఒక చిన్న సలహా ఇచ్చారు. బాపిరాజు, నువ్వుచాలా చెబుతున్నావు, కాని అసలు విషయం చెప్పవేమయ్యా అని. ఎక్కడున్నాం మనం? అసలు ఏ ఎం.ఎల్.ఎ. పదవి లేకుండా హరికృష్ణకు మంత్రి పదవి ఇచ్చారు. ఎం.ఎల్.ఎ.గా ఉన్నప్పటికీ మంత్రిపదవి ఎందుకు ఇవ్వలేదని అంటున్నారు. అది వారి సొంత విషయం కాబట్టి వారికే ఒదిలేద్దామని అన్నాను. ఇంత వరకూ సహకరించినందుకు ధన్యవాదాలు తెలుపు కుంటూ, అశోక్ గజపతిరాజుగారిని నేను కోరుకునేది, బడ్జెట్ విషయంలో, దయచేసి నెల తరువాత నెల కమిటీల ద్వారా డిస్కస్ చేసి, ఒక క్రమశిక్షణను తీసుకువస్తారని ఆశిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం) :- అధ్యక్షా, 1996-97 పూర్తి బడ్జెట్‌ను మన ముందు ప్రవేశపెట్టి, అప్రాప్రియేషన్ బిల్లును పాస్ చేయమని మంత్రిగారు అడిగారు. ఇది ఫార్మల్‌గా జరుగుతూ ఉంటుంది. అశోక్ గజపతిరాజుగారు అడిగినా, అడగకపోయినా - చట్ట ప్రకారం అడగాలి - కాని అల్టిమేట్‌గా వారితోనే పాస్ చేయించే వైపు ప్రయాణం సాగుతుంది, లేకపోతే కానిస్టిట్యూషనల్‌గా క్రైసిస్ వస్తుంది - అది ఒదిలిపెట్టండి. రేపటితో ఆరు నెలలు అవుతుంది. ఇంకో మిగిలిపోయింది అరునెలలే. రు. 12,188 కోట్లు ప్రణాళిక క్రింద ప్రవేశపెట్టారు. రు. 2,980 కోట్లకి సంబంధించి ఢిల్లీ వెళ్లి చేసుకువచ్చారు. ప్రభుత్వానికి మనవిచేసేది ఏమిటంటే, అప్రాప్రియేషన్ పద్ధతుల్లో మిస్ అప్రాప్రియేషన్ జరుగుతోంది. చాలా రంగాలలో జరుగుతోంది. అన్నిటికన్నా ముఖ్యమయినది ఫైనాన్షియల్ డిసిప్లిన్ లేదు. ఏ ప్రభుత్వానికి లేదు. దేనికి డబ్బు కేటాయిస్తామో దానికి ఉండదు. ఉదాహరణకి ఎస్.ఎల్.బి.సికి రు. 50కోట్లు ఇస్తే ఒక కోటి ఖర్చు పెడతారు మిగతా 49కోట్లు వేరేదానికి పెడతారు. ముఖ్యమంత్రిగారు ఏ ప్రాంతానికయినా వెళ్లినప్పుడు వారికి ప్రేమ ఉంటే రు. 50 కోట్లు ఇస్తానని చెప్పే పరిస్థితి ఉంది. ఇష్టం వచ్చినట్లు ఇతర రంగాలలో ఖర్చు

12.10 మ.

పెట్టవద్దు. అలా జరుగుతోంది. మిస్‌క్లాసిఫికేషన్ జరుగుతోంది. పరిశీలన చేయవలసిన అవసరం ఉంది. చంద్రబాబునాయుడుగారు పోయిన సంవత్సరం ఫైనాన్స్ మినిస్టర్‌గా బడ్జెట్ ప్రతిపాదన చేశారు. ఈసారి వారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఇది మొదటి బడ్జట్. వారి విధానంలో వారి ఆధ్వర్యంలో అమలుపరచేవిధంగా పరిశీలనలో తీసుకునే అవకాశం ఉంది. ఇంతకుముందు బాపిరాజుగారు చెప్పారు. అనేక సందర్భాల్లో చర్చల్లో చెప్పాము. క్రితం సంవత్సరం సెంట్రల్ గవర్నమెంట్ నుండి రాని డబ్బు వస్తోంది. దాదాపు రు. 750 కోట్లు ఊహించి 9వ ఫైనాన్స్ కమీషన్ ప్రకారంగా అదనంగా ఇవ్వమని అన్నారు. మొదటిసారి ఆంధ్రదేశ చరిత్రలో బడ్జెట్ అప్రూవ్ చేసుకున్నాము. మనం ఆమోదించిన బడ్జెట్‌ని డబ్బులేక రు. 750కోట్లు తగ్గించుకున్నాము. హిస్టరీలో మొదటిసారి. నాకు తెలిసినంతమటుకు ఇది మొదటిసారి. చంద్రబాబుగారి నాయకత్వంలో ధైర్యంగా ఇది జరిగింది. రు. 2000 కోట్ల పన్నుల భారం వివిధ వర్గాల మీద మోపి ధైర్యంగా ఈ అప్రాప్రియేషన్ బిల్లు పెట్టారు. ఇందులో డిపాజిట్ ఉంది. రాబోయే సంవత్సరంలో రు. 1,000 కోట్లు కావాలని ఎవరి వద్ద వెళ్లినా అదే మాట అంటున్నారు. 1995-96లో రు. 750 కోట్లు ఖర్చు పెట్టకుండా అప్రూవ్ చేస్తే, రు. 2,000 కోట్లు పన్నుల భారం ప్రజల మీద పడింది. ఈ ప్రభుత్వానికి కావలసిన డబ్బు లేదనే విషయం అర్థమయిన తరువాత అప్రాప్రియేషన్ బిల్లు పాస్ చేస్తాము. ఎవరి మీద ఈ భారం పడుతోంది. ఎవరి మీద ఈ పన్నుల భారం వేయాలి లేదా ఏదో అభివృద్ధి కార్యక్రమాన్ని ఆపుచేసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. చంద్రబాబునాయుడు చాలా అదృష్టవంతుడు. ఈధాత నామ సంవత్సరం మొదటిరోజు వారితో నేను కూడా రవీంద్రభారతిలో పంచాంగ శ్రవణ కార్యక్రమానికి హాజరయినాను. చాలా బాగుంటుందని అన్నారు. ఎన్నికలలో బాగుంటుందని అన్నారు. అందుకే పార్లమెంట్ ఎన్నికల్లో 19 స్థానాల్లో మిత్ర పక్షాలతోకలిపి గెలిచారు. ఇక్కడ సభలో ముఖ్యమంత్రిగారు లేరు. ధాత నామ సంవత్సరంలో ఎన్నికలు వచ్చాయి. మెజారిటీ ఉంది. చట్టబద్ధంగా చంద్రబాబునాయుడికి పరిపాలన సాగించే అధికారం గవర్నర్ ఇచ్చారు. మెజారిటీ యం.ఎల్.ఏలు ఉన్నారు. బలపరచేవారం మేము వున్నాము. లెజిటిమసీ ఉందా లేదా కావాలి. రామారావుగారి ఓట్ల మీద వచ్చారనే విమర్శలు విన్నాము. కాని పార్లమెంటు ఎన్నికలు వచ్చిన తరువాత దానికి ఒక పుల్‌స్టాప్ వచ్చింది. ప్రజల ఆమోదం లభించింది. చంద్రబాబు నాయుడు పరిపాలనలోకి వచ్చిన తరువాతనే పార్లమెంటు ఎన్నికలు జరిగాయి. ప్రజలు ఓట్లు వేశారు. పార్టీలో చీలిక వచ్చిన తరువాత కూడా రామారావుగారి పేరు మీద వేరే పార్టీ పెట్టి మేమే వారసులం అన్న 11 ఓట్లు చీలినా 19 స్థానాల్లో గెలిచారు. ధైర్యంగా వారు ముందుకు వచ్చారు. ఈ రాష్ట్రాన్ని ఏదో విధంగా బాగు చేయాలనే ఆలోచనతో వచ్చారు. అందరికీ ఆ తపన ఉంటుంది. ముఖ్యమంత్రికి లేదని అనడంలేదు. అభివృద్ధి కార్యక్రమాలు నడిచాయి. ఆయన యంగ్ అండ్ ఎనర్జిటిక్. వారే సభలో అంటూ ఉంటారు, నాకు భగవంతుడి దయవల్ల ఈ వయసులో ఈ అవకాశం లభించింది. దానిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మొన్న అవినీతి

గురించి హాట్ హాట్‌గా చర్చ జరిగింది. నేను అప్పుడే బయటకు వెళ్లాను. ఇంత బాగా చేసినాకూడా విమర్శలు వస్తున్నాయని వారు అన్నారని తెలిసింది. తిట్లు వస్తాయి. అప్పుడప్పుడు విమర్శలు వస్తాయి. ప్రభుత్వ పాలనలో బాధ్యత వహించాలి. పంచాంగ శ్రవణంలో చెప్పినట్లు మంచిగా వర్షాలు పడినాయి. కొన్ని ప్రాంతాల్లో అవసరానికి మించి కూడా వర్షాలు కురిసాయి. ఎస్.పి. సుబ్బారెడ్డిగారు చెప్పారు. మా మిత్రులు కూడా చెప్పారు. అక్కడక్కడ అధిక వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయని అన్నారు. వర్షాల వల్ల ఇది జరిగింది. దాదాపు 106 సంవత్సరాల తరువాత ఇలా జరిగిందని అంటున్నారు. అనంతపురం, కర్నూలు ఇతర ప్రాంతాల్లో బాగా వర్షాలు పడ్డాయి. పాపాగ్ని నది కూడా పొంగిపోవడం మేము చూశాము. పంటలు బాగా పండాయి. విద్యుత్ ఎంత కావాలంటే అంత ఉత్పత్తి చేసుకోవచ్చు. శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులలో నీరు ఓవర్‌ఫ్లో అయ్యింది. అందువల్ల విద్యుత్‌ని చాలా తక్కువకే ఉత్పత్తి చేసుకునే అదృష్టం లభించింది. పంచాంగం ప్రకారంగా వారు కోరినట్లుగా అంతా జరిగింది. ఈ అప్రాప్రియేషన్ బిల్లు పాస్ చేయడంద్వారా వివిధ వర్గాల ప్రజలకు ఏమి సహాయం ఇవ్వగలుగుతాము? అగ్రికల్చర్ ప్రొడెక్షన్ ఎలా పెంచాలి. ఇండస్ట్రియల్ సెక్టార్‌లో ఎలా పెంచుతాం? పర్ క్యాపిటో ఇన్‌కం ఇవన్నీ చూడాలి. 96-97 బడ్జెట్‌లో ప్రధానంగా ఆలోచించాలి. ఇంతకు ముందు కమర్షియల్ టాక్స్ మినిస్టర్ అశోక గజపతిరాజు గారు టాక్స్ కలెక్ట్ చేస్తామని చేయలేదు. ఈ వేసిన పన్నులు వసూలు చేసే శక్తి కూడా ఉండాలి. ఇచ్చే శక్తి ప్రజలకు ఉండాలి. 10 సంవత్సరాల క్రితం నుండి ఏ రైతు ఎంత ఇవ్వాలనేది లెక్కల్లో లేదు. వాటర్ సెస్ లేదు. చాలా మంది చెబుతూ ఉంటారు. ఎంత అంటే చెప్పే పరిస్థితి లేదు. నాకు భయంగా ఉంది. ప్రజల మీద పన్నుల భారం మోపిన తరువాత కూడా బియ్యం పథకానికి మార్పులు, చేర్పులు చేశారు. వాటి జోలికి పోవడం లేదు. చాలా ధైర్యంగా అన్నీ చేశారు. ఎన్నికలు ముందు వాగ్దానాలు చేశారు. ఎన్నికలు అయిన తరువాత అనివార్యమయిన పరిస్థితులు ఏర్పడ్డాయని క్రింది నుండి పై వరకు ప్రజల నుండి, బయటివారి నుంచి ఇంటలెక్చువల్స్‌తో చర్చ చేశారు. బియ్యం రేటు పెంచారు. తప్పకాదా అనేది బాపిరాజుగారు ఒక పద్ధతిలో చెప్పారు. నాకు ఇంకో పద్ధతిలో చెప్పాలని ఉంది. బాధాకరమయిన, అనివార్యమయితేతప్ప ఎవరికి పెంచాలని ఉండదు. జీతభత్యాలు చెల్లించాలి. చెల్లించకపోతే ఎఫ్.సి.ఐ. ఈ బియ్యాన్ని రిలీజ్ చేయదు. రు. 9/-లతో కిలో బియ్యం ఓపెన్ మార్కెట్‌లో కొనే పరిస్థితి వస్తుంది. ఇటువంటి పరిస్థితి గతంలో వచ్చింది. చెన్నారెడ్డిగారు అప్పుడు హాజ్‌లో చర్చ జరిపారు. చాలా సలహాలు ఇచ్చాము. అప్పుడు ఎన్. జనార్దనరెడ్డిగారు ధైర్యంగా ముందుకు వచ్చి కిలో మూడున్నర చేశారు. ఎలక్షన్ ప్రామిస్‌లో పేరువున్నా చేశారు. చర్చలేకుండా వారి అభిప్రాయాన్ని సి.ఎల్.పిలో వ్యక్తపరచారు. ఇంత పెద్ద చర్చ చేయలేదు.

12.20 మ. 16 కేజీలకు బియ్యంని తగ్గించారు. పీరేమో రు. 3.50లు చేసి 25 కేజీలు చేశారు. ప్రజలు డిఫరెంట్ యాంగిల్స్‌లో రియాక్ట్ అయి వారి వారి అభిప్రాయాలను బై ఎలక్షన్స్‌లో చెపుతారు. 7 సీట్లు గెలుచుకోక పోతే

కాంగ్రెస్ భవనం మూసేసుకుపోయే పరిస్థితి వస్తుందని వారు అనుకొంటున్నట్లు పత్రికలలో చూశాను. అధికార పార్టీ వారు మెజారిటీ సీట్లు మేమే గెలుస్తామని అనుకుంటున్నారు. ఈ విషయాన్ని ప్రజలే నిర్ణయిస్తారు. ఎకానమీని సరైన మార్గంలో నడిపించి వివిధ వర్గాల ప్రజలకు లాభం చేస్తే అప్రాప్రియేషన్ బిల్లు బాగున్నట్లు. లేకపోతే అశోకగజపతి రాజు గారు ఆర్థిక మంత్రిగా ఉన్నప్పటికీ మిసప్రాప్రియేషన్ జరగడానికి అవకాశం ఉంటుందనే అభిప్రాయంతో నేను ఈ మాట చెపుతున్నాను. ఈ ప్రభుత్వం ట్రాన్స్‌పరెంటు ప్రభుత్వం అని రహస్యాలు ఉండవని ప్రతి విషయం చర్చిస్తున్నామనీ చెపుతున్నారు. కొన్ని కొన్ని విషయాలు బాగానే చర్చిస్తున్నారు. కొన్ని కొన్ని మేము అడిగనప్పటికీ చర్చించడంలేదు. ఉదాహరణకు పబ్లిక్‌సెక్టార్‌లో మూతబడిపోయిన ఫ్యాక్టరీలను తెరిపించమని అన్నాము. గుంతకల్ స్పిన్నింగ్‌మిల్స్, ప్రొద్దుటూరు పాల ఫ్యాక్టరీ గురించి అడిగాము. అలాగే ఆర్.ఎఫ్.సి. (రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీ) ఎ.పి. స్కూటర్స్ గురించి అడిగాము. పి.ఆర్.ఎస్. (వారెంటరీ రిటైర్‌మెంట్ స్కీమ్) పెట్టైనా కార్మికులకు న్యాయం చేయండని చెప్పాము. కానీ మీరు ఉలకరు, పలకరు. సుబ్రహ్మణ్యం కమిటీ ద్వారా ఎన్నో నష్టాలు వచ్చాయని తెలిసిందని చెపుతున్నారు. రెడ్ సిగ్నల్‌లోకి వెళ్లిపోయాయంటున్నారు. నష్టాల నుంచి బయటకు రాలేమంటున్నారు. ఇందాకనే అజంజాహీ మిల్స్ గురించి ప్రస్తావన వచ్చింది. కనీసం మీ వైపు నుంచి కార్మిక వర్గాన్ని ఆదుకోడానికి ఏమైనా చేస్తున్నారా? డిజ్ ఇన్‌వెస్ట్‌మెంట్ ఎంత చేశారో చెప్పరు. శ్రీ రామచంద్రారెడ్డిగారు పరిశ్రమలశాఖ మంత్రిగా ఉన్నప్పుడు పబ్లిక్‌సెక్టార్‌లో డిజ్ ఇన్‌వెస్ట్‌మెంటు చేశారని అంటున్నారు. వారి టైంలో ఎంత చేశారో చెప్పరు. అక్కడ మళ్లీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెంచడానికి ప్రయత్నం చేశారు. కోట్లాది రూపాయలు పెట్టుబడి పెట్టిన తరువాత లాభ నష్టాలు రాకుండా నడపాలనే అభిప్రాయానికి అందరం వచ్చాకైనా ఏపద్ధతి ప్రకారం మనం ప్రయివేటు వారికి ఇస్తున్నాము. అవసరమైన మేరకు ప్రయివేటు డబ్బు పెట్టమనండి, వరల్డ్ బ్యాంకు డబ్బు పెట్టమనండి. అభివృద్ధి కావాలనుకొంటున్నాము. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలనుకొంటున్నాము కాబట్టి ప్రయివేటైజేషన్‌కి వెళ్లాల్సిందే. కానీ ఏ మేరకు వెళ్లాలో అంత వరకే వెళ్లాలి. మొత్తం ప్రయివేటైజేషన్‌పైనే ఆధారపడకూడదు. ప్రయివేటైజేషన్‌కి పెద్ద పీట వేయకూడదు. ఈ రోజు కొన్ని వందలాది బస్సులు విజయవాడకు నడుస్తున్నాయి. మొన్ననే శాసనసభలో కూడా ఈ విషయం చర్చకు వచ్చింది. అవసరమైనంత వరకు ప్రయివేటు రంగానికి వెళ్లాలి కానీ మొత్తం ప్రయివేటు పరం చేయడం సబబుకాదు. 'విద్యుచ్ఛక్తి రంగంలో పెట్టుబడి పెట్టి చేయించమని చెప్పాము. మేము కూడా ఆమోదిస్తాము. 1040 మేగావాట్లు విశాఖపట్టణంలో కావాలంటే మా పార్టీ వారం డిస్కస్‌చేసి చెప్పాము. ఇండస్ట్రియలైజేషన్ కావాలంటే పవర్ కావాలంటున్నాము. అవసరానికి, మంచి చేసే ప్రయత్నాలు మాకు తెలియజేస్తే మేము సలహాలు ఇస్తాము. కొన్ని మీ ట్రాన్స్‌పరెన్సీలో లేవని నేను మనవి చేస్తున్నాను. ప్రజలవద్దకు పాలన కార్యక్రమం చేశారు. అది బాగుంది. మూడు మాసములకొకసారి వెళ్లినా అకౌంటబిలిటీ పెరుగుతోంది. కాస్త లెథార్జీ అయిన అడ్మినిస్ట్రేషన్‌లో కొంత కదలిక వచ్చిందని

అంటున్నాను. అంతా బాగానే ఉందని భావిస్తేపారపాటే. శ్రమదానం కార్యక్రమం కూడా బాగానే ఉంది. మన పని మనం చేసుకోవడంలో తప్పేమీ లేదు. ఈ శ్రమదానం కార్యక్రమంలో ప్రజలంతా శ్రమ దానం చేసే పరిస్థితులలో లేరు. సగం మంది అర్థ ఆకలితో ఉన్నారు. వారి పని వారు చేసుకొంటేనే తప్ప, కూలీ చేసుకొంటే తప్ప భార్య పిల్లలను పోషించుకోలేరు. అందర్ని శ్రమదానం చేయమనీ, అదే మార్గంలో కాకుండా అవసరమైన మేరకు ఇన్‌సెంటివ్ ఇచ్చి గ్రామీణ ప్రాంతాలలో ఇటువంటి ఏర్పాట్లు చేసే ప్రయత్నాన్ని మేము బలపరుస్తున్నాము.

ప్రొహిబిషన్ పాలసీని రివ్యూ చేయాలని నేను ఇప్పుడు అడగడంలేదు. ఎందుకంటే దానికి చాలా సాహసంకావాలి. ప్రొహిబిషన్ పాలసీ సక్సెస్ అయ్యిందా అంటే ఎవరూ సాహసించి అయ్యిందనడం లేదు. ఫెయిల్ అయ్యిందన్న ఆవేదనతోనే శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు రాజీనామా చేశారు. రామోజీరావు లాంటి పెద్దలు ఇంకా పేపర్లలో వ్రాస్తున్నారు. సారా తయారుచేయడమన్నది ఒక కుటీర పరిశ్రమ అయిపోయింది. ఎక్కడ కావాలంటే అక్కడ లభ్యమౌతోంది. ఆడ, మగ అందరూ కలిసి డోర్ టు డోర్ డెలివరీలో పార్టిసిపేట్ చేస్తున్నారు. నాటు సారా కొన్ని తండాలలో దొరుకుతోంది. ఆడవారిపైన కేసులు కూడా పెట్టారు. మా జిల్లాలో మూడు వేల పైన కేసులు ఉన్నాయి. మద్యనిషేధంగా సరిగా అమలు జరగడంలేదు. ప్రభుత్వం అమలు జరుపుతుందా? లేక చంద్రబాబునాయుడు అమలు జరుపుతారా? నేను అనుకోవడంలేదు. స్వయాన ముఖ్యమంత్రిగారు కొన్ని కొన్ని గ్రామాల ప్రజలను అడుగుతే వారు సారా లభ్యమౌతోందని చెపుతున్నారు. ప్రజలే చైతన్యవంతులు కావాలి. అప్పుడే 100 శాతం ఫూల్‌ప్రూఫ్‌గా వస్తుంది. అమెరికా, రష్యాలలో ఎక్స్‌పరిమెంట్స్ చేశారు. కానీ కాలేదు. ఒక సోషల్ రిఫాం వైపు ప్రయాణం చేస్తున్నారు. ఏ సిస్టం కైనా సేఫ్‌టి వాల్వు ఉంటుంది. మన దగ్గరి అన్ని బిరడాలు ఉపయోగించుకున్నారు. సంపూర్ణ మధ్య నిషేధం ఆఖరికి .... ఢిల్లీ నుంచి ఒక పెద్ద ఆఫీసర్ వస్తే ఆయనను పట్టుకున్నారు. తరువాత క్షమాపణ పెట్టుకొన్నారు. అది కూడా మాకు తెలుసు. ఏ కారణమైనప్పటికీ ఇది బాగా జరుగుతోందని చెప్పడానికి వీలులేని పరిస్థితి ఉంది. లంచగొండి తనం విపరీతంగా పెరిగింది. పొలిటికల్ రంగంలో కూడా వచ్చింది. ఎం.ఎల్.ఎ.లకు సంబంధం ఉందని ఛాలెంజ్ చేస్తున్నారు. కొందరు మంత్రులకు కూడా సంబంధం ఉందని కూడా ఛాలెంజ్ చేస్తున్నారు. మంచిగా దీనిని బయటకు తీసుకువచ్చే పరిస్థితులలో లేరు.

12.30 మ. అందుకని మీ ప్రభుత్వ హయాంలో ఈబిల్లు పాస్ అయినా, ఈ ప్రొహిబిషన్ పాలసీ ఫేల్ అయిందనీ ప్రజలంతా అనుకుంటున్నారని దానిని పాస్ చేయించడం కోసం అడుగు ముందుకు వేయడం కోసం ఏమిచేయాలి? ఏవిధంగా చేయాలి అన్నవాటిని గూర్చి చర్చించవలసిన అవసరం వుందని భావిస్తున్నాను. చర్చ జరిపి ఈ సాంఘిక దురాచారాన్ని ప్రజలనుంచి దూరం చేయడము, ఆ రుగ్మత నుండి ప్రజలు బయటపడేందుకుగాను తగు విధంగా చర్యలు తీసుకోవాలని ఆ వైపుగా మనం ప్రయాణం చేయాలని భావిస్తున్నాను. ఇక అడ్మినిస్ట్రేషనుకు సంబంధించి సెక్రటేరియట్‌లో పాత

బిల్డింగులు తీసి వేసి కొత్త బిల్డింగులు కడుతున్నారు. నందనవనం చేస్తున్నారు. నిజానికి ఆ భవనాలు బాగా పాడై పోయి వున్నాయి. నడుస్తూ వుంటేనే ఏమౌతుందోన్నట్లుగా వున్నాయి. ఒక్క సెక్రటేరియట్‌లోనే కాదు, జిల్లాలలో కూడా అనేక డిపార్టుమెంటులలో యిలాగే వున్నాయి. వీటి రిఫార్మ్స్ కోసం కొన్ని సూచనలు చేయడం జరిగింది. ఏదో ఎన్.జి.ఓల సంగతి తేల్చడం అన్నది కాదు. ఫోర్త్ క్లాస్ స్టాఫ్ నుంచి చీఫ్ సెక్రటరీ వరకు వున్న అన్ని కేటగిరీలలోని అడ్మినిస్ట్రేషనులోను మార్పులు చేర్పులు తీసుకురావాలి. ఈ మధ్య ఒక ట్రైబల్ కాలేజీని ఖమ్మం జిల్లాలో ఓపెన్ చేశారు. అది గోదావరి, శబరి నదుల సంగమ స్థానంలో, నేను పుట్టిన ఊరులో కాలేజ్ ఓపెన్ చేశారు. దానికి మంత్రిగారు, ఆర్.జె.డి., ఎం.పి, భద్రాచలం ఎం.ఎల్.ఏ బాబ్జి అందరూ వచ్చారు. 2,3 నెలల నుంచి కాలేజీ నడుస్తున్నప్పటికీ దానికి యింతవరకూ ప్రిన్సిపాల్ లేరు. అప్పాయింట్ చేయలేదు. When you sanction a college you have to sanction posts also. లెక్చరర్లు, ప్రిన్సిపాల్ లేకుండా కాలేజీలు ఎలా నడుస్తాయి? ఎడ్యుకేషన్ పరిస్థితులు యిలా వున్నాయి. ఈ హౌస్‌లో ఈ విషయాలను గూర్చి మనం డిస్కస్ చేశాము. ఆంధ్రా యూనివర్సిటీ గురించి, ఇర్రెగ్యులారిటీస్ గూర్చి మాట్లాడము. మీరు ఈ హౌస్‌లో చేసిన వాగ్దానాల సంగతి ఏమి చేశారు? వాటికి సంబంధించి ఏ విధంగానూ సూపర్‌విజన్ లేని పరిస్థితి వుంది. సి.ఎం. గారు, ఫైనాన్స్ మినిస్టరుగారు ప్రమాణాలు చేస్తున్నారు. మంచిదే. అయితే వాటిని నిలుపుకోవాలి. దేవందర్‌గౌడ్ గారిని అభినందించక తప్పదు. విజయవాడ వద్ద సుబ్బరాజుగారు పేద వాళ్లకు పట్టాలు యివ్వడం కోసం ఆందోళన చేశారు. మా పార్టీ వారు, ఇతరులు కూడా ఆందోళన చేశారు. ఆతరువాత 400లో 500 మందికో 100 గజాల చొప్పున పట్టాలు యిచ్చారు. చాలా సంతోషం. పేదవారు, మురికివాడలలో నివశించేవారికి పట్టాలు యిచ్చే కార్యక్రమాన్ని నిర్వహించారు. Through you, I am asking the Government పేదవారు 20, 30 సంవత్సరాలుగా అక్కడ వుంటున్న వారికి ఇళ్లు నిర్మించుకునేందుకుగాను 75 గజాలు యిస్తాం అన్నారు. మరి యిచ్చారా? ఖమ్మం పట్టణంలో ఈ విషయమై చాలా సార్లు ఈ విషయంలో దెబ్బలాడాము. కనుక ఈ పట్టాలు యిచ్చే కార్యక్రమం పెద్ద ఎత్తున తీసుకుని పేదలకు పట్టాలు యివ్వాలని కోరుతున్నాను. అయితే పేదలకు పట్టాలు యిచ్చేందుకు గాను భూమిని కొనాలని కూడా ఆలోచించారు. 50 ఎకరాల భూమిని కొనాలనుకున్నారు. ఆ భూమిని పందిళ్ల పల్లిలో కొనాలని సంవత్సరాల తరబడిగా చర్చలు సాగుతున్నాయి. ఎం.డి., ఎం.ఆర్.ఓ.లందరూ దానిని చూశారు. ఫైల్ పెట్టారు. అయితే పందిళ్ల పల్లి భూముల గూర్చిన ఫైల్ మాత్రం ముందుకు నడవడంలేదు. లంబాడీలు, హరిజనులు, గిరిజనులు 25,30 సంవత్సరాల నుంచి ఆ ప్రాంతాలలో నివసిస్తున్నారు. మీరు యిచ్చిన మాట ప్రకారం 70, 75 గజాల భూమిని పట్టాలుగా యిచ్చేందుకు గాను ఆర్డర్స్ పాస్ చేయండి. It must be implemented. ప్రజలలో మార్పులు వస్తాయి. మిమ్ములను అభినందిస్తారు. ఎక్కడో ఒక చోట యిచ్చి తతిమ్మా చోట్ల యివ్వకుండా సమర్థించుకోడవం కాదు. అలాగే ఏజన్సీ

ఏరియాలో వుండే వారికి ఉద్యోగస్తులకు ఎలవెన్స్ యివ్వడం గూర్చి మీరు చెప్పారు. కానీ అమలు కావడంలేదు. ఇంకా అక్కడి వారు ధర్నాలు చేస్తున్నారు. ప్రకృతి బాగుండదని, అక్కడి పరిస్థితులు బాగుండవని అక్కడికి డాక్టర్స్ ఎవరూ వెళ్లరు. అవసరం అయితే వారికి 1500 రూపాయలు హెచ్.ఆర్.ఏ అదీ యిస్తాం అన్నారు. మీరు అక్కడ పనిచేసే ఉద్యోగస్తులు ఏ డిపార్టుమెంటు వారికైనా ఈ అలవెన్స్ యిస్తాం అన్నారు. వాగ్దానం చేశారు. అసలు మాత్రం చేయలేదు. వారు ఆందోళన చేస్తున్నారు. వారికి అక్కడ దినదిన గండం నూరేళ్లాయుష్షు అన్నట్లుగా వుంటుంది. కనుక అక్కడి ఉద్యోగస్తులకు ఇన్సెంటివ్‌లను యివ్వాలి. దీనిని పునఃపరిశీలించవలసిందిగా కోరితే, అశోక గజపతిరాజు గారు అలాగే అన్నారు. అక్కడి 9 జిల్లాలలో ఏజన్సీ ఏరియాలలో డాక్టర్స్‌లేక చాలా గొడవలు జరిగాయి. పశ్చిమ గోదావరి, తదితర ప్రాంతాలను ముఖ్యమంత్రిగారు, రెవిన్యూ మినిస్టరుగారు ఏజన్సీ ఏరియాలలో షెడ్యూల్డ్ ఏరియాలను పరిశీలించారు. గిరిజనులకు తప్ప వేరెవరికీ ఇళ్ల స్థలాలు యివ్వకూడదని హౌసులో చెప్పారు. ఇది చాలా యిబ్బందులను కలిగించే పరిస్థితి. You must evince keen interest because now, everything is being questioned. కె.డి. పట్నం, పాడేరు, రంపచోడవరం, ఉట్నూరులలో చెప్పారు. దానిని గూర్చి డిస్కషను చేద్దాము. భద్రాచలం 400 ఏళ్ల క్రితం ఏర్పడినట్లుగా రామదాసు కట్టినట్లుగా చెపుతారు. అక్కడ నాన్ ట్రైబల్స్‌కూడా వున్నారు. వారంతా 100 ఏళ్ల నుంచీ తర తరాలుగా అక్కడ వుంటున్నారు. వారికి పౌరసత్వ హక్కులు వున్నాయా? వన్ ఆఫ్ 70 మార్చిడం కాదు, గిరిజన ప్రజలకోసం దెబ్బలాడి, వారి భూములు అన్యాక్రాంతం చేయకుండా, 2 ఆఫ్ 70 క్రింద పట్టాలు యిచ్చారు. They are living their. They own lands for hundred of years. వాళ్లు వేరే వారికి అమ్ముకోవడానికి వీలు లేకుండా వారికి పట్టాలు ఇవ్వండి. శ్రీ ఎన్.టి. రామారావుగారు వున్నప్పుడు ఈ విషయం గూర్చి చెప్పారు. దానికోసం డబ్బు కూడా కేటాయించారు.

12.40 మ. ఆ ప్రాంతంలో అమ్ముకోదలచుకొన్న గిరిజనేతరులు ఆడపిల్ల పెళ్లి చేయాలనుకొనేవారు, వైద్యం చేయించుకోడానికి, పిల్లలను కాలేజికి పంపడానికి ఇది 9 జిల్లాలలో సాగుతున్న సమస్య. రక్తపాతం జరుగుతోంది. కొన్ని చోట్ల విల్లంబులతో, ట్రాక్టర్స్‌మీద పెళ్లి ఇండ్లు కాలబెట్టడం జరుగుతోందనే చర్చ జరుగుతోంది. ఆదిలాబాద్ నుండి శ్రీకాకుళం వరకు ఐ.టి.డి.ఏ ప్రాజెక్టులు ఉన్న ప్రాంతంలో ఈ సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కారం చేయడానికి ఇటువంటి చట్టాలు చేసేప్పుడు చాలా జాగ్రత్తగా వుండాలి. మనకు చాలా వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయి. Every where right from Adilabad to Srikakulam. దీనిని ఇంప్లిమెంట్ చేయడానికి 2170 క్రింద ఇచ్చిన ప్రాంతాలలో ఉండే గిరిజనేతరులను డిస్టర్బ్ చేయలేరు. లక్షలాది మందిని తీసుకువెళ్లి వేరే ప్రాంతాలలో కట్టే పరిస్థితి లేదు. మా జిల్లాలో చాలా గిరిజన మండలాలు మొత్తం 23 వున్నాయి. వాటికి ఎన్నికలు జరిపించలేకపోయారు. స్థానికసంస్థలకు ఎన్నికలు జరిపి గిరిజనులకు ప్రాతినిధ్యం ఇవ్వలేకపోయారు. జడ్.పి లేదు.

విశాఖపట్టణంలో కూడా లేదు. ఆపివేశారు. ఇటువంటివి సాల్వ్‌చేయడానికి చిత్తశుద్ధి కావాలి. అవసరం అయితే శాసనసభలో చర్చించి పరిష్కారం చేయాలని కోరుతున్నాను. అన్నింటిమీద చేస్తున్నాను దేనికి కాకుండా ఏదీ చేయలేక ఫెయిల్ అయిన దానికంటే మన రాజ్యాంగంలో ప్రాందుపరచిన 2000 సంవత్సరం నాటికి అందరికీ విద్య, వైద్యం అందరికీ వసతి అని అంటే భ్రమపడేవాడిని కాను. కనీసం అప్రాప్రియేషన్ బడ్జెట్ ద్వారా ప్రాథమిక విద్య, ఆరోగ్యం కేంద్రాలలో మందులు పెట్టండి. నా కాన్‌స్టిట్యుయెన్సీలో ఒక గ్రామం ఉంది. ఇది దేవేందర్‌గౌడ్ గారు రాసుకొంటే న్యాయం జరుగుతుంది. చింతకాణి. The only outside mandal which is having some headquarters.100 ఏండ్ల క్రితం వున్న గదిలో ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ ఏవిధంగా చేస్తారు? అక్కడ పి.హెచ్.సి. పెట్టాలంటే 10,15లక్షలు కావాలి. దానికి మేము కూడా సహాయం చేస్తామని స్థలం ఇవ్వడం జరిగింది. దానికి కేటాయింపులు వుండవు. ఒ.డి.ఏ స్కీము క్రింద ఏకోపాధ్యాయ పాఠశాలలను వేస్తే లాభం లేదపు. ప్రాథమిక విద్య, ఆరోగ్య కేంద్రాలలో మందుల విషయం కాన్‌సన్‌ట్రేట్ చేయవలసి ఉంది. విషజ్వరాలు వచ్చాయని పురుషోత్తమ రావుగారు చెప్పారు. చిత్తూరు ప్రాంతంలో, విశాఖపట్టణం ప్రాంతంలో కూడా ఇటువంటి సమాచారం ఉంది. మనం ఏమి చేస్తున్నాము? బడ్జెట్ ఎంత పాస్ చేసుకుంటున్నాము ఎంత డిమాండ్స్‌లో పెడుతున్నాము అనేదానికంటే, సంవత్సరంలో ఏమి అమలు జరుగుతోంది? అని ప్రజలు ఆలోచిస్తున్నారు. అందువలన మిస్ అప్రాప్రియేషన్ వైపు కాకుండా అప్రాప్రియేషన్ వైపు ప్రమాణం చేయాలని కోరుతున్నాను. 73-74 తరువాత లోకల్ బాడీస్‌కు మరిన్ని అధికారాలు కావాలని అన్నారు. దీనిపై సరైన విధంగా చట్టంలో మార్పులు తేవాలని ముఖ్యమంత్రిగారు కూడా అన్నారు. ఈనాడు ఎం.పి.టి.సిల పరిస్థితి గందరగోళంగా వుంది. వారు ఎక్కడ కూర్చోవాలనేదాని మీద చాలా డబ్బులు ఖర్చుపెట్టి గెలిచామని అంటున్నారు. సిట్టింగ్ ఫీజ్ కావాలని జీతాలు కావాలని అంటున్నారు. Are you in a position to pay them? మరి ఎం.పి.టి.సి మెంబర్లు తమ్ములు తిన్నారు. వారిని మాధవరెడ్డిగారు వెళ్లి పలకరించి వచ్చారు. లోకల్ బాడీస్‌ను సెల్ఫ్ సఫిషియంట్ చేయడానికి ఈ అప్రాప్రియేషన్ బిల్‌ద్వారా ఏమి ప్రయత్నం చేస్తున్నారు? ''బలవంతులు దుర్బలులను బానిసలు గావించారు'' అని శ్రీ శ్రీ అన్నారు. సెంట్రల్ గవర్నమెంట్ మిమ్ములను ఎండగడుతోంది. మీరు స్థానికసంస్థలను ఎండగడుతున్నారు. మునిసిపాలిటీలకు ఇవ్వాల్సిన డబ్బు ఇవ్వలేదు. నా మునిసిపాలిటీ వుంది. గవర్నమెంట్ 46 లక్షలు బాకీ వున్నారు. పదే పదే అడుగుతున్నాము. మాకు డబ్బు రావాలి. స్థానిక సంస్థలను ఎండగడితే వాళ్లకు ఇవ్వాల్సిన కాన్‌స్టిట్యూషనల్ ఎమెండ్‌మెంట్ వుంది. ఫైనాన్షియల్ కమీషన్ పెట్టాలని చూస్తున్నారు అంటున్నారు. ఎన్ని వందల కోట్లు పెడుతున్నారు? మునిసిపాలిటీస్‌కు లోకల్ బాడీస్‌కు పంచాయతీ సంస్థలకు స్థానిక స్వపరిపాలన అధికారం ఇస్తే, రామరాజ్యమో మరొక రాజ్యమో పునర్నించడానికి అవకాశం ఉంటుంది. డబ్బులు ఇవ్వవద్దని వేరేరకమయిన అభిప్రాయం మీకుంటే పరిపాలన బాగా జరగదు. ఆ అండ్ ఆర్డర్ గురించి చెప్పాలి. చీఫ్ మినిస్టరుగారు మరీ మరీ

డ్రాస్టిక్‌గా యాక్షన్ తీసుకొంటున్నారు, అని ఒకటి ఉంది. శాంతియుత వాతావరణంలోనే ఇండస్ట్రీ పెట్టడానికి అవకాశం ఉంటుంది. శాంతియుతమయిన పరిస్థితి వుంటే డెవలప్‌మెంట్‌కు అవకాశం ఉంటుంది. కొన్ని ప్రాంతాలలో నార్త్ తెలంగాణాలో, రాయలసీమలో లేదు అనే చర్చ అవసరంలేదు. శాంతియుత మయిన వాతావరణం తీసుకురావడానికి మనవైపు నుండి ఏ ప్రయత్నం చేయాలి? పోలీసు స్టేషన్‌లో ఈ శాంతియుత వాతావరణం రాదు. ప్రజలు పోలీస్‌స్టేషనుకు వెళ్లి బాధ వుందని నిర్భయంగా చెప్పుకొనే పరిస్థితి ఉందా? వేదవర్గాలు పోయే పరిస్థితి లేదు. మొన్న వంకా సత్యనారాయణగారు డిస్కస్ చేశారు. ఒక ఎం.డి. డాక్టరుకే దిక్కులేదు. మామూలు ప్రజలు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లే పరిస్థితి ఉంటుందా? అందుకే అంటున్నాను. పోలీసు స్టేషన్‌లో మార్పు రావాలి. మానవతా దృక్పథంతో హ్యూమన్ రైట్స్ కమీషన్ వచ్చింది. మనుషులను మార్చడం కోసం లా లండ్ ఆర్డర్ కంట్రోల్ చేద్దాము అంటే సామ, దాన, భేద, దండోపాయాలు నాలుగు వుంటే మనం చివరకు చేయవలసిన దండోపాయానికి ముందే లాఠీ ఉపయోగిస్తున్నాము. మొన్న కాల్దారిలో ఇవి నివారించడానికి అవకాశం ఉన్నట్లయితే బాగుండేది. ప్రతిదానికి లాఠీ పట్టుకొందాము తుపాకీ కాలుద్దాము అని కాకుండా చాలా విభువయిన సజెషన్ ఇవ్వవలసి ఉంది. ఛీప్ మినిస్టరుగారు కరప్షన్ అనేది క్రింది నుండి పైవరకు ఉంది అని మొన్న అనడం జరిగింది. డబ్బు ఇవ్వకపోతే ఏ పనీ జరగదు. ముఖ్యంగా అభివృద్ధి కార్యక్రమాలలో ప్రణాళికా పద్దులు ఖర్చుపెట్టే విషయంలో అవినీతి చోటుచేసుకునే పరిస్థితి, లూప్‌హోల్స్‌ను పట్టుకోడానికి ప్రయత్నం చేయాలి. డెవలప్‌మెంట్ కాంట్రాక్ట్ స్టిస్టంలో మార్పులు తేవాలి. ఈ కాంట్రాక్ట్ స్టిస్టం ఇచ్చే పద్దతి 100శాతం, 200 శాతం, 80శాతం అనే పద్దతి మార్చడానికి ప్రయత్నం చేస్తున్నామని అంటున్నారు. పద్దతి ఏమిటి? 30 శాతం అయితే రద్దు చేస్తారా? రద్దుచేయడం పరిష్కార మార్గంకాదు. అసలు స్టిస్టంలో మార్పు వచ్చే పద్దతి పెడితే మంచిది. మొన్న కూడా చీఫ్ మినిస్టరు, హోం మినిస్టరు కూడా చెప్పారు. గాంధీ జయంతికి లోఫ్ ప్రజనర్స్‌ను రెమిషన్ ఇచ్చి కొంతమందిని వదలడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం 300 మంది వున్నారని కూడా నోరుజారి అన్నారు. ఏ డిపార్ట్‌మెంటు అయినా ఒక మాట చెబుతారు. అమలు జరపడం కోసం హోమీలు పుల్‌ఫిల్ చేయాలి. మీకు ఎందుకు ఈ అప్రోప్రియేషన్ బిల్ పాస్‌చేసి ఇవ్వాలి? ఏ నమ్మకంతో ఇవ్వాలి? నమ్మకం వుంటే చేయవచ్చు. మీరు ఇచ్చిన మాటకు విలువలేని పరిస్థితి వస్తే చెప్పడం కష్టం. అట్లాగే ఆర్టిజాన్స్. ఇందాక మా మిత్రుడు

12.50 ము. చెపుతూ ఉన్నాడు. ఈ శాసన సభకు డెలిగేషన్స్ వస్తున్నాయి. రజకులు, నాయీ బ్రాహ్మణులు, చేనేత కార్మికులు - వారు సంఘాలు పెట్టారు, ఫెడరేషన్స్ పెట్టారు. వారికి ఎంత డబ్బు కేటాయించారు. మీరు అప్రోప్రియేషన్ చేద్దాము అంటున్నారు కదా, బడ్జెట్‌లో ఏమి కేటాయించారు? వారికి వెసులుబాటు ఉండే వైఖరి రావడానికి, కొద్దిగా లోన్స్ రావడానికి, ఇస్త్రీ పెట్టె కొనుక్కోవడం, లాండ్రీ షాప్ పెట్టుకోడానికి ఏమి చేశారు? ఆ ఫెడరేషన్‌ని బి.సి. కార్పోరేషన్‌లో కలుపుదామనే ఆలోచన జరుగుతూ

ఉంది. దురదృష్టం ఎందుకంటే వీరు పేదవారు, కులవృత్తుల మీద, వృత్తి సంఘాల మీద ఆధారపడ్డారు. గీత కార్మికులు, మత్స్యకార్మికులు, నాయీ బ్రాహ్మణులు, రజకుల ఫెడరేషన్ మనము వీరిని ఆదుకోడానికి బడ్జెట్‌లో కేటాయింపులు చేసే ప్రయత్నాలు చేయకపోతే లాభం లేదనే అభిప్రాయముతో చెపుతున్నాను. ఎమ్.ఎల్.ఏ క్వార్టర్స్‌లో 'బి' బ్లాకు విషయం ఒక మాట చెప్పి చివరకు ముగిస్తాను. 'బి' బ్లాకులో ఒక మల్టీస్టోరీడ్ బిల్డింగ్ కట్టారు. అందులో 56 ఫ్లాట్స్ ఇచ్చారు. ఇంకో తతిమావి పడగొట్టి కడతామని చెప్పారు. ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు చెప్పారు. అశోకగజపతిరాజాగారు ఉన్నారు, నేను ఉన్నాను, చాలా మంది మంత్రులు, అపోజిషన్ లీడర్స్ ఉన్నప్పుడు చెప్పారు. ఇంకో బ్లాక్ కట్టాలి, మీరు ఏమి కేటాయింపులు చేస్తున్నారు? ఎందుకంటే పంజాగుట్టలో తీసుకుందామా, ఎర్రమంజిల్‌లో తీసుకుందామా, ఇంకోచోట తీసుకుందామా అంటే వారికి పే చేయాలి. We have to pay them rent. ఎమ్.ఎల్.ఏలకు కట్టడానికి ఏమిటి? ఎన్.టి. రామారావుగారు ఎప్పుడో శంకుస్థాపన చేస్తే మొన్న మళ్లీ రామారావుగారు వచ్చి ఓపెన్ చేశారు కదా! కనీసం ఇప్పటినుంచి ఖర్చుపెడితే ఒక నాలుగైదు కోట్లు పెట్టి ఇంకో బ్లాక్ కడితే, ఆలోచన ఉండవచ్చు అందులో ఏమి ఫెసిలిటీస్ ఉండాలి, రక్షణలు ఏమిటి, ఎందుకంటె చర్చించవలసిన అవసరం ఉంది కాబట్టి చెపుతున్నాను. డాక్టర్స్ లేరు మందులు లేవు అంటున్నారు. మన మిత్రులు అంతా చెపుతున్నారు, మందులు ఇవ్వడం లేదని చెపుతున్నారు. అక్కడ ఉండే వాడు వస్తే నీవు బయట వాడివి అంటున్నారు. మీరు గన్‌మెన్‌లు ఇచ్చారు. అది కూడా ప్రాబ్లమే. ఐదుగురు గన్‌మెన్‌లను ఇచ్చారు. వాడిని మోయాలంటే తెలంగాణా ప్రాంతములో, సీతాదేవి గారికి ప్రాబ్లమ్ లేదు. నా వైపు చూస్తున్నారు. తెలంగాణా ప్రాంతములో అయ్యా, మాకు అంతమంది అవసరంలేదు అంటే నో నో గవర్నమెంటు నుంచి ఆర్డర్ వచ్చింది చచ్చినట్లు మీ వెనుక ఉండవలసిందే అంటే ఉన్న తరువాత భోజనం పెట్టాలి, టీ పోయించాలి కదండి, నలుగురు ఐదుగురు ఉంటే రోజుకి రు. 100, రు. 150 ఖర్చు పెట్టవలసి వస్తే మీరు ఇచ్చే జీతభత్యాలతో ఏమి సరిపోతుంది. జీతం కోసం వచ్చారనే అభిప్రాయంతో కాదు. There are some MLAs who can not maintain. నాతో చెపుతున్నారు, దీనిని మేము రీడీమ్ చేయడానికి మార్గం ఏదో చేయండి - ఇంకా మెన్ కావాలి అంటున్నారు కదా, అవసరం లేని చోట తీసి పరిమితం చేయండి. అవసరం ఉన్న చోట నలుగురిని పెట్టుకోండి. ఎందుకంటే ఈ అవసరం భరించుకోండి అంటే కొంతమంది 10 మంది కావాలి అంటున్నారు - నిజమే, కొంతమందిని వదిలి పెట్టండి. ఇద్దరు ఉంటే సరిపోతుంది అనేవారు ఉన్నారు అవసరం లేదనే వారు ఉన్నారు. ఇప్పుడు జోప్ కావాలండి. మాకు ఉన్నటువంటి వెహికల్స్‌తో వీరిని వేసుకొని పోవడం సాధ్యంకాని పరిస్థితి. It is the order of the day. ఒక ప్రాక్టికల్ ఏంగిల్‌లో ఆలోచన చేసి దీనికి పరిష్కార మార్గం ఏమిటి? నేను గతములో చెప్పాను, ఎందుకంటే ఏదో ఆర్థిక పరిస్థితి బాగాలేదు ఎమ్.ఎల్.ఏల గురించి మాట్లాడారు అంటే నేను ఏమీ భయపడడంలేదు. Actually, this is the position. గతములో ఒక ట్రంక్ కాల్‌కు 80 పైసలు. ఒక స్టేజి దాటితో తరువాత

160 పైసలు. It is fact that most of the MLAs feeling about it. టెలిఫోన్ బిల్లు ఐదువేలు ఆరు వేలు వస్తూ ఉంటే ఏమి ఆలోచన చేస్తున్నారు? ఎమ్.పీ.లకు 75వేల టెలిఫోన్ కాల్స్ సంవత్సరానికి ఫ్రీ. మీరు 20 వేలు పెట్టండి. 18 వేలు చేయండి, ఎంతో చెప్పండి. పోనీ రీ ఇంబర్స్‌మెంట్ - ఎందుకంటే టెలిఫోన్ ప్రతివాడికి అర్థమై పోయింది. ఎస్.టి.డి., లింక్‌లు వచ్చాయి. మామూలు మనిషికూడా డైరక్ట్‌గా తిప్పమంటున్నాడు కలక్టర్‌కి లేదా ఇంకొకరికి, డైరక్ట్‌గా తిప్పితే ఫోన్ బిల్లు ఎంత వస్తుందో మీకు తెలియనిది కాదు. మీరు కూడా అనుభవిస్తున్నారు. మీరు డిప్యూటి స్పీకర్‌గారు కాబట్టి ప్రభుత్వం మీ బిల్లు పే చేస్తూ ఉంది. మేము మా పాకెట్స్ నుంచి పే చేయాలి. నేను ఉన్న బాధ చెపుతున్నాను. ఇది ఏమో ఒక ఎమ్.ఎల్.ఏ తను ఎమ్.ఎల్.ఏగా బాధ్యతలు నిర్వర్తించడం కోసం చేసేటటువంటి ఖర్చు. అన్నీ రద్దు చేసుకున్నాము, అనవసరంగా లేవిష్‌గా పెడుతూ ఉంటే రద్దు చేద్దాము. మీరు డ్రస్సులు ఇచ్చారు లేకపోతే బూట్లు ఇచ్చారు. అవసరం ఉన్నవాడికి, తొక్కేవాడికి, తొక్కని వాడికి, పనిచేసే వాడికి, చేయని వాడికి అందరికి ఇచ్చారు. వేస్టేపుల్ ఎక్స్‌పెండిచర్. ఇక ఎమ్.ఎల.ఏ తన బాధ్యతలు నిర్వర్తించడం కోసం, కోదండరెడ్డిగారు అన్నారు. It is fact. చాలా కాలం క్రితం నాలుగు రోజుల కోసం జీపులు ఇచ్చారు. తరువాత అవి తీసేసారు. నాలుగు రోజులకు అంటే రు. 1600 కావాలి. రోజుకి రు. 400. అందులో డీసిల్ కావాలి. డ్రైవర్‌కి బేటా ఇవ్వాలి. This is the order of the day. రూపాయి విలువ పడిపోతూ ఉంది. రు. 800 అవుతుందని చెపుతున్నారు. మనం బాగా పని చేస్తేనే కదా లేకపోతే తప్పులు పేపర్లో వస్తాయి. అవినీతి గురించి అటువంటి చర్చ వస్తుంది. వాడు అట్లా వీడు ఇట్లా అని వస్తుంది. Of course, an MLA has to function in a dignified manner. వారికి కావలసిన మినిమమ్ రిక్వయిర్‌మెంట్స్, ప్రజలు ఆశించే మేరకు, ప్రజలకు టెలిఫోన్ గురించి తెలిసిపోయింది. ఊళ్లల్లోకి వచ్చాయి. టెలిఫోన్ చేయమంటున్నారు. లేకపోతే ఇంకా చాలా కరస్పాండెన్స్ చేయవలసి వస్తోంది ఎమ్.ఎల్.ఏ.ను. మాలాంటి వారికి బిల్స్ ఎక్కువగా వస్తున్నాయి. తతిమ్మ వారికి రావచ్చు. మా రామకృష్ణగారు ఏదో అంటే చెప్పాను నేను గతములో కూడా చెప్పాను. There are Ex-MLAs. కొంత మంది ఇన్‌కమ్ టాక్స్ కట్టేవారు ఉండవచ్చు. 50శాతం ఎమ్.ఎల్.ఏస్ ఇందిరాగాంధి గాలిలో వచ్చిన వారు, ఎన్.టి. రామారావుగారి గాలిలో వచ్చిన వారు ఉన్నారు. పాత వారు వచ్చారు. వారికి ఎక్స్-ఎమ్ఎల్ఏస్‌గా ఒక బస్‌పాస్ ఇమ్మని అడిగాము. అందరం అడిగాము. పార్టీల భేదాభిప్రాయం అందులో ఏమీలేదు. లేకపోతే మెడికల్ ఫెసిలిటీస్ ఇవ్వమన్నాము ఆన్ పార్ విత్ సమ్‌బడీ ఎల్స్. అనవసరంగా ఏ ఎక్స్‌ఎమ్ఎల్ఏ కూడా గుండె కోయించుకోరు. ఆపరేషన్ చేయవలసి వస్తే చేస్తారా? 10 ఏళ్లు ఎమ్ఎల్ఏగా ఉండి లేకపోతే 15 ఏళ్లుగా ఉండి, బాపిరాజుగారు లాంటి వాళ్లు- ఎక్కువ మంది మా విఠల్‌రెడ్డిగారు, వెంకటేశ్వరరావుగారు పెద్ద పెద్ద వారు 15, 20 ఏళ్ల నుంచి ఉన్నారు. మేము పది ఏళ్లు చేసినవారం, అందుకని ఒక పాస్ ఇస్తే 17వేల బస్సులు తిరుగుతున్నాయి, రేపు ఇంకా తిరగబోతున్నాయి. 700, 800 మంది ఉన్నారు, లెక్క వేశాము. బస్‌కి ఒక్కరు కూడా ఎక్కరు.

ఎవరూ సరదాగా వొళ్లు గుల్ల చేసుకోడానికి, నడుము వొంచి రావడానికి ఒప్పు ఎక్కువ తారని నేను అనుకోవడం లేదు. అందుకని కన్సిడర్ చేయండి చదవ ఉంది, ఇందులో ఏమి ఉంటుంది, అయితే ఎంత అవుతుంది, లెక్క వేస్తే రు. 20 లక్షలు వచ్చింది, ఇంకో దానికి లెక్క వేస్తే రు. 50 లక్షలు వచ్చింది. రు. 12,13 కోట్లు బడ్జెట్ పెట్టినటువంటి వారు పని చేసిన వీరికి ఫ్రీడమ్ ఫైటర్స్‌కి ఒక కార్పొరేట్ హాస్పిటల్‌లో వైద్యం చేయించుకునే దానికి అందరికి వైద్యం కావాలి. మీరు ఇక్కడ ఉన్నటువంటి ఎక్స్‌ఎమ్‌ఎల్‌ఏకి, ఫ్రీడమ్ ఫైటర్స్‌కి ఇవ్వకపోతే అండర్ వైద్యం చేయిస్తారా, నేను ఇది ఎందుకు చెపుతున్నాను అంటే బయట కారిడార్స్‌లో చాలా మంది వచ్చి చెపుతున్నారు. ధైర్యముగా చెప్పాలండి ఎవరయినా మీరు అయితే మాట్లాడతారు, చెపుతారు అంటే అందులో మొహమాటం లేదు. నాకు ఏ ఇబ్బంది లేదు. అశోకగజపతిరాజు గారితో చాలా సార్లు మాట్లాడము. ఎమెండ్‌మెంట్ కమిటీలో ఉన్నాను.

1.00 మ. నేను ఈ విషయాన్ని ఎమినిటీస్ కమిటీలో కూడ చెప్పాను. నన్ను మళ్లీ అదే కమిటీలో ఉండమంటున్నారు. ఏదో న్యాయం జరుగుతుందని. ఇక్కడి నుండి వెళ్లి పోయిన తరువాత గౌరవంగా ఎం..ఎల్.ఏ. బ్రతకడానికి పెన్షన్ ఇవ్వడానికి ఆలోచన చేయాలి. ఇక్కడి నుండి వెళ్లి పోయిన తరువాత ఆయన్ని గౌరవంగానే చూసే పరిస్థితి ఉండాలి. లేకపోతే అనమానకరమైనటువంటి అలిగేషన్స్ వచ్చే అవకాశం ఉంది. ఇది నేను ఒకడ్ని చెపుతున్నది కాదు, ప్రతిపక్షాల తరపున చెపుతున్నాను. ఎ.పి.ఎస్.ఇ.బి.లో రిటైర్ అయిన 10 మందికి You are giving free facilities, even though they are not entitled for the same. సాలరీస్ ఇస్తూ, పెన్షన్‌లు ఇస్తూ, మీరు ఎట్లా కొనసాగిస్తారు? ఆ బోర్డు రక్షించడానికి మమ్మల్ని పన్నులు కట్టమంటారు. నాకు తెలిసినంత మేరకు కోట్ల రూపాయలు పోతూ ఉన్నాయి. కావలసి వస్తే, ఆ వివరాలన్నీ నా దగ్గర ఉన్నాయి. వాటిని పంపిస్తాను. ఆలోచన చేస్తు ఉంటే అనవసరమైన చోట్ల పన్నులు వేసి, అవసరమైన చోట్ల ఖర్చు పెట్టడం లేదు. అనవసరమైన కార్పొరేషన్లు ఎన్నో ఉన్నాయి. మంచి కార్పొరేషన్లకు తొందరపడి చైర్మన్లను వేసుకోండి. మీరు ఇట్లాగే ఆలోచిస్తూ ఉంటే పుణ్య కాలం కాస్త పోతుంది. అనవసరమైన కార్పొరేషన్లు 50, 60 దాకా ఉన్నాయి. వాటిని రద్దు చేస్తే డబ్బు సేవ్ అవుతుంది. ఆఫీసులకయ్యే డబ్బు సేవ్ అవుతుంది. ఎ.సి. మెషీన్లు సేవ్ అవుతాయి. బిల్లులు సేవ్ అవుతాయి. చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సిక్స్ పాయింట్ ఫార్ములా గురించి చర్చించడం జరిగింది. మళ్లీ ఒకసారి కూర్చోబెట్టండి. ఎందుకంటే నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద ఉన్న సర్ప్లస్ స్టాఫ్ చాల మంది ఉన్నారు. వారిని ఇంకో చోట పెట్టుకోవడానికి వీలు లేదా? ఈ విధంగా ఖాళీగా కూర్చోబెట్టి జీతాలివ్వడం వల్ల రాష్ట్రంలో డబ్బు ఎంతో దుర్వినియోగం అవుతున్నది. నిన్న టి.డి.ఎల్.పి. సమావేశంలో నియోజకవర్గ అభివృద్ధి నిధుల గురించి చర్చించినట్లుగా విన్నాను. ఇక్కడ కూడ యాదృచ్ఛికంగా సక్సెస్‌పుల్‌గా మా అశోక్ గజపతిరాజుగారు ఎ.సి.డి.ఎఫ్. గురించి చెప్పారు. ఇప్పుడు 50 లక్షలు రూ.లు ఇస్తున్నారు.

పార్లమెంట్ సభ్యులకిచ్చే కోటి రూపాయలను మూడు కోట్ల రూపాయలు చేయమని వారు కోరుతున్నారు. కాబట్టి మీరు కూడ ఎ.సి.డి.ఎఫ్. ను కోటి రూపాయలు చేయండి. దాని వల్ల నియోజకవర్గాలకు బాగా ఉపయోగపడుతుంది. మీరు ప్రకటన చేయండి. సి.ఎం. గారు మద్రాస్‌లో ఉంటే, ఇక్కడి నుండి వారిని అడిగి చెప్పండి. ఇప్పుడు చెప్పకపోతే, మళ్లీ మనం మరో నాలుగు నెలలు దాకా కలుసుకోం. లేకపోతే అంతకుముందు సరదాగా 10 రోజులు కూర్చోవచ్చు. మనం నిర్మొహమాటంగా చర్చించి, కావలసిన నిధుల్ని ఈ ఎ.సి.డి.ఎఫ్.కు సమకూర్చుకోవాలి. అధ్యక్షా, హౌసింగ్ ప్రోగ్రామ్‌ను కూడ ఈ ఎ.సి.డి.ఎఫ్. నిధులతో ముడిపెడుతున్నారు. ముడిపెట్టకుండా చేయండి. ఎంతెంత ఇస్తారో చెప్పండి. సార్, బిల్స్ పే చేయడం లేదు. పని చేసిన వారికి, రోడ్లు వేసిన వారికి, ఆఖరికి పుస్తకాలు ప్రింట్ చేసిన వారికి డబ్బులు ఇంకా ఇవ్వలేదు. ఇంకా కొత్త పుస్తకాలు ప్రింట్ చేయాలి. ఫస్ట్ క్లాస్ పుస్తకాలు ఇంకా ప్రింట్ కాలేదు. బయట పుస్తకాలు దొరకడంలేదు. కొత్త సంవత్సరం క్యాలండర్ ప్రింటింగ్ స్టార్ట్ చేయాలి. మీరు పాత బిల్స్ పే చేయకపోతే మీరు ఏ మొఖం పెట్టుకొని ప్రింటర్స్‌ని అడుగుతారండీ? దటీజ్ ది ఆర్టర్ ఆఫ్ ది డే. టీచర్స్ ప్రాబ్లమ్స్ గురించి మీరు ప్రామిస్ చేశారు. ఈ రోజు మార్పు బాలకృష్ణమ్మ ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని చెపుతున్నాడు. మాతోబాటు ఆయన ఎం.ఎల్.సి. గా చేసినవాడు. అదే విధంగా మేయర్ల సమస్యల గురించి విజయవాడ నగర మేయర్ టి. వెంకటేశ్వరరావు ఎన్నో సార్లు విజ్ఞాపన పత్రాలు సమర్పించుకున్నాడు. వాటి మీద మీరు ఏమిచేయబోతున్నారు? నేను కొత్త ప్రామిస్‌ల గురించి అడగడంలేదు. పాత ప్రామిస్‌లనే అడుగుతున్నాను. ఇవన్ని అమలు జరగకపోతే అప్రాప్రియేషన్ బిల్లుకు అర్థం లేదు. మీరు ఇచ్చే అస్యూరెన్స్‌లు ప్రక్క దారిలో పడుతున్నాయి. డైవర్షన్ ఆఫ్ ఫండ్స్ జరుగుతున్నది. మిస్ అప్రాప్రియేషన్ అంటే కేవలం డబ్బు తినేయడమే కాదు, ఈ హౌస్ పాస్ చేసిన విధంగా ఆయా పద్దులకు డబ్బు కేటాయించి ఖర్చు చేయకపోయినా, ప్రక్కదారులు పట్టించినా ఇట్ ఈజ్ ఆల్సో మిస్ అప్రాప్రియేషన్. అందుకని మీ ద్వారా కోరుతున్నాను - అశోక్‌గజపతిరాజుగారు ఆర్థిక మంత్రిగా వ్యవహరిస్తున్నారు కాబట్టి ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ, మీరు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు మరి కొంత కాలం పాలించాలని అనుకుంటే, ముఖ్యమంత్రిగారు జ్యోతిబసులాగా 20 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పాలిస్తామంటున్నారు, కాబట్టి ఆ విధంగా చేయాలంటే మీరు తప్పకుండా పై విధంగా చర్యలు తీసుకోవాలి. ఇక్కడ ఉన్న (కాంగ్రెస్ వైపు చూపిస్తూ) మిత్రులు అక్కడి వాళ్లు ఇక్కడికి, ఇక్కడి వాళ్లు అక్కడకు వెళ్లే అవకాశాలున్నట్లు అనుకొంటున్నారు. కాని నాకు వారి (తెలుగుదేశం) పార్టీని చూస్తూ ఉంటే నాకేమి అటువంటి అవకాశాలు కనిపించడంలేదు. బాపిరాజుగారి కోరికలో సహేతకం ఉండవచ్చు కాని ఐ యామ్ నాట్ అగెన్స్ట్ ఇది. After all, in Parliamentary Democracy one may come this side and one may go that side. నేను ఏ సైడ్‌లోనూ లేను. సమయం వస్తే ఎక్కడికైనా పోవాలి. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంలో కొయలేషన్ గవర్నమెంట్ పనిచేస్తున్నది. ఇక్కడ కూడ రావచ్చు. ఎవరూ ఏమి చేయలేరు. కేరళలో కలిసి ప్రభుత్వాన్ని నడిపాం. అందుకని

వారు ఇక్కడ ఉండవచ్చు, వీరు అక్కడ ఉండవచ్చు. చివరగా నేను చెప్పేది ఏమిటంటే, మీరు చెప్పినవన్ని అమలుపరిచి, ఎల్లక్టెడ్ రిప్రజెంటేటివ్స్‌తో సహా చర్చించి, డబ్బులు ఖర్చు పెట్టే దానికి ప్రయత్నం చేస్తే అది అప్రాప్రియేషన్ బిల్ అవుతుంది లేకపోతే Anything diverted for this will affect the sanctity of the House and definitely become misappropriation. కాబట్టి చంద్రబాబు నాయుడుగారు, మా మిత్రులు అశోకగజపతిరాజుగారు ఫైనాన్షియల్ డిసిప్లేన్ కాపాడటం కోసం, మళ్లీ బడ్జెట్ పెట్టేటప్పుడు ఎటువంటి విమర్శల వైపు ప్రయాణం సాగించకుండా ఇచ్చిన మాటలకు కట్టుబడి పరిపాలిస్తారు అని ఆశిస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బోడే ప్రసాద్ వెంకటేశ్వరరావు (మధిర) :- అధ్యక్షా, ఆర్థిక శాఖామాత్యులు వివిధ శాఖలకు కేటాయించినటువంటి కేటాయింపులతో సహా నిన్నే పద్దుల్ని ఆమోదించుకొన్నాం. ఈవేళ ఈ ద్రవ్య వినియోగ బిల్లు ఆమోదింపబడినతేనే ఖర్చు పెట్టడానికి అవకాసం ఉంటుంది. అందువల్ల ఈ ద్రవ్య వినియోగ బిల్లుని పాస్ చేసుకొనే సందర్భంలో నేను అడిగే ప్రశ్నలకు కొన్నింటికి ఆర్థిక మంత్రిగారు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంటుందని చెప్పి, కొన్ని విషయాలు మీ ముందు పెడుతున్నాను. ఎందుకంటే ఈ ద్రవ్య వినియోగ బిల్లు ముందు, ఇక్కడ ఉన్నటువంటి వివిధ శాఖల మంత్రులు కూడా ఇక్కడ ఉంటే కొంచెం వారు ఎన్‌లైట్ కావడానికి, మమ్మల్ని ఎన్‌లైట్ చేయడానికి ఉపయోగకరంగా ఉంటుంది. అందువల్ల నేను గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తేదలచుకొన్నాను. అధ్యక్షా, వివిధ శాఖలకు కేటాయించిన నిధుల్ని మీరు ఖర్చు పెట్టడంలో ఘోరంగా విఫలమవుతున్నారు. ఇది చాల దీర్ఘకాలంగా వస్తూ, ఒక ఆచారంగా మారిపోయింది. అందుకు ఉదాహరణలు ఏన్నైనా చెప్పవచ్చు.

1.10 ప.మ. నేను రెండు ఉదాహరణలు మాత్రం చెప్పదలుచుకున్నాను. ఉదాహరణకి ఎస్.ఎల్.బి.సి ఉంది. ఒక సంవత్సరం రు. 100 కోట్లు ఇచ్చారు. ఒక సంవత్సరం రు. 50కోట్లు ఇచ్చారు. కానీ దురదృష్టవశాత్తు జీతభత్యాలకు మాత్రం రు. 10కోట్లు ఖర్చు చేశారు. ఇది ఏరకంగా సత్ సంప్రదాయం? దీనివల్ల ఆర్థిక అరాచకత్వం రాదా? శాసనసభలో ఆమోదించిన బిల్లులకు ఉన్న విలువ ఏమిటి? ఇది స్పష్టంగా చెప్పాలి. వ్యయసాయం రంగంలో కూడా ఉత్పత్తి కార్యక్రమాలకు కేటాయించిన దానిలోకూడ ఖర్చు పెట్టలేదు. పోయినసారి వ్యవసాయ శాఖకు సంబంధించిన చర్చల సందర్భంలో మీ దృష్టికి తెచ్చాము. వాటికి ఇప్పుడు పోను. ఇట్లా చాలా చెప్పవచ్చు. శాసన సభకు గల విలువ ఏమిటి? ఇప్పుడు ప్రతిపాదించిన ద్రవ్య వినియోగ బిల్లు ఎందుకు ఆమోదించాలో నాకు అర్థం అయ్యేట్లు చెప్పాలని నొక్కి చెబుతున్నాను. ఇక ముందయినా ఇది జరగరాదు. 1996-97లో మన ముఖ్యమంత్రిగారితో సహా, ఆర్థిక మంత్రిగారు, అధికారులు అంతా వెళ్లి వార్షిక ప్రణాళికను రు. 2988 కోట్లకు తెచ్చుకున్నారు. పత్రికలలో వస్తున్న వార్తలను బట్టి రు. 400 కోట్లు

లోటు ఏర్పడవచ్చని అన్నారు. మరొక భాషలో చెప్పరాదు. ఆ భాషలో చెబితే కటువుగా ఉంటుంది. ఇది వాస్తవమా, కాదా? పత్రికలలో వస్తున్న దానికి ఆర్థిక మంత్రిగారు కానీ, ముఖ్యమంత్రిగారు కానీ వాస్తవం కాదని చెప్పలేదు. ఈ ద్రవ్య వినియోగ బిల్లుపై సమాధానం చెప్పే సందర్భంలో ఆర్థిక మంత్రిగారు దీనిని స్పష్టం చెయ్యాలని కోరుతున్నాను. ఇది సహేతుకంకారు, సబబు కాదు, న్యాయంకాదని భావిస్తున్నాను. తప్పక సమాధానం చెబుతారని ఆశిస్తున్నాను. అంతే కాదు. ఈ కేటాయించిన నిధులను సకాలంలో కేటాయించారు. ఖర్చు చెయ్యడం జరగదు. క్రొత్త ఆర్థిక సంవత్సరం రెండు, మూడు నెలలలో ప్రారంభం అవుతుందనుకుంటే అప్పుడు నిధులను రిలీజ్ చేస్తారు. దీని వల్ల దుర్వినియోగం ఎక్కువగా జరిగే అవకాశం ఉంటుంది. అంతేకాక ఆ కేటాయించిన నిధులు కూడా అస్తవ్యస్తం కాకుండా, దుర్వినియోగం కాకుండా ఉండాలి. పనులలో క్వాలిటీ కూడా ఉండడం లేదని తమ ద్వారా వారికి చెప్పదలచుకున్నాను. దీని వల్ల ప్రభుత్వం ఏ లక్ష్యం అయితే కాంక్షించి, ప్రసాదించిందో ఆమూలం దెబ్బతింటోందని స్పష్టం చేస్తున్నాను. ఉదాహరణకు అతి చిన్న విషయం. పేద విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్స్ ఈ సంవత్సరం మనం చూస్తున్నాము. గత సంవత్సరం ఇవ్వవలసిన వాటికి ఈ ఆర్థిక సంవత్సరంలో గోల చేస్తున్నారు. ఈ లక్ష్యం ఏమిటి? పేద విద్యార్థులకు ఏ రకమైన మానసిక వత్తిడి లేకుండా వారు చదువుకోవాలనే భావంతో ఈ సదుపాయం ఉంది. దురదృష్టం, ఈ పేద విద్యార్థులు గత సంవత్సరపు స్కాలర్‌షిప్స్ కోసం ఈ సంవత్సరం ఆందోళన చేస్తున్నారు. ఇదే రకమైన ఉద్దేశం? అనుకున్న లక్ష్యాన్ని ఫుల్‌ఫిల్ చేసినట్లా? నా నియోజక వర్గం మధిరలో ఉన్న కాలేజీలో గల ప్రిన్సిపాల్ విద్యార్థులకు చివరి నిమిషం వరకు స్కాలర్‌షిప్స్ రిలీజ్ చెయ్యలేదు. వృత్తి ఉపాధ్యాయులకు సంవత్సరానికి ఒకసారి జీతం ఇస్తారు. పాట్ట కట్టుకున్న వారు చదువులెట్లా చెబుతారో ప్రభుత్వానికి అర్థం కావాలి. సంవత్సరం తరువాత ఇస్తారు. మధిర జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ నిధులను విడుదల చెయ్యకపోతే, ఆందోళన చేస్తే, సబ్ ట్రెజరీ, డిస్ట్రిక్ ట్రెజరీ ఆఫీసర్స్ వద్దకు పోతే టైం అయిపోయిందంటారు. ఇక్కడ డైరెక్టర్‌ని అడిగాము. ఆర్థిక సెక్రెటరీ గారు అంగీకరిస్తే కానీ ఏమీ చెయ్యలేము అన్నారు. ఇక్కడ ఆర్థిక కార్యదర్శిగారున్నారు. పేరు చెప్పడం భావ్యంకాదు. వారు పర్మిషన్ ఇస్తే కానీ రాలేదు. పాట్ట మాడ్చుకుని చదువులెట్లా చెబుతారు? పాట్ట మాడ్చుకుని విద్యార్థులు ఏం చదువుకుంటారు? మన లక్ష్యం ఏమిటి, ఉద్దేశం ఏమిటి? దీనివల్ల లక్ష్యం నెరవేరకపోగా అరాచకం ఏర్పడుతుంది. ఉదాహరణ చెబుతున్నాను. అంగన్‌వాడీ కార్మికులుగా ఇక్కడ పనిచేసే వారికి ఇచ్చే జీతం చాలా నామమాత్రం. కట్టుబానిసలుగా ఉంటారు. చట్టం ఉంది. జనరల్‌గా 1,2,3 అని ఈ జోన్స్‌లో ఇంతింత మంది ఉద్యోగులుండాలని ఉంది. కానీ వీరిని నామమాత్రంగా పెట్టుకున్నారు. మారుమూల ప్రాంతాలలో ఉండి, ఏ రకమైన వసతులు లేకుండా విద్యార్థులకు అన్నం వండాలి, మంచి చెడూ చెప్పాలి అంటే ఎట్లా సాధ్యం? పోపు గింజల కోసం చూసుకోవాలి. పుల్లలకోసం చూసుకోవాలి. పుల్లలు ఏరుకుని వచ్చి ఇంత శ్రమపడితే సంవత్సరానికో, రెండు సంవత్సరాలకో ఆ మొత్తాన్ని మంజూరు చేస్తారు. ఇంత అన్యాయం, ఇంత

దారుణం, ఇంత ఘోరం ఇంకెక్కడయినా ఉంటుందా? చెప్పండి. అంతేకాదు. దాంతో పాటు అనియత పాఠశాలలలోపని చేసే ఉపాధ్యాయులున్నారు. వారికి జీతాలు ఎప్పుడు ఇస్తారు? వీటన్నిటిని ఆలోచించి, మంత్రిగారు సమాధానం చెప్పాలని తమ ద్వారా కోరుతున్నాను. సంవత్సరానికి ఒకసారి ఇస్తారు. వృత్తి విద్యా ఉపాధ్యాయులకు కూడా అంతే. పోపు సామాను చూసుకోవాలి, అద్దె చెల్లించాలి. ఆ ఇచ్చే రెండు, మూడు వందల రూపాయలు కూడా సరిగ్గా ఇవ్వరు. పుల్లలు ఏరుకుని వచ్చి, పోపు సామాను అప్పు తెచ్చి, తీరుస్తారు. దీని వల్ల ప్రభుత్వం యొక్క పరపతి ఎంత ఘోరంగా దెబ్బతింటోంది? ఆలోచించారా? ఇదేదో ఈ ప్రభుత్వమే చేసిందని నేను అనడంలేదు. దీర్ఘకాలంగా వస్తున్న సమస్య.

ఉస్మానియా హాస్పటల్‌లో మందులు ఉండవు. రు. 85 లక్షలు బాకీ పెట్టారు. శాసన సభలో చర్చకు వచ్చింది. గౌరవ సభ్యులందరికీ తెలుసు. కొంత ఇచ్చారు. సబ్‌స్టాండర్డ్ మందులు వస్తాయి. అప్పుకు ఇచ్చే వారు మర్వాడీ వడ్డీకి కానీ ఇవ్వరు. అప్పు ఇచ్చే పరిస్థితి లేదు. ఎం.ఎల్.ఎ క్వార్టర్స్‌లో ఉన్నాము. 93 బిల్లులు ఇవ్వలేదు. ఇంకా ఎందుకు రాస్తావు అంటున్నారు. ఇదేరకమైన పద్ధతి? ప్రభుత్వం వారుచేసుకున్న నిర్ణయానికి ఎందుకు కట్టుబడి ఉండరు? ఇది ఆర్థిక అరాచకత్వమే కాక, సబ్‌స్టాండర్డ్ మందులు రావడానికి తోడ్పడుతోంది. దయచేసి దీనిపై చాలా స్పష్టమైన వివరాలు మంత్రిగారు ఇవ్వాలని కోరుతున్నాను. వివరణ కోరడం న్యాయం అని అడుగుతున్నాను.

అనియత విద్యాకేంద్రాలలో కిరోసిన్ దీపాలకు వుండవు. పుల్లలు ఏరుకు వచ్చి నెగడు వేసుకుని ఆ వెలుతురులో పిల్లలకు అన్నం పెడతారు. అది ఆరిపోతుంటే ఊదుతారు. ఆ వచ్చిన బూడిద అన్నం మీద పడుతుంటుంది. కిరోసిన్ ఇన్‌టైంలో వాళ్లకు ఎందుకు అందివ్వరు? ప్రభుత్వ శాఖల క్రెడిట్ పోయింది. ఇరిగేషన్ తీసుకొంటే మేజర్ ప్రాజక్ట్స్, మైనర్ ప్రాజక్ట్స్‌లో విద్యుత్ శాఖలో చెప్పాలంటే ఎల్.ఒ.సిల సమస్య వుంటుంది. నా నియోజక వర్గంలో కరెంటు అధికారులున్నారు. ఒక వ్యక్తి 20 లక్షల రూపాయల పని చేశారు. దాదాపు సంవత్సరం అవుతోంది. ఎల్.ఒ.సి. రాలేదు. నేను కూడా జోక్యం చేసుకున్నాను. అన్నిటికంటే తక్కువ బిల్లు ఉన్నదానికి ఇచ్చారు. ట్రాన్స్‌ఫార్మర్స్ తయారుచేసే మోనార్క్ ఓనరున్నారు. మా జిల్లాలో ఉన్నాడు. ఆయన తయారు చెయ్యడు. చేసేవికూడా సబ్‌స్టాండర్డ్. నా నియోజక వర్గంలో ఇచ్చినవి టపటపా లేచి పోతున్నాయి. లైట్లు వెలగడం లేదు. ఆయనకి బిల్లులు మాత్రం టకటకా ఇస్తున్నారు. అంటే పెద్ద పెద్ద కాంట్రాక్టర్లకు ఇచ్చేస్తారు తప్ప, కష్టపడేవారికి మాత్రం

1.20 మ.

ఇవ్వారా? ఆ పనిచేసిన వాడు ఏమవుతాడు? నేను అడుగుతున్నాను. ప్రభుత్వం చెప్పాలి. ఇలాంటి ఉదాహరణలు అనేకం. ఎల్.ఒ.సిలు ఏ డిపార్టుమెంటులో ఎన్ని ఉన్నాయి? అధికారులు అలవాటు పడిపోయారు. ఇరిగేషన్ పనులు ఉన్నాయి. ఇదివరకు పాట 10 శాతం ఆ తరువాత 20 శాతం, ఆతరువాత 30శాతం అందరి ముడుపులు పోను 70శాతం పనులు జరిగేవి. ఏదోలే అమకునేవాళ్లం. కాని ఇవ్వాళ 70శాతం వారి పాలు, వారి పాలు పోను 30 శాతం కంటె పనులు జరగడంలేదు. దీనిని ఎవరు ప్రోత్సహిస్తున్నారు? కారణం ఎవరు?

పనులు చేసేవాడు కూడా మార్వాడీ దగ్గర తెచ్చి చేస్తాడు. డబ్బు చెల్లించకపోతే అది మన మీదే వస్తుంది. ఆ విధంగా అక్రమాలకు పాల్పడుతున్నారు. కాబట్టి ఇలాంటి ఉదాహరణలు ఎన్నయినా చెబుతాను. ఖర్చు పెట్టే విషయంలో ప్రభుత్వ విధానంలో సమూలమైన మార్పులు రావాలి. ఆయా సంవత్సరాలలో కేటాయించినవి ఖర్చు పెట్టే పద్ధతి పెట్టుకోకపోతే మేము ఎందుకు ఈ ద్రవ్య వినియోగ బిల్లులను ఆమోదించాలి? అందుకని మనం కేటాయించే డబ్బు ఖర్చు పెట్టే పద్ధతులలో సామర్థ్యాన్ని పెంచేదిగా ఉండాలి. లక్ష్యాన్ని సాధించేదిగా ఉండాలి. దేనికయినా లక్ష్యం సాధించడం కోసం ఖర్చు పెడుతున్నాము. లక్ష్యం సాధించాలి. సామర్థ్యం పెంచాలి. నాణ్యత పెంచాలి. ఎక్కువ కేటాయించకున్నా కేటాయించినవి సరయిన సమయంలో ఖర్చు దుర్వినియోగంకాకుండా అరికట్టాలి. ఏ దేశంలోనయినా, ఏ సమాజంలోనయినా అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల యొక్క భాగస్వామ్యం లేకుండా అభివృద్ధి సాధ్యం కాదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలను భాగస్వాములను చేయడం కోసం తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నారు. అదే విధంగా శ్రమదానానికి ప్రోత్సహిస్తున్నారు. మంచిదే. కాని మీరు చేసే కేటాయింపులు సరయిన పద్ధతిలో లేవు. ఏ రకంగా లేవో తమకు మనవి చేస్తాను. అభివృద్ధి పనులలో శ్రమదానం చేసే కార్యక్రమాలలో భాగస్వాములను చేసేది ఒక ప్రక్రియ. పోతే ఎట్లా భాగస్వాములను చేయాలి? మైనర్, మేజర్ ఇరిగేషన్‌లో మెషనరీ వర్క్ సాధ్యం కాకపోవచ్చు. ప్రజల కమిటీలు వేసి ఆ కమిటీల ద్వారా ఇస్తే సమర్థవంతంగా అమలు జరుగుతాయి. నేను మాటలు చెప్పడం లేదు. నేను మాటలు చెప్పేవాడినికాదు. నా నియోజక వర్గంలో చూడండి. ప్రజలను భాగస్వాములుగా చేసి చేయించిన పనుల చూడండి. అదే రకంగా మీరు ఇతర చోట్ల చూడండి. ఛాలెంజ్ చేస్తున్నాను. ఛాలెంజ్ అంటే వేరే రకంగా పోవద్దు. మాట చెప్పి తప్పుకునే వాడినికాదు. ఆ రకంగా భాగస్వామ్యం కల్పించండి. ఇంతకు ముందు రామ్‌మోహన్‌రావుగారు చెప్పారు. ఎత్తిపోతల పథకంలో రు. 6కోట్లు అవుతాయని కాంగ్రెస్ గవర్నమెంట్, తెలుగుదేశం గవర్నమెంట్ కూడా ఏమీ చేయలేదు. వర్షాలు ఉన్నా సమర్థవంతంగా రు. 60 లక్షలతో పూర్తి చేశారు. రు. 6కోట్లు ఎక్కడ? రు. 60 లక్షలు ఎక్కడ? అందుకని ప్రజలను భాగస్వాములను చేయాలి. ఉత్సాహ పరచాలి. శ్రమ దానంలో కూడా ఆ పద్ధతి ప్రవేశపెట్టాలి. మీరు ప్రోత్సహించే దానిలో కూడా ఒక భాగంగా మాత్రమే ఉంది. శ్రమదానానికి మీరు రు. 50 కోట్లు మీ వంతు కేటాయించారు. దీనికి మరో రు. 50కోట్లు అంటే రు. 100 కోట్లు వస్తుంది. రు. 500 కోట్లు ఎందుకు కేటాయించలేదు. రు. 500 కోట్ల కేటాయిస్తే రు. 1000 కోట్ల పని జరిగేది. మీరు రు. 50కోట్లు కేటాయిస్తే రు. 100 కోట్లు మాత్రమే పని జరుగుతుంది. తమకు తెలుసు. లోగడ గ్రామీణ క్రాంతి పథకం పేరుతో రామారావుగారున్నప్పుడు అమలు జరిగింది. అనేక కార్యక్రమాలు దానిలో జరిగాయి. రు. 50కోట్లు కేటాయించి - చేతిలో చిటికెడు బెల్లం పెట్టి ఇదే పరమాన్నం, ఇదే అన్ని అన్నట్లు రు. 50 కోట్లే ఎందుకు కేటాయించాలి. రు. 500 కోట్లు ఎందుకు కేటాయించకూడదు? కాబట్టి దీనిని పెంచాలి.

ఇరిగేషన్ విషయంలో బెనిఫిషరీస్ కమిటీస్‌కు ఇవ్వాలని చెప్పాము. పశ్చిమ బెంగాల్ అనగానే కొంతమందికి కారం వ్రాసుకున్నట్లు ఉంటుంది. కొంత మంది శుభ్రంగా తీసుకుంటారు. కొంతమంది పరిశీలించే దశలో తీసుకుంటారు. వెస్ట్ బెంగాల్‌లో 1970కి ముందు ఇరిగేషన్ అభివృద్ధి 30శాతం ఉండేది. యునైటెడ్ ఫ్రంట్ గవర్నమెంట్. రెండు కమ్యూనిస్టు పార్టీలు వామ పక్ష పార్టీలనుంచి వచ్చిన తరువాత కేవలం రు. 175కోట్లు కేటాయించారు. పోయిన సంవత్సరం 50శాతం ఇరిగేషన్ తెచ్చారు. ఇది వాస్తవమైన విషయం. ఈ సంవత్సరం రు. 250కోట్లు కేటాయించారు. వారి లక్ష్యం వచ్చే 5 సంవత్సరాలలో 70శాతం ఇరిగేషన్ పెంచాలని. మన లక్ష్యం ఏమిటో మీకు తెలుసా? రు. 820కోట్లు కేటాయించారు. ఏ లక్ష్యం సాధిస్తారో దానిలో స్పష్టంగా లేదు. ఎస్.ఎల్.బి.సికి కేటాయించిన డబ్బులు ఏ రకంగా తయారయ్యాయో చెప్పాను. కాబట్టి ప్రజలను భాగస్వాములను చేయడం బెనిఫిషరీస్ ద్వారా వర్క్స్ చేయించడం దానితోబాటు ఆ రకంగా ఉత్సాహాన్ని ఇచ్చి లక్ష్యం పెట్టుకున్న దానికి అనుగుణంగా ప్రయాణం చేస్తే మనం కూడా సాధిస్తాము. గత రెండు సంవత్సరాలుగా ప్రజల వద్దకు పాలన శ్రమదానం చేసుకుంటూ వచ్చి ముఖ్యమంత్రిగారు ప్రజలను కదిలించారు. మేము హర్షిస్తున్నాము. కాని అభివృద్ధికి సరయిన చర్యలు తీసుకోవడం లేదు. ఇరిగేషన్ శాఖలో కేటాయించిన దానిలో 30శాతం కూడా కావడంలేదు. మా దగ్గర 20 లక్షలు పైచిలుకు ఖర్చు పెట్టి డిసెంబరులో పనులు చేయించారు. అప్పుడు ఎందుకు ఖర్చు చేశారో నాకు అర్థం కాలేదు. విషయం కల్లక్టరుగారికి వ్రాస్తే జాయింట్ కల్లెక్టరుగారిని విచారించమన్నారు. ఆ రిపోర్టు వచ్చి ఉంటుంది. టెక్నికల్ పర్సన్స్‌ను వేయిస్తే అవుతుంది. నిపుణులను పంపించాలి. అవసరం లేని పనులను చేయించారు. అవసరం అయిన పనులను ఎందుకు చేయించలేదు. నా నియోజక వర్గంలో కరెంటు కొత్త కనెక్షన్ల కోసం రైతులు రు. 30వేలు కట్టారు. ఆ తరువాత మరో రు. 30వేలు అక్కడున్న ఎ.ఇ వసూలు చేసి భాగాలు పంచుకున్నారు. నేను ముఖ్యమంత్రిగారికి లెటరు వ్రాశాను. ఛైర్మన్ గారికి లెటరు వ్రాశాను. ఆ ఎ.ఇ అక్కడ నుంచి కదల లేదు. వసూలు చేసిన మాట నిజమే అన్నారు. మీరు సూచిస్తున్నది అక్రమ మార్గంలో ఆర్జించే వారిని కాపాడతారా? ఇలాంటివి అరికట్టాలి. లేకపోతే వందల వేల కోట్లు కేటాయించి ఊరుకుంటే హర్షద్ మెహతాలు, సుఖ్‌రామ్‌లు, భజన స్వాములు పెరుగుతారు. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని ఆలోచించాలి. పనుల విషయంలో ఆ రకమైన జాగ్రత్తలు తీసుకోవాలని తమరిద్వారా కోరుతున్నాను.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు విషయం చెప్పాను. అవినీతి అన్నది ఎంతో సర్వసామాన్యం అయిపోయింది. ''ఇందుగలడందులేడను సందేహంబు వలదు చక్రి సర్వోపగతుండు - ఎందెందు వెదకి వెదకి చూచిన అందందె గలడు - దానవాగ్రణీ వింటే'' అని ప్రహ్లాదుడు తండ్రికి చెప్పాడు. వారిని అక్కడికక్కడ చూపించాడు. అవినీతి నరనరాన ఈ దేశంలో పాతుకు పోయింది. పెరిగిపోయింది. అవినీతి అభివృద్ధిని కుంటుపరుస్తుంది. సామాజిక విలువలను తారుమారు చేస్తుంది. ఇది ఏ స్థాయిలో ఉందంటే

1.30 ము.

ఆర్థికనేరాలు ఎంత పెద్ద ఎత్తున చేస్తే అంత విలువ పెరుగుతుంది. దేశ ప్రధానమంత్రిని భాగస్వామిని చేసిన పరిస్థితి ఉంది. ఈ అవినీతి అంతం చేసే విషయంలో కీలకమయిన విషయాలలో ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని ఖచ్చితంగా అమలు పరచాలని తమద్వారా మనవిచేస్తున్నాను. జి.ఎల్.ఎన్.ఎస్.ఎస్. నిధులు 8కోట్ల పైన ముంచింది. మావద్ద ఒక కంపెనీ వెలిసింది. ఏ బ్యాంకులోనూ దానికి డిపాజిట్లు లేవు. ఉద్యోగాలు ఇచ్చారు. రైతుల దగ్గర నుండి డిపాజిట్ చేస్తే జీతాలు ఇస్తామని అన్నారు. ఆ వివరాలు తమకు తరువాత అందజేస్తాను. వివరంగా చెప్పాలంటే సమయం చాలదు. జీతాలు అప్పుడప్పుడూ ఇచ్చారు. చివరకు డబ్బులు దుర్వినియోగం చేశారని హైదరాబాద్ వస్తే గూండాలతో కొట్టించారు. ఈ రకమయిన దొంగ కంపెనీలు వుంటే ఎందుకు నిషేధించరు? కొప్పవరం సుబ్బారావుగారు 40, 50 సంవత్సరాల నాడు ఒక మాట చెప్పారు. చట్టం శాస్త్రం సమర్థించితే దొంగయే దొర భాయీ. చట్టం చాటునే అవినీతి జరుగుతోంది. చంద్రస్వాములు పెరుగుతున్నారు. వీటిని అరికట్టే బలమయిన చట్టాలు లేవు. ఈ రకమయిన లొసుగులన్నీ లేకుండా చట్టం సవరించాలని మనవిచేస్తున్నాను. ఒక ఇంజనీరు, ఒక భూబకాసురుడు సంపాదించితే దానిమీద కమిటీ మీద కమిటీ వేసి ఎంక్వయిరీ మీద ఎంక్వయిరీ వేసి సంవత్సరాల తరబడి విచారణ జరిపి తప్పించుకొనే వరకు ఊరుకొంటున్నారు గానీ శిక్షించడంలేదు. దీనిని అరికట్టడంలో రాజ్యాంగం ప్రకారం విచారణ జరపడంలేదు. వెంటనే శిక్షపడకుండా ఆలే జరిగితే నష్టం జరుగుతుంది. శిక్ష వెంటనే పడేందుకు చట్టం సవరించవలసి ఉంది. దొంగ స్వాములు కోట్లు గడిస్తున్నారు.

మనకు వివిధ శాఖలలో ఖాళీలు వున్నాయి. లక్షల మంది వున్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు లేరు. ఎస్.ఇలు 50 మంది కావాలని అంటున్నారు. కొత్త వాళ్లను చేర్చుకోకుండా, ప్రమోషన్లు ఇవ్వకుండా ఎంతకాలం ఉంచుతారు? దానివలన సామర్థ్యం లోపిస్తుంది. ఈ స్వాములు కోట్లు గడిస్తుంటే హోంగార్డు 12 గంటల నుండి 18 గంటలవరకు పనిచేయాలి. వాళ్లకు కేవలం 25 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. ఇది శాసనసభలో మూడు సార్లు చర్చకు వచ్చింది. రేపే పెంచుతామని అన్నారు. ఏమి తిని పనిచేస్తారు. వారు కట్టుబానిసలు కాదా వారిని కట్టుబానిసలు చేసినందుకు ఈ ప్రభుత్వానికి ఏమి శిక్ష వేయాలి? అనియత విద్యా టీచర్లు కడుపుమాడ్చుకొని ఏవిధంగా పనిచేస్తారు?

పోలీసు డిపార్టుమెంట్‌కు జీతాలు భత్యాలు ఇస్తారు. తమాషా ఏమిటంటే, వారికి స్టేషనరీ ఇవ్వరు. వారు నెలల తరబడి చార్జిషీటు పెట్టరు. తెల్లకాగితాలు ఇస్తే కేసు పెడతామని అన్నారు. స్టేషనరీ ఇవ్వకుండా ఇదేమి అన్యాయం. ఈసంవత్సరం మన గవర్నమెంట్ కొత్తపద్ధతి కనిపెట్టింది. ప్రతి ఎం.ఎల్.ఏ ఒక లక్ష, లక్షన్నర పోలీస్‌స్టేషన్‌కు ఇవ్వాలని అన్నారు. ఇండ్ల విషయంలో కూడా 50లక్షలకు 25 లక్షలే ఇచ్చారు. ఇప్పుడు ఇదికూడా ముడిపెట్టారు. ఇక ఏ రకమయిన అభివృద్ధి సాధించుతారు? పోలీస్‌స్టేషన్లో కాగితాలు తెచ్చుకొంటే కేసులు పెట్టే పరిస్థితి ఉంది. ఈ రకమయిన అవినీతి మరొక వైపు పేరుకు

పోతుంటే, ప్రభుత్వ యంత్రాంగం నడిపే చిన్నవాడు చాలా బాధ పడుతున్నాడు. ఈ సాంఘిక వ్యత్యాసాలను తొలగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దేశం అభివృద్ధి జరిగే సందర్భంలో అసమానతలు చోటు చేసుకోవద్దు. ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ అనే పేరుతో శాసనసభలో కూడా అసమానతలు చోటు చేసుకొంటున్నాయి. వీటిని తొలగించవలసి ఉంది. ఈరోజు సిక్స్ పాయింట్స్ ఫార్ములాను సక్రమంగా అమలు చేయడంలేదు. ఎ.పి. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ఏకపక్షంగా కార్యదర్శిగారి ఇష్టాఇష్టాల మీద ఆధారపడి వుంటుంది కానీ తెలంగాణా ప్రాంతానికి చెందిన ఒక్కరినికూడా అపాయింట్ చేసుకోవడం జరగడంలేదని మనవిచేస్తున్నాను. పెద్దవాళ్లు చెబుతుంటారు. ''కలకంఠి కంట కన్నీరొలికితే సిరి ఇంట నొల్లదు అని.'' లక్ష మంది ఉద్యోగులు కంట తడి పెట్టరాదు. వారి జీవన ప్రమాణాలు బాగుచేయాలి. ప్రభుత్వ యంత్రాంగం వారి మీద ఆధారపడి వుంది. దీనిని మనం గమనంలోకి తీసుకోవాలని కోరుతున్నాను. సిక్స్ పాయింట్ ఫార్ములా వలన సామర్థ్యం దెబ్బతింటుందని ప్రభుత్వం చెబుతోంది. యూనివర్సిటీలలో లేదు. ఎక్కడా లేదు. ఇక్కడ మాత్రమే దెబ్బ తింటుందని చెబుతున్నారు. ఇది సరైనది కాదు. వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీలు వున్నాయి. అనియత ఉపాధ్యాయులు, అంగన్‌వాడి టీచర్లు, స్వీపర్లు పంచాయతీ రాజ్ మంత్రిగారు ఒక మాట అన్నారు. 150 గా పెంచామని అన్నప్పుడు మేము 200 చేయమని అడిగితే మాకు సంబంధం లేదు అది కమిటీ చూడాలని అంటున్నారు. లాభం వస్తే మనకు లేకపోతే ఇంకొకరికి అనే పద్ధతి బాగాలేదు. మా అయ్య ముసలివాడు, నేను కుర్రవాడిని అని అన్నట్లుగా ఉంది ఈ పద్ధతి. ఎడ్మినిస్ట్రేషన్‌లో అసమానతలు కొనసాగించకుండా ఈ ప్రభుత్వం కనీసం బ్రతకాలి వారికి కనీస వేతనాలు అమలు జరపాలని కోరుతున్నాను. అవినీతి విషయంలో రోజు రోజుకు మన ప్రమాణాలు దిగజారిపోతున్నాయి. పోలీసు వ్యవస్థ ఉంది. ఆ డిపార్ట్‌మెంట్ గురించి చెప్పాలంటే పిల్ల పోయినా పురిటి వాసన పోవట్లు పరాయి ప్రభుత్వం పోయినా, నిజాం ప్రభుత్వం పోయినా పద్ధతులు పోలేదు. డ్రస్ వేసుకొంటే తన క్రింది కానిస్టేబుల్‌ను అరే ఒరే స్థాయి నుండి దిగరు. గౌరవం అనేది ప్రవర్తనలో రావాలి. బాధ్యతలలో రావాలి. సామాన్యుడికి న్యాయం జరగదు. వాడిని జైలుకు తీసుకువెళితే 48 గంటలు వున్నా దిక్కు లేదు. పిల్లిపిల్లను తిప్పినట్లు 10 స్టేషన్లు తిప్పుతారు. ఒకాయన కరీంనగర్ జిల్లాలో మామీద కేసు పెట్టారు. 6 నెలలు అయినా అంతుదొరకడు. కేసు పెడితే పోలీసులు కిడ్‌నాప్‌చేసి 6 నెలలు దొరకనివ్వలేదు. చార్జిషీటు పెట్టలేదు. చివరకు మావాళ్లు సాధించి సాధించి పట్టుకుంటే దొరికాడు. తప్పుడు పనిచేసినవారిని ఏమిచేయాలి? చీటింగ్‌కేసు క్రింద బుక్‌చేయాలి, పోసీసు స్టేషన్లలో ఆ రకమయిన మార్పు రావాలి. లాకప్ డెత్‌లు జరుగుతున్నాయి. స్త్రీలను తరిమి కొడుతున్నారు. మానభంగాలు అనేకమందిపై జరుగుతున్నవాటిని అరికట్టాల్సిన అవసరం ఉంది. కష్టపడి పనిచేసే పోలీసు ఉద్యోగులకు కూడా అవకాశాలు కల్పించాలి. మా దగ్గర - ఖమ్మంలో ఒక పోలీసు కాలనీ వున్నది. పోలీసు కాలనీలో ఒక మంచం వేసుకుని అక్కడా యిక్కడ తిరుగలేడు. అట్లాంటివి

1.40 మ.

మూడు గదులు వుంటాయి. దొడ్లు బాగా వుండవు. నీరు కారుతూ వుంటాయి. త్రాగేనీరు సరిగా రాదు. చెంబులు, తపాళాలు, బిందెలు పెట్టుకుంటారు. వాటిని బాగు చేయించాలి. రూములు పెద్దగా వుండాలి. పొద్దుటి నుంచి డ్యూటీ చేసి ఏమి చేస్తాడు ఆ పోలీసు కానిస్టేబుల్, సబ్ ఇన్‌స్పెక్టరు? వారు వుండడానికి కనీసం వసతులు కల్పించాలి. పోలీసు గృహాలు కట్టేది కడుతూనే వున్నారు. హోం మినిస్టరుకు చెప్పాను. ఒక మనిషి వస్తే ఆయన కదలడానికి మెదలడానికి వీలులేదు. యిలాంటి ఇరుకు గదులున్నాయి. దానితోపాటు మీరుయిచ్చే టి.ఎ. పెద్దఆఫీసర్‌కు తొందరగా వస్తాయి; కిందివాడికి రాదు; ఏమి చేస్తాడు? అవినీతికి పాల్పడతాడు. శ్రీ రామచంద్రారెడ్డిగారు, తెలుగుదేశం వచ్చినప్పుడు ఎక్స్‌అఫిషియో కమీషన్ ఆయనతో వేయడం జరిగింది. శ్రీరామ చంద్రారెడ్డిగారు అనేక సూచనలు చేశారు. ఉత్తమమైన సూచనలు చేశారు. ఒక్కటి అంటే ఒక్కటి కూడా వారు అమలు చేయలేదు. మీరు అమలు పరచలేదు. ఇన్ని ఏండ్లు ఏమయింది? ఎందుకు లక్షల రూపాయలు ఖర్చుచేసి రిపోర్టు తయారు చేయించారు. కేసులు పెట్టే విషయంలో అగ్రెసర్, అగ్రెసర్ కానివారిని రెండింటిని ఒకే గాటికి కడతారు. ఎవరు అయితే దుర్మార్గంగా దాడి చేశారో, ఎవరు అయితే దాడికి గురి అయ్యారో రెంటిని కలిపి 107 సెక్షను కింద కేసు పెడతారు? బైండ్ ఓవర్ కేసు. ఏరకమైన న్యాయం వుంది? ఎవరు అయితే అగ్రెసర్ వున్నారో వారి మీద రియాక్షన్ తీసుకోవాలి. రోజూ చూస్తున్నాం, పోలీసు లాకప్‌డెత్‌లు వగైరా. శ్రీ రామచంద్రారెడ్డి గారి కమీషన్‌లో ఉన్నతోద్యోగులకు నియమనిబంధనలను చెప్పారు. కిందివారికి కూడా సూచించారు. పోలీసువారికి సౌకర్యాలు కల్పిస్తూ వారితో డ్యూటీ తీసుకోవాలి. ఈ శాంతిభద్రతల గురించి మాట్లాడాలి. ఫాక్షన్ కేసులు, అగ్రెసర్ కేసులు యివన్నీలెక్కలు చెప్పదలచుకోలేదు. విధానంలో మార్పు రావాలి. కఠినంగా వ్యవహరించాలి. రాయలసీమలో ఫ్యాక్షన్స్ ఉన్నాయి. కర్నూలు ఎస్.పి.గారు ధైర్యం చేసి, దాడిచేసి నిర్దాక్షిణ్యంగా ముందుగా పట్టుకున్నారు. వాటిని ఖర్చు చేయడానికి ప్రయత్నం చేయాలని తమద్వారా మనవి చేస్తున్నాను. అందుకని పోలీసులకు కావలసిన సౌకర్యాలను కల్పించాలి. లా అండ్ ఆర్డర్ విషయం చాలా కీలకమైన విషయం. రోజుకు ఒక హత్య, ముఠానాయకుల హత్య చూస్తున్నాము. దారిదోపిడీ, దొంగతనాలు పెరుగుతున్నాయి. హైదరాబాదులాంటి చోట రక్షణ లేదు. కాబట్టి, వీటిని పరిశీలించాలి. భూసంస్కరణలు ఉన్నాయి. మన రాష్ట్రానికి దేశానికి ఎంతో కీలకమైనది. మొన్నచెప్పారు. దానివిషయంలో భేదాభిప్రాయం లేదు. దేశం పారిశ్రామిక పరంగా ముందుకు పోవాలంటే, నిరుద్యోగ సమస్య పోవాలంటే, గ్రామ ప్రాంతాలలో అభివృద్ధి చేయాలి. గ్రామాలలో నీటిసౌకర్యం కల్పించాలి. భూసంస్కరణలు అమలు చేయాలి. కీలకమైనది. నా సహచరులు శ్రీ పి. నాగేశ్వరరావుగారు చెప్పారు. వారు చెప్పిన దానికి మాకూ కొంత డిఫరెన్సు ఉన్నది. అందులో మినహాయింపులేదు. గిరిజనులు తరతరాలుగా దోపిడీకి గురిచేయబడ్డారు. మైదాన ప్రాంతాలవారు వచ్చి వారి భూములను కొన్నారు. దూర దూరప్రాంతాలకు, మారుమూల అడవులకు తరుముతున్నారు. కాబట్టి వన్ ఆఫ్ సెవెంటీని గిరిజనులకు ఒక చట్టం బ్రిటిష్‌వారి కాలంలో చేశారు. ఎజెన్సీ రెగ్యులేషన్స్‌ను అమలు పరచలేదు. అందుకని, 1969 వరకు ఏజెన్సీ ఏరియాలో

పేదవారు కొనుక్కుంటే, వేటివరకూ దరఖాస్తు పూర్వకంగా - పహాని రికార్డు లాంటివి చూపించినాకూడా పట్టా పొందే హక్కు కల్పించరు. వన్ ఆఫ్ 70: 1921లో తీసుకొచ్చారు. రెగ్యులేషన్స్ మారాయి. కానీ, ఏజెన్సీ రైతులకు భఉఊములు దక్కలేదు. మా దగ్గర ఒక కలక్టరు పనిచేశారు. ఇక్కడే వున్నారు: పేరు చెప్పాల్సిన అవసరంలేదు. ఏజెన్సీ రూల్సును స్ట్రిక్టుగా అమలు చేస్తే మూడు నిముషాల్లో ఆయనను ట్రాన్స్‌ఫర్‌చేశారు. కమ్యూనిస్టు జండాలు తీసుకుని తిరగమన్నారు ఆ కలక్టరును. సిన్సియర్‌గా అమలు చేసినందుకు. కాబట్టి, యీరకంగా తరతరాలుగా దోపిడీకి గురిచేయబడ్డారు. విన్నగాక మొన్న పశ్చిమ గోదావరి జిల్లాల్లో మైదాన ప్రాంతంవారు వెళ్లి వారి స్వాధీనంలో వున్న భూములపై దాడి చేశారు. గిరిజనులు తిరిగుబాటు చేశారు. పిల్లికూడా ఒకచోట బంధిస్తే తిరిగుబాటు చేస్తుంది. ఊరుకోదు. దాని శత్రువు గురించి ఆ రకమైన పద్ధతిలో వుండకూడదు. వన్ ఆఫ్ 70 ఖచ్చితంగా అమలు జరపాలని కోరుచున్నాను. ఆరకమైన హక్కులు కల్పించాలి. యివి అన్ని కూడా- కీలకమైన విషయాలను ప్రభుత్వం ఆలోచించాలని తమ ద్వారా మనవిచేసేది ఒకటే - నేను ముందే అడిగాను. నేను అడిగే ప్రశ్నలన్నింటికి మంత్రిగారు ద్రవ్యవినియోగ బిల్లు పాసు చేసే ముందు మీ నుంచి సమాధానాలు కావాలని కొన్ని ఉదాహరణలు చెప్పి ముగిస్తున్నాను. ఈ రకమైన అవినీతిని ఎండగట్టడంలో, చట్టాన్ని కాపాడడంలోగాని, రైతులను భాగస్వాములుగా చేయడంలోగాని, ప్రజలను అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములు చేసే విషయంలోమీరు కేటాయించిన నిధులుగాని, ఖర్చు పెట్టే విషయంలోగాని ఉదాహరణలతోసహా చెప్పాను. ఆరకంగా వీటికి సమాధానాలు యివ్వాలని తమ ద్వారా ఆర్థిక శాఖామంత్రిగారిని కోరుచున్నాను. మీరు యిచ్చిన యీ అవకాశానికి ధన్యవాదాలు చెపుతూ సెలవుతీసుకుంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- లంచ్ బ్రేక్ 30 మినిట్స్.

(సభ మ. 1.45 ని.లకు లంచ్ గురించి వాయిదా పడింది)

(భోజన విరామానంతరం సభ తిరిగి మధ్యాహ్నం 2.18 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

శ్రీ ఎ.జె.వి. బుచ్చిమహేశ్వరరావు (అల్లవరం) :-- అధ్యక్షా, ఈరోజు మనం 50 డిమాండ్స్ మీద దగ్గర దగ్గరగా రు. 15,558 కోట్ల 3 లక్షల 39 వేల గురించి, ఫైనాన్స్ మినిస్టర్‌గారు అప్రూవల్ కొరకు పెట్టిన ఎప్రాప్రియేషన్ బిల్లుకు నేను పూర్తిగా మద్దతు తెలియజేస్తున్నాను. మన నూతన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారి ఆధ్వర్యంలో, పేద ప్రజల, బలహీన వర్గాల వారి అభ్యున్నతి కొరకు చక్కని రీతిలో ఈ బడ్జెటును ప్రవేశపెట్టి, ప్రజలందరికీ అందిస్తున్న పరిస్థితిలో ప్రభుత్వానికి నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. సెంట్రల్ గవర్నమెంట్ నుండి మనకు వచ్చే గ్రాంటు కంటె 19 శాతం పెంచుకొని ఈ రోజు ఈ బడ్జెటును ప్రవేశపెట్టారు. 1996-97 సంవత్సరంలో చక్కటి ఎలకేషన్స్ చేయడం జరిగింది. నేను మంత్రివర్యులను మీద్వారా కోరేది మనం

2.20 మ.

ఖర్చు పెట్టే ప్రతిపైసా కూడా పేద వర్గాల వారి అభ్యున్నతికి ఉపయోగపడేట్టుగా మన బడ్జెటును రూపకల్పన చేయవలసి వుందని మనవిచేస్తున్నాను. అదేవిధంగా ఈనాడు సబ్జెక్ట్ కమిటీస్ వేస్తామన్నారు. అలాంటి కమిటీలను వేసినట్లయితే దీనికోసం ఎంత డబ్బు ఖర్చుపెట్టాలో పరిశీలన జరిగినట్లయితే బాగుంటుంది. ఎందుకంటే ఇప్పుడు పి.ఎ.సి., పి.యు.సి. వంటి కమిటీలు ఉన్నప్పటికీ 5, 10 సంవత్సరాల క్రితం ఎకౌంట్స్‌ను పరిశీలించే పోస్ట్‌మార్టం కమిటీలుగానే ఉన్నాయని మనవిచేస్తున్నాను. సరైన ప్రణాళిక లేక ప్రభుత్వం మార్చ్ నెలాఖరునాటికి వివిధ డిపార్ట్‌మెంట్లకు డబ్బు ఇస్తుంటే ఏం చేయాలో తెలియని పరిస్థితి ఉంది కాబట్టి మనం ఇవ్వవలసిన డబ్బును వెంట వెంటనే ఇచ్చినట్లయితే అధికారులు ఖర్చుపెట్టడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను. అనేక డిపార్ట్‌మెంట్లలో చూస్తుంటే కావాలని జాప్యం చేయడంవల్ల కూడా అటుసెంట్రల్ గవర్నమెంట్, ఇటు స్టేట్ గవర్నమెంట్‌లు ఇచ్చే గ్రాంట్స్ మురిగిపోతున్న పరిస్థితులు ఉన్నాయి. విద్యాశాఖలో ఇదే రకమైన పరిస్థితి ఉంది. గ్రామాలలో లిటరసీని పెంచడానికి సెంట్రల్ గవర్నమెంట్ నుంచి కోట్లాది రూపాయలు వస్తున్నప్పటికి విద్యాశాఖ అనేక కుంభకోణాలలో కూరుకుపోయి నిధులు వెనక్కి తిరిగి వెళ్లిన పరిస్థితులు నేను సంవత్సరం కాలంలో పి.ఎ.సి. లో సభ్యుడిగా వుండి గమనించడం జరిగింది. ఈరోజున విద్యార్థులకు అనేక అంశాలను బోధించాలన్న ఉద్దేశంతో స్కూళ్లకు టి.విలు, వి.సి.ఆర్.లు ఇస్తున్నాం, అందుకు కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టడం జరిగింది కాని ఈరోజున ఆ టి.విలు, వి.సి.ఆర్.లు ఎక్కడ ఉన్నాయో తెలియని పరిస్థితి ఉంది. సరైన విధానం లేకుండా ఇలాంటి కార్యక్రమాలను ప్రవేశపెట్టడంవల్ల కేవలం ప్రభుత్వ ఖజానాకు గండికొట్టడమే తప్ప ఫలితం ఏమాత్రం లేకుండా పోతోంది. కరెంట్ లేని ప్రాంతాలలోని స్కూళ్లకు కూడా టి.వి.లు, వి.సి.ఆర్.లు ఇవ్వడం జరిగింది. 'విద్యలేని వాడు వింత పశువు' అనే నానుడి ఉంది, అలాంటి వారు ఎందుకూ కొరగాకుండా పోవడం చూస్తున్నాం. ఇంతటి ప్రాధాన్యత కలిగిన విద్యారంగానికి అనేక కోట్లు ఖర్చు పెట్టినా ఫలితం లేకుండా పోతోంది. అందువల్ల ప్రభుత్వం చేపట్టే అనేక కార్యక్రమాలను ఒకే గొడుగు క్రిందికి తీసుకువచ్చి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా రూపకల్పన చేయవలసిన అవసరం ఉంది. ఆపరేషన్ బ్లాక్ బోర్డు పథకం క్రింద స్కూల్ బిల్డింగ్స్‌ను కడుతున్నాం, క్లాస్ రూమ్స్‌ను కడుతున్నాం. కాని గ్రాంట్ ఇచ్చేటైంకు లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని ఎస్టిమేట్ వేస్తే అది పూర్తి అయ్యే నాటికి లక్ష 20వేల రూపాయలు అవుతోంది, స్కూల్ బిల్డింగ్స్ నిర్మాణానికి ప్రజలు కూడా కొంత కాంట్రిబ్యూషన్ ఇవ్వాలని మేము నచ్చజెప్పే పరిస్థితిలో ఉన్నాం. కాని స్కూళ్లు లేని పల్లె ప్రాంతాలలో స్కూల్ బిల్డింగ్స్ నిర్మాణాన్ని చేపట్టాలనుకొన్నప్పుడు కొన్ని ప్రాంతాలలోని ప్రజలకు కాంట్రిబ్యూషన్ ఇవ్వడానికి ఆర్థిక స్థోమత లేని పరిస్థితి ఉంది. అలాంటి చోట్ల స్కూల్ బిల్డింగ్‌ను మీరు సాంక్షన్ చేసినప్పటికీ ప్రజలకు సంతోషంలేని పరిస్థితి ఉంది. మీరు కట్టించిన స్కూల్ బిల్డింగ్స్‌కూడా చాలా చోట్ల శిథిలావస్థలో ఉన్నాయి. స్కూళ్లలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం లేని పరిస్థితులు వున్నట్లయితే చదువు అంతంత మాత్రంగానే వుంటుంది, కాబట్టి

ప్రతి స్కూల్ బిల్డింగ్‌కు 10వేల రూ.ల చొప్పున ఇచ్చి బిల్డింగ్‌కు రంగులు వేయడానికి, అదేవిధంగా మంచి ఫర్నిచర్‌ను సమకూర్చుకొనడానికి మంచి అవకాశాన్ని కల్పించారు. అదేరకంగా ప్రతి స్కూల్‌కు కమిటీలను వేస్తామని చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామంలోని పెద్దలతో కమిటీలను ఏర్పాటుచేసి వారంతా కలిసి స్కూల్స్‌ను బాగా తీర్చిదిద్దడానికి, మంచి వాతావరణాన్ని ఏర్పాటుచేయడానికి అవకాశం కల్పించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అట్లాగే మనం 18వేల టీచర్స్ పోస్టులను భర్తీచేసినప్పటికీ ఇంకా అనేక ఖాళీలు ఉన్నాయి. సెలక్షన్ అయిపోయి వెయిటింగ్ లిస్టులో వుండే వయోపరిమితి దాటిపోతున్న వారు చాలా మంది ఉన్నారు కాబట్టి మిగతా పోస్టుల్ని కూడా వెంటనే భర్తీ చేయాలని, పోస్టులను భర్తీ చేసేటప్పుడు ఇలాంటి వారిని దృష్టిలో పెట్టుకొని వారికి సహకరించవలసిందిగా కోరుతున్నాను.

ఇక పోతే ట్రాన్స్‌పోర్ట్ విషయానికివస్తే మేము తరచుగా ఎస్.హెచ్. 5 ద్వారా అమలాపురంనుంచి హైదరాబాదుకు బస్సులో వస్తుంటాం. అయితే అక్కడినుంచి అనేక ప్రైవేటు బస్సులు కూడా నడుస్తున్నాయి. ఆర్.టి.సి. కంటే ప్రైవేటు బస్సులు అనుకూలంగా వుండడంవల్ల ప్రజలు ప్రైవేటు బస్సులలోనే ప్రయాణిస్తున్నందువల్ల ఆర్.టి.సికి విపరీతంగా నష్టాలు రావడం జరుగుతోంది. ఛార్జీల విషయంలోగాని, మిగతా విషయాలలోగానీ, ఆర్.టి.సి బస్సులకు, ప్రైవేటు బస్సులకు చాలా వ్యత్యాసం వుండడం జరుగుతోంది. ప్రైవేటువారు ఎ.సి. లగ్జరీ బస్సులను నడిపిస్తూ అక్కడినుంచి ఇక్కడికి రావడానికి 140 రూపాయలు ఛార్జ్ చేస్తుంటే ఆర్.టి.సివారు 170రూపాయలు ఛార్జ్ చేస్తున్నారు. అమలాపురం, కోనసీమ నుంచి ఇక్కడికి రావడానికి ఆర్.టి.సి బస్సులు తగిన సంఖ్యలో లేవు. అందువల్ల ఆదాయం ఆర్.టి.సికి రావడానికి మన సంస్థ బస్సుల్ని తగిన సంఖ్యలో ప్రవేశపెట్టవలసిందిగా కోరుతున్నాను. ఇకపోతే ఎస్.హెచ్. 5గుండా వస్తుంటే అనేకమంది లారీలవారు రోడ్డుపైనే లారీలను పార్క్‌చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగి అనేక వాహనాలు నిలిచిపోతుంటే ఏమైనా ప్రమాదం జరిగిందేమోనన్న అయోమయ పరిస్థితి ఏర్పడుతోంది. ప్రతి రోజూ ఇదే విధమైన పరిస్థితులు ఉంటున్నాయి. ఇలాంటి వాటిని ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌వారు చెక్ చేస్తామంటారు కాని వాళ్లు ఎక్కడ వుంటారో తెలియని పరిస్థితి వుంది. అధ్యక్షా, మీ తునిలోనే రైల్వే గేటు దగ్గర ట్రాఫిక్ ఆగిపోయి వైజాగ్‌కు వెళ్లాలంటే రెండు, మూడు గంటలు ఆలస్యం అయ్యే పరిస్థితులు ఉన్నాయి. రూల్స్ ఏవిధంగా పాటిస్తున్నారో తెలియదు కాని రాత్రి అయ్యేసరికి నేషనల్ హైవేస్‌పై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగి ఇంచుమించు హైవే బంద్ అయ్యే పరిస్థితులు ఉన్నాయి. కాబట్టి ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంటువారు ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

ఇక ఆర్.అండ్ బి. విషయానికి వస్తే కొన్ని చోట్ల రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. ముఖ్యంగా మా ప్రాంతంలో హెవీ లోడ్ వున్న ఓ.ఎన్.జి.సి. వెహికిల్స్ తిరగడంవల్ల గ్రామ పంచాయతీల రోడ్లుగానీ, మండల పరిషత్ రోడ్లుగానీ పూర్తిగా నాశనమైపోయి ఎవరూ అక్కడ తిరగలేని పరిస్థితులు ఉన్నాయి. అక్కడ మా

డ్రిల్లింగ్ పాయింట్ ఫెయిల్ అయింది కాబట్టి మేము వెళ్లిపోతున్నామని ఓ.ఎన్.జి.సి. వారు చెపుతున్నారు. అలాంటి పరిస్థితులలో ఆర్. అండ్ బి. వారిని రోడ్డు బాగుచేయమని అడిగితే ఓ.అన్.జి.సి. వారు తిరుగుతున్నారు కాబట్టి వారే రోడ్డును బాగుచేస్తారని చెప్పడం జరుగుతోంది. ఇలా వారు తప్పించుకవడం జరుగుతోంది. అక్కడ బ్లో ఔట్ సంభవించిన పరిస్థితులలో రోడ్డ కోసం వారు 5కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది కాని అక్కడ వర్క్ ఎట్లా జరిగిందో చెప్పుకొంటే మనకే ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయి. వారి నార్మ్స్ వేరు, చేస్తున్న కార్యక్రమాలు వేరు అన్నట్లుగా వుంది పరిస్థితి. అక్కడ ప్రపంచ వ్యాపితంగా పేరు ప్రఖ్యాతులు గడించిన 'రవ్వ స్ట్రక్చర్' ఉంది, అక్కడ ఒక ఓడరేవు కూడా సాంక్షన్ అయింది. అది ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చారో, ప్రభుత్వం క్రింద వుందో తెలియని పరిస్థితి ఉంది. అక్కడ ఓ.ఎస్.జి.సి. వారు ఒక ఓడనిండా చమురు నింపుకొని వైజాగ్ తీసుకువెళ్లిన పరిస్థితులలో అసలు అక్కడవున్న లోకల్ లీడర్స్‌కుగానీ, ముఖ్యమంత్రిగారికి గానీ, అటు ప్రధానమంత్రిగారికిగానీ తెలియని పరిస్థితులలో ఓ.ఎన్.జి.సి.వారు కార్యక్రమాలు చేస్తున్నారు. ఓ.ఎన్.జి.సి. అంటే ప్రైవేట్ సంస్థకాదు, అలాంటప్పుడు వారు ఏం చేస్తున్నారో మనకు తెలియవలసిన అవసరం ఉంది. అక్కడ స్థానికులను పట్టించుకోకుండా కార్యక్రమాలను చేస్తున్నారు కాబట్టి వారిని పిలిపించి, మాట్లాడి అక్కడ ఏ అభివృద్ధి కార్యక్రమాలు జరిగినా స్టేట్ మెంట్ పాత్ర వుండేవిధంగా కృషిచేయాలని మనవిచేస్తున్నాను. ఇక మరొక విషయం ఏమిటంటే వారు వ్వేస్ట్ గ్యాస్‌ను కాల్చివేయడం జరుగుతోంది, అది వృధా కాకుండా అక్కడ ఒక చిన్న గ్యాస్‌బేస్‌డ్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటుచేయాలని నేను గతంలో కూడా ఈ శాసన సభలో తమద్వారా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అందువల్ల స్థానికులను ఉపయోగపడేవిధంగా గ్యాస్‌ను వృధాచేయకుండా ప్రజలకు ఉపయోగపడేవిధంగా గ్యాస్ బేస్‌డ్ పవర్ ప్లాంట్‌ను నిర్మించాలని కోరుతున్నాను.

ఇక మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ విషయానికి వేస్తే కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి పి.హెచ్.సి.ల కొరకు బిల్డింగ్స్‌ను నిర్మించి, పరికరాలను ఏర్పాటుచేసినా అక్కడ డాక్టర్లు లేని పరిస్థితులు ఉన్నాయి. బిల్డింగ్సు కోట్ల రూపాయలు వెచ్చించి కట్టారుగాని డాక్టర్లు నర్సులూ లేరు. మందులు కూడా లేని పరిస్థితి. ఈ వి.హెచ్.సి.ల పరిస్థితి యిట్లా వుంది. అయితే బడ్జెట్‌లో మెడికల్ అండ్ హెల్తుకు చాలా డబ్బు కేటాయించారు. ప్రతి పైసా ఖర్చు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. నానియోజకవర్గంలో అగ్నికుల క్షత్రియులు నివసించే ప్రాంతంలో రోడ్డు కనెక్షన్సు లేవు. రేవు దాటి వెడితేగాని ఆ గ్రామాలు కనపడవు. వారికి వైద్య సౌకర్యాలు కల్పించాలంటే రోడ్సు లేని పరిస్థితులలో సంచార కేంద్రాలు పెట్టాల్సిన పరిస్థితి. వారికి మంచి సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాను. ఇక మంచినీటి వసతి విషయానికి వస్తే మా ప్రాంతం అంతా ఉప్పు నీటి పరిస్థితి వుంది. తగు శ్రద్ధ తీసుకుని శాంక్షను యిచ్చినా వెచ్చించకుండా డబ్బు పాడుచేసిన పరిస్థితులున్నాయి. తక్షణమే మంచి నీటి సమస్యను పరిష్కరించి పూర్తి చేయాలి. 2000వ సంవత్సరం నాటికి మంచినీటి పథకాలు ప్రతి గ్రామానికి కల్పిస్తామని హామీ యిచ్చినది, నిలబెట్టుకోవాలని

2.30 మ.

కోరుతున్నాను. హౌసింగు స్కీమ్సు విషయానికి వస్తే మా ప్రాంతంలో 60శాతం షెడ్యూల్డు కులాల వారున్నారు. ఇందిరా ఆవాస్‌యోజన క్రింద ఫ్రీ హౌసెస్ చాలా తక్కువ వస్తున్నాయి. చాలా పేదవారు, అగ్నికులక్షత్రియులు వున్నారు. సెంట్రల్ గవర్నమెంటు నుంచి వసతి సౌకర్యాలు కల్పించడానికి మార్గాలున్నాయి. కాని నిండు రాలేదు. 2 సంవత్సరాల నుంచి వాటి విషయంలో హౌసింగు కార్పోరేషను చర్యలు తీసుకోలేదు. అగ్నికుల క్షత్రియుల యిళ్లు వేరే పరిస్థితులలో నిర్మించాలి. అలాగే సీనియర్ కార్మికులకు కూడా వసతి కల్పించాలంటే మనం యిచ్చే రూ. 12 వేలు కూడా సరిపోవు. మగ్గాలు పెట్టుకునే హౌసింగు డిజైన్సు వేరేగా వుంటాయి. బలహీనవర్గాలవారు, వీవర్సు, అగ్నికులక్షత్రియులకు ఎక్కువ నిధులు కేటాయించి యిళ్లు నిర్మించాలని కోరుతున్నాను. 10లేక 20 ఎకరాల ప్లాటు తీసుకున్నాం, రైతులకు లబ్ధిదారులకు యిచ్చాం. కాని లెవెలింగు లేకుండా యిళ్లు నిర్మించడానికి అవకాశం లేకుండా వుంది. ఈ విషయంలో బడ్జెటు కేటాయింపు బాగానే జరిగింది.

Fly-overs have been sanctioned in twin cities. We do not know when they will be grounded. We do not also know whether the HUDA has prepared any plans for them or not. But the Government went on inauguration spree and there are many foundation stones lying everywhere. Along with the Chief Minister's name, my name was also there as an area MAL on one of such foundation stones. But the work has not yet been started. I request that some concrete action should be initiated. Madam, there is also a proposal regarding Light Rail Transport System, because building of mere flyovers will not solve the problem of traffic in Hyderabad. The ideal was that this project would be taken up with aid from centre, wherein if the State Government would pay some percentage of share, the centre will also come forward with its share of money. When Mr. N.Chandrababu Naidu was the Finance Minister, he had also stated about it. But we do not know whether this proposal is shelved or whether it is going to be taken up.

Another important problem is Public Distribution System. Regarding the issue of ration cards, there is chaos every where. Eligible people having produced there income certificates and such other related papers are not able to get ration cards. Rampant corruption is prevailing at ration card officers. If you pay Rs.200 to Rs.300 you can get a ration card within two hours. There needs to be constant check on all these things. Genuine people should be given ration cards. Madam the Government have decreased the limit of kerosene, which is used by the poor people. By decreasing the limit the Government themselves are inviting the bad name, I request them not to proceed with the same. the quota may be restored to its previous limit, because kerosene is used by the poorest of the poor.

The Government has also said that Dual Purpose Identity Cards should be distributed and basing on that the Social Welfare Programmes will be taken up, because the people living below the poverty line will be noticed by using these cards. But these cards have not yet come out and we do not know when they are going to come out.

Madam, regarding the state of hospitals - now, the Government hospitals have started collecting fees, which is against the concept of Welfare State. The Government is there to look after the needy people, and if the Government Hospitals start collecting money then what is the difference between a private hospital and Government hospital. One lady Gynaecologist was suspended. Then again she has been taken back, Why? Because the Government had reacted on some extravagant news

item. Now, this strike is going on in Nilopher Hospital, causing hardship to many people. Madam, yesterday, I have seen two small children dying before me, at 3-30 Pm, in the arms of their mothers. Doctors are sitting there on the benches outside the hospital, whereas the children are dying inside. The Government should take note of it and see that such strikes do not recur in future. If somebody creates a problem let the police intervene and take action. Why had it taken 3 to 4 days to arrest the persons responsible after an assault on a Junior Doctor? Let the persons be arrested.

Regarding "Prajala Vaddaku Palana", Madam Speaker, this Programme, the Government have said will be conducted for every three months. We welcome it. If the Government administration is efficient and responsive there is no need for it to go to people for every 90 days. Does the Government think that it can solve the 90 days problems of the people in one day? They can not do that. It is administratively unworkable. You are putting lot of load on your bureaucrats. You can not simply do that.

Regarding Prohibition, there are Five Star Hotels in twin cities, which have their customers, for whom they will supply liquor. Whenever these people go there, that hotel supplier gives them alcohol. It is openly going on in some Five Star Hotels. People are duping the customers coming from outside India. They take their passport and bring them to these hotels and supply them with alcohol. There is no check on these things. But what we usually see in newspapers is that a person with two bottels of whisky is arrested. That is not sufficient. This was also done by the police people to maintain their statistics and track record. Still liquor is being sold in some Five Star Hotels in their restaurants. I would request the Government to send the police personnel and find it out. I request the Government to implement the Prohibition Law more stringently.

Madam Speaker, regarding Minority Problem, I am happy to say that there was a healthy departure from the stand taken by the previous Government. This Government has allocated nearly Rs. 25.00 crores for the development of Minority Community in the State. We very much welcome it. Madam, whatever the Government are announcing, those programmes are not being implemented at the level of bureaucrats. For example, the Government have given Rs. 12.50 crores to Minority Finance Corporation. I have been saying this many times and I am taking the pains of again mentioning it now. I request the Hon'ble Finance Minister through you that unless and until you give

4.00 pm.

direct loan to the needy people, these programmes will not be successful. You are giving loans for Anti-Poverty Programmes and Self-Employment Programmes. Both of them are unsuccessful. 25% of the money required for Anti-poverty Programme and 50% of the money required for Self-Employment Scheme is released through Minority Finance Corporation. The Minority Finance Corporation is ready to release the money, but the banks are not willing to release their share of money. Whenever a person is being sent for an interview by the Minority Finance Corporation, after having been satisfied, the banks are not agreeing to give him loan. As a result, I am surprised to observe that many eligible candidates are not getting the loans. I, therefore, once again request the Hon'ble Finance Minister through you that direct loan would be made available to the eligible candidates. You can keep all records with you like titleship etc., and see that a person should not go here and there to get a loan.

Another issue, the Hon'ble Finance Minister had said in his speech is that 4 Residential Urdu Schools and 4 Residential Urdu Colleges will be established in this academic year. The academic year has already been started and I do not know when these institutions are going to be grounded. When the Hon'ble Chief Minister went to Nalgonda, he assured them of establishing an Urdu School there. That also had not been grounded. The Academic Year has already been started and completed two months. So, I, therefore, request through you the Government to establish these schools and colleges as early as possible.

Madam, regarding the Wakf Board, I welcome the statement that in the next Assembly Session, a Statutory Bill may be brought in to streamline its functioning. My suggestion is, that in the meanwhile, the Government can constitute a Wakf Tribunal, so that the Wakf Cases may be dealt with by this Tribunal in an efficient and time-phased manner. They need not be referred to Supreme Court or other Courts for settlement, which is a time consuming process. I also request the Government to make sure that frequent meetings may be arranged in between Wakf Board Officials and Revenue Department Officials to exchange documents. Because, sometimes, a property may be shown as Wakf Property in Wakf Records but whereas Revenue records say otherwise. Revenue records were frequently manipulated and I request the Government to see that meeting may be arranged in between both the officials, so that they may exchange documents and have a concrete idea before confirming a property as wakf property or not? For example, in Guntala Begumpet, the records have been manipulated by the Revenue Department, Revenue Department stated that it was not a Wakf

Property but after seeing the sethuvar it was decided as Wakf Property. The Government is now taking steps to protect that property, and we are very much happy on that. Madam, the advocate Mr. Sheriff, who is dealing with these cases needs protection from the Police. He is getting threatening calls every day. There are cars following him everywhere, sending threatening signals that he could not attend the court to argue on these cases. I request the Government through you to give him the necessary protection. Madam, another important issue is that there was one standing council of Wakf Board by name Sri Imamullah Baig. His track record is amazing. He had one hundred wakf cases to his credit. But this person was removed on some flimsy ground, why because he was instrumental in getting stay on the dismissal of four wakf board employees. In his place Sri Narendra was appointed. I do not want to go into his capabilities or his abilities as a lawyer. But a lawyer who has served the Wakf Board for 10 years and had won so many cases is now removed on flimsy grounds. Madam, that is where favoricetism and corruption creep in and the Government should take care to see that such things do not recur in future.

Madam, there is a land at Kukatpally, belonging to Wakf Board, admeasuring 2 acres 227 guntas, under Survey No. 358, Nehru Nagar, which was registered under Touliat of A.P.Wakf Board, file Name : M1 RR 5092. Subsequently, a person by name Sri Bakhar Hussain has applied that this property should be alienated and he does not wakf it. A wakf officer was appointed as an Enquiry Officer and he gave a report stating that "yes, this was not a Wakf property, and this can be given back to the person who had wakfed it.". This can not be done. Because once it is wakf it is always becomes a wakf property. I request that the Government should take necessary steps urgently to stop such things.

Madam, there has been unnecessary intervention on the part of the bureaucrats of Education Department, in the case of Minority Professional Colleges. We had a very good discussion. The Panel Speaker has said that a meeting should be convened. But the Hon'ble Chief Minister did not convene a meeting. I had put forward my proposals that according to the Supreme Court's ruling minority professional colleges do not come under any of the schemes. But so far, the Education Department and the EAMCET Convenor is still going on this. He is stretching the judgment to its limit stating that there are reservation category lists in minority institutions. I have openly challenged that in this judgment there is no such a thing which says that reservation category candidates should also be sent to minority institutions. Article

30-A says that minorities can establish and administer their own colleges and it also says that minorities does not mean Dhalits, Late Sri Babasaheb Ambedkar himself said this. So, I request the Government to see that the Officers of the Education Department do not give a bad name to them. These officials ultimately put the Government in soup.

Another issue is with regard to making Urdu as second language in certain districts. But unless the Government adjoin Urdu with income and create additional posts and abolishes Rule NO. 30-A of the Andhra Pradesh Subordinate rules, Urdu can not prosper. Madam, here I will give one basic example. Urdu has been made as Second Language in 8 districts and Hyderabad is also included in them. If Urdu is made second language where are the questions in Urdu now? So, I request the Legislative Affairs Minister through you that at least in the next session, hopefully, to give the questionnaire in Urdu also.

Madam, Muslim representation in police department has come down. There are 60 police stations in twin cities and out of that only 8 police stations got Muslim Inspectors. Other Sub-Inspectors were transferred or put on loop-line jobs. When Dr. M.Chenna Reddy was the Chief Minister, the had a policy that in every police station atleast one C.I.should be from the Minority Community. Madam, the harassment and brutality on Muslim police personnel is also on the increasing trend. I will give you one basic example. On 22-9-96, Chandrayanagutta Police Station Inspector, Sri Seshagiri Rao slapped a police constable, PC No. 7833 and this police constable, unable to bear that disgust, poured kerosene on himself and tried to lighten his body. He wanted to commit suicide. Now, the Police in turn has instituted an enquiry on him. The Inspector of Police slapped him in the day light. This Inspector under 10-B case which costs a fine of Rs.75/- takes Rs.5,000/- as bride in Bharkaas. Is it not a case of police brutality ? The Government have to act on this.

Madam, I raised in the House the case pertaining to 1983/85 batch Police Sub-Inspectors. The Government promised that it should take some action. The Andhra Pradesh Administrative Tribunal has given a judgment stating that the 1983 batch Sub-Inspectors are senior to 1985 batch Sub-Inspectors. The 1985 batch Sub-Inspectors have gone to Supreme Court and Supreme Court stated that 1983 Sub-Inspectors are seniors to them. But stilt it has not yet materialised. I request the Government to kindly look into that.

Next, Madam Speaker, there were recommendations made by Raja Challaiah Committee on Tax Reforms. I need not go into that in a detailed manner. I request the Government that at least 10% of job

reservation, particularly in Government Administration may be made to the Minority Community. There is only 4% reservation in Government jobs now. Moreover, the Muslim community may be included in the Backward Classes List. When Congress was in power, they have issued a G.O., and somebody appealed to High Court and the High Court has given a direction that if the Backward Classes Commission have a policy to include Muslis in its list, it can be done. I request the Government to pursue this. I also request that reservation may be provided to muslim community in every Government establishment. If the government provided 50% of the seats in every educational institution like Engineering Colleges, we are most grateful to accept the same.

Thank you for giving me this opportunity, Madam.

4.10 సా. శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు :- అధ్యక్షా, ఈ అప్రాప్రియేషన్ బిల్ మంత్రిగారు ప్రవేశపెట్టడం తరువాత మెజారిటీతో ఈ బిల్లును యాక్సెప్ట్ చేయడం కూడా జరుగుతుంది. ఎందుకంటే ఈ బిల్లును చాలా త్వరితగతిని పాస్ చేసుకుని ఈ రాష్ట్రంలో లక్షలాది మంది ఉద్యోగులకు జీత భత్యాలు ఇవ్వవలసిన అవసరం ఉంది. అంతే గాకుండా గౌరవ శాసన సభ్యులకు, మంత్రులకు తదితర సిబ్బందికి జీత భత్యాలు తీసుకోవాలి. కేవలం సంప్రదాయంగా, చట్టబద్ధంగా రాజ్యాంగంలో ఉన్న అధికారాలకు అనుగుణంగా అప్రాప్రియేషన్ బిల్‌ను మనం సుదీర్ఘంగా చర్చించి దానిని పాస్ చేసుకుంటున్నాము కాని ఈనాడు అంధ్రరాష్ట్రంలో ఉన్న సమాజంలో ఉన్న వివిధ వర్గాలకు ముఖ్యంగా బాధలకు లోనైనవారు ప్రభుత్వం నుంచి కొంత మంచి ఆశించారు. వారిని నిరుత్సాహపరచే విధంగా ఈనాడు అప్రాప్రియేషన్ బిల్ పాస్ చేసుకుంటున్నాము. రాష్ట్రంలో ఈ శాసనసభా కార్యక్రమాల సందర్భంగా వచ్చిన చర్చలను పరిశీలిస్తే ఈ రాష్ట్రంలో ఉన్న ఏ ఒక్క వర్గం కూడా తృప్తి చెందలేదు. ఈ ప్రభుత్వం ఈ అప్రాప్రియేషన్ బిల్ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించే పరిస్థితిలో లేదు. ఈ నాడు రాష్ట్రంలో ఉన్న పరిస్థితి ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం చిరిగిన విస్తరిలా ఉంది.

శాంతి భద్రతల పరిరక్షణ ప్రభుత్వం చేతిలో లేదు. నక్సలైట్లు, ఉగ్రవాదుల ఫ్యాక్షనిస్టుల చేతిలో ఉంది. వారు శాంతి భద్రతలు హస్తగతం చేసుకుని కేవలం శాంతి భద్రతల పరిరక్షణ ఉన్న హోం మంత్రిగారి పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. దయనీయమైన పరిస్థితి. నిన్న పోలీస్ డిమాండ్ సందర్భంగా ఒకసారి ఆ డిమాండ్‌ను చూస్తే ఎన్ని పోలీస్ స్టేషన్లు రెయిడ్ అయ్యాయి, పోలీసులకు సంబంధించిన ఎన్ని ఆయుధాలు దొంగిలించారు, ఎంతమంది చనిపోయారన్న విషయం డిమాండ్‌లో చూపించలేదు. కేవలం ఆత్మస్థైర్యం కోల్పోతామన్న ఆలోచనతో రాష్ట్ర శాసనసభ తప్పు పట్టేవిధంగా వాస్తవాలు ఉంచలేదు. హోంశాఖ విఫలం అయింది. కేవలం వారు స్వార్థానికి, కేవలం ఈ ఆంధ్ర రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఉన్నదని చెప్పుకోవడానికి నామమాత్రంగా మిగిలిపోయారు. శాంతి

భద్రతలు ఉగ్రవాదుల హస్తగతం అయిపోయింది. ఎక్సయిజు డిపార్టుమెంటు స్మగ్లర్ల చేతిలో హస్తగతం అయిపోతే రెవిన్యూ డిపార్ట్‌మెంట్ ల్యాండ్ గ్రాబర్స్ హస్తగతం అయింది. కమర్షియల్ టాక్సెస్ టాక్స్ అవాయిడర్స్ చేతిలో హస్తగతం అయింది. మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ప్రైవేట్ డాక్టర్ల కైవసం అయిపోయింది. కేవలం దేవాలయాలు, అర్చకులు క్షేమంగా ఉన్నారు. దేవాలయాలు పెట్టుబడి లేకుండా బ్రహ్మాండంగా ఆదాయం వస్తున్నది. అర్చకురు ఆంధ్ర రాష్ట్రానికి వనరులు. మిగిలిన ప్రభుత్వం చిరిగిన విస్తరిలా అయితే ఎండోమెంట్స్ బాగానే ఉంది. ఈ ఎండోమెంట్స్ మీద మంత్రిగారి కన్ను పడింది. ఏ విధంగా ఖర్చుపెట్టాలి, ఏ విధంగా కార్యక్రమాలు చేపట్టాలని ఆలోచిస్తున్నారు. ప్రభుత్వయంత్రాంగాన్ని ఈనాడు ముందుకు తీసుకుపోవడానికి అశోకగజపతి రాజుగారు కేవలం అప్రాప్రియేషన్ బిల్‌మీద ఆధారపడుతున్నారు. ఆంధ్ర రాష్ట్రం వివిధ భాగాలు చిరిగిన విస్తర్లా అయినా కూడా రాష్ట్ర ప్రజలకు ప్రజాస్వామ్యం మీద నమ్మకం ఉంది. కాబట్టి ప్రభుత్వం వైపు, ఎన్నుకున్న ఎం.ఎల్.ఏల వైపు చూస్తున్నారు. వారి మనోభావాలకు అనుగుణంగా ప్రభుత్వం చేయవలసిన అవసరం ఉంది. ఈ రాష్ట్ర శాసనసభ కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు అందరూ వచ్చారు. కుంటివారు గుడ్డివారు, మానసిక వికలాంగురు, వీటికి అన్నిటికీ ఒక కార్పోరేషన్ ఉన్నది. దానికి డబ్బులేదు. జీత భత్యాలు లేవు. వికలాంగుల కార్పొరేషన్ అద్దె ఇంట్లో ఉంటున్నది. ఇల్లుగలాయనకు లక్ష రూపాయలు అద్దె ఇవ్వవలసిన పరిస్థితి ఉంది. వికలాంగుల కార్పొరేషన్ రెంటు చెల్లించుకోలేక పోతే ఆ ఇంటి ఓనర్ మానసికవికలాంగుడు అయ్యే పరిస్థితి ఉంది. రిప్రజెంటేషన్ కూడా ప్రభుత్వానికి ఇచ్చింది. ప్రభుత్వ పరిస్థితి ఇంత దయనీయంగా ఉంది. రాష్ట్రంలో ఉన్న వివిధ ప్రాంతాలనుంచి కమ్మరి, కుమ్మరి, విశ్వబ్రాహ్మలు, నేత కార్మికులు, గీత కార్మికులు ఎంతో మంది 'ఛలో హైదరాబాద్' అని పెద్ద పెద్ద బ్యానర్స్ తగిలించుకుని ముఖ్యమంత్రిగారిని రాష్ట్ర శాసనసభలో ఉన్న వివిధ ప్రతిపక్ష నాయకులను కలుసుకుంటే మాకు ఏమయినా దొరుకుతుందేమోనన్న నమ్మకంతో న్యాయం జరుగుతుందన్న ఆలోచనతో ఛలో హైదరాబాద్ రావడం జరిగింది. ముఖ్యమంత్రిగారు 'ఛలో ప్రజలవద్దకు' అన్న పేరుతో వారు అక్కడికి పోతున్నారు. ప్రజలు ఇక్కడకు వస్తుంటే ముఖ్యమంత్రిగారు ఛలో ప్రజలవద్దకు అన్న నినాదంతో వీరిని తప్పించుకుని తిరుగుతూ ఈనాడు తెలుగుతల్లి దగ్గరకు ఎవరినీ రానివ్వకుండా నిషేధాజ్ఞలు విధించి సంజీవయ్యపార్కుకో, ఇందిరా పార్కుకో, హుస్సేన్‌సాగర్ జలదృశ్యం దగ్గరకోవెళ్లమని ఆంక్షలు పెట్టారు. రేపు శాసనసభ సమావేశాలు ముగించాలని ఇవ్వాళ అప్రాప్రియేషన్ బిల్ పాస్‌చేసుకోవాలని ఉన్నారు. మళ్లీ ప్రజలమీద పడాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉంది. పక్కనే ఉన్న తమిళనాడువారు జపాన్ ప్రభుత్వంవారు ఖచ్చితంగా అట్రాక్ట్ చేసుకున్నారు.

4.20 సా.

రు.4000 కోట్లకు పైగా కేవలం 2 శాతం వడ్డీతో పొందుతున్నారనేది పత్రికలలో వార్తలు చూసాము. అంతేకాకుండా రు.350 కోట్లతో ఈనాడు కేవలం మద్రాసు నగరంలో ఫ్లైఓవర్స్ కన్‌స్ట్రక్ట్ చేసుకోవేపరిస్థితి వున్నది. అదే జపాన్‌వారు వచ్చి వాళ్ల సాంకేతిక పరిజ్ఞానంతో ఈ బ్రిడ్జిలను నిర్మాణం చేసి

ఈనాడు తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించే పరిస్థితిలో వున్నారు. మనకు ఒక్కటే లేదు. ఫిల్డ్ ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫరెంట్ ప్రతిపాదన మీద రు.160 కోట్లతో మనం తీసుకొంటే ఆ సంబంధిత అధికారి ప్రిన్సిపల్ సెక్రటరీగారు ఢిల్లీలో వున్నాడో, ఏమో తెలియదు. శాసనసభలో దాని గురించి చెప్పే ప్రసక్తే లేదు. జపాన్ ఎయిడ్ కాని, ప్రపంచ దేశాలు ఏవీ కూడా మన ఆంధ్ర రాష్ట్రం వైపు చూసే పరిస్థితి లేదు. ఎందుకంటే మద్యనిషేధాన్ని మనం ఒప్పుకుంటున్నాం. ప్రొహిబిషన్ ఉండాలన్నాం. కానీ పర్మిట్ స్థానంకు వచ్చేసరికి చంద్రబాబునాయుడుగారు ఆనాడు జూబ్లీహిల్స్‌లో ఒక బ్రహ్మాండమైన సమావేశాన్ని ఏర్పాటుచేసి, గతంలో ఎన్.టి.రామారావుగారి కన్నా ఒక అడుగు నేను ముందు వుండాలనే ఆలోచనతో పర్మిట్లు కూడా రద్దు చేశారు. దాని వలన చాలా మంది ఇండస్ట్రియలిస్ట్‌లు కానీ, ఎవరు కానీ ఆంధ్రదేశం వచ్చి కనీసం కూర్చుని ఆలోచన చేసే పరిస్థితిలో లేరు. అంతేగాకుండా కృష్ణ కానీ, గోదావరి కానీ, దీనికి సంబంధించిన నిధుల మీద వేలాది కోట్లు విలువచేసే ప్రాజెక్టులను వారు సాధించేసుకొంటూ ప్రపంచ బ్యాంకే గాకుండా, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ కానీ, ఇతర స్వచ్ఛంద సంస్థలు కానీ, ప్రయివేట్ సంస్థలు కానీ, కోట్లాది రూపాయలు ఈనాడు ఆంధ్రరాష్ట్రంలో కుమ్మరించడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ కూడా వారిని ఎట్రాక్ట్ చేసే పరిస్థితిలో లేరు. సమర్థవంతమైన ఐ.ఎ.ఎస్ ఆఫీసర్‌లను రాష్ట్రప్రభుత్వం ఉపయోగించుకోవడంలో విఫలం అయిందని మనవి చేస్తున్నాను. మనం ఎంతయినా కమర్షియల్ ట్యాక్స్ మీద ఆధారపడ్డాము. బాపిరాజుగారు గాడ్గిల్ ఫార్ములా చాలా స్పష్టంగా చెప్పారు. కానీ వచ్చేదెంత, పోయేదెంతా అని చెప్పారు. ఏది చెప్పినా ఆంధ్ర రాష్ట్రంలో కమర్షియల్ ట్యాక్స్‌కు సంబంధించి వైఫల్యం ఇప్పుడే కాదు, గత సంవత్సరంనుంచీ కూడా ఓట్ ఆన్ ఎకౌంట్ కానీ, అంతకు ముందు బడ్జెట్‌లో కూడా మనం విఫలం చెందాము. అంతేగాకుండా ఇప్పుడున్న ప్రణాళికా సంఘం ఆమోదించినప్పటికి కూడా నాకు నమ్మకం లేదు. మరల ప్రభుత్వం దానిని కోత కోసి ఒక శుభదినాన బడ్జెట్ లేదు, అనే పద్ధతులలో దానిని కూడా కుదించే ప్రమాదకర పరిస్థితులు చాలా స్పష్టంగా కనబడుతున్నవి. ప్రభుత్వపరంగా ఏ డబ్బు లేకపోయినా కానీ ఎన్నికలకు ముఖ్యంగా డబ్బు సమకూర్చుకుంటున్నారు అనే అభియోగాలు మాత్రం వున్నాయి. ప్రజల అభివృద్ధి కార్యక్రమాలకు చాలీ, చాలని డబ్బు వున్నా, ఎన్నికలలో మాత్రం మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో చాలా డబ్బు ఖర్చు పెట్టారు. బాపిరాజుగారు చెప్పినట్లుగా రాజకీయాలలోకి వస్తేనే అవినీతి అనే కంపుతో వస్తున్నాం. కాబట్టి విధిలేని పరిస్థితిలో చర్చించాలనుకొన్నాము. ఈ ఆంధ్ర రాష్ట్రంలో ఎట్టి పరిస్థితిలలో కూడా ఖచ్చితంగా ఎన్నికలలో నిలబడి గెలిచినా అప్పుడు చేసిన నినాదం ఇప్పుడు వున్న పద్ధతిలో రాష్ట్ర శాసనసభలో లేదని మనవి చేస్తున్నాను. గతంలో ఎన్.టి.రామారావుగారు, లక్ష్మీపార్వతిగారి పర్యటన సందర్భంలో, వాళ్లదగ్గర వెనక, ముందు కూర్చున్న మహాశయులందరు ఈనాడు ఎన్నికై రాష్ట్ర శాసనసభలో ఉన్నారు. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి.

(అంతరాయం)

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి :- ఆమె ఎన్నికయితే మాకు అభ్యంతరం లేదు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు :- ఆమె అంటే ఎవరు? లక్ష్మీపార్వతి లేదు. లక్ష్మిని తీసుకొన్నారు. పార్వతిని వారు వదలిపెట్టారు. మరల ఆ కళ రాబోతుంది . 'మీరు భయపడకండి'.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :-- ఇప్పుడు మేము బ్రతికి బయట పడ్డాము. ఇక 'మీ సంగతి ఆలోచించుకోండి'.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు :- ప్రతిభాభారతిగారు తమరు కూడా మాట్లాడితే ఎట్లా అమ్మా?'మీరు ఏ విధంగా బ్రతికి బయటపడ్డారో ఆ సమయం మాకు వచ్చినప్పుడు మీ సహాయం తీసుకుంటాము'. మేము ఏమీ మునిగి పోము.'మీరు భయపడకండి'. ఆమె పేరు వచ్చింది కాబట్టి చెబుతున్నాను. గతం వారికి తెలుసు. నేను అన్నీ చెప్పవలసిన అవసరం లేదు. మరల ఆ కళ వస్తుందని ఆశిద్దాము.

(అంతరాయం)

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి :- ఆ కళ వద్దు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు :- ఏది ఏమయినప్పటికీ కూడా మనం ఏదయినా సహాయం పొంది అంత త్వరగా మరచిపోవడం మంచిదికాదు. 'అన్నా అని, వదినా అని, వదినెను చూడందే మేము వుండలేమని' అన్నవాళ్లు ఇటువైపు (ప్రతిపక్షంలో) ఎవ్వరూ లేరు. అంతా (అధికారపక్షం) అక్కడే వున్నారు. ఇక అది వదిలిపెడదాము. ఈ రాష్ట్రంలో ప్రభుత్వం వచ్చిన తరువాత నిధులు సమకూర్చే ప్రయత్నం చేయలేకపోయినా, పార్లమెంట్ ఎన్నికలలో మాత్రం నిధులు సమకూర్చే ప్రయత్నం చేశారనే అభియోగాలు వున్నాయి. ముఖ్యమంత్రిగారు ఫలానా దానిలోఅవినీతికి పాల్పడ్డారని చెప్పడానికి సిద్ధంగాలేము కానీ, ఖచ్చితంగా ఎన్నికలలో కోటి రూపాయల వరకు బ్రహ్మాండంగా ఖర్చు పెట్టారు. మరల ఎన్నికలలో ఖర్చు పెట్టబోతున్నారనే ఆరోపణ మాత్రం ఉన్నది. గతంలో 1991వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నప్పుడు చంద్రబాబు నాయుడు గారు, అశోక గజపతిరాజుగారు, మేము, సింగరేణి కాలరీస్ ఓపన్ కాస్ట్ ప్రాజెక్టు నెంబరు టు గురించి సభలో అల్లరి చేయడంతో జరిగింది. ప్రభుత్వాన్ని నిలదీయడం జరిగింది. అప్పుడు అది ఇండీజనస్ టెక్నాలజీ వున్నప్పుడు జర్మన్ కంపెనీ టెక్నాలజీతో ఈ ప్రాజెక్టును తీసుకొనమని, దీని వలన రు.60 కోట్లు అప్పుడు సమరసింహారెడ్డిగారు, ముఖ్యమంత్రిగారు వాళ్లందరు తీసుకున్నారని అప్పుడు అందరం ఆరోపణ చేశాము. అప్పుడు ఆ ప్రాజెక్టు కాస్ట్ కేవలం రూ.500 కోట్లు. ఆంధ్ర దేశంలో ఇదొక్కటే జర్మన్ టెక్నాలజీతో తీసుకొన్న ప్రాజెక్టు. కానీ అది ఇప్పుడు రు.800 కోట్లు ఎక్సెస్ అయిపోయింది. దీనిని విమర్శించినప్పుడు శాసనసభలో చర్చకు వచ్చినప్పుడు సంబంధిత అధికారులు స్టేట్‌మెంట్ యివ్వడం జరిగింది. అయ్యా రు.800 కోట్లకు పెరిగిన మాట వాస్తవమే. కాస్ట్ పెరిగిపోయింది. పొరపాటు జరిగిందని అన్నారు. ఇలాంటి ప్రాజెక్టులమీద ఒకసారి అభియోగాలు చేసి, మరల అధికారంలోకి వచ్చిన తరువాత

మేము దీనిమీద జుడిషియల్ ఎంక్వయిరీ చేయమన్నాము. రు.300 కోట్లు వారు భోంచేశారనే ఎలిగేషన్ చేసే అవకాశాలు ప్రతిపక్షాలకు కానీ, ప్రజలకు కానీ కల్పించవద్దని పదే,పదే చెప్పడం జరిగింది. కానీ ఒక్కసారికూడా దీనిని వ్యతిరేకించలేదు. ఇవాళ ఆఫీసర్లతో స్టేట్‌మెంట్ ఇప్పిస్తారు. ఈనాడు రు.300 కోట్లు ఖచ్చితంగా మిస్‌అప్రాప్రియేషన్ అయింది. ఎన్నికలకోసం వారు తప్పు చేశారు. జర్మన్ ఫుడ్ కంపెనీనుంచి ఖచ్చితంగా నేరుగా పంప్ అయ్యాయి. దీనిని వారు ఖండించరనే విషయాన్ని చెపుతున్నాను. అంతే గాకుండా దీనిలో 'నాబార్డ్'కు సంబంధించిన కొన్ని ప్రతిపాదనలు వెళ్ళాయి. పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ కాని, ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ కాని కొన్ని ప్రతిపాదనలు ఇచ్చారు. నాబార్డ్‌కు పంపించిన ప్రతిపాదనలను గౌరవనీయ ఆర్థిక శాఖామాత్యులు అశోకగజపతిరాజుగారు 30వ తారీఖునాడు స్పీకర్‌గారి టేబుల్‌పైన వుంచాలి. వారికి ఆత్మవిశ్వాసం ఉంటే ఆ ప్రతిపాదనలను ఖచ్చితంగా టేబుల్‌పైన వుంచాలి. ఈనాడు అధికార దుర్వినియోగం గాకుండా చూడవలసిందిపోయి, ప్రభుత్వ యంత్రాంగాన్ని, ప్రభుత్వ వనరులన్నిటిని రేపు ఎన్నికలకు ఎరగా పెట్టి ఓట్లు సంపాదించుకునే ప్రమాదం చాలా స్పష్టంగా కనబడుతున్నది. దీనినిబట్టి ఎన్నికలకోసం, వాళ్ళ స్వార్థం కోసం అవినీతి కార్యక్రమాలకు పాల్పడుతున్నారనే అభియోగాలు చేయక తప్పదు. థర్మల్ ప్రాజెక్టు కానీ, ఇలా ఈ రాష్ట్రంలో ప్రారంభించిన ఎన్నో ప్రాజెక్టులు ఒకసారి వారు వద్దు అంటారు. ఒకసారి కావాలి అంటారు. వీటి విషయంలో ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులను పిల్‌పించి నిర్ణయాలు తీసుకోకుండా సంవత్సరాల తరబడి ఫైల్స్ అధికారుల దగ్గర వున్నాయి. మంత్రుల దగ్గర ఉన్నాయి. అందుచేత ఖచ్చితంగా ఈ విషయాలలో అనుమానాలు

4.30 సా.

వున్నాయని నేను మనవి చేస్తున్నాను. యీ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం వనరులను సమీకరించుకోవాలన్నా, ప్రజల అభివృద్ధికోసం ఎక్కువ నిధులు కావాలన్నా చాలా కృషి చేయాలి. అలాకాకుండా, కేవలం ఎన్నికల్లో గెలవాలి, ఏ విధంగానైనా ఆంధ్ర రాష్ట్రాన్ని పాలించాలి - జ్యోతిబసులాగా పాలించబడుతున్నాను అనే అభిప్రాయం వెలిబుచ్చడం జరుగుతోంది. అధ్యక్షా, ప్రజల గురించి ఆలోచించడం లేదు; వారి అవసరాలు తీర్చడానికి యీ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించడం లేదు. ఇందులో అప్రోప్రియేషన్ బిల్లులో మంత్రిగారు యీనాడు డిమాండులపై చర్చలకు పరస్పర విరుద్ధమైన స్టేట్‌మెంట్లు యివ్వడం జరిగింది. అంతేకాకుండా రాష్ట్రంలో యిచ్చిన స్టేటుమెంటు వల్ల ఆంధ్ర రాష్ట్రంలో, వ్యవసాయదారులను అవమానపరచడం జరిగింది. ఎలక్ట్రిసిటీగాని, నీటితీరువాకు సంబంధించి ఇదివరకు చెప్పిన విశ్లేషణ చెప్పకుండా ఒక విషయం మీకు మనవి చేస్తున్నాను. అసలు నీటితీరువా వుందా లేదా? 1965లో వున్న చట్టానికి అనుగుణంగా కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. ఎక్కడ తీసుకున్నారో తెలియదు. నీటి తీరువాను మాత్రం పెంచారు. చట్టం వస్తుంది అన్నారు. చట్టం వచ్చిన తరువాత రాష్ట్రంలో అమలు పరుస్తామన్నారు. ఈనాడు ఆంధ్రరాష్ట్రంలో వున్న రైతాంగానికి మన రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ యిస్తున్నది. ప్రతిరైతు తనకున్న సహజ వనరులను, శ్రమను ఉపయోగించుకుని ముందుకు పోతూ వున్నాడు.

ఎంతో మందికి అన్నాన్ని పంచుతున్నాడు. రెండు రూపాయల కిలో బియ్యాన్ని యివ్వడానికి సిద్ధంగా వున్నాడు. అటువంటి రైతుకు సహాయం చేసేది పోయి అవమానపరచే విధంగా ఎన్నో స్టేట్‌మెంట్లు యివ్వడం జరిగింది. ఈనాడు మీ ద్వారా మనవి చేస్తున్నాను. చట్టం ద్వారా నీటి తీరువాను పెంచదలచుకున్నామని చట్టం ఏర్పాటు అవుతుందని అన్నారు. చట్టం పెట్టలేదు మరి. చట్టాన్ని యీ పవిత్రమైన శాసనసభలో ప్రతిపాదించారు. కాని లేని నీటి తీరువాను తగ్గిస్తామని స్టేటుమెంటు యిస్తారు ముఖ్యమంత్రిగారు, అశోకగజపతిరాజుగారు. బడ్జెట్‌లో చాలా స్పష్టంగా మెన్షన్ చేసారు. ఎప్రోప్రియేషన్ బిల్లులో 2988 కోట్ల 77 లక్షల రూపాయలు పెట్టారు. ఇందులో యీ నీటి తీరువాగాని, ఎలక్ట్రిసిటీ చార్జీలు గాని ముడిపడివున్నాయి. యివన్నీ ఉన్నప్పటికీ కూడా రైతులయొక్క ఉద్యమాన్ని తప్పుదారి పట్టించడానికి రాష్ట్ర శాసనసభ ద్వారా నీటి తీరువా లేదు అంటే; బడ్జెట్ డాక్యుమెంటులో వుంటుంది. అదివుందా లేదా యని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. బడ్జెట్ డాక్యుమెంటు వుంది కాని, బిల్లు చేయవలసిన అవసరం ఉందన్నారు. అసలు వుందా లేదా? లేకపోతే అప్రోప్రియేషన్ ఏ మేరకు వనరులు సమీకరణతో కేటాయించారు? ఏ విధంగా వసూలు చేయబోతున్నారు? ఖచ్చితంగా ప్లాను బౌట్‌లే చాలా స్పష్టంగా కనిపిస్తుందని మీద్వారా మనవి చేస్తున్నాను. డీటేల్స్‌లోకి పోకుండా ఎలక్ట్రిసిటి ఛార్జీస్ ఒక హెచ్‌పికి 500ల శాతం పెంచారు. 3-5 హెచ్‌పికి 700 శాతం 5-10 హెచ్‌పికి 900 శాతం పెంచారు. 10 హెచ్‌పికిపైన వుంటే 1200 శాతం పెంచారు. దీనివల్ల 500 కోట్ల రూపాయలు ఆశించారు. ప్రతి 3 హెచ్‌పికి రు.600 నష్టం వస్తుంది. 5 హెచ్‌పికి 1500 నష్టం వస్తుంది. 10 హెచ్‌పికి నాలుగువేలు నష్టం వస్తుంది. రాష్ట్ర శాసనసభ ముందు జరిగిన ప్రత్యేక సమావేశాలలో శ్వేతపత్రాల గురించి చెబుతూ 3500 కోట్ల రూపాయల మేరకు కేవలం రైతులకు వసతులు కల్పించడం జరిగిందని యీ అప్రోప్రియేషన్ బిల్లు పాసుకాక ముందు అన్నారు. రాష్ట్ర రైతాంగానికి మీరు స్పష్టమైన ప్రకటన చేసి, క్షమాపణ కోరవలసిన అవసరం వున్నదని మీకు మనవి చేస్తున్నాను. వాస్తవ లెక్కలు అప్పటినుంటి అయినా చేయండి, సగటున యీ యూనిట్స్ ఎన్ని వాడుతున్నాము? ప్రతి ఒక పంపుసెట్‌కు ఏవరేజ్‌గా 2,525 యూనిట్లు వాడుతున్నట్లు వచ్చింది. కరీంనగర్, సిరిసిల్లాలో విద్యుత్ సహకార సంస్థ ఉన్నది. 2,760 యూనిట్లు మాత్రమే కాలుతుంది వారు కూడా చెప్పారు. ముఖ్యమంత్రిగారి జిల్లా అయిన చిత్తూరు జిల్లాలోని కుప్పంలో ప్రతి పంపు సెట్‌కు 2,424 యూనిట్లు మాత్రమే కాలుతుందని రిపోర్టు ఉన్నది. సగటున 2,500 యూనిట్లు కాలుతుందని అనుకుంటే ఎలక్ట్రిసిటిబోర్డుపై పడే భారం కేవలం రు. 450 కోట్లు మాత్రమే. నిజామాబాద్, కరీంనగర్, మెదక్ ఇతర జిల్లాలలో యీ మధ్య మీటర్లు పెట్టి పరీక్ష చేసారు. మీరు 13 గంటల విద్యుత్‌ను ఇస్తే యీ ఖర్చు అవుతుంది. కనీసం 6-9 గంటలు కంటె ఎక్కువ పెంచాలి. అయినా విద్యుత్ వినియోగం మీకు కొన్ని జిల్లాల్లో పరీక్షించారు. మీరు యిచ్చే విద్యుత్‌ము సరిగా వినియోగించుకోవడం లేదు. ఎక్కువ యూనిట్లు కాలడం లేదని స్పష్టం అయింది. ఏ కోణంలో చూసినా కూడా 450 కోట్లు కన్నా ఎక్కువ

ఖర్చుకాదు. 1350 రూపాయలు యీ రైతులు కల్పిస్తున్నారు. ట్రాన్స్‌మిషన్ లాసెస్, ప్రభుత్వ వైఫల్యం కానీ, అధికారుల వైఫల్యం కాని, ఇండస్ట్రియలిస్టులు చేసే చౌర్యం. కానీ రైతుల చౌర్యం కాని అరికట్టాలి. కాని, ఈస్టు గోదావరి, వెస్టు గోదావరి రైతులు బిల్లులు సక్రమంగా చెల్లిస్తారని రికార్డు ఉన్నది. వారిని అవమానపరచే విధంగా యీ ప్రకటన చేయడం జరిగింది. యీ రోజు ఆంధ్ర రాష్ట్ర రైతాంగానికి క్షమాపణ చెప్పవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. అవినీతి- అవినీతి అన్ని డిపార్టుమెంట్లలో వున్నది. ఎసిబి రికార్డ్సు ఉన్నాయి. రికార్డ్సును అన్నింటిని పరిశీలించి చర్య తీసుకోవడం లేదు. హౌసింగు బోర్డులో, ఫారెస్టు డిపార్టుమెంట్సులో వున్నతాధికారి మీద ఎసిబి రిపోర్టు వచ్చింది. ముఖ్యమంత్రిగారి టేబుల్‌మీద వున్నాకూడా చర్యతీసుకోవడం లేదు. వందల కోట్ల రూపాయలు అవినీతికి సంబంధించి ఫారెస్టు, రెవిన్యూకు సంబంధించి రిపోర్ట్సు ఉంటే, చర్యతీసుకుని పునరావృతం కాకుండా చేసే పరిస్థితిని యీ రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం ఉదాహరణకు మీకు తెలుసు - హౌసింగు బోర్డులో 4 లక్షలు ఇండ్లు కట్టడానికి సిమెంటు కావాలి. దానిలో 24 కోట్ల రూపాయలు మిస్‌ఎప్రాప్రియేషన్ అయిందని పేపర్లో వార్తలు వచ్చాయి. ఎంక్వయిరీ చేయలేదు. ఒక డిపార్టుమెంటులో - హౌసింగు బోర్డులో మిస్‌ఎప్రాప్రియేషన్ జరిగినట్లు చాలా చక్కగా ఉన్నది. ఇందులో సిమెంటుకు బాగుకు 30 రూపాయల చొప్పున టోటల్ సిమెంటు సప్లయి 30 ఇన్‌టూ 4 లక్షలు అంటే 120 లక్షల బాగ్స్ యీ హౌసింగ్ బోర్డుకు కావాలి. రేటు చెప్పేటప్పుడు మొదలు టెండరులో 117 రూపాయలకు ఒక బ్యాగ్ ఉండగా, తరువాత దానిని 137 రూపాయలకు డిపార్టుమెంటువారు చూపడం జరిగింది. 20 రూపాయలు డిఫరెన్సు ఉన్నది. యీ డిఫరెన్సును మీరు 120 ఇన్‌టూ 20 లెక్కవేస్తే 24 కోట్లు ఒక్క సిమెంటు పద్దులోనే మిస్‌ఎప్రాప్రియేషన్ జరిగిందని స్పష్టంగా వున్నా ఎంక్వయిరీ చేసే పరిస్థితి లేదు. అక్షరాస్యత విషయంలో ప్రభుత్వాలు విఫలం అయినా విద్యను ముఖ్యంగా కేరళలో అందరికీ అక్షరాస్యతా శాతాన్ని సంపాదిస్తున్నారు. కాబట్టి, ఆ రాష్ట్రంలో అభివృద్ధి అయ్యే అవకాశం వున్నది. అక్షరాస్యతకు సంబంధించి మన రాష్ట్రంలో చూస్తే మొత్తం భారత దేశంలో 52.21 జాతీయ స్థాయిలో వుంది. ఆంధ్రప్రదేశ్‌లో 44.9 మాత్రమే ఉన్నది. యీ అక్షరాస్యత పెరుగుదలలో మొత్తం భారతదేశంలోని వివిధ రాష్ట్రాలతో పోల్చుకుంటే 19 వ స్థానంలో వున్నాం. మొదటి పంచవర్ష ప్రణాళికలో 7.9 శాతం మనం డబ్బులు కేటాయిస్తే విద్యారంగానికి - యిప్పుడు 8 వ పంచ వర్ష ప్రణాళికలో 2.4కు కుదించడం జరిగింది. ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ వెస్టుబెంగాల్‌తో పోల్చుతూ ఉంటారు. అక్కడ 29 శాతం కేటాయిటడం జరిగింది. 5 సంవత్సరాలలో లెక్క చూస్తే 16-20 కోట్లు కూడా ఉంచలేదు. కనీసం మనం నిరక్షరాస్యతను పోగొడితే ప్రజలు చైతన్యవంతులు అయి తమ సమస్యలను పరిష్కరించుకునే దిశలో పోయే అవకాశం ఉన్నది. ఆ అవకాశం కల్పించాలని మీకు మనవి చేస్తున్నాను. స్కూళ్లలోకాని, కాలేజీల్లో గాని డ్రాప్ అవుట్స్ ఎక్కువగా ఉన్నాయి. ఇదివరకే బడ్జెట్‌లో చాలా వివరంగా చర్చించా. 'నిల్' రిజల్ట్సు వస్తున్నాయి. మధ్యాహ్న

భోజన పథకాన్ని చిన్న స్కూల్స్‌లో ప్రవేశపెట్టినప్పుడు ఎక్కువ విద్యతో పాటు డ్రాప్ అవుట్స్ తగ్గించవచ్చు. అందరు కులాలవారు కలిసి భోజనం చేస్తే సహజీవనానికి నాంది అవుతుంది. కాబట్టి, యీ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టవలసి వున్నదని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

4.40 సా.

ఎందుకంటే గత సంవత్సరం 10వ తరగతి పరీక్షలలో 59 పర్సెంట్ రిజల్ట్స్ వస్తే ఈ సంవత్సరం అది 1 పర్సెంట్ తగ్గిపోయి 58 పర్సెంట్ మాత్రమే వచ్చింది. అంతే కాకుండా ఇంటర్మీడియట్ సైన్స్ ఎగ్జామినేషన్‌లో 80 పర్సెంట్ ఫెయిల్ అవుతున్నారు. అదేవిధంగా ఐ.ఐ.టిలను గానీ, పాలిటెక్నిక్‌లను గానీ సమర్థవంతంగా నడిపించే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వంలో లేదు. ఈ రాష్ట్రంలో 40 వేల టీచర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అదే విధంగా 2800 లెక్చరర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 103 డిగ్రీ కాలేజీలలో ప్రిన్సిపాల్స్ లేరు. అదేవిధంగా 84 కాలేజీలలో సంబంధిత డిపార్ట్‌మెంటులలో, ఫిజిక్స్‌గానీ, కెమిస్ట్రీగానీ, ఇతర సబ్జక్టులకు సంబంధించిన డిపార్ట్‌మెంటులలోగాని ఒక్కొక్క లెక్చరర్ చొప్పున మాత్రమే ఉన్నారు. అట్లాగే మనకు రాజ్యాంగాన్ని ప్రసాదించిన డాక్టర్ అంబేద్కర్ పేరున వున్న ఓపెన్ యూనివర్సిటీలో సున్నా మార్కులు వచ్చిన విద్యార్థులకు ప్రక్కన 6 పెట్టి 60 మార్కులు వచ్చినట్లు చూపించారు. ఇది పేపర్లో వచ్చింది. ఇలాంటి అవకతవకలు జరిగాయని ఎన్నో సందర్భాలలో బయటపడినా రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి విచారణ కండక్ట్ చేయలేదు. ఓపెన్ యూనివర్సిటీని శాశ్వతం చేసే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం ఏనాడూ చేయలేదు. డిబార్ అయిన వ్యక్తులు ఎగ్జామినేషన్ పాస్ కావడం, అలాగే ఫెయిల్ అయిన విద్యార్థులు పాస్ అయినట్లు ప్రకటించడం - ఇలాంటివి జరిగాయి. నెం.81160 అభ్యర్థి అసలు గత సంవత్సరం బి.ఎ. ఫస్ట్ ఇయర్ అప్పియర్ కాలేదు. అయినప్పటికీ అతను పాస్ అయినట్లు ప్రకటించారు. కొంతమంది ఫెయిల్ అయినవారిని పాస్ చేయించారు. జీరో వచ్చినవారికి ప్రక్కన 6 చేర్చి 60 మార్కులు వచ్చినట్లు చూపించారు. అడ్మినిస్ట్రేషన్‌లో ఈ రకమైన ఇర్రెగ్యులారిటీస్ జరుగుతున్నాయి. అట్లాగే ఫండ్స్ మిస్ అప్రాప్రియేషన్ జరుగుతోంది.

అట్లాగే క్వాలిఫైడ్ టీచర్స్ గురించి ఎన్నో సందర్భాలలో ఇక్కడ చర్చకు వచ్చింది. కొన్ని జిల్లాలలో క్వాలిఫైడ్ టీచర్స్ అని పెట్టారు. అట్లాగే అన్‌క్వాలిఫైడ్ టీచర్స్ అని పెట్టారు. క్వాలిఫైడ్ టీచర్స్ హైకోర్టులో రిట్ పిటిషన్ వేయడం వల్ల వారికి కొన్ని ఉద్యోగాలు రిజర్వ్ చేసి పెట్టారు. సంబంధిత జిల్లా పరిషత్‌లకు ఆదేశాలు ఇచ్చి వారికి ఉద్యోగాలు ఇచ్చారు. కాని క్వాలిఫైడ్ టీచర్స్ కూడా అపాయింట్‌మెంట్ గురించి ప్రభుత్వం హామీ ఇచ్చింది. కాని అన్‌క్వాలిఫైడ్ టీచర్స్ హైకోర్టుకు వెళ్లాలంటే ఎడ్వొకేట్ ఫీజ్ కింద 10 వేల రూపాయలు ఇచ్చుకోలేని పరిస్థితి ఉంది. ఆంధ్ర రాష్ట్రంలో మర్డర్ చేసినవారుగాని, రేప్ చేసినవారుగానీ, ఇంకే ఇతర క్రిమినల్ పనులకు పాల్పడినవారుగానీ డబ్బులేక అడ్వొకేట్‌ను నియమించుకోలేని పరిస్థితి ఉంటే అలాంటివారికి సహాయం చేయడానికి, వారి తరఫున వాదించడానికి ప్రభుత్వమే ఆడ్వొకేట్‌ను నియమించే పరిస్థితి వుంది. ఈనాడు అన్‌క్వాలిఫైడ్ టీచర్స్‌ను హైకోర్టుకు వెళ్లారని నియామకం చేస్తే క్వాలిఫైడ్

టీచర్స్‌కు మాత్రం ఉపాధి కల్పించలేని పరిస్థితి ఉంది. అందువల్ల ఈ విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

ఇక శాంతిభద్రతల విషయానికిపోతే రాష్ట్రంలోని శాంతి భద్రతల క్షీణతను గురించి గతంలో ఇక్కడ మనం ఎన్నోసార్లు మాట్లాడుకోవడం జరిగింది. ఈనాడు రాష్ట్రంలో ఎంతమంది దోపిడీలకూ, హత్యలకూ గురౌతున్నారు, వ్యక్తి స్వేచ్ఛను కాపాడే పరిస్థితి లేదు, భద్రత లేకుండా పోయిందనే విషయాలు ఎన్నోసార్లు ఇక్కడ చర్చకు రావడం జరిగింది. ముఖ్యంగా ఈనాడు మహిళలపై అదేవిధంగా దళితులపై ఎక్కువగా అత్యాచారాలు జరుగుతున్నాయి. ఈ విషయం కూడా శాసనసభలో గతంలో ఎన్నోసార్లు చర్చకు వచ్చింది. దళితులపై అత్యాచారాలు జరుగుతున్నప్పుడు వారికి ఊరట కల్పించడానికి జిల్లా సూపరింటెండెంట్‌గానీ, కలక్టరుగానీ బాధితుల వద్దకు వెళ్లే పరిస్థితి లేదు. వారి కన్నీటిని తుడిచే పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదు, కనీసం వారిని ఓదార్చేందుకు కూడా ప్రభుత్వం సిద్ధంగా లేదని మనవి చేస్తున్నాను. బాన్స్‌వాడ దగ్గర బిర్కూర్ మండలంలోని మీర్జాపూర్ గ్రామంలో గత శుక్రవారం, అంటే 24 వ తేదీన 11 మంది యువకులు ఒక దళిత యువతిని మానభంగం చేస్తే, ఆ ఊరి పట్వారీ ఈ సంఘటనగురించి పోలీసులకు రిపోర్టు ఇస్తే అక్కడి భూస్వాములు పట్వారీని కూడా తన్నడం జరిగింది. అలాంటి సంఘటనలు జరిగితే పోలీసు సూపరింటెండెంట్ అక్కడికి వెళ్లే పరిస్థితి లేదు. వారికి ఆర్థికంగా సహాయం చేయాలి, అలాగే అత్యాచారానికి గురైన వాళ్లను ప్రొటెక్ట్ చేయడానికి ఎన్నో చట్టాలు ఉన్నాయి. అయినా ప్రభుత్వం ఆలోచించలేదని మనవిచేస్తున్నాను. అంతేకాకుండా నెల్లూరు జిల్లాలో జులై 23వ తారీఖున గోసాల చంద్రయ్య అనే దళిత యువకుడిని ఎంతో దారుణంగా చంపడం జరిగింది, చెరకుముండి గ్రామంలో అక్కడి భూస్వాములు అతన్ని చంపితే ఎంక్వయిరీ చేయడానికి అక్కడికి ఒక హెడ్‌కానిస్టేబుల్‌ను మాత్రం పంపించారు. ఇలాంటి సంఘటనలు నెల్లూరు జిల్లాలో 4,5 జరిగాయి. ఉదయగిరిలో నల్లపోగుల నర్సింహులు అనే దళితుడిని 13-8-96న భయంకరమైన పరిస్థితిలో అతి దారుణంగా హింసించి చంపడం జరిగింది. అంతేకాకుండా పాతకోడూరు గ్రామంలో తాడి మల్లికార్జునయ్య అనే దళితుడిని చంపడం జరిగింది. తెలంగాణాలోగాని, ఆంధ్ర ప్రాంతంలోగాని ఈవిధమైన సంఘటనలలో దళితులు చనిపోతే ఒక్క సందర్భంలో కూడా అక్కడికి పోలీసు సూపరింటెండెంట్ వెళ్ళి పరామర్శించిన సందర్భాలు లేవని మనవిచేస్తున్నాను. ఇక ఈ సందర్భంలో ఒక విషయం మీ దృష్టికి తెస్తున్నాను. సబ్జెక్టు టు వేరిఫికేషన్ బై ది హోం మినిస్టర్ - ఒక సంఘటన చెపుతాను. సుందర్‌కుమార్ దాస్ అనే పోలీసు ఆఫీసర్ చేస్తున్న అకృత్యాలనుగురించి కొందరు స్త్రీలు, ఏడుస్తూ వచ్చి చెప్పారు. అయితే అత్యాచారానికి గురైంది అమాయక దళిత యువతా అంటే కాదు. ఆమె ఒక పోస్ట్‌గ్రాడ్యుయేట్, ఆమె డాక్టర్, ఆమె పేరు ఝాన్సీరాణి. ఎ.సుందర్‌కుమార్ దాస్ అని ఎడిషనల్ డిప్యూటీ కమీషనర్, టాస్క్‌ఫోర్స్, సౌత్‌జోన్, హైదరాబాద్. ఈ మహానుభావుడికి రెండు బ్రోతల్ హౌజ్‌లతో సంబంధం ఉంది. ముఖ్యమంత్రి పేషీలో వున్నవారు అయ్యా, వీడు

నా మరదలును వేధిస్తున్నాడు, వీడు క్రూరుడు, పోలీసు డిపార్ట్‌మెంటులో ఉండతగినవాడు కాదని చెపితే ముఖ్యమంత్రిగారి పేషీలో కంప్లెయింట్ రిజిస్టర్ అయి ఉంది. సి.ఎం.పి.(ఓ)/ఎస్.14981 య96, డేటెడ్ 17.6.96. అదేవిధంగా హోం మినిస్టర్‌గారి పేషీలో కూడా కంప్లెయింట్ ఉంది. నెం. 2931/96 డేటెడ్ 17.6.96. ఝాన్సీరాణి అన్నదమ్ములు కె.మదన్ మోహన్, వెంకటరావు, రమేష్ కంప్లెయింట్ ఇస్తే దానిపై ఐ.డి. (ఇంటలిజెన్స్) ఇన్వెస్టిగేట్ చేశారు. వీడు మహా క్రూరుడు. హైదరాబాద్‌లో రెండు బ్రోతల్ హౌజెస్ నడుపుతున్నాడని రిపోర్టు ఇస్తే, అది ముఖ్యమంత్రిగారి దగ్గర, హోంమినిస్టరుగారి దగ్గర వున్నప్పటికీ చర్య తీసుకోకపోతే ఇక దళితుల, నిస్సహాయుల హక్కుల్ని ప్రభుత్వం ఏరకంగా పరిరక్షిస్తుందని ప్రశ్నించకతప్పదని మనవి చేస్తున్నాను. అతన్ని ప్రభుత్వం సస్పెండ్ చేయలేదు. అతనికి పలుకుబడి ఉంది. డబ్బు ఉంది, కాబట్టి అతనిపై ఏ చర్యా తీసుకోవడం లేదనే అభిప్రాయం ఉంది. కాబట్టి వెంటనే అతనిపై చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

అట్లాగే రాష్ట్రంలోని బడుగువర్గాల విషయానికి వస్తే నాయీ బ్రాహ్మలు, రజకులు మొదలైనవారికి సహాయం చేసేందుకు ప్రభుత్వం కార్పొరేషన్లను ఏర్పాటు చేసింది. కాని రాష్ట్ర ప్రభుత్వం వాటికి బడ్జెట్‌ను ప్రొవైడ్ చేయలేదు. పైగా వాటిని రద్దు చేయాలనే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడం వల్ల కేంద్ర ప్రభుత్వం నాయీ బ్రాహ్మలు, రజకులకు సంబంధించిన కార్పొరేషన్లకు ఇచ్చిన నిధుల్ని ఖర్చుపెట్టలేక తిరిగి పంపించే పరిస్థితులు ఉన్నాయి. అట్లాగే ఈనాడు రాష్ట్రంలోని అనేక కార్పొరేషన్లను రద్దుచేసే పరిస్థితులు కనపడుతున్నాయని చెప్పక తప్పదు. అలాంటి పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం బడుగువర్గాలకు చెందిన కమ్మరి, కుమ్మరి, నేత, గీత కార్మికులకు ఏ విధమైన సహాయం చేస్తుందని ప్రశ్నిస్తున్నాను. ఈ వర్గాలకు చెందిన వారి సమస్యలను, అదే విధంగా మాల, మాదిగ మొదలైన కులాల వారి పరిస్థితులను విశ్లేషించి వారి ఆర్థిక స్థోమతను పెంచేందుకు అనువైన విధానాలను రూపొందించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

ఇకపోతే ఈనాడు మనం శాంతి భద్రతల పరిరక్షణ పేరిట పీపుల్స్‌వార్ గ్రూప్‌పై నిషేధాన్ని ఎత్తివేయడం జరిగింది. తదుపరి జరిగిన సంఘటనలపై ఇక్కడ చర్చ చేయడం జరిగింది. వరంగల్ జిల్లాలో డాక్టర్‌ని హత్య చేశారు. ఈనాడు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు చాల స్పష్టంగా అనుకొంటున్నారు. పోలీసు వాళ్లే డాక్టర్ని హత్య చేశారనుకొంటున్నారు. ఈ విధంగా హత్యలు చేస్తూ ఉంటే, నేను ఇంతకు ముందు చెప్పినట్లు ఈ రాష్ట్రం వాళ్ల హస్తగతమై పోతుంది. పోలీసు ఎన్‌కౌంటర్‌లో ఎవరు చనిపోయినా అటు పోలీసులు చనిపోయినా, ఇటు నక్సలైట్లు చనిపోయినా హోమ్ మినిస్టర్‌గారు ఖచ్చితంగా అక్కడికి వెళ్లి విజిట్ చేసి, అక్కడ ఉన్న ప్రజల్లో నమ్మకం కల్గించే విధంగా వ్యవహరించాలని మనవి చేస్తున్నాను.

4.50 ప.

ఈనాడు రాష్ట్ర రైతాంగం యాజిటేషన్ చేస్తున్నారు, వాళ్లకు ఒక ఆమోదయోగ్యమైన, ఆచరణ యోగ్యమైన నిర్ణయాన్ని వాళ్ల ముందు ఉంచాలి.

నీటి తీరువా గురించి, పెంచిన విద్యుత్ రేట్ల గురించి ఆంధ్ర రాష్ట్రంలో మేము బాధ్యులం కాదని ఈ రాష్ట్ర శాసనసభ ద్వారా రైతులకు తెలియజేయాలని ప్రభుత్వానికి సూచిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) :- అధ్యక్ష, ఈ అప్రాప్రియేషన్ బిల్లు సందర్భంగా సభ ముందు చాలా విషయాలు వచ్చాయి. ఈ అప్రాప్రియేషన్ బిల్లును మేము ఆమోదించిన తరువాత, దానిని అమలుజరపడంలో ఇక్కడ చేసినటువంటి వాగ్దానాలన్నీ కూడా తు.చ. తప్పకుండా అమలుపరచి, పనిచేస్తారనే ఆశ ఉన్నది. ఆ సందర్భంలో మా పువ్వాడ నాగేశ్వరరావుగారు కూడా ఒక విషయం చెప్పారు. అలాట్ చేసిన అమౌంట్స్ డిమాండ్స్‌వారీగా ఖర్చు అవడం లేదు, అలా ఖర్చు అవకపోవడం వల్ల చాలా దుష్పరిణామాలు వస్తున్నాయని స్పష్టంగా చెప్పారు. దానితోబాటు మీరు కూడా ఒకసారి ఆలోచించండి. అసెంబ్లీలో సభ్యులందరం కూడా ఆమోదించిన తరువాత ఆ డిమాండ్‌కు అలాట్ చేసిన అమౌంట్ ఇంకొక డిమాండ్‌కు డైవర్ట్ చేయడం అంటే అది శాసనసభ యొక్క హక్కుల్ని ధిక్కరించడమేనని నేను మీకు మనవి చేస్తున్నాను. దానిని దృష్టిలో పెట్టుకోమని కోరుతున్నాను. లేకపోతే చాల ఇబ్బందులు వస్తాయని మీకు మనవి చేస్తున్నాను.

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో కూడా 660 ఇళ్లు ఇచ్చేవారు. కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన తరువాత మీరు ఇప్పుడు అధికారంలోకి వచ్చారు, మేము మీకు ప్రతిపక్షాలుగా ఉన్నాం. అయితే మీరు ఇళ్ల రేటు అయితే పెంచారు గానీ దానితోబాటు సంఖ్య బాగా తగ్గించారు. అందులో ముఖ్యంగా మిత్రపక్షాలకు కూడా కాస్త నోరు ఎక్కువ ఉన్నవాళ్లకు కొన్ని ఇళ్లు ఇస్తున్నారు. కాని మిగతా వాళ్ల విషయం వచ్చేసరికి మీ ఎం.ఎల్.ఏలు మినిస్టర్స్ సమానంగా ఇవ్వడం లేదు. అది వాస్తవం. అట్లాగే కాంగ్రెస్ పార్టీ విషయానికి వస్తే, వాళ్లు ఎంతమంది ఉన్నారండి? 24 మంది మాత్రమే ఉన్నారు. ఆ 24 మందిని ఎలిమినేట్ చేయడం వల్ల మీకు వచ్చే లాభం ఏమిటి? నా స్పెసిఫిక్ డిమాండ్ ఏమిటంటే, హౌసింగ్ ప్రోగ్రామ్ అనేదానిని ఎ.సి.డి.ఎఫ్ తో లింకు పెట్టకండి. ముఖ్యమంత్రి కోటా క్రింద 20 శాతం కేటాయించుకోండి, మిగిలిన వాటిని సమానంగా పంచి పెట్టండి. అది న్యాయ సమ్మతం. అంతేగాని ఇన్‌ఛార్జి మినిస్టర్ కొన్ని, ముఖ్యమంత్రిగారు కొన్ని, అధికార పక్ష సభ్యుడికి కొన్ని, మిత్రపక్షాల సభ్యులయితే కొద్దిగా తక్కువ, కాంగ్రెస్ పార్టీ వాళ్లు అయితే అణగద్రొక్కేయడం, దానివల్ల మనకు వచ్చే లాభం ఏమిటి? ఏ పార్టీ వాళ్లు అయినా ఈ ప్రభుత్వానికి పక్షపాతం లేదని ఎస్టాబ్లిష్ చేయడం ద్వారానే ఆ నియోజకవర్గాల ప్రజల అభిమానాన్ని చూరగొంటారని తెలియజేస్తున్నాను. సబ్జక్ట్‌తో ఆలోచించకండి, ఆబ్జక్టివిటితో ఆలోచించండని చెపుతున్నాను. అందుచేత నేను చెప్పేది ఏమిటంటే ఒకటి ముఖ్యమంత్రిగారు 20 శాతం తీసుకోండి. మీరు మీ తెలుగుదేశం కార్యకర్తలకు ఇచ్చుకోండి. మీరు ఎక్కడయితే ఓడిపోయారో అక్కడ ఎక్కువ ఇచ్చుకోండి, అయితే మా మిత్రపక్షాలకు చెందిన కార్యకర్తల్లో కూడ అసంతృప్తి ఉంది. వాళ్లు కూడా మీకు అనుకూలంగా పనిచేశారు. కాబట్టి

వారి ఎదుటనే అన్యాయం జరుగుతుంటే వాళ్లలో అసంతృప్తి వస్తున్నది. మా వల్ల మీరు మీ వల్ల మేము లబ్ధి పొందామనే విషయాన్ని మినిస్టర్స్, పాలకపక్ష శాసనసభ్యులు దృష్టిలో ఉంచుకోవాలి. ఇది ఉభయతారకం. షేక్ వే ట్రాఫిక్ కాదు. మా నియోజకవర్గాల్ని నెగ్లక్ట్ చేయడం ధర్మం కాదు.

మున్సిపల్ శాఖామాత్యులు లేరు. ఇందులో కూడా చాలా అన్యాయం జరుగుతున్నది. రేపు 11వతేదీ నుండి మునిసిపల్ కార్మికులు సమ్మె చేస్తామని నోటీసులు ఇచ్చారు. అసలే ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా కండ్ల కలక వంటి అంటు వ్యాధులు వ్యాపించి ఉన్నాయి. దానివల్ల అనేకమంది పిల్లలు చనిపోతున్నారు. పారిశుధ్య పనులు చేపట్టకపోవడం వల్ల అన్ని మున్సిపాలిటీల్లో ఎవెడిమిక్స్ ఫార్మ్‌లో రకరకాల వ్యాధులు ప్రబలుతున్నాయి. వీటిని రాకుండా చేయాలంటే పారిశుధ్య కార్మికుల కోర్కెలు ఏమిటో తెలుసుకోవాలి. వారు గనక సమ్మె చేస్తే రాష్ట్రంలోని ప్రజల యొక్క ఆరోగ్య పరిస్థితి ఎట్లా ఉంటుందో ఒకసారి ఆలోచించాలి. వారి కోర్కెలు చాలా సింపుల్ కోర్కెలు. మనం అధికారంలోకి వచ్చిన తరువాత చిన్న పొరపాటు జరిగింది. గతంలో వారికి ఉన్న హక్కుల్ని కొన్ని తీసేశారు మీరు. వారసత్వ హక్కుల్ని తీసేశారు. ఆ మున్సిపల్ కార్మికులు చేసే పారిశుధ్య పని విధానం గురించి ఆలోచించండి. వారు చేసే పనిని ఇతరులు చేయడానికి ఎవరైనా ముందుకు వస్తారా? సమాజానికి ఎంతో విలువైన పనివారు చేస్తూ ఉంటే, వారి యొక్క ముఖ్యమైన మూడు సమస్యల్ని మనం పట్టించుకోవడం లేదు. వాగ్దానాలు చేసిన వాటిని అయినా అమలుపరచండి. వాటిని అమలు చేయడం లేదు. తత్పర్యవసానంగా రాష్ట్ర యావత్ ఉన్నటువంటి మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, పంచాయితీల కార్మికులందరూ సమ్మెకు దిగబోతున్నారు. ఇది చాల దుష్పరిణామంగా మనకు రాబోతున్నది. కాబట్టి తక్షణమే మున్సిపల్ శాఖామంత్రిగారు యూనియన్ వాళ్లను పిలిపించి, కూర్చోబెట్టి, చర్చించి. మీరు గతంలో చేసిన కోర్కెలను అమలు జరపాలి. అట్లాగే తీసేసిన వారి హక్కుల్ని పునరుద్ధరించేటట్లు ఆదేశాలివ్వాలని అప్పుడే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని మనవి చేస్తున్నాను.

ఇకపోతే మూడవది ఇండస్ట్రీ. ఆంధ్రప్రదేశ్‌లో ఇండస్ట్రీస్ డెవలప్ కానిదే మనం ఒక అడుగు కూడ ముందుకు వేయలేము. ప్రభుత్వ రంగ సంస్థల విషయానికి వస్తే అధ్యక్షా, ఎన్నో పరిశ్రమల్ని ముఖ్యంగా మందుల పరిశ్రమకు సంబంధించినటువంటి కర్మాగారాన్ని ఏ దుస్థితికి తీసుకొనివచ్చామో ఒకసారి ఆలోచించండి. ఐ.డి.పి.ఎల్. ఫ్యాక్టరీ గురించి నేను చెపుతున్నాను. అది సెంట్రల్ గవర్నమెంటు సంస్థ అయినప్పటికీ మనం ఈరోజు ఒకసారి దాని గురించి ఆలోచించకతప్పదు. అందులో పనిచేసిన వారు బయటకు వచ్చి రెడ్డీల్యాబ్స్ పెట్టుకొని, కోట్లు సంపాదిస్తున్నారు. కాని ఆ ఇండస్ట్రీ దుస్థితి ఏమిటో ఒకసారి చూడాలి. ఆ ఇండస్ట్రీలో ఎంతో స్టాండర్డ్‌గల మందులు తయారవుతున్నాయి. వాటిని మన ప్రభుత్వం కొని హాస్పిటల్స్‌కు సరఫరా చేసి, ఆ ఇండస్ట్రీని బ్రతికించవచ్చు కదా. అక్కడ ఎన్నో వేల మంది కార్మికులున్నారు. మహారాష్ట్రలో భూకంపం వచ్చినపుడు ఈ ఇండస్ట్రీ మందులే అక్కడ ఉపయోగించారని మనవి

చేస్తున్నాను. ప్రయివేట్ పరం చేయడానికి ఆలోచిస్తున్నారు. దాని వల్ల నష్టం వస్తుంది. అన్ని రోగాలకు ప్రయివేటీకరణ ఒక్కటే మందు అనుకొంటే చాల డేంజర్. ఈనాడు అనేక ప్రయివేట్ సంస్థలు దివాళా తీసాయి. ఆ ప్రయివేట్ సంస్థలు ప్రభుత్వ సబ్సిడీలు, బ్యాంక్ సబ్సిడీలు వినియోగించుకొని, అనేక మెజార్టీ సంస్థలు దివాళా తీసిన విషయాన్ని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ప్రయివేటీకరణ చేస్తే ఈ సమస్యలన్నింటికి పరిష్కారం లభిస్తుందని అనుకోకండి.

(శ్రీమతి వై. సీతాదేవి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

5.00 సా. అక్కడ బ్యూరోక్రసీ, లంచగొండి తనం వున్నాయి. ప్రభుత్వ సంస్థలు ఉత్పత్తి చేసే వస్తువులను వాడుకునేందుకు ప్రభుత్వం ఒక డైరెక్షను యివ్వాలి. లేకపోతే మనం ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోలేము. ఫారిన్ నుంచి వచ్చే డబ్బును సంపాదించుకోలేము. ఇండస్ట్రీల విషయంలో చాలా జాగ్రత్తగా వుండాలి. భవిష్యత్తులో అవి మనకు ఉపయోగపడతాయి.

ఇక మునిసిపాలిటీల గురించి, వాటి అభివృద్ధి గురించి, అడ్మినిస్ట్రేషనును గూర్చి మనం ఆలోచించాలి. పల్లెటూర్ల నుంచి నగరానికి చుట్టుప్రక్కల వున్న గ్రామాలకు వచ్చి ప్రజలు జాయిన్ అవుతున్నారు. అలాంటప్పుడు మునిసిపాలిటీలలోవున్న ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం తగు చర్యలు తీసుకోవలసి వుంది. ప్రజారోగ్య రక్షణ కోసం నగరానికి దూరంగా పరిశ్రమలను స్థాపించి, పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేశారు. అయితే అక్కడ ప్రజలు నివాసాలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతున్నది. ఆవిధంగా 20,30 ఏళ్లనుంచి నివాసం వుంటున్నారు. మరి ఈ ఇండస్ట్రీస్‌వల్ల అక్కడ పొల్యూషన్ ప్రాబ్లం వస్తున్నది. ఇప్పుడు ఆ ఏరియాలన్నీ నగరం మధ్యలోకి వచ్చేశాయి. వాటిని ఊరి మధ్య నుంచి ప్రక్కకు జరపాలంటే దానికి మాస్టర్ ప్లాన్ చేయవలసిన అవసరం ఉంది.

లా అండ్ ఆర్డర్ విషయం రాష్ట్రం అంతటా చాలా క్లిష్టంగా వుంది. పశ్చిమ గోదావరి జిల్లాలో ఇది బాగా బ్రేక్ అవుతున్నది. మీకు తెలుసు. రైతు ఉద్యమం కొనసాగుతూ వుంటే అక్కడ కాల్పులు జరపడం గూర్చి. అక్కడికి మన మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు వెళ్లి క్షమాపణలు కూడా చెప్పారు. అక్కడ చాలా డెకాయిటీస్ జరుగుతున్నాయి. లక్షలాది రూపాయలు దోచుకోబడుతున్నాయి. అయినప్పటికీ డిపార్టుమెంటు నిందితులను పట్టుకోలేకపోతున్నది. ఇప్పుడు పోలీసులు ఎక్స్‌ట్రాగా వున్నారు. అయినప్పటికీ పశ్చిమ గోదావరి జిల్లాలో జరుగుతున్న ఈ డెకాయిటీస్ వల్ల మీ ప్రభుత్వం మీద దెబ్బ తగిలే అవకాశం వుంది. ఒకప్పుడు గ్యాంబ్లింగ్, పేకాటలకు నిషేధాలు వుండేవి. ఇప్పుడవి విస్తృతంగా, విశృంఖలంగా సాగుతున్నాయి. ఈరోజు సారా ప్రవహిస్తున్నది. మరి ఈ రెండూ కలిసినప్పుడు లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఎలా వుంటుందో ఆలోచించండి. కనుక మీరు ఈ పరిస్థితులను సమీక్షించి, ప్రక్షాళన చేయవలసి వుంది. మీరు రెకమెండేషన్స్ అంటూ ఎస్.ఐ.లను, ఎస్.పి.లను, డి.ఎస్.పిలను ఆయా ప్రాంతాలలో వేస్తున్నారు. అక్కడ వారు ప్రజలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారు. అందుకు ఒక ఉదాహరణ చెపుతానండీ. సర్వీసులో వున్న ఒక

డి.ఎస్.పి.వద్దవున్న సర్వీసు రివాల్వరు పోయింది. ఆయనను యింతవరకు సస్పెండు చేయలేదు. విచారించలేదు. ఈ విషయం తమకు ఇప్పుడు హౌస్‌లో మేము చెప్పేవరకూ తెలియలేదంటే ఆశ్చర్యంగా వుంది. ఏ ఎస్.ఐకో యిలా జరిగి వుంటే అతనిని సస్పెండు చేస్తారు. మరి యిలాంటి వాటిని మీరు ఎలవ్ చేస్తే ఎలా? నిన్న చర్చలో కూడా ఒక కానిస్టేబులు ఒక ఎమినెంట్ డాక్టరును, ఎం:డి. చదివిన అతనిని చితక్కొట్టడం జరిగిందన్నారు. అది ఎవరి ప్రోద్బలం, ఎవరి అండా లేకుండా ఎలా జరుగుతుంది. కనుక మీరా పరిస్థితులను అర్థం చేసుకోవాలి. ట్రాన్స్‌ఫర్స్ చేస్తున్నారని, వారు కావాలి, వీరు కావాలి అంటూ గొడవలు, ధర్నాలు చేస్తున్నారు. ఎటువంటి ఒత్తిడులకు మీరు లోనూ కాకండి. ఈ ఎస్.ఐ., ఆ ఎస్.ఐ అంటూ ఏదో చేశారంటూ అసెంబ్లీలో ప్రశ్నలు వస్తూ ఉంటాయి. కనుక మీరు టి.డి.పి వారికి, పెత్రపక్షాలకు ఒక డైరెక్షను యివ్వండి. దళితుల పేదలకు రక్షణ కల్పించాలి.

ఎడ్యుకేషన్ విషయానికి వచ్చినట్లయితే నేను యిదివరకే మినిస్టరుగారికి ఒక విషయం చెప్పడం జరిగింది. ఉదాహరణకు ఒక కేసు గూర్చి చెపుతాను. 11 సంవత్సరాలనుండి ఒక మహిళ లెక్చరర్‌గా పనిచేస్తున్నది. ఈనాడు స్త్రీలకు 30శాతం రిజర్వేషను ఉద్యోగాలలో యివ్వాలని అన్నారు. అలాగే ఎం.ఎల్.ఏలలో, ఎం.పి.ఐలో కూడా యివ్వాలనుకున్నారు. అయితే లెక్చరర్‌గా పనిచేస్తున్న ఈ లెక్చరర్‌ను మాత్రం యింతవరకూ పర్మినెంటు చేయలేదు. ఆమెతోబాటుగా పనిచేసిన ఇతరులు 70మందిని పర్మినెంటు చేశారు. వారినుండి 10వేల రూపాయలను తీసుకోవడం జరిగిందట. ఈమె పేదరాలు. యివ్వలేపోయారు. కనుక యింతవరకు ఆమె సర్వీసును రెగ్యులరైజ్ చేయలేదు. ఎం.ఏ చదివి నర్సాపూర్ కాలేజీలో ఆమె పనిచేస్తున్నారు. ఆమె పేరు అమ్మాజీ. ఈ విషయాలను మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగింది. వారు ఆమెను రెగ్యులరైజ్ చేయవలసిందిగా కమీషనరుకు ఆదేశాలు యిచ్చారు. అయినప్పటికీ యింతవరకు ఫైలు సి.ఎం.కు రాలేదు. మరి ఈ విషయాన్ని గమనించినట్లయితే, రాష్ట్రాన్ని ప్రజా ప్రతినిధులు పరిపాలిస్తున్నారా? లేక ఐ.ఏ.ఎస్. అధికారులు పరిపాలిస్తున్నారా అన్నది తెలియడంలేదు. దీనిని తమరు నోట్ చేసుకోండి. ఎంక్వయిరీ చేయించండి. నాది కనుక పొరపాటు అయితే నేను క్షమాపణ కోరుతాను. లేదూ ఆమె సర్వీసును రెగ్యులరైజ్ చేయించండి. ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు పరిస్థితులు ఈవిధంగా వున్నాయి. అలాగే టీచర్స్ విషయంకూడా. ఎంతోమంది టీచర్స్ వున్నారు. పోస్టులు ఫిలప్ చేయాలని ప్రకటనలు యిచ్చినా, రిక్రూటమెంట్ మాత్రం చేయడంలేదు. మీరు వాటిని భర్తీచేయించండి.

యూనివర్శిటీ విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. యూనివర్శిటీ హాస్టల్స్‌ను బ్యాన్‌చేసి, విద్యార్థులు వేరే చోట వుండాలని అంటున్నారట. ఎందుకు అలా చేయాలనుకుంటున్నారు. ఎన్నో కాలేజీలు యిప్పుడు తెరుస్తున్నారు. ఎం.బి.బియస్, బి.ఎడ్. తదితర సబ్జెక్టుల విద్యార్థులను యిప్పుడు చేర్చుకుంటారు. మరి వీరిని ఏరకంగా చేర్చుకుంటారు? వారికి ఏవిధంగా వసతులు

కల్పిస్తారు? సెంట్రల్ కమీషను అనుమతి యిస్తేనేగానీ ఈ బిల్లు పెట్టకూడదని అన్నారు. ఈవిధానం వల్ల చాలా మంది విద్యార్థులు ఇక్కట్లు పడవలసి వస్తుంది.

ఇకపోతే కాలేజీలో చేరే కొత్త అమ్మాయిలను ర్యాగింగ్ చేయడం ద్వారా చాలా మంది పిల్లలు చదువులు మానేసే పరిస్థితి, ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి కూడా యిప్పుడు వుంది. దానిని మీరు ఎలా కంట్రోలు చేస్తారు. మంత్రులు, ఎం.ఎల్.ఏల పిల్లలు అందరూ చదువుకునే వారున్నారుకదా? ఈవిధంగా ర్యాగింగ్ ద్వారా బాగా చదువుకునే అమ్మాయిలు, అమాయకులు అయిన పిల్లలు అన్యాయం అవుతున్నారు.

(5.10 సా. అధ్యక్షా, ఈ ర్యాగింగ్‌ను అరికట్టడం కోసం నేను బిల్లు తీసుకొచ్చాను. ఆ బిల్లు పెట్టి ఇప్పటికి మూడు నెలలు అయింది. లీగల్‌గా దానికి శాంక్షిటీ లేదు అంటున్నారు. విద్యా సంస్థలలో ర్యాగింగ్‌లో పిల్లలను ఏడిపిస్తున్నపుడు వాళ్ల మీద చర్య తీసుకోవాలని ఆ బిల్లు యొక్క ఉద్దేశ్యం. మీరు ఎందుకు బిల్లు తీసుకురారు? దీని వల్ల ఎంతో నష్టం వుంది. కొన్ని రాష్ట్రాలలో ఇలాంటి చట్టాలు ఉన్నాయి. విద్యా సంస్థలలో జరిగేటటువంటి ర్యాగింగును అరికట్టడం కోసం ప్రభుత్వం రియాక్టు కావాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఇందుగలడందు లేడని సందేహం వలదు అన్నట్లుగా లంచగొండితనం ఎక్కడ చూసినా అక్కడే ఉంది. లంచగొండి తనం తొలగించడం కోసం మనం పోరాడాలని ఫైటు చేయాలని ముఖ్యమంత్రిగారు చెప్పారు. మంత్రిగారు ఆర్డరు వేసిన తరువాత ఆర్డరు బయటకు రావాలంటే ప్రతిచోట చదివింపులు చదివించుకుంటేనే వస్తుంది. లేకపోతే కాగితం రాదు. హౌటు చెక్ అప్ దిస్? ముఖ్యమంత్రిగారు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి డిపార్టుమెంట్సుకు సంబంధించిన అధికారులను పిలిపించి లంచగొండి విధానాన్ని ఎలా కంట్రోల్ చేయాలనేది చర్చించాలి. కంట్రాక్టర్సు విషయం చెప్పనక్కరలేదు. కొత్త ప్రతిపాదనలు ఇచ్చారు. చదివాము, అది బాగానే ఉంది. డిపార్టుమెంట్సులో లంచగొండి విధానం ఎలా కంట్రోల్ చేయాలో మేధావులు ఆలోచించాలని కోరుతున్నాను. పశ్చిమ గోదావరి జిల్లా, గోపాలపురం మండలం భీమోలు గ్రామంలో ఒక భూస్వామి తమ మిగులు భూమిని 400 ఎకరాలు ప్రభుత్వానికి సరండరు చేశారు. కుటుంబానికి ఎకరం చొప్పున ప్రభుత్వం వారు పంచిపెట్టారు. వాళ్లు మూడు సంవత్సరాలు అనుభవించారు. జిల్లాలో వేలాది ఎకరాలు ఉన్న జమిందారులు ఉన్నారు నాకన్నా పెద్ద భూస్వాములకు ఒక ఎకరం కూడా పోలేదని ఆయనకు ఒక ఆలోచన వచ్చింది. 400 ఎకరాలు పంచిపెట్టినందుకు శ్రీ ఎం.వి. కృష్ణారావుగారు ఆయనకు సన్మానం చేసి ఒక దుప్పటి కప్పినట్లు పేపర్లో వేశారు. ఆయన రిటైరు అయిన జడ్జితో సలహా తీసుకొన్నారు. గ్రామంలో తన తొత్తులను ఉసిగొల్పి మేము అందరం కూడా కౌలు దార్లం ఈ భూమి మాకు చెప్పకుండా పంచి పెట్టివేశారు మేము ఎవరిని రాసీయము అని ట్రిబ్యునల్‌లో ఒక పిటిషన్ వేశారు. డబ్బు ఖర్చు పెడితే అప్పలేట్ ట్రిబ్యునల్ భూస్వామికి అనుకూలంగా తీర్పు వచ్చింది. హైకోర్టులో భూస్వామికి అనుకూలంగా వచ్చింది. సుప్రీంకోర్టులో మేము పెట్టిన స్టీడరు రాకపోవడం వల్ల ఎక్స్‌పార్టీగా తీర్పు వచ్చింది. ఇప్పుడు

ఆయన భూమిని అమ్ముతున్నాడు. అది మిగులు భూమి కాబట్టి అమ్మడానికి ఆయనకు హక్కు లేదు. భూమి అమ్ముతున్నాడని ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకొచ్చాము. జాయింటు కల్టక్టరు ఎంక్వయిరీ చేశారు. వీళ్లు భూమి అమ్మడం తప్పు. అనికూడా రిపోర్టు చేశారు. కాని కలెక్టరుగారు మూవ్‌కారు, రెవిన్యూ డిపార్టుమెంటు వారు మూవ్‌కారు. కుటుంబానికి ఎకరం ఇస్తే 400 కుటుంబాలు బ్రతుకుతున్నారు కూడా. ఇటువంటి విషయాలు అనేకం ఉన్నాయి. భూమి అమ్మే విషయం మీ దృష్టికి తీసుకొస్తే మీరు యాక్షన్ తీసుకోకపోతే ఏమి చేయగలుగుతాము చెప్పండి. స్పెసిఫిక్‌గా ఈ ఇన్సిడెంటు మీ ముందు పెడుతున్నాము. ప్రభుత్వానికి దాఖలు పరచాల్సిన భూమిని అమ్ముతూ ఉంటే మీరు ఏ చర్య తీసుకోలేకపోతున్నారు. ఏరకంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతాము? రంగారెడ్డి జిల్లాలో కొట్ల రూపాయల విలువైన భూములు ఉన్నాయి. ప్రభుత్వం వారు వాటిని అమ్మివేసి పేద వాళ్ల మీద పన్నులు వేయకుండా ఉంటే ఎంత హాయిగా ఉంటుందో ఆలోచించండి. డబ్బులేందే ఏ పని చేయలేము ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలి. వనరులు సృష్టించుకోవాలి. డబ్బు కలెక్టు చేసుకోవాలి. డబ్బు దుర్వినియోగం జరగకుండా చూసుకోవాలి. బాగా ఉన్న వాళ్ల మీద పన్నులు వేయాలి. లేని వాళ్లను మనం కనికరించాలి. ఆ రకంగా చేస్తూ మనం ముందుకు పోవాలి. పేద వాళ్ల మీద పన్నులు వేయవద్దు. లూప్ హోల్సు ఉంటే వాటిని ప్లగ్ చేయాలి. ఇక్కడ చేసిన వ్యాఖ్యానాలు అమలు జరపమని మిమ్మల్ని కోరుతున్నాను. డిపార్టుమెంటులో లంచగొండి విధానం లేకుండా చేసి పరిపాలన సక్రమంగా జరిగే విధంగా చూడాలని ఇల్ల విషయంలో అన్యాయం చేయవద్దు అని అందరి ఎంఎల్ఏలకు సమానంగా ఇవ్వమని ఈ ద్రవ్య వినియోగ బిల్లును బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి (మిర్యాలగూడ) :- అధ్యక్షా, ఇప్పటివరకు ఉన్నటువంటి ప్రభుత్వాలు పరిపాలనలో చేసినటువంటి అవకతకలు, పొరపాట్లు కానియండి కష్టనష్టాలు కానీయండి. మనమందరం అనుభవించడం జరుగుతున్నది. ఇవాళ మనం బడ్జెటు సెషన్ పూర్తి చేసుకొంటున్నాము. ఇప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం కొన్ని మార్పులు చేర్పులు నూతన సంస్కరణల తోటి తీసుకుపోవాలనేటటువంటి ప్రయత్నంవైపు పోతున్నారు. దానిని మేము అభినందిస్తున్నాము. ప్రధానమైనటువంటి సమస్యలు, మీద ముఖ్యమంత్రిగారు, మంత్రులు, అధికారులు కేంద్రీకరించి ఆ సమస్యను ఏవిధంగా పరిష్కరించాలి, మన సమస్యలను పరిష్కారం చేసుకోవలసినటువంటి అవసరం ఈనాడు ఏర్పడింది. మన రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే కొన్ని ప్రధానమైనటువంటి సమస్యలను పరిష్కరించుకోవలసిన అవసరం ఉంది. ప్రభుత్వ యంత్రాంగంలో జరుగుతున్నటువంటి అవినీతిని అరికట్టవలసిన అవసరం ఉన్నది. దుబారాను అరికట్టవలసిన అవసరం ఉన్నది. వాటిని అరికడితే మన రాష్ట్ర అభివృద్ధిని మనం సాధించుకోడానికి అవకాశం ఉంటుంది తప్ప ఇంకొకటి కాదు. ఎక్కడెక్కడైతే పరిశ్రమలు స్థాపించడానికి అవకాశాలు ఉన్నాయో అక్కడ పరిశ్రమలు స్థాపించడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం ఉన్నది. ప్రభుత్వం భూములను

పంచవలసిన అవసరం ఉన్నది. విద్యుత్ సమస్యను పరిష్కారం చేసుకోవలసిన అవసరం ఉంది. ఈ నాలుగు సమస్యలైన ప్రభుత్వం కేంద్రీకరించి ప్లాన్ ప్రకారంగా పరిష్కారం చేసుకొంటే మన రాష్ట్రం బ్రహ్మాండంగా అభివృద్ధి కావడానికి అవకాశం ఉంటుంది. పరిశ్రమలను స్థాపించడం వలన నిరుద్యోగ సమస్య పరిష్కారం చేసుకోడానికి అవకాశం ఉంటుంది. ఇరిగేషన్ ప్రాజెక్టులు ఏర్పర్చుకోవడం వల్ల గ్రామీణ పేద ప్రజలకు, వ్యవసాయ కూలీలకు కావల్సినటువంటి పనులు లభిస్తాయి. పంటలు పండి మన రాష్ట్రం బ్రహ్మాండంగా అభివృద్ధి కావడానికి అవకాశం ఉంటుంది. ఇవి అన్నీకూడా డెవలప్ కావాలంటే వీటికి కావల్సినటువంటి విద్యుచ్ఛక్తిని అందించవలసిన అవసరం ఉన్నది. ఈ రకమైనటువంటి ప్రయత్నాల ద్వారా మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోడానికి అవకాశం ఏర్పడుతుంది. మొక్కుబడిగా ఫార్మాలిటీగా బడ్జెటుకు ఆమోదం తెలుపుకొని చర్చలు జరుపుకొని మంత్రులు కాని అధికారులు కాని పోతే మన సమస్యలు పరిష్కారం కావు. మన సమస్యలు మొత్తం జటిలం అవుతాయి తప్ప సమస్యలు మాత్రము పరిష్కారం కావని మాత్రం నేను చెప్పదలచుకొన్నాను. ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించాలనేటటువంటిది మా అభిప్రాయం.

5.20 సా.

ఈవిధమైన ప్రయత్నం భవిష్యత్తులో చేయాలని నేను కోరుకుంటున్నాను. అంతేకాక, ఈనాడు బడ్జెట్‌లో ఇన్ని వందల, వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామని చెబుతున్నాము. ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామన్నది సమస్యకాదు. మనం ఖర్చు పెట్టేడబ్బు ఏవిధంగా ఖర్చు పెడుతున్నాము, అవి ఏవిధంగా సద్వినియోగమవుతున్నాయి, ఏవిధంగా ఉపయోగపడుతున్నాయన్నది ప్రధానమైన సమస్య. ఇన్ని వేల కోట్ల రూపాయలు మంజూరు చేస్తే, అన్ని వేల కోట్ల రూపాయలు పనులు కావడంలేదు. రు. 10.00కోట్లు మంజూరు చేస్తే, కేవలం రు. 5.00 కోట్ల పని జరుగుతోంది. మిగతా రు. 5.00 కోట్లు కొంత మంది జేబులలోకి వెళ్లి పోతున్నాయి. ఇన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామని పేపర్లమీద చూపించి సంతోష పెట్టడం కాకుండా ప్రాక్టికల్‌గా ఎంత డబ్బు అయితే ఈవాళ మనం కేటాయిస్తున్నామో, ఆ డబ్బు మొత్తం కూడా సద్వినియోగమయ్యే విధంగా ప్రభుత్వం చూసినపుడు న్యాయం జరుగుతుంది తప్ప మరొకటి కాదు. ఆవిధమైన ప్రయత్నం చేసినపుడు మనం అభివృద్ధి చేయడానికి కావలసిన ప్రయత్నం చేసినవారం అవుతాము.

ఇందుకు ఒక కారణముంది. ఈనాడు అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోతోంది అంటే, అందుకు కారణమేమిటి? ఈనాడు అందరూ పోటీ పడుతున్నారు. రాజకీయ నాయకులు కాని, అధికారులు కాని, ఎవరైనా కాని, బంజారాహిల్స్‌లోనో ఎక్కడో ఇల్లు కట్టుకుందాము, పెద్ద కారులో ఎప్పుడు తిరుగుదాము, ఆయనలాగ మనం ఎప్పుడు సంపాదించుకుందామని పోటీ పడి, ఒక పద్ధతి లేకుండా, నీతి నిజాయితీలు లేకుండా చెయ్యరాని తప్పుడు పనులు చేసి అక్రమ మార్గాల ద్వారా ధనార్జన చేసి ఈనాడు మనం వ్యవస్థను నాశనం చేయడం జరుగుతోంది. దీనికి ప్రధాన కారణం అవినీతి. ఇందుకు కారణం ఈ రకమైన పోటీ జరగడమే. దానిని అరికట్టాలంటే అనేక చట్టాలున్నాయి. కాని ఆ చట్టాలను మనం

ఉపయోగిస్తున్నామా? వాటిని మనం ఉపయోగించడంలేదు. పేపర్లమీద అవినీతి నిరోధక చట్టాలను చేసుకుంటున్నాము కాని వాటిని అరికట్టడానికి చేసే ప్రయత్నం ప్రభుత్వపరంగా సరిగా జరగడంలేదు.

కేంద్రంలో చూస్తే, ఈమధ్యకాలంలో ఆ చట్టం ఉంది, పనిచేస్తున్నది, ఎంత పెద్ద వారైనా సరే ఊరుకోదు, వారి మీద చర్య తీసుకుంటుంది. ఈ మధ్య కాలంలో దేశంలో చర్యలు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఆ చట్టం పని చేస్తున్నదని మనకు కనపడుతోంది. మన రాష్ట్రంలో ఆవిధమైన ప్రయత్నాలు చేయవలసిన అవసరం ఉంది. అన్ని రంగాలలో అవినీతి పెరిగిపోతోంది. దీనిని అరికట్టవలసిన అవసరం ఉంది. దయచేసి గౌరవ సభ్యులందరూ కూడా ఇక్కడ చర్చలో మాట్లాడే మాటలు వినినట్లయితే బాగుంటుంది. ఎందుకంటే చాలా మందికి మట్లాడడానికి అవకాశం లేదు కాబట్టి మాట్లాడేది వినండి. గౌరవ సభ్యులు ఏమీ అనుకోకుండా ప్రశాంతంగా కూర్చోవాలని కోరుతున్నాను.

(అంతరాయం)

ప్రభుత్వ రంగ పరిశ్రమలున్నాయి. ప్రభుత్వ రంగ పరిశ్రమలు చాలా వరకు మూత పడుతున్నాయి. వీటన్నిటిని ఓపెన్ ఆఫర్ పెట్టి అమ్మేస్తాము, ప్రభుత్వ రంగ పరిశ్రమలను నడిపే పరిస్థితులలో ప్రభుత్వం లేదని వాటిని ప్రభుత్వం అమ్మడానికి సిద్ధమవుతోంది. ఉదాహరణకు ఆల్విన్ ఫ్యాక్టరీ ఉంది. అది చాలా సంవత్సరాలు లాభాలలో నడిచింది. కొన్ని సంవత్సరాల నుంచి నష్టాలు వచ్చాయని దానిని ప్రైవేటు పరం చేయడం జరిగింది. కొంత కాలం లాభాలు రావడమేమిటి, ఆ తరువాత నష్టాలు రావడం ఏమిటి అనేవైపు ఆలోచించకుండా నష్టాలలో ఉంది కాబట్టి ప్రైవేటు పరం చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది.

షుగర్ ఫ్యాక్టరీలున్నాయి. కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలున్నాయి, నిజాం షుగర్ ఫ్యాక్టరీలున్నాయి. వీటన్నిటిని ప్రైవేటు పరం చేయడానికి ప్రభుత్వం ఆలోచించడం జరిగింది. ప్రభుత్వ రంగ పరిశ్రమలన్నిటికీ కూడా ప్రభుత్వం ఒక తల్లి లాంటిది. ఒక తల్లి తన బిడ్డలను చంపుకోవడం అనేది ఎంత వరకు సబబో ప్రభుత్వ రంగ పరిశ్రమలు అమ్మివేయాలనుకోవడం కూడా అటువంటిదే. ప్రభుత్వం వేలం పెట్టి పరిశ్రమలను అమ్మెయ్యాలనుకోవడం, ఆ తల్లి తన బిడ్డలను చంపుకోవాలనుకోవడం వంటిదే.

ఏ పరిశ్రమ ఎందుకు మూత పడుతున్నది, అందుకు కారణం ఏమిటి, ఏ రకమైన చర్యలు తీసుకోవడంవల్ల ఆ పరిశ్రమలను మళ్లీ యధావిధిగా నడపడానికి కావలసిన అవకాశాలుంటాయని ఒక్కొక్క పరిశ్రమనూ స్టడీ చేసి, అక్కడ జరుగుతున్న లోపాలను స్టడీ చేసి, మేనేజ్ మెంటు వైపున గల లోపాలను సరిదిద్ది వాటిని ఏవిధంగా అభివృద్ధి చేయాలనేవైపు ఆలోచించాలి తప్ప, నష్టాలు వస్తున్నాయి కాబట్టి దానిని తీసివేయాలనే ఉద్దేశ్యంతో ఒక లిస్టు తయారుచేసి, వేలం పాట పెట్టి అమ్మివేసే కార్యక్రమం గురించి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది కావి అటువైపు ఆలోచించవద్దు.

ప్రభుత్వరంగ సంస్థలవేవి ప్రభుత్వానికి గుండెకాయ లాంటిది. కొంత శ్రమ తీసుకువైనా, షుగర్ ఫ్యాక్టరీలు కావి, ఇతర పబ్లిక్ రంగ పరిశ్రమలు కాని ప్రైవేటు

పరం చేయాలనేవైపు ఆలోచించకుండా వాటిని అభివృద్ధి చేయాలనేవైపు ఆలోచించి, ఏ రకమైన ప్రయత్నాలు చేయడంవల్ల - మేనేజ్‌మెంట్‌ను మార్చడంవల్ల బాగుపడతాయా, లేక మరేరకంగా బాగుపడతాయి అనేది - ఆలోచించి వాటిని ప్రభుత్వ పరంగా నడిపించాలి తప్ప, ప్రైవేటు పరం చేయడానికి పూనుకోవద్దని ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా కోరుతున్నాను.

పేద ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాలున్నాయి. ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా కాని, ఎన్నికలకు ముందుకాని, పేద ప్రజలకు కొన్ని వాగ్దానాలు చేసింది. అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ఖజానా ఖాళీ అనే పేరుతో... వాస్తవంగా రాష్ట్ర ఖజానా మొత్తం మన ప్రభుత్వం ఖతం చేసిందేమీ కాదు. అంతకు ముందున్న ప్రభుత్వాలు ఖాళీ చేసి ఉత్త చేతులతోటి అధికారం అప్పజెప్పారు. అది వాస్తవం, దానిని కాదని అనడంలేదు. రాష్ట్ర ప్రభుత్వానికి ఖజానా ఖాళీ అయితే, అనేక మార్గాల ద్వారా, అనేక ప్రత్యామ్నాయాలద్వారా వనరులను సమకూర్చుకోవాలి, తప్ప పేద వారికి డైరక్టుగా ఇచ్చే సహాయాన్ని ఆపకూడదు. పేదవారికి సహాయం అందుతోంది అంటే, అది కిలో రు. 2/- బియ్యం, ఇళ్ల స్థలాలు, కట్టుకోడానికి ఇళ్లు తప్ప మరొకటి ఏముంది? ప్రభుత్వం డైరెక్టుగా సహాయం చేసేది అవి తప్ప ఇంకొకటి కాదు. కాని ఆ పేరుతో పేదవారికి ఇస్తున్న ఈ సంక్షేమ పథకాలను తీసివేయాలనికాని, కోటా తగ్గించడం కాని, రేటు పెంచడం కాని చేయడం సరియైనది కాదని మేము మొదటి నుంచీ చెబుతున్నాము మిత్రపక్షంగా. ఇపుడు కూడా అదే చెబుతున్నాము.

పేదవారికి కావలసిన సంక్షేమ పథకాలు మరిన్ని తీసుకురావాలి తప్ప వాటిని తగ్గించడానికి ప్రభుత్వం పూనుకోకూడదని మనవి చేస్తున్నాను. పేదవారికి ఇళ్ల స్థలాలు ఇప్పించాలి. ఇళ్లు కట్టించుకునేందుకు అవసరమైన పక్కా ఇళ్లను కూడా మంజూరు చేయవలసిన అవసరం ఉంది. పేదవారికి పెన్షన్స్ ఇవ్వడంలేదు. జీతాలు ఇవ్వడంలేదు, వారికి వైద్య సౌకర్యాలు కల్పించడంలేదు, వారికి బట్టలు ఇవ్వడంలేదు. కనీసం ఉండడానికి ఇల్లు, తినడానికి తిండి సౌకర్యంకూడా సబ్సిడీ రూపంలో ఇవ్వకపోతే, వారికి ఏమి సహాయం చేసినవారమవుతామని ఆలోచించాలి. అందుకని పేదవారి విషయంలో ప్రత్యేకమైనదృష్టి పెట్టి, వారికి అన్యాయం జరగకుండా సంక్షేమ పథకాలను మరిన్ని కల్పించాలని నేను కోరుతున్నాను.

ప్రభుత్వ రంగంలో వివిధ డిపార్టుమెంట్లలో ఖాళీగా ఉన్న పోస్టులు చాలా ఉన్నాయి. ఆర్ అండ్ బి డిపార్టుమెంటులో చూస్తే, గ్యాంగ్ మెన్‌లున్నారు. రోడ్ల మీద గుంటలు పూడ్చడం, మట్టి వేయడం వారి పని. ఒకప్పుడు 12,000 మంది గ్యాంగ్ మెన్‌లు ఉంటే, ఇప్పుడు 4,000మంది పనిచేస్తున్నారు. ఒకప్పటి రోడ్లు ఈనాటికి 4 రెట్లు పెరిగాయి. కాని గ్యాంగ్‌మెన్ తగ్గిపోతున్నారు. ఆ రోడ్లు ఏరకంగా బాగుపడతాయి? రిపేర్లు కావాలన్నా, మెయిన్‌టెనెన్సు సరిగా ఉండాలన్నా, కావలసిన వర్కర్లను భర్తీ చేసుకోవలసిన అవసరం ఉంది. ఆర్. అండ్ బి.లో కాని, పంచాయితీరాజ్‌లో కాని, మునిసిపాలిటీలలోకాని, ఇంకా అనేక డిపార్టుమెంట్లలో వేల పోస్టులు, లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ

చేసినట్లయితే మనకు ఇబ్బంది జరగకుండా ఆ కార్యక్రమాలు నడిపించుకోడానికి అవకాశం ఉంటుంది తప్ప ఇంకొకటి కాదు. గనులు, ఖనిజ సంపద, అటవీ సంపద ఉన్నాయి. వాటిని సక్రమంగా ప్లాన్‌చేసి, ఎవరూ దుర్వినియోగం చేయకుండా, ఎవరి చేతులలోకి పోకుండా ప్రభుత్వం దానిని సరిగా ఉపయోగించుకున్నట్లయితే, ప్రభుత్వానికి ఆదాయం రావడానికి చక్కటి అవకాశం ఉంది. మనకు వచ్చే సంపద మొత్తం కూడా కొంత మంది కాంట్రాక్టర్లు, మధ్యదళారీలు కొట్టేస్తున్నారు తప్ప ఇంకొకటికాదు. వారి చేతులలోకి పోకుండా, దానిని అరికట్టవలసిన అవసరం ఉంది. ఈనాడు రోడ్ల విషయానికి సంబంధించి చూస్తే యాక్సిడెంట్స్ ఎక్కువగా అవుతున్నాయి. హైదరాబాదు నుండి విజయవాడ వరకూ చూసినట్లయితే ప్రతి రోజూ యాక్సిడెంట్సే. యాక్సిడెంట్ కాని రోజు లేదు. రోజుకు నలుగురో, అరడజనో, డజను మందో చనిపోతున్నారు. దీనికి కారణం రోడ్లు బాగా లేకపోవడం, వెడల్పు చేయకపోవడం. హైదరాబాదు నుండి విజయవాడ రోడ్డు 10 అడుగులు ఎక్స్‌పాన్షన్ చేయవలసిన అవసరం ఉంది. రాత్రివేళల్లో అంటే 12 గంటల నుండి ఉదయం 4 గంటల వరకు ముఖ్యంగా ఈ లారీలు నడవడం వల్ల ఎక్కువ యాక్సిడెంట్స్ అన్నీ అదే సమయంలో జరుగుతున్నాయి. ఆ సమయంలో లారీలు ఆపితే యాక్సిడెంట్స్‌ని నివారించడానికి అవకాశం ఉంటుంది. నేషనల్ హైవే రోడ్లను 10 అడుగులు వెడల్పు చేస్తే కూడా ఈ యాక్సిడెంట్స్‌ని నివారించడానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వం ఈ విషయం ఆలోచించాలని కోరుతున్నాను. తెలంగాణా ప్రాంతాలకు, వెనుకబడిన ప్రాంతాలకు ఆరుసూత్రాల పథకం 1975లో రాష్ట్రపతి ప్రవేశపెట్టడం జరిగింది. ఆరు సూత్రాల పథకం సక్రమంగా అమలుకావడంలేదు. ఎక్కడెక్కడ పోస్టులు ఖాళీగా ఉన్నాయో అక్కడివారిని ఆ పోస్టులలో కాకుండా రాష్ట్రం మొత్తం మీద పిలిచి అక్కడి వారికి ఇవ్వకుండా వేరే ఎవరికో ఆ పోస్టులు ఇవ్వడం వల్ల అన్యాయం జరుగుతోంది. ఆరు సూత్రాల పథకం ఏ ఉద్దేశ్యంతో ఏర్పాటుచేశారో, ఆ ఉద్దేశ్యంతోనే అది కొనసాగేటట్లు అమలు చేయడానికి పూనుకోవాలి. గతంలో ఈ విషయానికి సంబంధించి ముఖ్యమంత్రిని అడిగితే దానిని అమలు చేస్తామని అన్నారు. అది ఇంతవరకు అమలు చేయలేదు. దాని వల్ల అనేకమంది ఇబ్బంది పడుతున్నారు. ఇక మద్యపాన నిషేధం విషయానికి వస్తే, బీర్, విస్కీ, సారా ఎక్కడ చూసినా విచ్చలవిడిగా అమ్ముతున్నారు. మిర్యాలగూడ డివిజన్‌లో 6 మాసాల కాలంలో రు. 60 లక్షలు విలువచేసే విస్కీ, బీర్, బ్రాందీసీసాలు దొరికాయి. రెండు రోజులకొక లోడ్ చొప్పున దొరుకుతోంది. అసలు నేరస్థులు బయటకు రావడంలేదు. అమాయకుల మీద కేసులు పెడుతున్నారు. ఎక్కడెక్కడ నుంచో ఈ వ్యాపారులు వచ్చి ఇదంతా చేస్తున్నారు. అక్కడికి ప్రత్యేకంగా ఉన్నతాధికారులను పంపించి అటువంటిది జరగకుండా ఉండేటట్లు సీరియస్‌గా ప్రయత్నించాలి. అటువంటి కార్యక్రమాలను అరికట్టవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఉస్మానియా యూనివర్సిటీలో 10 సంవత్సరాల నుండి, 5 సంవత్సరాల నుండి దినసరి భత్యం మీద పనిచేస్తున్న ఉద్యోగులు ఉన్నారు. వారికి 10 సంవత్సరాల సర్వీసు అయినా పర్మినెంట్‌కాక ప్రస్తుతం బాధపడుతున్నారు. రెండు రోజుల క్రితం నేను, కృష్ణయాదవ్,

5.30 సా.

శ్రీనివాసయాదవ్ అక్కడికి వెళ్లాము. వారు మా ముగ్గురి దృష్టికి ఇదంతా తీసుకువచ్చారు. గతంలో ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. పిటీషన్ కమిటీకి పంపించడం జరిగింది. వారందరికి ఏజ్ బార్ అవుతోంది. దయచేసి వారిని పర్మనెంట్ చేయడానికి ప్రభుత్వం ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. హయ్యర్ ఎడ్యుకేషన్ మినిస్టర్ ఏ విషయం చెప్పినా స్పందిస్తారు. వారు బాగా మాట్లాడుతారు. వారికి తెలివితేటలు ఉన్నాయి. యం.ఎల్.ఏలు రిప్రజెంట్ చేస్తే ఇది కాదు భాయ్‌సాబ్, అది కాదు భాయ్‌సాబ్ అని అంటారు దీనిని వారు పరిశీలించాలి. ఈ విషయంలో వారు ప్రత్యేకంగా స్పందించాలి. విద్యావిషయకంగా స్పందించవలసిన అవసరం ఉంది. ఇక ఏ.సి.డి.పి. నిధుల గురించి చెప్పదలచాను. ఈ నిధుల వల్ల ఉపయోగం ఉంది. నియోజక వర్గాల్లో అత్యవసరంగా ఉన్న పనులను చేయించడానికి ఇవి ఉపయోగపడుతున్నాయి. రూ. 50 లక్షలు ఇస్తామనే నిర్ణయం చేసినట్లు ప్రకటించారు. అలాకాకుండా కోటి రూపాయలు ఇస్తే మంచిది. యం.ఎల్.ఏలు తినరు. వాళ్ల ఇంటికి పోదు. అభివృద్ధి కార్యక్రమాలకే వినియోగపడుతుంది. కాబట్టి రు. 50లక్షలు కాకుండా కోటి రూపాయలు ఇవ్వాలి. తెలుగుదేశంపార్టీ గౌరవసభ్యుల మనస్సుల్లోకూడా ఇది ఉంది. కాబట్టి ప్రభుత్వం ఆలోచించి కోటి రూపాయలు ప్రకటిస్తారని ఆశిస్తున్నాను. ఇండ్ల విషయానికి సంబంధించి చూస్తే ఈనాడు ఇంత కోటా అని ఉంది. 1,000 ఇండ్లకుగాను 500 యం.ఎల్.ఎ.కి 500 టార్గెట్ మంత్రిగారికి ఇస్తున్నారు. ఈ విషయం గురించి అడిగాము. గతంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది. వారు ఆవిధంగా చేశారు. ఆ ప్రకారంగా మేమూ చేస్తున్నామని అన్నారు. మనమూ ఆ జి.వోని అమలు చేయాలని అన్నారు. కాంగ్రెస్ వారికి చేయండి. మిత్రపక్షాలయిన మాకు అది వర్తింపచేస్తే ఎలా? మనందరం కలిస్తే ప్రభుత్వం ఏర్పడింది. ఎవరు ఈ జి.వో ఇచ్చారో వారికి ఇది వర్తింపచేయండి. మాకు కూడా అలా చేయడం మంచిది కాదు. ఈ విషయంలో చర్యతీసుకోవాలని కోరుతున్నాను. యం.ఎల్.ఏల విషయం గురించి పువ్వాడగారు మాట్లాడారు. ఇంకా కొంత మంది మిత్రులు మట్లాడారు. టెలిఫోన్ బిల్లులు పెరిగాయి. నియోజక వర్గంలో తిరగడానికి ఇబ్బందిగా ఉంది. కొత్త కొత్త నిర్ణయాలు తీసుకు వస్తున్నారు. ఒక్కొక్క యం.ఎల్.ఏకి నియోజకవర్గం హెడ్ క్వార్టర్స్‌లో టైపిస్ట్‌నో, పి.ఏనో ఇస్తే బాగుంటుందని తమద్వారా కోరుతూ ఈ ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ చప్పిడి వెంగయ్య (కంబం) :- అధ్యక్షా, 40 రోజుల నుండి మేము ఇక్కడకు వస్తున్నాము. ఇక్కడే ఉంటున్నాము. ఈ రోజు అంటే ఆఖరి రోజున మాకు అవకాశం దొరికింది. నేనే కాదు. నాబోటి వారు 200మంది శాసనసభ్యులు ఉన్నారు. తమ ద్వారా శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులకు తెలియజేస్తున్నాను. వారు ఇది సీరియస్‌గా పరిగణించాలి. ఈ చర్చలు జరుగుతున్నవి 294 మందికి సంబంధించా లేక 40, 50 మందికి సంబంధించిందా? ఈనాడు ఈ స్థానంలో ఉన్నందుకు ఒక విషయం చెప్పదలచాను. ఇప్పుడు రెగ్యులర్‌గా అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతున్నాను. మా ఇంటి దగ్గర మా ఆవిడకు ఒక అనుమానం వచ్చింది. ఈయన కంభంలో ఉండడంలేదు, అసెంబ్లీలోను

కనబడడంలేదు. ఈయన ఎక్కడికి వెళుతున్నారనే అనుమానం వచ్చింది. మాబోటి వారు చాలా మంది ఉన్నారు. ఒక ఉపాయం పన్నుతున్నాము. మేము, విద్యాసాగరరావు, బాపిరాజు వారి దగ్గర కూర్చుంటే టి.విలలో కనబడతాము. అప్పుడు మనవాళ్లు అసెంబ్లీలో ఉన్నారని మా ఇంట్లోవాళ్లు అనుకుంటారు. ఇలా అయితే మేము కనబడము. మాట్లాడడానికి అవకాశం దొరకదు. అసలు దేనికి మేము ఇక్కడకు రావాలి? అటెండెన్స్ మార్క్ చేసుకుని కోరమ్ బెల్ అయినప్పుడు ఇక్కడ కూర్చోవాలి. అసలు ఇది ఏమిటి? నేను 1967 నుండి 1972 వరకు ఇండిపెండెంట్ శాసనసభ్యుడిగా ఉన్నాను. అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నది. ప్రతిరోజు మాట్లాడే అవకాశం ఉండేది. అసెంబ్లీ డిబేట్స్ జరిగేటప్పుడు చాలా సార్లు పాల్గొన్నాను. ప్రస్తుతం ఈ విషయంలో ముఖ్యమంత్రిని అడుగుదామనే ఆలోచనతో ఉన్నాను. ఏదయినా చిన్న పార్టీ అయితే అక్కడ వారితో కూర్చుంటే మాకు ఏదయినా మాట్లాడే అవకాశం

5.40 సా.

వస్తుంది. ఎందుకు మాకు దామాషా ప్రకారం అవకాశం ఇవ్వరు. మాట్లాడిన వారికే మళ్లీ మాట్లాడడానికి అవకాశం మీరు ఇస్తారు. అధ్యక్షా, శాసనసభలో అన్ని పద్దులపైన చర్చలు జరుగుతూ ఉంటే మేము వింటూ వచ్చాము. ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెసు పార్టీ వారు కనీసం ఒకటి రెండు విషయాలపైనైనా సంతోషం ప్రకటించలేదు. దానికి నేను విచారిస్తున్నాను. నేను మనస్ఫూర్తిగా 'శ్రమదాన కార్యక్రమాన్ని', 'ప్రజల వద్దకు పాలన' కార్యక్రమాన్ని బలపరుస్తారని ఆశించాను. మిత్రపక్షాల వారు సంతోషం వెలిబుచ్చారు. కానీ కాంగ్రెసు పక్షం వారు ఎందుకు విమర్శించారో నాకు అర్థం కావడంలేదు. శ్రమదాన కార్యక్రమం అన్నది చంద్రబాబునాయుడు పెట్టింది కాదు. 1957వ సంవత్సరంలో పండిత జవహర్‌లాల్ నెహ్రూ గారు ఉన్నపుడు ఎస్.కె.డె గారు కమ్యూనిటీ డెవలప్‌మెంట్ మంత్రిగా కేంద్రములో ఉన్నపుడు బ్లాకులు ఏర్పడినప్పుడు రాష్ట్రంలో పీపుల్స్ కాంట్రిబ్యూషన్ చేపట్టిన దానిపైన గ్రామాభివృద్ధి కార్యక్రమాలు అమలులో పెట్టారు. 1958లో జవహర్‌లాల్ నెహ్రూ మొట్టమొదటిసారిగా షాద్‌నగర్‌లో పంచాయితీ సమితి ప్రారంభించేప్పుడు ప్రకటించారు. 1959నుంచి మాబోటి వారము సమితి ప్రసిడెంట్‌గా ఉన్నప్పుడు ప్రజల సహకారం అని చెప్పి ప్రజలు సగం ఇవ్వాలి. మిగతా సగం ప్రభుత్వం ఇస్తుందన్నారు. అది రోడ్లు కానీయండి. బావులు కానీయండి లేక పాఠశాల భవనాలు కానీయండి ఇస్తూ వచ్చారు. తరువాత మళ్లీ సగం ప్రజలు ఇవ్వలేరని $^{1}/_{3}$ అయినా ఇవ్వండని ఆదేశించారు. తరువాత కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. మరలా కొంత కాలం అయిన తరువాత డా. ఎం. చెన్నారెడ్డిగారు పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్నపుడు నాల్గవ భాగమైనా ప్రజల సహాయం ఉండాలని రూల్స్ పెట్టారు. ఆ విధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. అవి పోయాయి, ఇవి పోయాయి ప్రభుత్వమే పూర్తిగా భరించాలన్న కాలం నేడు వచ్చింది. అందువల్లనే శ్రీ చంద్రబాబు నాయుడుగారు మెనుకటి పథకమే తీసి ఇప్పుడు 'శ్రమదానము' పేరుతో ఈ కార్యక్రమాన్ని పెట్టారు. కానీ దీనిని కూడా వారు విమర్శించడం నాకు చాలా బాధగా ఉంది. మీకందరకు తెలుసు ఒక ఊళ్లో డ్రింకింగ్ వాటర్‌కి బోర్ వేస్తే 28వేల రూపాయలు ఖర్చవుతుంది. ఆ బోర్‌కి స్లాబ్‌కాం కడుతున్నారు.

అది కొన్ని మాసాలకు పనికి రాకుండా పోతోంది. ఆ ప్లాట్‌ఫాంని తిరిగి కట్టించాలని ప్రజలు ఎం.ఎల్.ఏలను అడుగుతున్నారు. ఇటువంటి వైనా శ్రమదానంతో చేసుకొంటే బాగుంటుందనిచెప్పి ఈ కార్యక్రమం చేపట్టారు. మీరు సగం ప్రభుత్వం సగమని చెపుతే దానినీ విమర్శిస్తూ పోతే ఎట్లా? అని బాధపడుతున్నాను. ప్రజలవద్దకు పాలన అన్నది భారతదేశంలో ఎక్కడా ఏ రాష్ట్రంలో చేయని పథకం మనం చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఐ.ఎ.ఎస్. ఆఫీసర్స్ కూడా పాల్గొంటున్నారని విమర్శిస్తున్నారు. కానీ ఈ కార్యక్రమంలో 14, 15 శాఖలకు సంబంధించిన అధికారులందరూ ప్రతిగ్రామానికి వెళ్లి అక్కడ ఆ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. అధికారులందరూ గ్రామాలకు వెళ్లడం అన్నది నా హయాంలో చూడలేదు. ఎన్నడూ ఏ ప్రభుత్వం చేయలేదు. యంత్రాంగం అంతా కదిలిపోతోంది. గ్రామాలలోని ప్రజల యొక్క అవసరాలను తెలుసుకొంటున్నారు. దీనివల్ల ప్రజలలో ఒక విధమైన చైతన్యం వచ్చింది. ఫారెస్ట్ వారు, పోలీసు వారు, రెవిన్యూ వారు, ఇరిగేషన్ శాఖ వారు, అగ్రికల్చర్ శాఖ వారు వస్తున్నారు. గ్రామస్థులు వారి యొక్క సలహాలను తీసుకొని వారి వారి కోర్కెలను సాధించుకొంటున్నారు. ఈ చైతన్యం ప్రజల వద్దకు పాలన ద్వారానే వచ్చిందని చెపుతున్నాను. అందరూ ఈరెండు కార్యక్రమాలను సమర్థించాలని మీ ద్వారా కోరుతున్నాను.

ముఖ్యమంత్రిగారు చాలా గడ్డు కాలంలో 9 గంటల విద్యుత్ సరఫరా చేసి పంటలు సక్రమంగా వచ్చే విధంగా చేశారు. ఇప్పుడు నీరువచ్చింది బాధలేదు. నేనుకూడా వ్యవసాయం పైనే ఆధారపడిన వ్యక్తిని. నా పొలానికి మూడు మోటర్స్ పెట్టి నీరు పారించుకొంటున్నాను. ఇప్పుడు విద్యుచ్ఛక్తి రేటు కొంచెం పెంచారనే విషయమై ఏ విద్యుత్ వాడకందారు బాధపడడంలేదు. మేముకోరుతోంది ఏమంటే సక్రమంగా విద్యుత్ సరఫరా కావాలని. దానికి సహకరించండని ప్రభుత్వాన్ని అడుగుతున్నాము. దానికి ముఖ్యమంత్రిగారు చూస్తున్నారు. విద్యుత్ ఛార్జీలు ఏదో ఎక్కువగా పెంచారని నేను అనుకోవడంలేదు. వెస్ట్‌గోదావరి పరిస్థితి ఏమిటో నాకు తెలియదు కానీ, రాయలసీమ ప్రాంతములో ప్రకాశం జిల్లాలో ఉన్న మార్కాపురం డివిజన్‌కి సంబంధించినంతవరకు రైతులు దీనిని అంతగా పట్టించుకోవడం లేదు అని తెలియజేస్తున్నాను.

పబ్లిక్ వర్క్స్‌పైన నిన్న ముఖ్యమంత్రి గారు ఇచ్చిన స్టేట్‌మెంట్ విషయమై నేను అభినందిస్తున్నాను. మనం సాంక్షన్ చేసే డబ్బు సగభాగం కాంట్రాక్టర్ల చేతుల్లోకి, ఇంజనీర్ల చేతుల్లోకి పోతోంది. దీనిని మరమ్మత్తు చేయడానికి ముఖ్యమంత్రిగారు పూనుకున్నారు. నిన్న వారి స్టేట్‌మెంట్ కాకుండా నేడు కె. శివప్రసాద్‌రావుగారుకూడా స్టేట్‌మెంట్ ఇచ్చారు. దీనిని సక్రమంగా అమలు పరిచే విధంగా ప్రతి వంద రూపాయలు ఏ పనికి సాంక్షన్ చేయబడిందో ఆ పనికే వెచ్చించేట్లు దానికే వాడుకోవాలనే విధంగా చూసేట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ విధంగా చేస్తే డబ్బు దుర్వినియోగం కాకుండా అరికట్టడానికి వీలు ఉంటుందని నా అభిప్రాయం.

అధ్యక్షా, కిలో రెండురూపాయల బియ్యం పథకాన్ని శ్రీ ఎన్.టి.

రామారావుగారు 1983లో ప్రారంభించారు. నేడు దీనిని రు. 3.50లు చేయడంవల్ల ఎవరూ బాధపడడంలేదు. 1983లో కార్డులు పొందడానికి అర్హులై ఉన్నవారు ఈ 13, 14 సంవత్సరాలలో కొంత మంది అనర్హులుగా అయినారు. కారణమేమంటే ఆనాడు వారు చాలా బీదగా ఉండవచ్చు. నేడు ఆ కుటుంబాలకు ఉద్యోగాలు వచ్చి ఉంటాయి. లేక వేరే రకంగా మంచి స్థాయికి వచ్చి ఉంటారు. నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేదేమంటే మొత్తం ఉన్న కార్డులన్నిటిని విత్‌డ్రా చేసుకోండి. విత్‌డ్రా చేసుకొని నెల లోపు అర్హులైన వారిని ఎన్యుమరేట్ చేసి అర్హులైన వారికి ఇవ్వండి. మేము గ్రామాలలోకి వెళ్లి చూస్తే చినిగిపోయిన బట్టలు తొడుక్కుని అడుక్కుతినే వారికి కార్డులు ఇప్పించలేకపుతున్నాము. కొంత మంది ఉద్యోగస్థులు బినామీ పేర్లతో, టీచర్ల భార్యల పేర్లతో ఉద్యోగస్థులు తీసుకొన్న కార్డులు ఉన్నాయి.

నేను ప్రభుత్వానికి సీరియస్‌గా విజ్ఞప్తి చేసేదేమంటే కిలో బియ్యం రు. 3.50లకి పెంచడం తగ్గించడం అనేది కాదు. కానీ గ్రామాలకు వెళితే 13,14 సంవత్సరాల నుంచి కార్డులను పెచ్చించుకొంటూనే పోతున్నారు కానీ తీసివేయలేదు.

బెల్...బెల్.

బెల్ కొట్టారు నేను కూర్చొంటున్నాను.

చైర్మన్ :- నేను ఒకసారి బెల్ కొడితే మీరు మాట్లాడేది కాన్‌క్లూడ్ చేసుకొంటారని అలా కొడతాము. అంతేకానీ...

శ్రీ చప్పిడి వెంగయ్య :- అందరికీ 20ని. 30ని. మాట్లాడడానికి ఇస్తారు. సంత్సరానికి ఒకసారి కూడా మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వరా? మా పరిస్థితి ఎట్లా ఉందంటే ఈయనని మాట్లాడనీయమని మావాళ్లెవరూ అడగరు. కాని అక్కడ బెల్లు కొడితే వాళ్లు ఒప్పుకోరు. నేను గమనిస్తూ వున్నాను. అధ్యక్షా, మీకు తెలుసు. కార్డులు పంపకం చేస్తూ పోయారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం నూటికి 50 బోగస్ కార్డులున్నాయి. ఇవాళ డీలరుషిప్పులకు విపరీతమైన డిమాండుంది. ఒక్కొక్క డీలరు షిప్పు కోసం రాజకీయ వత్తిడులు తెస్తున్నారు. ఫెరుడైస్ షాప్పు మీద నెలకు రు. 10 వేల నుంచి రూ. 20వేల వరకూ సంపాదిస్తున్నారు. ఒకానొకప్పుడు ఎన్‌టిరామారావుగారు ప్రవేశపెట్టినపుడు ఈ డీలర్లు ఖాళీ గోతాములు మిగులుతున్నదని, ఆదాయం లేదని చెప్పేవారు. ఇప్పుడు డీలరుషిప్పు తొలగిస్తే వత్తిడి తెస్తున్నారు. బోగసుకార్డులు తీసివేయడం ప్రభుత్వ బాధ్యత. Please withdraw all the cards from the dealers and reenumerate.

5.50 ప.

అర్హులైవారికి ఎమ్మెల్యేల జోక్యం అవసరం లేదు. Let the RDO or MRO take the responsibility of enumerating the actual and deserving persons and give cards. ఆ విధంగా చేయాలని డీలరుషిప్పు గురించి చెబుతున్నాను. ఇక మద్యపాన నిషేధం గురించి. ఇది విఫలం అవుతోందని చెబుతున్నారు. కాని దీనికి మార్గం? మునుపూ చెప్పాను, యిప్పుడూ చెబుతున్నాను. మన శాసన సభ్యులపైన

కూడా దీనిని జయప్రదం చేయాల్సిన బాధ్యత వుంది. కాని యిక్కడ కూర్చుని ఫెయిల్ అవుతోందని అంటున్నారు. బీరు బాటిల్సు అంటున్నారు. గ్రామాలలో సరైన ప్రచారం జరగడంలేదు. నేను అభిప్రాయపడేది, మద్యపాన నిషేధం యిప్పడిది కాదు. నాకు అవకాశం యిచ్చినపుడు గతంలో చెప్పాను. గాంధీగారు కలలు గన్నారు. కాంగ్రెసు ప్రణాళికలో కూడా వుంది. 14 సూత్రాలలో మహాత్మా గాంధీ దేశ స్వరాజ్యం రాకముందు నెంబర్ వన్ - హరిజన ఉద్ధరణ, నెంబర్ 2. మద్యపాన నిషేధం. 3. ఖద్దరు ధారణ 4. విదేశవస్త్రాల బహిష్కరణ. కాని అపుడు జయప్రదం కాలేదు. ఎన్.టి. రామారావుగారు ప్రవేశపెడితే సంపూర్ణ మద్యనిషేధం జయప్రదం చేసి, బీద కుటుంబాలను ఆదుకోవాలని అంటే, మన శాసన సభ్యులం పూనుకోవాలి. నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది జయప్రదం కాలేదని విమర్శించడం కాదు. మనం మంచిది అనుకొన్నపుడు అది జయప్రదం కావడానికి తోడ్పడాలి. ఇక నా నియోజక వర్గానికి సంబంధించి. కంభం నియోజకవర్గం ప్రకాశం జిల్లాలో వుంది. అక్కడ 10 పడకల ఆసుపత్రి లేదు మొత్తం నియోజక వర్గంలో. డిగ్రీ కాలేజీ లేదు. కనీసం బస్సు స్టేషను కూడా లేదు. ఇదీ ఆ పరిస్థితి. ముఖ్యమంత్రిగారికి, మంత్రులకు లేఖలు రాసి రాసి చేతులు అరిగిపోయాయి. వారి నుంచి సమాధానం లేదు. మీ ద్వారా ఆర్థిక శాఖామంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. దీనిని గురించి చూడాలి. అట్లాగే రెండవది, ప్రకాశం జిల్లాలో 26 హైస్కూల్సు ఉన్నాయి. అవి ఎయిడ్ రాని హైస్కూల్సు. నేను కొంత కాలం జడ్.పి.ఛైర్మన్‌గా ఉన్నపుడు 1985-86లో హైస్కూల్స్ శాంక్షను చేశాము. పదేళ్లు అయింది. పదేళ్ల వయసువచ్చినప్పటికీ ఎయిడ్ కోసం అవి ఎడ్మిట్ కాలేదు. బేసిగ్ ఏమని వుందంటే, బోయిస్ హైస్కూలు అయితే 5 ఏళ్లు, గరల్స్ హైస్కూలు అయితే 3 ఏళ్లు, ఎయిడ్ కొరకు ఎడ్మిట్ చేయాలని వుంది. ఇది ఎందుకు అమలు జరగడంలేదు? వాళ్లు అడుగుతున్నారు. మీరు జడ్పి ఛైర్మన్‌గా వున్నప్పుడు హైస్కూల్సు యిచ్చావు. ఇపుడా స్కూల్సు మూసివేయడానికి కూడా కార్యక్రమం చేయమని అడిగే స్థితిలోకి వచ్చింది. ఒక్క ప్రకాశం జిల్లాయే కాదు. 10 సంవత్సరాల క్రితం ప్రారంభించిన హైస్కూల్సు అన్నింటికీ అవిధంగా ఎయిడ్ యివ్వాలని, దయచేసి అవిధంగా చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరాను. వారు కూడా సానుభూతితో వున్నారు. త్వరగా చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ వున్నాను. కంభం నియోజకవర్గంలో ముగ్గురు డిఎస్పీలు, ముగ్గురు ఆర్డీవోలు, ఆరుగురు సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు వున్నారు. వాబోటి వెహికిల్సు లేవి వాళ్లకు, బస్సులలో పోయే వాళ్లకు వాళ్లను చూసే అవకాశం వుండదు. ప్రకాశం జిల్లా ఏర్పడినపుడు పారబాటున రెవిన్యూ డివిజన్లు సక్రమంగా ఏర్పాటు కాబడలేదు. వాటిని రీకానిస్టిట్యూట్ చేయాలి. జ్యూరిస్‌డిక్షను చూడాలి. జిల్లా మధ్యలో పాదిల వుంది. మాకు పోలీసు డివిజను, రెవిన్యూ డివిజను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, అసెంబ్లీ నియోజకవర్గ డెవలప్‌మెంటుఫండు తప్పకుండా రూ. 50 లక్షలు యివ్వాలని, యిప్పుడే మిత్రులు చెప్పినట్లు రు. కోటి యిస్తే మరీ మంచిది. కనీసం ఆ రూ. 50లక్షలైనా విడుదల చేస్తే అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి వీలవుతుంది.

ఇక ఎమ్మెల్యే క్వార్టర్సు విషయానికొస్తే, ఇక్కడ మేము ఉండటానికి అవకాశం కల్పించండి. రూములో వుంటేకూడా, 2 గంటలకు కూడా నిద్రపోయే అవకాశం లేకుండా వుంది. అవి సత్రాలుగా అయిపోయాయి. హైదరాబాదులో వచ్చిన వాళ్లకు రూమ్ములేకపోతే రకరకాల వారు వచ్చి వరండాలో పడుకుని, విపరీతమైన కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. అధికార పార్టీ శాసనసభ్యుడిగా చెప్పడానికి నాకు సిగ్గుగా వుంది. పోలీసులు దర్జాగా గేట్ల వద్ద వుంటారు. నన్నుకూడా ఆపి, ఎమ్మెల్యే నా కాదా అని చూస్తారు. రకరకాలైన మనుషులు వస్తున్నారు. నేను నా రూములో ప్రశాంతంగా చదువుకుని, రాసుకుని, నిద్రపోయే విధంగా మీరు ఏర్పాటు చేయండి. ఆర్థిక శాఖా మాత్యులు ఈ పోస్టల్సుకు ఆధిపత్యం వహిస్తున్నారని విన్నాం. 3 నెలల కొకసారి వచ్చి చూసే పరిస్థితి కల్పించండి. రాత్రులు బయటకు వస్తే మనుషుల మీద నడుచుకుని వెళ్లాలి. వరండాలో వారు పడుకుని వుంటారు. ఫ్యామిలీ వుండే వాళ్ల పరిస్థితి నాకు తెలియదు. నేను సింగిల్ రూములో వుంటాను. ప్రశాంతంగా మేము హైదరాబాదులో వుండేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

MS. STELLA GODFREY :- Madam, Chairperson, There are certain issues with regard to the minorities which I would like to bring to the notice of the Government.

Madam, in the schools, there is an insistence from the Government, certain percentage of minorities should be there. It is 2.6 per cent. There are so many schools and it is not easy for us to conform to the percentage specified by the Government. Further, many of the institutions are not getting the grant-in-aid. This has been the experience for quite some time and the Government has not looked into it. I would like the Minister to look into it. In Ramanthapur, there is one Christ King School. This particular school was started by the Catholic Community for the S.Cs and S.Ts living in that area. When it was started about 23 years back, there were only these people living in that area. The school has been started by the Catholic missionaries. The recognition and grant-in-aid has been given only upto 7th standard. After 7th standard, where do these children go? After 7th standard, the expenses have got to be borne by the school. This is a free school. It is run for the purpose of giving education to the unfortunate under-privileged children living in that area. I request the Hon. Minister to consider this. The last grant-in-aid was given in 1985 and there is no review of the matter afterwards. From 7th to 10th class, there is no grant given to this school. The children in the school have not been given books. We have actual proof for this. Books have to be supplied by the Government. There no books for the 1st standard. In the 8th standard, only 25 per cent of the children have got books.

Madam, I once again request the Government to reconsider this

minority percentage in our schools. The condition is that the minority schools must have certain percentage of christian minorities. Since we are pioneers in the field of education in the country, I request the Government to reconsider this.

Another issue which I would like to bring to the notice of the Government is with regard to the St. Alphansis Society, Uppal. It is a Christian minority society. This society has B.Ed. training college for minorities. It is the second institution in the Hyderabad City. There was some problem in the Committee. Without any consideration, Government has withdrawn minority certificate of this institution. It continues as a B.Ed. College, but the problem is that minorities will be deprived of admission in this college and they will forego at least 40 per cent of the seats which are being given to the minorities. This is going to be a problem. I appeal to the Government to look into the matter and expedite since admissions have already started. If it is delayed, these students will be deprived of admission in the B.Ed. college. Thanking you.

6.00 సా. శ్రీ ఎం. శేషగిరిరావు (బాపట్ల) :- అధ్యక్షా, చాలా సలహాలు ఇద్దామని అనుకొన్నాను. కాని టైములేదు అంటున్నారు. కాబట్టి ఒక కథ రూపంలో సలహాలు ఇస్తాను. వెనుకటి రోజుల్లో ప్రజలు ఎన్నుకొన్న రాజులు లేరుకాని మహారాజులు ఉండేవారు. ఆ మహారాజుగారు చాలా తెలివిగలవాడు. బుద్ధిమంతుడు, ఏకపత్నీవ్రతుడు, అన్ని లక్షణాలున్నాయి కాని ఖజానా ఖాళీ అయినది. ఖజానా ఖాళీ అయితే మంత్రిగారు వచ్చి అయ్యా ఖజానా ఖాళీ అయింది గత్యంతరం లేదు పన్నులు వేయాలి ఇంకో మార్గం లేదు అని ఆన్నారు. అయితే ఆ రోజుల్లో మహాఋషులు ఉండేవారు. ఆయనకు అనుమానం వచ్చింది మంత్రిగారు అసలు విషయం చెబుతున్నారా లేదా అని అప్పుడు ఆ మహాఋషి చెబుతారు. ''పన్నులు వేయకుండా ప్రభుత్వం ఎలా నడుస్తుంద''ని. ఇక్కడ చాలా మంది సభ్యులు చెబుతారు. మీకు పిచ్చా, ఛాదస్తమా అనేటటువంటిది అన్నీ పార్టీలలో ఉన్నటువంటి మీమాంస. పన్నులు వేయడం చేతకాని వాడుచేసే పని తప్ప చేతనైనటువంటివారు ఎవరూ పన్నులు వేయరు అవి ఆ మహాఋషి చెబితే ఆయనకు ఆశ్చర్యం వేస్తుంది. అయ్యా పన్నులు వేయకుండా రాజ్యం ఎలా ఏలుతారు అని అడిగితే ఆ ఋషి ఏమి చెబుతాడు అంటే నీవు చాలా పండితుడవు ప్రజలంతా నిన్ను చాలా కొలుమకొంటున్నారు. పన్నులువేస్తే నీ పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోమని చెబుతారు. ఎలా రాజ్యం నడిచేది అంటే సంపద అంతా కొండల్లో ఉంది గుట్టల్లో ఉంది సముద్రాలలో ఉంది. ఇవి అన్నీ నీ తెలివితేటలు ఉపయోగించి బయటకు తీసి పన్నులు వేయకుండా ప్రజారంజకంగా ఉండమని సలహా ఇచ్చారు. ఈ పన్నులు అన్నీ కూడా శ్రమ జీవుల మీద పడుతున్నాయి. పన్నులు చెల్లించగల్గిన వారి మీద పన్నులు వేయవల్సిందే తప్ప చెల్లించని వారి దగ్గర ఎలా సాధ్యమవుతుంది. నీటి పన్ను

70కోట్ల రూపాయల కలెక్షన్ చేయడానికి ఎంత మిషనరీ పనిచేస్తుంది? కనీసం 50 శాతం కూడా కలక్షన్‌చేయలేదు. ఇప్పుడు అదనంగా 120 కోట్ల రూపాయలు యాడ్ చేస్తే కలెక్షన్ చేయడానికి ఎవరి వల్ల సాధ్యమవుతుంది. కోటి 50 లక్షల మంది దగ్గర కలెక్షన్ చేయాలి. ఇది జరిగే పని కాదు. ఇవాళ ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టు ప్రకారం 40శాతం మంది ఉద్యోగస్థులకు కూర్చోపెట్టి జీతాలు ఇస్తున్నది. ఏ ప్రభుత్వ పార్టీ అయినా సరే ఎందుకు భయపడుతున్నారు? 40 శాతం మంది ఉద్యోగస్థులకు జీతాలు ఇవ్వడానికి రైతులు పన్నులు కట్టాలా? ఏ యూనివర్శిటి కాలేజి అయినా 180 రోజులు పనిచేయాలి. ఒక లెక్చరరు ఎన్ని రోజులు పనిచేస్తున్నాడు అంటే 15 రోజులు క్యాజువల్ లీవ్, 7 రోజులు స్పెషల్ క్యాజువల్ లీవ్, 5 రోజులు ఎర్న్‌డ్‌లీవు, 10 రోజులు మెడికల్ లీవు. కాలేజీలలో అడ్మిషన్సు చేసుకోవాలంటే 35 రోజులు పడుతుంది. ఆ 35 రోజులు కూడా లెక్చరర్సు ఖాళీగా ఉంటారు. పరీక్షల గురించి 30 రోజులు ప్రిపరేషన్ హాలీడేస్. వర్షాలు విపరీతంగా పడితేనో, ఒక నాయకుడు చనిపోతేనో మళ్ళీ సెలవులు వస్తాయి. మొత్తం లెక్కవేస్తే 90 రోజులు కూడా కాలేజీ నడవడం లేదు. ఉదాహరణ ఒకటి చెబుతాను. మా చీరాలలో ఒక కాలేజీ ఉన్నది ఆ కాలేజీలో 7 సెక్షన్సు ఉంటే ఒక సెక్షన్‌లో పిల్లలు కూడా లేరు. మొత్తం 7 సెక్షన్సు వాళ్లకే జీతాలు ఇస్తున్నారు ఎడ్యుకేషన్ మీద 2100 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. వీరిని తీసివేయమని నేను చెప్పడం లేదు. లెక్చరర్‌కు కూర్చోపెట్టి జీతాలు ఇచ్చే బదులు చాలా కాలేజీలు ఉన్నాయి వాళ్లని మార్చడంలో తప్పులేదు. వాళ్లకి ఏమైనా ఇన్సెంటివిస్ ఇవ్వాలంటే ఇవ్వండి. 6 పాయింటు ఫార్మాలా అడ్డు వస్తుందని అంటున్నారు. అసెంబ్లీకి హక్కులేదు. పార్లమెంటుకు హక్కు లేదు. ప్రెసిడెంటు దగ్గర ఉన్నది. ఈ రోజు వరకు బిల్ పావర్టీ లైన క్రింద ఉన్న వాళ్లు 35 లక్షల మంది ఉన్నారు. అనవసరంగా కార్డులు పెంచుకుంటూ వెళ్లారు. డీలర్సు దగ్గర కార్డులు ఉన్నాయి. ఎవరైతే ఎలిజిబులిటి ఉన్నారో వారికి ఇస్తే మీరు ఒక్క పైసా కూడా పెట్టుకోవలసిన అవసరం లేదు.

6.10 సా.

ఇది తెలుగు దేశం కాన్‌స్టెన్ట్. ఎవరో అడిగితే రెండు రూపాయల కిలో బియ్యం చేయలేదు రామారావుగారు, ఎవరో అడిగితే హెచ్.పీకి యూభయి చేయలేదు ఉమన. బీద, బడుగు వర్గాలకు, రైతాంగానికి, గ్రామాలలో నిత్యం బాధపడే బడుగు వర్గాల ఆఫ్‌లిఫ్ట్ కోసమే చేపినటువంటి కాన్‌స్టెన్ట్ తెలుగుదేశం కాన్‌స్టెన్ట్. ఈ కాన్‌స్టెన్ట్‌కు భంగకరం జరిగితే వచ్చే ప్రమాదాన్ని గుర్తించవలసిందిగా మనవి చేస్తూ ఆఖరుకి ఒక విషయం మాత్రం చెపుతున్నాను. ఉమాయకరమైన రైతు కూడా తాను ఎరువు వేసేటప్పుడు పాలములో ఉన్నటువంటి కలుపు తీసేసినట్లుగా వేస్టేపుల్ ఎక్స్‌పెండీచర్ ఎక్కడ ఉందో ముందు బయటకు తీయండి, అవసరం అయితే ఫన్నులు వేయండి. మీరు ఈవిధంగా పెంచుకుంటూ పోతే చాలా ప్రమాదం ఉంది. ఫైనల్‌గా ఈ బడ్జెట్‌లో ఒక ప్రమాదం కూడా ఉంది. అది ఏమిటంటే మళ్ళీ కొత్త పే రివిజన్ రాబోతూ ఉంది, మూడు నాలుగు టైమ్స్ పెరగబోతూ ఉంది. ఇప్పటికి కూడా మనకు వచ్చేటటువంటి ఆదాయం 80 శాతం ఎస్టాబ్లిష్‌మెంట్‌కే పోతున్నదని

చెప్పుకుంటూ మళ్లీ రేప్పొద్దున్న మూడు నాలుగు టైమ్స్ పెరిగేటటువంటి పేస్కేల్స్ ఇంప్లిమెంట్ చేయవలసిన పరిస్థితి వస్తోంది. వారు చేయవలసిందే, నేను కాదనడంలేదు. కాని వేస్టేపుల్ ఎక్స్‌పెండిచర్, కూర్చోపెట్టి జీతాలు ఇవ్వకుండా ఈ రాష్ట్రములో ఉన్నటువంటి ఆదాయాన్ని సద్వినియోగం చేయడానికి ఇండాక కథ చెప్పినట్లుగా మహామేధావులు అంతా ఉన్నారు, వారందరూ దీని మీద కాన్‌సెన్‌ట్రేట్ చేయాలి. అధికారం మనకు శాశ్వతం కాదు. ధైర్యముగా చేయండి. ధైర్యముగా చేసి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలిగితే - ఉద్యోగస్థులు, కావాలంటే అపోజిషన్ పార్టీల వారినికూడా పిలిచి కూర్చోపెట్టి వారితో కమిట్ చేయించండి. మరి దీనికి సొల్యూషన్ చూసి ఇక గత్యంతరం లేని పరిస్థితిలో పన్నులు వేస్తాము తప్ప మామూలుగా పన్నులు వేయడం అనేది సరయినటువంటి పద్ధతి కాదని మనవిచేస్తూనాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. బ్రహ్మయ్య (రాజంపేట) :- నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఇంటికి వెళ్లి మా ఆవిడకు నేను కూడా చెప్పుకొనే దానికి బాగుంటుంది వెంగయ్యగారు అన్నట్లు. రెండు విషయాలు చెప్పి నేను ముగిస్తాను. మీ ద్వారా ద్రవ్య వినియోగ బిల్లు సందర్భముగా రు. 3,000కోట్ల ఖర్చుకు తగినట్లుగా వ్యవహార భారం దాదాపు 70శాతం నుంచి 80శాతం పెడితే మిగిలినటువంటి ద్రవ్యాన్ని ఏవిధంగా ఖర్చు చేస్తున్నారు అవేదానికి దేనికి ఏవిధంగా ప్రయారిటీ ఇచ్చారో పూర్తి వివరాలు నేను చదవలేకపోయాను. కొన్ని విషయాలు చూస్తే ఉదాహరణకు ఇప్పుడు ముఖ్యంగా మన రాష్ట్రములో వ్యవసాయం, నీరు- నా అభిప్రాయం ప్రకారం నిరుద్యోగ నిర్మూలన అనే జాడ్యాన్ని తొలగించే దానికోసం కొత్తగా పరిశ్రమలను ఆకర్షించేందుకు ప్రయత్నం చేస్తే కొంతవరకు సమతుల్యమవుతుందని మీ ద్వారా తెలియజేస్తూ ఉదాహరణకు తెలుగు గంగకు రు. 100 కోట్లు కేటాయించారు. తెలుగు గంగలో అంతర్భాగమైన సోమశిల ప్రాంతము ఈరోజు మన ముఖ్యమంత్రిగారు కూడా మద్రాసుకు 3 టిఎమ్‌సి నీళ్లు విడుదల చేసే దానికి వెళ్లడం మనకు తెలిసిన విషయమే. ఇప్పుడు ప్రయారిటీ కోసం అంటే ప్రభుత్వ ఖజానా లోంచి ఒక రూపాయి ఖర్చు చేసేటప్పుడు వయబిలిటీని మనము చూసుకోవడం ఒక రూపాయి ఖర్చు పెడితే ఖర్చు పెట్టేటటువంటి రూపాయికి సంవత్సరంలోనో లేకపోతే ఎప్పుడు మనకు తిరిగి వయబిలిటీ వచ్చే దానికి తిరిగి వాపసు రావడం అనేదికూడా మనము ఆలోచన చేయాలి. వాపసు రావడం అనేది రైతాంగము యొక్క వ్యవసాయానికి ఉపయోగపడేటట్లుగా ఉంటుందా పెట్టిన ప్రతి రూపాయి ఖర్చు పెర్మనెంట్ ఎసెట్‌గా వస్తుందా అనే పద్ధతిలో కూడా ఆలోచన చేయవలసిన విషయం వస్తుంది. ఉదహరణకు మనము వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి సోమశిల డామ్ నిర్మించాము. డామ్ కెపాసిటీ ప్రకారం మనము 78 టిఎమ్‌సీల నీళ్లు నిల్వ చేసేటటువంటి సామర్థ్యం మనము పెట్టుకొన్నాము. కాని ఈ మధ్యన సోమశిల నీళ్లు రివర్స్ వాటర్, బ్యాక్ వాటర్ వల్ల ముఖ్యంగా కడప జిల్లాలో 17 గ్రామాలు మునక ప్రాంతాలలోకి వెళ్లాయి. కాని ఈ మునక ప్రాంతాలలోకి వచ్చేటప్పుడే

మన సామర్థ్యాన్ని కోట్ల రూపాయలు విలువచేసే పెట్టుబడి పెట్టి కట్టుకున్న సోమశిల రిజర్వాయర్ ఈరోజు 305 కాన్‌టూర్స్ వరకే నీళ్లు నిలబెట్టుకొని, భగవంతుడు అదే విధంగా మన ముఖ్యమంత్రిగారి ఆదృష్టం కొద్దీ సకాలములో వర్షం కురిసి కృష్ణాలో ఉండేటటువంటి వరదనీరు కాకుండా పెన్న, చిత్రావతి, చెయ్యేరు, మాండవ్య నదులు ఉధృతంగా ప్రవహించి 20 నుంచి 30 టిఎమ్‌సీల నీళ్లు సముద్రంలోకి కలిసిపోయాయి అక్కడి సోమశిల రిజర్వాయర్‌లోంచి. మీకు తెలియనిది కాదు. ఒక్క టి.ఎమ్.సి. నీళ్లు మనము నిల్వ ఉంచుకుంటే దాదాపు రు. 10కోట్ల వ్యవసాయోత్పత్తులను మనము నిల్వ చేసుకోవచ్చు. మనకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉండి కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి సోమశిల రిజర్వాయర్ నుంచి మనకు సామర్థ్యం ఉన్న ఒక 17 గ్రామాలకు, మునక ప్రాంతాలకు మనము కాంపన్‌సేషన్ ఇవ్వలేదని ఆ గ్రామాలోకి నీళ్లు వస్తాయనే ఉద్దేశముతో 305 కాన్‌టూర్స్ వరకే ఆ లెవెల్స్‌లో నిలిపి మిగిలిన నీచిని వేస్ట్‌గా 25 టిఎమ్‌సీల నీళ్లను మనము సముద్రంలోకి వదలుకొనేటటువంటి దుస్థితి ఉంది. ఏదయితే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉండి ఏదయితే స్వల్పముగా మనము ఖర్చు ఒక పదిహేను, ఇరవై కోట్ల నష్టపరిహారాన్ని చెల్లిస్తే అన్ని కోట్ల రూపాయలు ఆల్‌రెడీ ఇన్‌వెస్ట్ చేసిన తెలుగు గంగలో అంతర్భాగమైన సోమశిల రిజర్వాయర్‌లోను అటు కందలేరులోను, అటు నెల్లూరుజిల్లాలో లక్షలాది హెక్టార్స్ సాగు పొలానికి రెండవ పంటకు కాదు రాబోయే సంత్సరానికి కూడా ఆ 25టిఎమ్‌సీల నీళ్లు మనము నిల్వ ఉంచినట్లయితే వ్యవసాయం ఎంతో అభివృద్ధి చెంది ఉండేది. ఇది ఒక మచ్చుతునకగా ఈ విషయం చెపుతున్నాను. కాబట్టి, ఈ విషయములో ఏదయితే ప్రయారిటీ ఇచ్చి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రెడీగా ఉండి - ఇప్పుడు ఒక ప్రాజెక్టు స్టార్ట్ చేయాలంటే వందల కోట్ల రూపాయలు లేకుండా, ఇప్పుడు ఒక ప్రాజెక్టు రు. 50 కోట్లతో స్టార్ట్ చేసి మూడు నాలుగు సంవత్సరాల వరకు పూర్తి చేసుకోలేనివి కొన్ని ఉంటాయి. కొద్ది డబ్బు ఇన్‌వెస్ట్ చేస్తేనే ఆల్‌రెడీ భగవంతుని ద్వారా ఇచ్చినటువంటి సోషల్ రిసోర్సెస్ ద్వారా వచ్చే వాటర్‌ను నిల్వ చేసుకొనే దానికోసం కొన్ని అవకాశాలు ఉంటాయి. ఇంకొక ఉదాహరణ. మా నియోజక వర్గంలో ఒక చెరువు ఉంది ఒక మండలానికి అంతా. ప్రక్కన కోట్ల రూపాయలు ఖర్చు పెడితే ఒక లిఫ్ట్ ఇరిగేషన్ పథకం అది మీ దృష్టికి తెస్తున్నాను. ఎందుకంటే ఫైనాన్స్ అనేది చాలా ఇంపార్టెంట్ కాబట్టి. ఆ మండలములో చెరువు క్రింద 308 ట్రాన్స్‌ఫార్మర్స్ ఉన్నాయి. అంటే ఈ 308 ట్రాన్స్‌ఫార్మర్స్ విలువ దాదాపు రు. 1.18కోట్లు. వైర్‌తో కూడా అవుతుంది. అంటే మనము ఆ ప్రాజెక్టు ఇంప్లిమెంట్ చేస్తే ఆ ఎత్తిపోతల పథకం మూడు నెలల్లో కంప్లీట్ అవుతుంది. కాబట్టి, ఒక కోటి రూపాయలు ఖజానా నుంచి వెళ్లినప్పుడు అటు సైడ్ రు. 2కోట్ల విద్యుత్ శాఖకు ఆదాయం వస్తుంది. ఎందుకంటే అక్కడ ఉన్నటువంటి 308 ట్రాన్స్‌ఫార్మర్స్‌లో దాదాపు 7850 కనక్షన్స్ ఉన్నాయి. అంటే ఒక సైడ్ ఇన్‌వెస్ట్‌మెంట్ పెడితే మనకు రాబడి ఉంటుంది. కాబట్టి ఆ విధమైన వాటికి స్కీమ్స్ ఏ డిపార్ట్‌మెంటుకి ఆ డిపార్ట్‌మెంటుకు పంపించడం కాకుండా ముఖ్యంగా ఆర్థిక శాఖామాత్యులు పర్సనల్‌గా కూడా చూసి ఈ స్కీమ్ వయబుల్‌గా ఉంది ఇది

ఇమ్మీడియెట్‌గా సంవత్సరం లోపలో, ఆరునెలల లోపలో తిరిగి ఇన్‌డైరెక్ట్‌గా గవర్నమెంటుకి ఆదాయం ఉంది కాబట్టి అదర్ డిపార్ట్‌మెంట్స్ ఖర్చు తగ్గిస్తూ ఆలోచన చేసి దానిని చేయాలని చెపుతున్నాను. రెండవది వ్యవసాయపరంగా ఉదాహరణకు మన దగ్గర ఆర్థిక పరిస్థితులు లేనప్పుడు కొన్ని నాబార్డ్ స్కీములు, ఐడిబి స్కీములు ఆప్రూవ్ చేస్తున్నాము. ముఖ్యంగా మా కడప జిల్లాలో కోడూరు, రాజంపేట నియోజకవర్గాలలో ముష్టేరు ఐతేనేమి, చేయ్యేరు, వాగేటికోన, గండికోట అయితేనేమి ఈవిధంగా పెద్దగా గాలేరు నగరి, హంద్రి, సీవాలు కాకపోయినా కొన్నిటికి ఆల్‌రెడీ 10శాతం నుంచి 20శాతం వరకు ఒకో ప్రాజెక్టుకి ఖర్చు చేయడం అయింది. కనీసం ఐడిబి, అదే విధంగా నాబార్డ్ ఫైనాన్స్‌కి కనీసం ఆ అర్హత కలిగినట్లు 30, 35శాతం వర్క్ పూర్తి అవుతుందని వాటికి ఎలిజిబిలిటీ వస్తుంది, అటువంటి వాటినికూడా ప్రయారిటీగా తీసుకొని వాటికి నాబార్డ్ నిధులు అయితేనేమి, ఐడిబి నిధులు అయితేనేమి, వాటిని ప్రయారిటీలోకి తీసుకోవలసిన అవసరం ఎంతయినా ఉందని మీ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

మా రాజంపేట డివిజన్‌లో నాలుగు నియోజకవర్గాలు వస్తాయి. రాజంపేట హెడ్‌క్వార్టర్స్‌లో హైస్కూలు, ఇంటర్ మీడియట్ కాలేజీ ఆర్ట్స్ కాలేజీ, టెక్నికల్ కాలేజి - 1954లో కమ్మ స్కూల్ అని ఒకటి కట్టారు. ఆ స్కూల్‌లోనే మొత్తం కలిపి 2,800 విద్యార్థులు ఆరవ తరగతి నుంచి డిగ్రీ వరకు ఉన్నారు. దానికి ఒక బిల్డింగు కోసం ఎన్నో ఉత్తరాలు వ్రాశాను. ఇంతవరకు కాలేజీ బిల్డింగు సెపరేట్‌గా కావడంలేదు. ఇంకా నాలుగు నియోజకవర్గాలలోను పేద రైతుల ఆడపిల్లలు ఒక్క జూనియర్ కాలేజి లేక ఉన్న జూనియర్ కాలేజీకి నాలుగు కిలోమీటర్ల దూరం నుంచి ప్రతిరోజు నడిచిపోతూ ఉన్నారు. ఈరోజు వరకు కాలేజీలో 20, 25 కంప్లయింట్స్ ఉన్నాయి ఎఫ్‌ఐఆర్‌లో. ఏమిటి అంటే ఆడపిల్లలను ఏదో చెప పట్టి కొట్టారని వారిని హేళన చేశారని ఈవిధంగా ఈరోజు మారాజంపేట పోలీసు స్టేషన్‌లో 20, 25 కంప్లయింట్స్ ఆరు నెలల లోపల ఉన్నాయి.

6.20 సా. మొత్తం రెవెన్యూ డివిజన్‌లో బాలికలకు జూనియర్ కాలేజీలేదు, కోడూరు, రాజంపేట, అట్లాగే మంత్రిగారి నియోజకవర్గమైన బద్వేల్‌లో కూడా లేదు, కాబట్టి ఈ నియోజక వర్గాలలోని విద్యార్థినులకు ఉపయోగపడే విధంగా గవర్నమెంట్ జూనియర్ కాలేజీని ఏర్పాటు చేయాలని మనవిచేస్తూ నాకు ఈ అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి (శ్రీకాళహస్తి) :- అధ్యక్షా, ఈరోజు బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన పద్దులలోని ఫిగర్స్‌కు, రేపు ఎక్స్‌పెండిచర్ అయ్యే ఫిగర్స్‌కు సంబంధం లేకుండా ఉండే పరిస్థితులు ఉంటున్నాయి. ఇలా ఎందువల్ల చెపుతున్నానంటే అది ప్రభుత్వం కంట్రోలులో ఉండదు, ఎవరి కంట్రోలులోనూ ఉండదు. ఇది ఒక రిచువల్‌గా చేసుకోవడం తప్ప ఎవరి కంట్రోలూ లేని పరిస్థితి మనకు తెలుసు. ఇది పూర్తిగా కంట్రోలు తప్పకముందే ఏరకంగా మనం కార్యక్రమాలను చేసుకోవాలనేది పార్టీరహితంగా, రాజకీయాలకు అతీతంగా మనందరం ఆలోచించి

రాష్ట్రాభివృద్ధికి తోడ్పడవలసిన అవసరం ఉంది. అందుకు సముచితమైన సలహాలు ఇవ్వవలసిన బాధ్యత మనందరిపై ఉంది. అంతే తప్ప ముఖ్యమంత్రిగారు పనులు చేస్తుంటే ఆయనను చేయనివ్వకుండా ఆయన పెయిల్ అయిపోయారు అని వేలెత్తి చూపకుండా సహకరించాలి. ఈరోజు మన అదృష్టం ఏమిటంటే మన రాష్ట్ర శాసన సభలో ఉన్నంత ప్రశాంతంగా దేశంలో ఎక్కడా లేదు. ఈరోజున మాకు ఉన్న మెజారిటీ కావచ్చు, లేదా మిత్రపక్షాల సహకారం, అదేవిధంగా ప్రతిపక్ష పార్టీలైన బి.జె.పి., కాంగ్రెస్ పార్టీల సహకారం వల్ల ప్రశాంతమైన పరిస్థితి ఉంది. కాంగ్రెస్‌లో ఎంతో మంది అనుభవజ్ఞులైనవారు ఉన్నారు, వారిలో 50, 60 శాతం మంది ఇదివరలో మంత్రులుగా వున్నవారే కాబట్టి వాళ్లు ఎంతో రెస్పాన్సిబిలిటీ ఫీల్ అవుతున్నారు. కాకపోతే ఏదో ఒకటి మాట్లాడకపోతే, అపోజిషన్‌లో ఉన్నారు కాబట్టి దుర్యోధనుడి పాత్రను పోషించకుండా శ్రీకృష్ణరాయబారం రీతిలో పాటలు పాడితే బాగుండదు కాబట్టి అప్పుడప్పుడు తక్కువ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడే పరిస్థితి ఉంది. నిజంగా వాళ్ల మనసులో చంద్రబాబు నాయుడుగారు గట్టివాడు, పనివాడు, ఆలోచించే శక్తి ఉన్నవాడు, స్టిఫ్‌గా వుండకుండా, నేను చెప్పిందే వేదవాక్కు అనే రీతిలో వ్యవహరించకుండా ఆయనకు ఏం చెప్పినా ఓపెన్ మైండ్‌తో తీసుకొంటారనే నమ్మకం వారికి ఉంది. కాబట్టి ఈరోజు వున్న పరిస్థితులలో వి షుడ్ రెయిట్ టు ఎబౌ లెవెల్స్, ఆవిధంగా మనం ఉన్నతంగా ఆలోచించి రాష్ట్రాభివృద్ధి కొరకు తగిన సలహాలు ఇవ్వాలని మనవిచేస్తున్నాను. విద్యాసాగర్‌రావుగారు అనుభవజ్ఞులు, అడ్వకేట్. వారు మాట్లాడేటప్పుడు తమ అభిప్రాయాలను స్పష్టంగా చెపుతారు. అదేవిధంగా మేముకూడా సలహాలు ఇస్తున్నాం. గతంలో విజయభాస్కర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు నేను ప్రతిపక్షంలో ఉండి ప్రభుత్వానికి ఉపయోగపడే మంచి సలహా ఇచ్చాను. గుడ్డెద్దు చేలో పడినట్లు కాకుండా అందరం మంచి సలహాలు ఇవ్వాలి. వారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు నేను ఒక డిపార్ట్‌మెంట్‌లో 50లక్షల రూపాయలు వృధాగా పోతోందని, దానిని అరికట్టాలని సలహా ఇచ్చాను. కోడలు మొగపిల్లవాణ్ణి కంటానంటే అత్తకు సంతోషమే కదా! నేను సలహా ఇచ్చిన తరువాత ఆయన వారం రోజుల్లో అందుకు సంబంధించిన ఫైలును తనకు పంపమని సెక్రెటరీని ఆదేశించారు. ఆ తరువాత 6 వేలలకు, అంటే జూన్ 1993లో పని జరిగింది. దానిగురించి తరువాత సోషల్ వెల్ఫేర్ ఎడిషనల్ సెక్రెటరీ, మిగతావారితో డిస్కస్ చేసిన తరువాత గోపాలకృష్ణారెడ్డిగారు ఎంతో మంచి సలహా ఇచ్చారని ముఖ్యమంత్రిగారు అనడం జరిగింది. దానివల్ల కోటి రూపాయలు సేవ్ అయ్యాయి. ఆనాడు కేర్ అనే సంస్థ విశాఖపట్టణానికి సరకు పంపితే ఆ చుట్టుప్రక్కల జిల్లాలలో డిస్ట్రిబ్యూట్ చేయకుండా రాయలసీమకు, తెలంగాణాకు పంపించేవారు. అదే విధంగా తెలంగాణాలో వున్న మోడ్రన్ ఫుడ్‌ను విశాఖపట్టణంకు పంపించేశారు. ఈవిధంగా జేస్తూ ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు బ్రతికేవారు. దీనిని అరికడితే ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లకు వచ్చే కమిషన్ పోతుంది, దానివల్ల డిపార్ట్‌మెంట్‌కు కోట్లాదిరూపాయల మేరకు ప్రభుత్వానికి నష్టం వస్తోందన్న విషయం అందరికీ తెలిసినా చూస్తూ ఊరుకొనేవారు. నేను సలహా

ఇచ్చిన తరువాత వెంటనే తగిన చర్యలు తీసుకోవడంవల్ల ప్రభుత్వానికి డబ్బు ఆదా అయింది. ఇలాంటి వ్యవహారాలు అనేక చోట్ల జరుగుతున్నా అందరం కళ్లు మూసుకొని పోతున్నాం తప్పిస్తే ప్రభుత్వానికి తెలియజేయాలనే ఉద్దేశంలేదు. ఈ ప్రభుత్వం ఓపెన్ మైండ్‌తో ఉంది కాబట్టి ఇలాంటివాటిని మనందరం ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి అరికట్టవలసిన అవసరం ఉంది. ఈనాడు కేర్ అనే సంస్థకు వైజాగ్‌లో గోడౌన్స్ ఉన్నాయి, దానికి ఎస్.టి.సి. క్లియరింగ్ అండ్ ఫార్వర్డింగ్ ఏజెన్సీగా ఉంది. కేర్ సంస్థవారు ఉచితంగా సరకు ఇచ్చి అయ్యా, మేము ఉచితంగా సరకు ఇస్తున్నాం, దానిని చిల్డ్రన్‌కు అందేట్టుగా మీరు పంపగలిగితే చాలా అని వారు అంటుంటే అందుకోసం ఎస్.టి.సి. వారు ఉద్యోగుల్ని పెట్టి కోట్ల రూపాయలు జీతాలు ఇస్తున్నారు. ఆ ఏజెన్సీని తీసివేయండి, దానిని తీసివేస్తే ఎస్.టి.సి. ఉండదు. ఇదీ పరిస్థితి. అందువల్ల ఇలాంటివాటిని గమనించండి. ఈనాడు కరప్షన్‌గురించి మాట్లాడుతూ రాజకీయంగా బురద చల్లడానికి ఉపయోగించుకొంటున్నాం తప్ప ఎక్కడ ఏం జరుగుతోందో సీరియస్‌గా ఆలోచించడంలేదు. ఈరోజున ముఖ్య మంత్రిగారు ఎంతో ఆవేదనతో, ఆవేశంతో మాట్లాడారు. ఈరోజున మనం బయటకు పోతే ఎవరయ్యా నువ్వు అని అడిగితే నేను వ్యవసాయదారుడిని అని చెప్పుకొంటే గౌరవప్రదంగా ఉంటోంది తప్ప నేను ఎం.ఎల్.ఏను అని చెపితే వారి మనసులో ఉన్న భావమే మారిపోయే పరిస్థితి ఉంది కాబట్టి కరప్షన్‌పై శంఖారావం ఈ అసెంబ్లీనుంచే మొదలుపెట్టాలని మనవి చేస్తున్నాను. మొత్తం కరప్షన్ అనేదే లేకుండా చేయాలనేది పూలిష్? ఆ పని చేయలేం, కాని కరప్షన్‌ను ఎంతవరకు మినిమైజ్ చేయాలో ఆలోచించాలని మనవిచేస్తున్నాను. దానికి కొంతవరకు కంప్యూటర్స్‌ను ప్రవేశపెట్టడం అన్నది ఆన్సర్‌గా ఉంది. ఎందుకంటే ఈరోజున పరిస్థితి చూస్తే ఏవో లెక్కలు అంటారు, హెడ్ ఆఫ్ ఎకౌంట్ అంటారు, ఏదో ఏనుగు తోక పట్టుకొని మాట్లాడడమే తప్ప ఒక అస్థవ్యస్థ పరిస్థితి ఉండి ఫండ్స్ ఏవిధంగా పోతున్నాయో ఆ పరమాత్ముడికే ఎరుక. రేపు పే రివిజన్ కూడా జరగబోతోంది, ఇప్పటికే ప్రభుత్వంపై ఎంతో భారం ఉంది. ఈరోజున ప్రభుత్వాలు మారినప్పుడల్లా పాలసీలు మారుతుంటాయి. అదేరకంగా కాలానుగుణంగా అవసరాలు కూడా మారుతుంటాయి. ఈరోజున ముఖ్యమంత్రిగారు $7^{1}/_{2}$ లక్షల ఇళ్లు కట్టిస్తామన్నారు. అయితే అందుకు ఇప్పుడువున్న స్టాఫ్ సరిపోదు, అందువల్ల కొత్తగా స్టాఫ్‌ను రిక్రూట్‌మెంట్ చేసుకోవాలని వర్క్స్ అంతా ధర్నాచేయడానికి హైదరాబాదుకు రావడం జరిగింది. ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి గంగోపాధ్యాయ ఇచ్చిన రిపోర్టు ఉంది. ఇరిగేషన్ ప్రాజెక్టులలో వర్క్స్‌ను కూర్చోబెట్టి కొన్ని వందల కోట్ల రూపాయలు జీతాలు ఇస్తున్నారు. నేను ముఖ్యమంత్రిగారికి కూడా ఈ విషయమై చెప్పడం జరిగింది. ఒకవైపు రైతులనుంచి సెస్‌ను వసూలుచేస్తున్నాం, అదేవిధంగా కాలువలను మీరే త్రవ్వుకోండి అని చెపుతున్నాం. అలాంటప్పుడు ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లోని ఇంజనీర్లకు, సిబ్బందికి కూర్చోబెట్టి ఎందుకు జీతాలు ఇవ్వడం అని అడగడం జరిగింది. కాబట్టి ఇలాంటివాటి గురించి ఆలోచించడం మనందరి బాధ్యత,

మనం గట్టిగా మాట్లాడినంత మాత్రాన ముఖ్యమంత్రిగారిని విమర్శించినట్టుకాదు, ప్రభుత్వాన్ని విమర్శించినట్టుకాదు, పైగా ప్రభుత్వానికి మేలుచేసినవాళ్లమే అవుతామని మనవిచేస్తున్నాను. చెన్నారెడ్డిగారు వున్నప్పుడు కన్‌స్ట్రక్షన్ కార్పోరేషన్‌ను ఏర్పాటుచేశారు, ఆ తరువాత దానిని వైండప్ చేయడం జరిగింది, అయితే అందులోని ఎంప్లాయీస్ కోర్టుకు వెళ్లి ఆర్డర్ తెచ్చుకొంటే వారిని కూర్చోబెట్టి జీతాలు ఇస్తున్నారు. ఇప్పుడు ప్రభుత్వం $7^1/_2$ లక్షల ఇళ్లు నిర్మిస్తామంటోంది కాబట్టి వాళ్ల సర్వీసెస్‌ను ఉపయోగించుకోవాలని మనవిచేస్తున్నాను. ఇకపోతే ఈనాడు అందరూ రైతులగురించి మాట్లాడుతున్నారు. రైతులకు కాస్తో కూస్తో ఈ ప్రభుత్వంమీద నమ్మకం ఉంది. అయితే దీనిని ఎట్లా రేపాలి, ఎట్లా ఉపయోగించుకోవాలని శతవిధాలా ప్రయత్నం చేశారు. ఏవిధంగా బై ఎలక్షన్స్‌లో లబ్దిపొందాలనే విధంగా ఆలచోన చేసి మొసలి కన్నీరు కార్చారు. ముఖ్యమంత్రిగారు అనేకసార్లు ఓపెన్‌గా చెప్పడం జరిగింది, ఇల్లీగల్ కనక్షన్స్ రెగ్యులరైజేషన్ కోసం 3½ వేలు కట్టవలసివుంటే 2వేలు చేశారు, అదికూడా కాదు అని అంటే తరువాత వెయ్యి రూపాయలకు ఒప్పుకొన్నారు. ఈ డబ్బును కట్టడానికి రెండు నెలల టైం ఉంటే రాఘవరెడ్డిగారు అడిగితే 6 నెలలకు కూడా ఒప్పుకున్నారు. మనం ఏది అడిగినా ముఖ్యమంత్రిగారు కాదు అనే పరిస్థితిలో లేరు. పది మందికి ఉపయోగపడే పని, తనకు మంచి పేరు తెచ్చే కార్యక్రమాన్ని చేయాలన్న తపన ఆయనకు కాకుండా మనకు ఉంటుందా చెప్పండి. పన్నులు వేయడమంటే అదేం సంతోషకరమైన విషయంకాదు. పన్నుల్ని తప్పనిసరి పరిస్థితులలో బాధపడుతున్నా వేయడం జరిగింది. పన్నులు వేసేది దేనికోసం? రాష్ట్రాభివృద్ధి కొరకు తప్పనిసరి పరిస్థితులలో పన్నులు వేయవలసి వస్తుంది కాబట్టి దీనిని రాజకీయం చేసే పద్ధతి మంచిదికాదు. తప్పనిసరి పరిస్థితుల్లో ఇలా చెయవలసివస్తోంది తప్ప పన్నులు వేయడంవల్ల మాకు చెడ్డపేరు వస్తే మాకు సంతోషమా? సంతోషంగా వేసే పన్నులా ఇవి? మీకు తెలుసు, వరల్డ్ బ్యాంక్ ఇరిగేషన్ ప్రాజెక్టుల కొరకు ఇవ్వవలసిన డబ్బు 4500కోట్లు పెండింగులో పెడితే రైతులు కాలువలను కూడా త్రవ్వుకొనేందుకు డబ్బులు లేకపోతే మిగతా రాష్ట్రాలలో కూడా ఈవిధంగా వాటర్ సెస్‌ను పెంచడం జరిగింది. మిగతా రాష్ట్రాలలో ఏవిధంగా జరుగుతున్నదీ మనకు అనవసరం. ముఖ్యమంత్రిగారికి మేము కూడా చెప్పాము. మీరూ రైతు కుటుంబం నుంచి వచ్చారు కదా అని చెబితే నాకు మాత్రం బాధ లేదా, అయినా రు. 4500కోట్లు వరల్డ్ బ్యాంక్ నుంచి తీసుకువచ్చి రైతాంగానికి ఖర్చుపెట్టి నీళ్లు ఇవ్వవలసిన అవసరం ఉంది అన్నారు. వారు రిలీజ్ చేయకపోతే మనం ఏం చేస్తాం అన్నారు. ఎవరయినా రైతు కట్టకపోతే నేను బలవంతంగా వసూలు చేయమని చెప్పనుకాని మనం వేయకపోతే డబ్బు వచ్చే పరిస్థితి లేదని గత్యంతరం లేని పరిస్థితిలో మనం చేయవలసి వచ్చిందన్నారు. అది ఆప్రిషియేట్ చేసే పరిస్థితిలో లేకపోతే చాలా బాధాకరమైన విషయం. ఆవిధంగా కంప్యూటరైజేషన్ ప్రోగ్రాం మనకు రావాలని నిధులు నాబార్డ్ నుంచి సుమారు రు. 4500 కోట్లు తీసుకురావడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నుంచి రూరల్ డెవలప్‌మెంట్ కావచ్చు, సెంట్రల్ ఎయిడ్ కావచ్చు అన్ని విధాల రాష్ట్ర ప్రభుత్వం

6.30 సా.

తెచ్చుకునే దానికి అవకాశం ఉంది. రాష్ట్రంలో మూడు సంవత్సరాల వరకూ అసెంబ్లీ ఎన్నికలు రావు. వస్తాయన్న ఆశ మనకు లేదు. అటువంటప్పుడు ఒక సంవత్సరమో 6 నెలలో ఉండగా ఏవిధంగా రాజకీయం చేయాలని ఆలోచించుకోవచ్చు కాని సిన్సియర్‌గా, హానెస్ట్‌గా, ఇంటిగ్రిటీతో నాకు ఈ అవకాశం వచ్చింది, పిన్న వయసులో ఉండి రాష్ట్రానికి ఎంతో చేయాలనే తపనతో ఉన్నారు. ఏది చెప్పినా వినపడకుండా, చూసేదానికి కళ్లు కనపడకుండా, గోడలు పట్టుకుని పోయే పరిస్థితి ముఖ్యమంత్రి గారికి లేదు. కనుక 24 గంటలలో 18 గంటలు పనిచేస్తాను అని మీకు తెలుసు హైదరాబాదులో ఎట్లా ఉంది పరిస్థితి? ఈరోజు మేము కూడా వారితో ఇంట్రాక్ట్ అవుతున్నాము. అర్బన్ వోటర్స్ తెలుగుదేశానికి వోట్లు వేయకపోయినా నేను రూరల్ ఏరియాకే చేస్తాను అని నాకు అర్బన్ నుంచి వోట్లు రాలేదు కాబట్టి ఒక ఎం.ఎల్.ఎ., ఎం.పి సీటు రాలేదని కాని నేను చేయను అని కాకుండా తెల్లవారి 6 గంటలకు లేచి సందులు పట్టుకుని తిరుగుతున్నారు. వారి నియోజక వర్గాలలో ఎం.ఎల్.ఏలుకూడా తిరగడంలేదు. సర్‌ప్రైజ్ విజిట్ అనండి లేదా ఏదయినా కాని దాని వల్ల ఏమిలాభం వచ్చింది అని కాకుండా నేరుగా ఒక ముఖ్యమంత్రి అందరినీ కలుసుకోవడానికి వచ్చి కలుసుకున్నప్పుడు ఒక రిటైర్డ్ సి.ఇ., ముస్లిం సోదరుడు చెబుతున్నారు - నేను ఎప్పుడూ చూడలేదు. సిటీలో ఇంత నీటుగా, క్లీన్‌గా రోడ్లు కావచ్చు ఒక మంచి వాతావరణం ఇచ్చే దానికి అవకాశం ఏర్పడిందని ఆయన కూడా ఎంతో అప్రీషియేట్ చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ కూడా అన్ని ఫ్యాక్టర్స్ మనం ఆలోచించుకుని ఏవిధంగా తీసుకురావాలి - మంచిని మంచి, చెడును చెడుగా మట్లాడే పరిస్థితి మనకు లేనప్పుడు అది సెల్ఫ్ డిఫెక్ట్ అవుతుందని చెప్పి ఈ సభా ముఖంగా తెలియజేస్తున్నాను.

ఎ.సి.డి.సి గురించి మిత్రులు చెప్పారు. నిన్న ముఖ్యమంత్రి గారికి కూడా పార్టీ సమావేశంలో అందరం చెప్పడం జరిగింది. వారు కూడా దయతో ఎందుకంటే మిగతా ఫండ్స్ ఖర్చు పెట్టి మస్ అప్రాప్రియేషన్ కంటే కూడా మన అసెంబ్లీ డెవలప్‌మెంట్ కమిటీకి ఇచ్చే ఫండ్స్ మన పర్యవేక్షణలో జరుగుతున్నది కాబట్టి అలాగే మనం ప్రతి గ్రామంలో ఇచ్చి వారు తెలిసి చేసుకుంటున్నారు కాబట్టి. దీని వల్ల మిస్ అప్రాప్రియేషన్ లేకుండా సక్రమంగా జరిగే పథకంగా నేను కూడా భావిస్తున్నాను. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 5 సంవత్సరాల కాలంలో ఒకసారి ఇచ్చారు. నాలుగుసార్లు ఇస్తామన్నారు ఇవ్వలేదు. మరలా దానిని ప్రవేశ పెట్టి ఈ ఇయర్ ఇచ్చి మనం సపోర్టు చేయవలసిన అవసరం ఉంది. అదే విధంగా సభ్యులు మాట్లాడేటప్పుడు ఎంతో బాధగా ఆవేదనగా చెబుతున్నారు. అసెంబ్లీలో ఆ వ్యవధి కూడా లేకుండా వేరే అనవసర విషయాలలో గొడవలకు పోయి అసెంబ్లీ స్టాగ్నెట్ అయ్యే పరిస్థితి ఉంది కాబట్టి సబ్జెక్ట్ కమిటీస్ రివైవ్ చేసుకున్నాము.

అగ్రికల్చర్ కనెక్షన్స్ ఒ.వై.టి. సబ్సిడీస్ క్రింద ట్రాన్స్‌ఫార్మర్స్ ఇచ్చేదానికి రైతులకు ఎంతో మేలు చేసే దానికి ఉంటుంది కనుక ఇవ్వాలని కోరుతున్నాను. బోగస్ కార్డుల గురించి వెంగయ్యగారు చెప్పారు. ఈరోజు ఎన్యూమరేషన్ చేస్తున్నాము. ఐడెంటిటీ కార్డులిస్తున్నాము. దానిలో ఇన్‌కమ్ వస్తుంది.

దానినికూడా మీరు స్టడీ చేయండి. కంప్యూటర్‌లో ఎంటర్ చేసి ఆ విధంగా ఇన్‌కమ్ గ్రూప్ తెలుసుకుని చేయండి. ఎం.ఆర్.ఒకో వి.ఎ.ఓ మెర్సికో వదలకండి. అర్హుడైన వరకి కార్డు తీసి వేసి అనర్హుడికి కార్డులుంచుతున్నారు. తీసేసిన 5 కిలోల బియ్యం కూడా పెంచింపు చేసి 25 కిలోలు పూర్తిగా ఇవ్వాలని కోరుతున్నారు. రు. 3.50లుకాదు రు. 4.00లు చేసినా ఫర్వాలేదు కాని 5కిలోలు తగ్గించడం మాకు బాధగా ఉందని నా నియోజక వర్గంలో పేద ప్రజానీకం చెబుతున్నారు. కాబట్టి ఆ 5కిలోలు కూడా ఇవ్వాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు తీసుకున్న ఈ ప్రజల వద్దకుపాలన కానీ, శ్రమ దానం కానీ, ట్రీ ప్లాంటేషన్ ఆలెరెడీ రావడం జరిగింది. లెట్ స్టార్ట్ హంబ్లీ - హండ్రెడ్ పాయింట్స్ రీచ్ అయ్యామని చెప్పను కాని ఇటీజ్ ఎ గుడ్ స్టార్. వారు కాంగ్రెస్ వారు కావచ్చు, మిత్రపక్షాల వారు కావచ్చు. సమర్థించాలి. అది మంచి కార్యక్రమం. రాష్ట్రంలో మనం తీసుకున్న కార్యక్రమాలు నాన్ కాంట్రవర్షియల్ ప్రోగ్రామ్స్. ఎవరూ ఈ ప్రోగ్రామ్‌ని చెడ్డ అని చెప్పరు. ఇంకా బాగా చేయాలని చెప్పవచ్చు. ఇదే కాకుండా ఫ్యామిలీ ప్లానింగ్ మీద వార్ డిక్లేర్ చేయాలి. ఎడ్యుకేషన్ ఫర్ ఆల్. ఇల్లిటరసీ రూపుమాపే దానికి కంకణం కట్టుకోవాలి. కేరళలో ఉండే ఎడ్యుకేషన్ పర్సెంటేజ్, మనకుండే పర్సెంటేజ్ ఇటువంటివన్ని కూడా అందరమూ సబ్జెక్టు కమిటీస్ పెట్టుకొని డిస్కస్ చేసి రాష్ట్ర పురోభివృద్ధికి పాటుపడాలి. నాకు ఈ అవకాశం వచ్చింది, నేను చేసి తీరాలన్న దృఢ సంకల్పంతో యంగ్ అండ్ ఎనర్జటిక్‌తో ఉండి ముఖ్యమంత్రి మనకు వచ్చిన దానికి మీరందరూ సహకరిస్తారని ఆశిస్తూ ధన్యవాదాలు తెలియజేసుకుంటూ శెలవుతీసుకుంటున్నాను.

డాక్టర్ ఎం. శశిధర్ రెడ్డి :- మేడమ్ స్పీకర్,

ఛైర్మన్ :- వైండింగప్‌కు 30 మినిట్స్ చాలు. త్వరగా కన్‌క్లూడ్ చేయండి.

డాక్టర్ మర్రి శశిధర్ రెడ్డి :- మైకు రాకముందే త్వరగా కన్‌క్లూడ్ చేయమంటున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. ఉదయం నుంచి ఓపికగా అన్ని వింటూ ఆర్థిక మంత్రిగారు కూర్చుని ఉన్నారు. చాలా మంది సభ్యులున్నారు. ఇంకా కొంత పూర్తి చేసుకోవడంలో దయచేసి మీరు తొందరపడవద్దు. మీతో మనవి చేసుకుంటున్నాను. 1994 డిసెంబర్‌లో తెలుగు దేశం ప్రభుత్వం ఏర్పడిన తరువాత రెండు సందర్భాలలో ఆనవాయితీ ప్రకారం గవర్నర్స్ అడ్రస్ 1994లో మొదటిసారిగా ఈనాటి ముఖ్యమంత్రిగారు ఆరోజు బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగింది - ఆర్థిక మంత్రిగా, మార్చిలో వోటాన్ ఎకౌంట్ ప్రవేశ పెట్టడం జరిగింది. వోటాన్ ఎకౌంట్ బడ్జెటు ఎందుకు ప్రవేశపెట్టారో ఆరోజు కొంతమందికి అనుమానం కలిగింది. ఎవరయినా కూడ That is the prerogative of the Government. It was their decision. 1994లో ఎన్నికలు జరగక ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. అంతకుముందు తెలుగు దేశం ప్రభుత్వం ఉంది. చంద్రబాబు నాయుడుగారు 1983లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తరుత టి.డి.పిలో చేరిన తరువాత వారు పార్టీ సెక్రటరీగాను, పార్టీ వ్యవహారాలలోను, ప్రభుత్వం నడిపించే దానిలోకూడా ఐయామ్ నాట్ ట్రైయింగ్ టు సే ఎనీథింగ్ డిరోగేటరీ - అది అందరూ ఒప్పుకున్నటువంటి విషయం.

అసలు ఆయనే ఈ పార్టీ రామారావుగారి వెనుక ఉండి ప్రభుత్వాన్ని నడిపించారన్న మాట చాలా అనుభవం గడించారు. అప్పుడు 7 సంవత్సరాలు అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మేము ఎలాంటి తప్పులు చేస్తున్నామో, ఏవిధంగా చేస్తున్నామో అని బాగా ఒక్కొక్కసారి అవసరానికి మించి కూడా వారికి చేసే అవకాశం, మాట్లాడే అవకాశం ఏదయినా కాని 1994లో గవర్నమెంట్ ఫారమ్ చేసిన తరువాత ముందు ప్రభుత్వం నడిపించారు. ఆవిధంగా అనుభవం లేకుండా పోదు. 7 సంవత్సరాలు ప్రభుత్వం నడిపించి మేము చేసిన నిర్వహించిన ప్రభుత్వాన్ని కూడా విమర్శించి ఆలోచన చేసి వారి పార్టీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎలాంటి విధానాలను పాటించాలి, ఏవిధంగా ప్రజలముందు ఎన్నికలకు పోవాలి, ఏవిధంగా పార్టీ నిర్ణయాలు పార్టీ చేపట్టిన కార్యక్రమాల గూర్చి విధానాల గూర్చి బాగా ఆలోచన చేసి చెప్పిన విషయాలు ఆరోజు వారు చేసిన వాగ్దానాలు, మ్యానిఫెస్టోలో చెప్పిన విషయాలు - మ్యానిఫెస్టోలో చెప్పిన విషయాలు అందరూ కూడా తు.చ తప్పకుండా చేస్తారని చెప్పడం కాదు అది ఒక విధంగా చూస్తే ప్రజాస్వామ్యానికి మంచి పద్ధతి కాదు. I know that it is not possible to implement everything even with the best of intentions. అయితే తెలుగు దేశం ప్రభుత్వం రావడానికి అంతపెద్ద మెజారిటీతో ప్రజల అభిమానాన్ని సంపాదించుకోవడానికి మనం అందరమూ ఒప్పుకుంటామని సభలో ఉండేవారు కాని బయట ఉన్న వారు కాని ప్రధానమైన కారణాలు ఆరోజు వారు చెప్పిన రెండు రూపాయల కిలో బియ్యం, 50రూపాయలు హెచ్.పి. ఎలక్ట్రిసిటీ ఛార్జెస్, సంపూర్ణ మద్య నిషేధం. నిన్న కూడా మన సీనియర్ సి.పి.ఐ నాయకులు రాజేశ్వరరావుగారు చెప్పిన మాట కూడ నేను మనవి చేస్తాను. తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలో వచ్చిందంటే రామారావుగారి పట్ల ఆకర్షణ మాత్రమేకాదు వారు చేసిన వాగ్దానాలు కె.జి. రెండురూపాయల బియ్యం ముఖ్య పాత్ర వహించిందన్న మాట, స్వయాన ఇదే హౌసులో చెప్పిన మాట నేను గుర్తు చేస్తున్నాను. అంతేకాదు చంద్రబాబు నాయుడుగారు ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన దానిలో నేను చదువుతాను. With your permission I would like to read a very small portion. "The rice subsidy scheme and the total prohibition policy are going to make impact on the state finances very significantly. I am also aware that the entire nation is watching the 'Andhra experiment' with interest and, I should admit honestly, with scepticism. They are waiting to see how we will reappropriate our expenditure, mobilize larger resources and balance our books. I think it is my duty to respond to this "national audience' by defining our Government's philosophy and approach. అంతేకాదు అధ్యక్షా, వారు చెప్పిన ఇంకో విషయంకూడా నేను చదివి వినిపిస్తాను. "I want to take this opportunity to reafirm our deep and abiding commitment to the Rs. 2 per kg. rice programme. We will not let financial constraints or logistic problems come in the way of this most crucial programme.'

6.40 సా.

అశోక్‌గారు వోటాన్ ఎకౌంట్‌లో చెప్పిన విషయం The Centre's thrust has been to push for growth with total insensitivity to the concern of the

poor. We, on the other hand, believe that no end of growth has any real value unless the benefits of growth can be shared in equal or greater measure by the poor who, after all, are the large majority. The Centre is obsessed with creating a level of playing field. We say yes, do that, but at the same time enlarge the playing field so that more players can get on it.

Poverty is not a scourage but a scandal. I say so because the anti-poverty programmes designed and sponsored by the Centre for nearly half a century have singularly failed in making even a marginal dent on the problem of poverty. The programmes betray a total lack of conviction and imagination. To have spent hundreds of rupees and yet to make no impact on the lives of poor people is a scandal of immeasurable dimensions.

As this House is aware, our party came into office with a mandate for launching an all out assault on poverty through two major instruments - subsidized rice at Rs. 2 per kg and total prohibition. Development experience of the last half century indicates that it is futile to depend on trickle down theories of growth. They work- but do so exceedingly slow. The depth and dimensions of poverty in our country demand more urgent and more effective mechanisms of income transfer. Rs. 2per kg of rice is a scheme perfectly tailored to address this issue.'

ఈవిధంగా చెబుతూ వచ్చారు. ఆరోజు మొట్టమొదటిసారిగా బడ్జెటు ప్రవేశ పెట్టిన తరువాత అదే విధంగా వోటాన్ ఎకౌంట్ బడ్జెటు మార్చిలో పెట్టిన తరువాత ఏప్రిల్, మే నెలలో మన దేశంలో పార్లమెంటు ఎన్నికలు జరిగిన విషయం అందరికీ తెలుసు. అంతేకాకుండా జూన్ 1న కేంద్రంలో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం ఏర్పడడం జరిగింది. దానిలో ప్రత్యేకంగా యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా ప్రధానమైన పాత్ర వహించడం గతంలో ఒకసారి మేము చెప్పాను. కొందరు స్వర్గీయ రామారావుగారు హివిల్ బి ది నెక్స్ట్ ప్రైం మినిస్టర్ అని చెప్పినప్పుడు దేశ స్థాయిలో, నేషనల్ స్థాయిలో మన రాష్ట్రానికి సంబంధించిన వారెవరైనా పాత్ర వహిస్తే అది మనకు అందరకూ కూడ సంతోషించదగిన విషయంగా భావించాలి. చంద్రబాబు యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా కీలకమైన పాత్రవహించిన విషయంకూడా తెలుగుదేశం ప్రజలు సంతోషపడే విషయంగా నేను భావిస్తున్నాను. అయితే ప్రభుత్వం ఏర్పడిన తరువాత కూడా అంతవరకూ చెప్పిన మాటలు చెబుతూ వచ్చారు.

After formation of United Front Government we went to the extent of saying that subsidised rice scheme and total prohibition, should be made national policies. దీని తరువాత సడెన్‌గా జ్ఞానోదయం కలిగింది. అది ఎవరికి ముందు జ్ఞానోదయం కలిగిందో నేను చెప్పలేను. ముఖ్యమంత్రిగారికా, ఆర్థికమంత్రిగారికా? మనకు వర్షాకాలంలో వర్షాలు మొదలుకాకముందే శ్వేత పత్రాల వర్షం ఈ రాష్ట్రంలో మనం చూశాము. అంతేకాకుండా. The Government undertook a very elaborate exercise in the name of eliciting public

opinion. అనేక విషయాలు వచ్చాయి. పబ్లిక్ ఒపీనియన్ లిసిట్ చేయడంలో వాటి జోలికి ఇప్పుడు నేను ప్రస్తుతానికి పోదలచుకోలేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా తయారయిందని చెప్పడానికి ఇర్రిట్రీవబుల్‌గా తయారయిందని వుయ్ ఆర్ హెడింగ్ టు బ్యాంక్రప్టస్ అన్న మాట ఈ ప్రభుత్వానికి తెలుగు దేశం పార్టీ నాయకులకు ఇప్పుడు అర్థం అయింది అన్న మాట ఆలోచన చేస్తే చాలా ఆశ్చర్యంగా ఉంది. We made a commitment to the people of this State before going to the polls in 1994. You continue to talk in the same manner. You cantinue to do that till the programme of elections are over. You said that even after parliament elections. Then all of a sudden you said this. This would be a good subject for somebody, a student of political science, I don't think it needs that kind of exercise by anybody. It is very obvious. మనకు ఒక్కోసారి అనుకున్న పరిస్థితులు మారిపోయి, మారినటువంటి పరిస్థితులకు అనుగుణంగా కొన్ని మార్పులు చేసినప్పుడు సహజంగా వత్తిడులు వస్తాయి. మార్పులు తేవలసిన పరిస్థితులు వస్తాయి. వద్దనుకున్నా కాని ప్రభుత్వంలో కొన్ని మార్పులు చేయవలసిన పరిస్థితులు వస్తాయి. కాని నేను మనవి చేసేది This is not such an instance. గతంలో ఉన్న అపారమైన అనుభవం మన ప్రభుత్వంలో ఉన్న అనుభవజ్ఞులు అధికారులు ఇచ్చిన సలహాలు స్వయంగా ముఖ్యమంత్రిగారు కాని, ఆర్థిక మంత్రిగారు కాని ఇంత తెలవకుండా చేసిన మాటలు, ఎవరయినా ఈరోజు చెబితే చాలా దురదృష్టకరంగా ఉంటుంది. ఇది ఎందుకొరకు ఈవిధంగా చేశారంటే I think it explains itself. We don't need any further explanation. ఈ విధంగా

6.50 సా.

మాట్లాడితే చివరకు జరిగింది ఏమిటి? నాకు తెలిసినంతవరకు అది కర్ఫ్యే. The manner in which such massive dose of taxation has been inposed is unprecendented in the history of this country. ఒకసారి కేంద్రంలో వుండే ప్రభుత్వాలను మనం చూశాము. గతంలో వాల్యుయేషన్ లాంటి చర్యలు తీసుకోవలసింది తప్ప, తప్పనిసరిగా అనివార్యంగా వచ్చిన పరిస్థితులు, అంతర్జాతీయంగా వుండే పరిస్థితులు, ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని డీ వాల్యుయేషన్ చేసే విషయాలు చేసుకొంటారు. కానీ ఎప్పుడు కూడా మేము డీ వాల్యుయేషన్ చేయము. ఏమీ చేయమని చెబుతూ, చేస్తే ఏవిధంగా వుంటుందనేది మనం ఆలోచన చేయవలసిన అవసరం వున్నది. I feel that by this action of imposition of massive taxation, the Government has committed breach of trust on the people of Andhra Pradesh. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ నేను ఒక చిన్న పేరగ్రాఫ్ చదవదలచుకున్నాను.

"As Finance Minister in the N.T. Rama Rao Government, Mr. Naidu, repeatedly asserted that there would be no increase in taxes or power tariff and the existing subsidies would not be withdrawn."

In one sweep, he has gone back on all the promises. The people of Andhra Pradesh will not forgive him for this excessive taxation. The time will fell what the people of the state are going to think. I am

talking about this in connection with the bye-elections which are coming. ప్రొహిబిషన్ గురించి మనం ఈ రోజు ఆలోచిస్తే, హౌస్‌లో కూడా రెజల్యూషన్ పాస్ చేశాము. requesting the Central Government to declare Prohibition as a National Policy. ఇది ఎప్పుడు చేసిందంటే గత సంవత్సరం మార్చినెలలో బడ్జెట్ సెషన్‌లో, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు... I, now request the Chief Minister to move such a resolution to pursuade the United Front Government in the Centre to do the same. If you can do that, we will appreciate you. ఈ రోజు ఆ వాదన ఏమి అయింది? ప్రొహిబిషన్‌ను ఏవిధంగా ఇంప్లిమెంట్ చేస్తున్నారనే మాట ప్రస్తావనకు వచ్చినప్పుడు గౌరవ శాసన సభ్యులు చాలా మంది చెప్పడం జరిగింది. The Government has miserably failed. ఎక్కడా ఏమీ దొరకడం లేదనే మాట అంటున్నారు. ఈరోజు ఆలోచిస్తే Probably everything is available everywhere. నిన్ననే బయటి రాష్ట్రం నుంచి వచ్చిన మిత్రుడితో మాట్లాడుతున్నప్పుడు చాలా కాలం తరువాత హైద్రాబాద్‌కు రావడం జరిగిందని అన్నారు. ఆయన అడిగారు. Because of total prohibition you are losing lot of revenue. వెంగయ్యగారు మాట్లాడుతున్నప్పుడు అటువైపు నుండి గౌరవ శాసన సభ్యులు కొందరు, ఎం.ఎల్.ఎ.లు కూడా తీసుకుంటున్నారని అన్నారు. Yes, it is a fact. Because of Total Prohibition we are losing lot of revenue but the people are making lot of money and this can not be denied. ఏమి జరుగుతున్నదనేది మనం ఒకసారి ఆలోచిస్తే. It is very very clear that this Government has failed miserably in implementing prohibition. Why did the Government fail to do so? సరైన ప్లానింగ్ చేయకుండా వుండడం వలననా, లేక సరైన యంత్రాంగం లేకుండా వుండడం వలనవా అనేది అర్థం కావడం లేదు. ఈ విషయాలను ఆలోచిస్తే తప్పకుండా పొలిటికల్ ఇంటర్‌ఫియరెన్స్ వున్నది. అంతేకాకుండా అఫీషియల్ లాక్సిటీ వున్నది. ఇవన్నీ కారణాలు. They are contributing to the fact that this Government is unable to implement the Prohibition Policy. కొంత కాలం క్రితం నేను మన రాష్ట్ర గవర్నర్‌తో మాట్లాడే అవకాశం లభించింది. ఆ రోజు నేను వారితో మనవిచేశాను. A time will come when people like you may concede the fact that it is not possible to implement total prohibition in the State. At the same time, some people making use of this prohibition and earn millions and millions today. They are contributing to such a situation. పెద్దలు వెంగయ్యగారు చెప్పారు. ఫేర్‌వైజ్ డీలర్స్ గురించి మాట్లాడుతూ We create a separate section in the society. Let us not discuss how it happened and how did it take place. I do want to go into that. పెద్దలు చెప్పినట్లు ఈ రోజు ఫేర్ వైజ్ డీలర్స్ they got a very big lobby. What is the reason for this? నేను గవర్నర్‌గారితో చెప్పాను. When Prohibition was first introduced in the United State of America in the early thirtees, it saw the birth of Mafia. ఒక వైపు మొత్తం క్రిమినలైజేషన్ పొలిటిక్స్ అని మాట్లాడుతున్నప్పుడు, మనం

ప్రవేశ పెట్టినది సరైన పద్ధతిలో అమలు జరపకుండా పోతే అది దేనికి దోహదం చేస్తుందనేది ఈరోజు ప్రశ్నించుకోవలసిన అవసరం వున్నది. పెద్దలు గౌరవ శాసన సభ్యులు కొందరు మాట్లాడుతూ పర్మిట్ల సిస్టం రద్దు చేయాలని చంద్రబాబు నాయుడుగారు రామారావుగారికన్నా ఒక అడుగు ముందుకు వేశారన్నారు. దీనికి సంబంధించిన ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. It is not just people who can get it. It is not only the rich but everybody is getting it at considerable cost. Since the introduction of total prohibition, a new breed of millionaires have emerged in the State, chosting bottlegging as a career. Bureaucratic corruption has also increased. అన్ని రకాలు జరుగుతున్నాయని సభ్యులు చెప్పడం జరిగింది. గతంలో అసెంబ్లీ ప్రాంగణంలో సారా ప్యాకెట్స్ దొరికిన సంఘటన కూడా ఈ రోజు నేను గుర్తు చేస్తున్నాను. పత్రికలలో వచ్చింది. ఎం.ఎల్.ఏ క్వార్టర్స్‌లో ఈవిధంగా మద్యం దొరుకుతున్నదని పేపర్లలో వచ్చింది. ఇంత జరిగిన తరువాత కూడా The Government is under the impression that it is effectively implementing the Prohibition Policy. అధ్యక్షా, కొంతకాలం క్రితం నిజామాబాద్‌కు సంబంధించిన కొందరు మిత్రులతో మాట్లాడుతున్నప్పుడు నిజామాబాద్ ఎస్.పి.గారు చెప్పిన విషయం ఒకటి మనవిచేస్తాను. నిజాంబాద్ జిల్లాలో డకాయిట్స్ చాలా వరకు తగ్గాయని గౌరవనీయ హోమ్ శాఖా మాత్యులు సంతోషించవలసిన విషయం కాదు. It is not because of better administration of law and order. Because the people there have found an easier way and simpler way of making money. They walk across the border and get the liquor.

గత సంవత్సరం ఎక్సైజ్ డిమాండ్స్ సమయంలో మట్లాడుతున్నప్పుడు, రెవిన్యూ, ఎక్సైజ్ డిమాండ్ రెండు కలిపి వున్నాయి అన్నారు.

(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

7.00 పా. గౌరవ చంద్రబాబు నాయుడుగారు ఆరోజు రెవిన్యూ మంత్రిగా సభలో ఉన్నారు. అదేరోజు ఒక పత్రికలో వచ్చిన విషయాన్ని మేము ప్రస్తావించడం జరిగింది. పత్రికల్లో వచ్చే విషయాన్ని ప్రస్తావించడం సరైన పద్ధతికాదని నాకు తెలుసు. We can not rely on them. At the same time we can not ignore such things. ఆ రోజు వచ్చిన విషయం ఏమిటంటె, నారావారి పల్లెలో మద్యం ఏవిధంగా వచ్చినా ఒక గంటలో అంతా డిస్ట్రిబ్యూట్ అవుతుందనే మాట ఆరోజు పత్రికల్లో వచ్చిన విషయాన్ని ప్రస్తావించాను. గౌరవ చంద్రబాబు నాయుడుగారు లేచి He wanted to say some thing and I yielded to him. ఆరోజు చెప్పిన మాట నేను మరొక్కసారి సభాదృష్టికి తెస్తున్నాము. నేను యిప్పుడు చూశాను. యింతకుముందు అధికారులకు చెప్పాను. అక్కడ ఏమి జరిగినా, ఏవిధంగా జరిగినా తెలుసుకుంటాము అనే సమయంలో అక్కడి మంచి కాదు, అది చేస్తే మీవారు అని చెప్పడం జరిగింది. యీ వైపు నుంచి కూడా మీవారు అని ఒకరినొకరు అనుకోవడం జరిగింది. దాని తరువాత నేను చెప్పిన మాట It is immeterial as to who is involved in this. If somebody has done something wrong catch him. నేను తప్పకుండా చర్య తీసుకుంటాను అన్నారు.

ఏమి చేస్తున్నది యీ ప్రభుత్వం అని ప్రశ్నించదలచుకున్నాను. తరువాత రిపోర్టు వచ్చింది. నారావారి పల్లిలో మద్యం గురించి చంద్రబాబు నాయుడుగారు స్వయంగా చెప్పారు. దీనివెనకాల ఎవరు ఉన్నారో చెపితే 'మీకే తెలుస్తుంది. మీకే తెలుస్తుంది' అని సభలో చెప్పిన మాట. He may be a Revenue Minister, Finance Minister or the Chief Minister. ఎందుకంటె సభలో ఏదైనా చెప్పితే సరిపోతుందా అధ్యక్షా? దీని వెనకాల ఎవరున్నారు? Why did he not expose such things? What prevented him to do so? This is nothing but failure on the part of State Administration. This is the reason why the implementation of Total Prohibition has failed miserably in this State. అదికాదు అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు కూడా యీ వైట్‌పేపర్ మీద డిస్కషన్ జరిగే సమయంలో He himself admitted that he is finding it difficult to implement the prohibition. శ్రీ జక్కా వెంకయ్యగారు అన్నారు. గౌరవ పెద్దలు - ప్రభుత్వం చేసినదానికి ఏదానికి కూడా మీరు యీ వైపు నుంచి అభినందనలు తెలపడంలేదు అన్నారు. నేను బహుశః మంత్రిగారికి యీరోజు సభాముఖంగా అభినందనలు తెలుపదలచుకున్నాను. పెద్ద చేపలను పట్టండి? I want to really compliment the Prohibition Minister for he is waking up at last. ఈరోజు, నిన్నటివరకు తెలియకుండా పోయింది అధ్యక్షా, యింతమంది మట్లాడుతుంటే, దీనికి ఏవిధంగా, ప్రాహిబిషన్‌ను ఇంప్లిమెంటు చేయడానికి ఎటువంటి కఠినమైన చర్యలు తీసుకున్నారని అడుగుతున్నాను. What the people of the State think about the Government? బడ్జెట్ స్పీచ్‌లో మద్యం గురించి మట్లాడుతూ శ్రీ వెంకయ్యగారు పెద్దలు, మహాత్మా గాంధీగారి ఆరుసూత్రాలలో నాలుగవ సూత్రం అమలు జరిపితే సరిపోదు. The people of this State are watching the Government. చాలా విజరెబుల్‌గా ఫెయిల్ అయిందనే మాట చాలా బాధగా వున్నదని చెప్పాల్సిన పరిస్థితి. ఇది ఎంతవరకు వచ్చింది అంటే అధ్యక్షా పశ్చిమ గోదావరి జిల్లాలో చాలా దురదృష్టకరమైన పరిస్థితి ఏర్పడింది. ఫైరింగు జరిగిన సంఘటన. కొందరు చనిపోయిన తరువాత ముఖ్యమంత్రిగారు ఆ గ్రామానికి పోతే సారా నిషేధం ఎత్తివేయండని నినాదాలతో స్వాగతం లభించింది. రైతాంగంపై పడి భారాన్ని ఆ పద్ధతిలో ప్రభుత్వం చేపట్టిన చర్యలకు వారు ఆ రోజు చెప్పిన విషయం. I am just bringing to your notice. ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి... It is a clear failure on the part of the Government. చాలా ఇంప్రాక్టికల్‌గా వుండే, అన్‌రియలిస్టిక్‌గా వుండే ప్రాక్టీసునుసెట్ చేసుకున్నారు. I want to make very, very clear that at this point of time I do not want to point out their intentions. ఏవిధంగా, సభలో చర్చలు జరుగుతున్నపుడు, ఏవిధంగా చెప్పడం జరిగింది అధ్యక్షా? సేల్సుటాక్సు విషయానికి వచ్చినప్పుడు 200; 800; 900కోట్లు పెంచి, 3,600 కోట్లు సాధిస్తామని అనుకున్నారు. ఒకవైపు సింప్లిపై చేయాలి, సింప్లిపై చేస్తే బాగుంటుందని, విషయాన్ని చెప్పాము. మనముఖ్యమంత్రిగారు రెవిన్యూ మంత్రిగా వున్నప్పుడు The Centre had regularised the Tax System and the revenue

had increased by 50%. పాపం అశోకగజపతిరాజు గారు :--- he has a very difficult task on head and he is working very sincerely. కొంత ఇంట్రాస్పెక్షన్ చేసుకుంటే, మనం అనుకున్నది ఏమిటి? మనం సంపాదించి ఏమిటి? We have miserably failed in mobilising the resources. స్టాంపుడ్యూటీలో కూడామార్పులు తీసుకు వస్తూ, 80కోట్లు వస్తుందని అనుకున్నారు. యీ విధంగా భారం పడుతుంటే, కలకత్తాలో కొందరు మిత్రులు చెప్పినప్పుడు ఏమిటంటే, అక్కడ డిపార్టుమెంట్సుకు సంబంధించి రిజిస్ట్రేషన్ చేయరు. వైట్ పేపరు మీద వ్రాసుకుని పొజిషన్ హాండ్ ఓవర్ అని చెప్పి కొంటున్నారు. ఎవ్రిబడి ఎక్స్పెక్టింగు యిట్. అలాంటి పరిస్థితులకుదారి తీస్తున్నాము. రిజిస్ట్రేషను వాల్యూరేట్స్ ఏవిధంగా వున్నాయి? మన రాష్ట్రంలో ఆరోజు చేసినప్పుడు, ఏ ఉద్దేశ్యంతో యిది చేశారో, ఆ ఉద్దేశ్యాన్ని మనం సాధించుకోలేకపోయాము. యీవిధంగా మనం చాలా మెనుకకు పోవలసిన పరిస్థితి వచ్చింది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఆరోజు రెవిన్యూ ఆర్థిక శాఖమంత్రిగా వున్నప్పుడు ఒక లెటర్ వ్రాశారు. బహుశః అందరు ఎంఎల్ఏలకు వ్రాశారు. వారు ఆర్థికంగా మంత్రిగా వుండే రోజుల్లో వారి బడ్జెట్ సెషన్‌లో చెప్పడం జరిగింది. We will share all the information at our disposal.

ట్రాన్స్‌ఫరెన్సీ అనే పదాన్ని పదేపదే వాడుతూ ఆది ఎంతవరకు అన్నారంటే, అసలు ఎక్కడ చూస్తే అక్కడ గ్లాసు డోర్స్ పెడతారనే అభిప్రాయం కలిగింది. ప్రజలకు ఊరికే వచ్చిన అభిప్రాయం కాదు. ముఖ్యమంత్రిగారు, చంద్రబాబునాయుడుగారు ఆరోజు స్వయంగా చెప్పారు. చాలా కరప్షన్ జరుగుతుంది. హెరాన్‌మెంటు జరుగుతున్నది, రిజిస్ట్రేషన్ ఆఫీసుల్లో గ్లాసు డోర్స్ పెట్టి ట్రాన్స్‌పరెంటు చేస్తామనే మాట పదే పదే చెపుతూ వచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏవిధంగా వున్నది? ఎప్పటికప్పుడు యీ సభ్యులందరికి నేను తెలుపుతాను అనే మాట చెప్పి కంప్యూటరైజ్డ్ షీట్స్ యిచ్చారు - స్టేట్‌మెంట్స్ ఇచ్చారు. రెవిన్యూ రిసీట్స్ డిటేల్స్ అన్ని ఇచ్చారు. బడ్జెట్ సెషన్ అయిన తరువాత జులై 3వ తేదీ నాడు అందరికి వ్రాసిన లేఖ, అది మరి అక్కడ వుండే ఏ కారణంవల్లనో

7.10 రా.

దాని గురించి I do not want to make any comments about it. Nothing else has come out on that. ఎందుకు ఈవిధంగా జరిగిందనేది వారికే తెలుసు. వారు (ముఖ్యమంత్రిగారు) ఈరోజు హౌస్‌లో లేరు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకొని, వాస్తవం ఏమిటని చెప్పే ప్రయత్నం జరగలేదు. ఈవిధంగా We have landed in this kind of a mess. యాన్వల్ ప్లాన్ గత సంవత్సరం కేంద్రంలోని ప్లానింగ్ కమీషన్ వారు రు. 700 కోట్లు ఇస్తామని చెప్పారు. యివ్వలేదనే మాట అన్నారు. ఆ వివరాలలోకి నేను వెళ్లదలచుకోలేదు. మొన్న పత్రికలలో చూస్తే చాలా ఆశ్చర్యం కలిగింది. 1996-97వ సంవత్సరం ప్లాన్ ఫైనలైజ్ అయిందని అధికారపూర్వకంగా ప్లానింగ్ కమీషన్ వారు చెప్పిన విషయం అయితే ఏమి, పత్రికలలో వచ్చిన వార్త అయితే ఏమి ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇప్పుడు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నవి. ఇక్కడకు వచ్చిన తరువాత అసెంబ్లీకి వచ్చి చెబుతాను అనే మాట చెప్పడం జరిగింది. అసలు

1996-97వ సంవత్సరానికి యాన్యుల్ ప్లాన్ ఫైనలైజ్ అయిందా, కాలేదా? ఒక వేళ ఫైనలైజ్ అయినా కూడా రు. 400 కోట్లు లోటు ఏవిధంగా పూరిస్తారనే విషయం అర్థం గాకుండా వున్నది. గత సంవత్సరం మన ప్లాన్ వైజ్ తగ్గించుకొన్నాము. 45 శాతం ప్లాన్‌లో ఇంక్రీజ్ అనే మాట మాట్లాడి రు. 650కోట్లు తగ్గించుకొనే పరిస్థితి వచ్చింది. ఈసారి మరల రు. 2,988 కోట్లు అనే మాట మాట్లాడుతూ మరల రు. 400కోట్లకు తగ్గించుకొంటామా, లేకపోతే ఈరోజు, ఈ సభ ఆమోదించిన బడ్జెట్‌లో కేటాయింపులలో మరి దేనికి కోత విధిస్తారో అర్థంకాని పరిస్థితి. గతంలో కేంద్ర ప్రభుత్వంలోని ప్రధాన మంత్రిగారిని అడగాలని చెప్పి ఒక రెజల్యూషన్ పాస్ చేయడం జరిగింది. మరి ఈరోజు ఈ సభలో ఇప్పుడుండే ప్రభుత్వం రెజల్యూషన్ మూవ్ చేయడానికి ఏమయినా ఆలోచన వస్తుందా? శాంతి భద్రతల విషయానికి వచ్చినప్పుడు, మొన్ననే హైదరాబాద్‌లో చాలా వైభవంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం జరిగింది. ఈ విషయంలో హైదరాబాద్ పోలీసు కమీషనర్‌ను మరియు మిగతా ఆఫీసర్స్‌ను అభినందిస్తున్నాను. పెద్దలు వెంగయ్యగారు గమనించాలి. ముఖ్యమంత్రిగారిని, అదేవిధంగా గణేశ్ ఉత్సవ కమిటీని, మరియు అన్ని మతాల నాయకులనందరిని కూడా అభినందిస్తున్నాను. శాంతి యుతంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగింది. చాలా సంతోషం. అయితే దురదృష్టకరమేమో కానీ అసెంబ్లీ ఆవరణ బయట అనంతపురం నుంచి వచ్చిన రైతు సోదరులపై లాఠీచార్జి చేయడం జరిగింది. అనేక సంఘటనలపై గౌరవ సభ్యులు చాలా మంది చెప్పారు. High-handedness of police took place in some places. ప్రజలకు ప్రజాస్వామ్యంపైన నమ్మకం వుండే విధంగా వ్యవహరించాలని, ఆవిధంగా చేసుకొంటూ పోవాలని నేను పోలీసు వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇటీవల నక్సలైట్స్ పైన బ్యాన్ విధించడం జరిగింది. దీని వలన ఎలాంటి ఫలితాలు వచ్చాయో మనందరం చూస్తూనే ఉన్నాము. ఇది కేవలం శాంతి భద్రతల సమస్యే గాకుండా, We have to go to the depth of this problem.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

పార్లమెంటు ఎన్నికల సందర్భంలో ఒక విషయం తెలిసింది. ప్రత్యేకంగా గౌరవ ముఖ్యమంత్రిగారు కర్నూల్ జిల్లాలో పర్యటన చేసే సమయంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్స్‌తోను, సబ్ ఇన్‌స్పెక్టర్స్‌తోను వారు మాట్లాడారనే మాట నేను విన్నప్పుడు వాకుచాలా ఆశ్చర్యం కలిగింది. ఎన్నికల సమయంలో ఒక ముఖ్యమంత్రిగావున్న వ్యక్తి ఎస్.ఐ.లతోను, సి.ఐలతోను మాట్లాడారంటే ఇది చాలా విడ్డూరంగా వున్నది. అంతేకాదు ఎన్నికల తరువాత కొన్ని జిల్లాల్లో వుండే ఎస్.పి.లకు ఇన్‌స్ట్రక్షన్స్ వెళ్లాయి. Directions have gone from the Chief Minister's office to transfer some people to non-focal points. అనే మాట చెప్పడం జరిగింది. ఇది ఎంత ఇంటర్‌ఫియరెన్స్ తమరే ఆలోచించాలి. ఇండస్ట్రియల్ పాలసీ గురించి కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నారు. మనం ఒక టార్గెట్ 2000 ఎ.డి. అనే విషయం ఆర్థిక మంత్రిగారు ప్రస్తావించారు. మామూలుగా తెలుగుదేశం ప్రభుత్వం ఏదయినా ప్రవేశపెడితే దానికి తప్పకుండా

ఏదో తెలుగు పదం వుంటుందనే చెప్పి తెలుగు ట్రాన్స్‌లేషన్ చేశారు. దానికి సరైన పదం ఏదీలేదు. ఏదయినా కూడా ఇండస్ట్రియల్ పాలసీ.. What the government has in mind? what is your objective and target by 2000 A.D.? ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్‌లో చెప్పిన విషయాలు మొన్న ఇచ్చిన స్పీచ్‌లో లేవు. ఆరోజు చెప్పారు. By the turn of the century our objective is to achieve an investment of one lakh rupees in the state. I am not sure whether this is correct but some Hon'ble Members in this august House has said this. Hon`ble Minister can enlighten this if this is not right. మొన్నటి స్పీచ్‌లో దాని ప్రస్తావన లేదు. ప్రభుత్వం వంద కోట్ల రూపాయలు యాక్చువల్‌గా ఎక్స్‌పెండిచర్ ఇంకర్ అయితే, రు. 5,000 కోట్లు ఇన్‌వెస్ట్‌మెంట్ రాగలుగుతుందనే మాట కొందరు నిపుణులు చెప్పడం జరిగింది. ఈవిధంగా లక్ష కోట్ల రూపాయల పెట్టుబడితో ఈ రాష్ట్రంలో మనం ఇండస్ట్రీస్ రావాలని అనుకొంటే, ప్రభుత్వ పరంగా రు. 2,000 కోట్లు ఖర్చు పెట్టవలసిన అవసరం వుంటుంది. ఇది ఏవిధంగా సాధ్య పడుతుందనే విషయం తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్‌కు ముఖ్యమంత్రిగారు చైర్మన్‌గా వుండడంచాలా మంచిది. కానీ There are reports that many things are being diverted. There is one very interesting issue which I want to draw attention of the House, through you Speaker, Sir, కాకినాడ దగ్గర రు. 500 కోట్లతో సిమెంట్ ప్లాంట్ పెట్టాలని ఒక కంపెనీ ముందుకు వస్తే they did not short list Andhra Pradesh for two reasons. Firstly, because of lack of adequate basic and supplimental infrastructure. Secondly, because the state does not provide living conditions for these industries i.e., foreign technical experts are accustomed to. ఈవిధంగా మనం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను క్రియేట్ చేయవలసిన అవసరం చాలా వున్నది. కృష్ణా, గోదావరి బేసిన్‌లో నేచురల్ గ్యాస్ మరియు ఆయిల్ ప్రిజర్వ్స్‌కు చాలా స్కోప్ వున్నది. There are lot of gas and oil resources existing. There is a tremendous scope for industrialisation in that bed. దానికి కావలసిన దానిలో ఒక డెడికేటెడ్ డ్రైనేజ్ స్కీమ్ చాలా అవసరం అని గుర్తించడం జరిగింది. ఇప్పుడుండే డ్రైనేజ్ సిస్టమ్ కాకుండా - పరిశ్రమలు వస్తే, వాటివలన వచ్చే కాలుష్యాన్ని ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ద్వారా సముద్రంలోకి తీసుకుపోవాలని చెప్పి, ప్రత్యేకమైన డ్రైనేజ్

7.20 రా.

సిస్టమ్‌ను ఎవాల్వ్ చెయ్యాలని గుర్తించడం జరిగింది. కలెక్టరు చైర్మన్‌గా అక్కడ ఒక కమిటీని ఏర్పాటుచేయడం జరిగింది. అక్కడ ఈ కమిటీ చాల అవసరం. ఆ ప్రాంతం పారిశ్రామికంగా బాగా అభివృద్ధి చెందాలంటే ఈ డెడికేటెడ్ డ్రైనేజ్ స్కీమ్ గురించి ప్రభుత్వం తప్పకుండా శ్రద్ధ వహించవలసిన అవసరం ఉందని మీద్వారా మనవిచేస్తున్నాను. ఎన్విరాన్‌మెంట్ గురించి ఒక రెండు నిమిషాలు మనవి చేయదలచుకొన్నాను. రెండు సంత్సరాల క్రితం ఇండియన్ డెలిగేషన్‌లో మెంబర్‌గా న్యూయార్క్‌లో జరిగిన కమీషన్ అనే స్టేన్‌బుల్ డెవలప్‌మెంట్ సదస్సుకు హాజరయ్యే అవకాశం నాకు లభించింది. ఆరోజు అక్కడ కెనడా దేశానికి సంబంధించిన లీడర్ ఆఫ్‌ది డెలిగేషన్ Was the Prime Minister

of Canada, Ms. Shila Cox. She is also the Minister for Environment. ఆమె అక్కడ చెప్పిన విషయం ఏమిటంటే అధ్యక్షా,... ఇక్కడ ఏవిధంగా తెలుగుదేశం పార్టీకి పెద్ద ఎత్తున ప్రజాదరణ లభించి, మెజార్టీ వచ్చిందో అక్కడ కూడా ఇప్పుడు ఉన్న రూలింగ్ పార్టీకి అంతే స్వీపింగ్ మెజార్టీ వచ్చింది. ఆమె అక్కడ చెప్పిన విషయం ఏమిటంటే, వాళ్ల మ్యానిఫెస్టోలో ఏదయితే చెప్పారో అదే ఆమె అక్కడ చెప్పడం జరిగింది. అది ఏమిటంటే not only individual problems should be subjected to environment impact individual analysis but the policy of the government itself sould be subjected to environment impact analysis. అనే మాట చెప్పింది. కాబట్టి దాని గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది. నేను ఎన్విరాన్‌మెంటల్ మంత్రిగా ఉన్నరోజుల్లో, 1994-95లో బడ్జెట్ ప్రవేశపెట్టినపుడు నేను చాల సంతోషపడ్డాను. ఆ సంవత్సరం ఎన్విరాన్‌మెంటల్ డిపార్టుమెంటుకు 100శాతం ఇన్‌క్రీజ్‌తో 55 లక్షల రూ.ల నుండి కోటి రూపాయలకు ఆ ప్రభుత్వం బడ్జెట్ పెంచింది. కాని మనం, We are not able to define even what is the role of the environment department. గతంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఒక అప్రోచ్ పేపర్ తయారుచేసింది. ప్రతి డిపార్టుమెంట్‌లో ఎన్విరాన్‌మెంటల్ స్కీమ్స్ ఉన్నాయని బోర్డు ఐడెంటిఫై చేసింది. కాని, unfortunately, they have a very low priority. ఉదాహరణకు అధ్యక్షా, ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంట్ వాళ్లు మోటార్ వెహికల్స్ యాక్ట్‌కు అనుగుణంగా ఆటోమొబైల్స్ నుంచి వచ్చే పొగను కంట్రోలు చేయవలసిన బాధ్యత వారి మీద ఉంది. అదే విధంగా ఆర్.టి.సి వంటి పెద్ద పెద్ద ఇతర సంస్థలున్నాయి. అవి ఏవీ ఎన్విరాన్‌మెంట్‌కు సంబంధించిన విషయాలకు ప్రాధాన్యం ఇవ్వడంలేదు. గతంలో ఫారెస్టు, ఎన్విరాన్‌మెంట్ రెండూ కలిపి ఉన్నాయి. దాని వల్ల ఇబ్బంది కల్గింది. ఫారెస్టు ఎక్కడ? ఎన్విరాన్‌మెంట్ ఎక్కడా అధ్యక్షా? ఒక విధంగా చూస్తే, ఫారెస్టు డిపార్టుమెంట్ వారే ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ గురించి అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. అక్కడ కూడా పర్యావరణ పరంగా ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉందని అనిపిస్తున్నది. What is the role of environment department? I think some thing needs to be done very seriously. పెద్దలు చెప్పారు, సూచనలు చేయండని, I want to make few suggestions. We have to give individual thrust. ఈ రోజు మనం అర్థం చేసుకోలేకపోతున్నాం. ఇటీవల మనం coastal zone regulatory management గురించి మాట్లాడుకున్నాం. అప్పుడు హైటైడ్, లో టైడ్ విషయం వచ్చింది. దాంట్లో ప్రస్తావన చేసిన మాట ఏమిటంటే గ్లోబల్ వార్ జరిగినపుడు సీ లెవల్ పెరిగి ఆది మునిగిపోయే ప్రమాదం వంటి అనర్థాలకు దారితీసే పరిస్థితి ఉందని చెప్పారు. డిస్ట్రిక్ట్స్ ఎన్విరాన్‌మెంటల్ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. దానికి కల్లెక్టరు చైర్మన్‌గా ఉంటారు. దాంట్లో నాన్-అఫీషియల్స్ వారిని కూడా మెంబర్స్‌గా పెట్టడం జరిగింది. ఆ కమిటీలు ఇంతవరకు మీటింగ్స్ నిర్వహించలేదు. రెగ్యులర్ మీటింగ్స్ నిర్వహించినట్లయితే ఎన్నో సమస్యలు పరిష్కారం అవుతాయి. ఎన్విరాన్‌మెంట్‌కు సంబంధించిన చట్టాలెన్నో ఉన్నాయి. వాటిని ఇంప్లిమెంట్ చేయడం లేదు. అధ్యక్షా, ఇక్కడ రాజస్థాన్ హైకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్‌ను చదివి

వినిపిస్తాను. "Storage of fodder in a residential area constitutes pollution." That was the judgement given by the High Court of Rajasthan. ఆ విధంగా ప్రజలకు చైతన్యం వస్తుంది. ఇంచుమించు రోజూ మనం చూస్తున్నాం. ఈ అసెంబ్లీలో పాల్యూషన్‌కు సంబంధించిన క్వశ్చన్స్ వస్తున్నాయి. దానికి సరైన ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉందని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియచేసుకొంటున్నాను. ఇరిగేషన్ విషయానికి వస్తే అధ్యక్షా, ఎటువంటి త్యాగం చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నాను అని ముఖ్యమంత్రిగారు ఈ సభలో ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. ఆల్‌మట్టి విషయంలో వారు చొరవ తీసుకొని, ప్రధానమంత్రిగారితో మాట్లాడి, దానికి ఏదైనా పరిష్కార మార్గం కనుగొనవలసిన అవసరం ఈ రోజు ఎంతైనా ఉందని ప్రత్యేకంగా చెప్పవలసిన పని లేదు. 1995-96లో మనం ప్లాన్ లైజ్ తగ్గించుకొన్నప్పుడు ఇరిగేషన్ అలొకేషన్స్ తగ్గించుకొన్నాం. అయినప్పటికీ ముఖ్యమంత్రిగారు ఫౌండేషన్స్ చేస్తూ పోయారు. అవన్నీ కొన్ని కోట్ల రూపాయల వ్యయం అయ్యే పనులు. అయినా ఎటువంటి అలొకేషన్స్ లేకుండానే, ఏమి లేకుండానే వారు ఎందుకు ఆ విధంగా చేశారో ఎవరైనా అర్థం చేసుకోవచ్చు. కృష్ణా వాటర్ గురించి చాల విషయాలు చాల మంది చెప్పడం జరిగింది. గోదావరి, కృష్ణా వాటర్ గురించి ప్రభుత్వం చాల ఆలోచించవలసిన అవసరం ఉంది. గోదావరి నది నీళ్లు సముద్రంలోకి వృధాగా పోతున్నాయన్న విషయం బ్రహ్మయ్యగారు చెప్పారు. ఒక టి.ఎం.సి. వాటర్‌ను మనం ఉపయోగించుకొంటే 10కోట్ల రూ.ల ఆదాయం సమకూర్చుకోగలమని చెప్పారు. ఈ రోజున ఎన్ని వేల టి.ఎం.సి.ల గోదావరి నీళ్లు సముద్రంలోకి కలిసిపోతున్నాయో ఆలోచించండి. ఆ నీటిని మనం ఉపయోగించుకోలేని పరిస్థితి ఉంది. దానిని గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది. గోదావరి, కృష్ణా నదుల్ని కలిపే ప్రాజెక్టు గురించి నిపుణులు చెప్పడం జరిగింది. దానివల్ల తెలంగాణా, రాయలసీమ ఇరిగేషన్ ఫెసిలిటీస్ పెంచుకొనే అవకాశం ఉంటుంది. కాబట్టి దాని గురించి ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉంది. Some experts have suggested linking of Godavari, Krishna, Penna and Cauvery jointly taking up by Andhra Pradesh, Karnataka and Tamilnadu. This will be useful. It is a very technical issue. I think the government has to look to it and see what kinkd of a feasible outcome can be worked out in this regard. ఈ విధంగా అక్కడ కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు ఉపయోగపడే విధంగా ఉంటుందని చెప్పడం జరిగింది. This is a technical issue. అధ్యక్షా, హౌసింగ్ విషయానికి వస్తే వంకా సత్యనారాయణగారు చెప్పింది సత్యం. గత అసెంబ్లీలో తెలంగాణా ప్రాంతం గురించి ఒక చర్చ జరిగింది. పార్టీలకు సంబంధం లేకుండా చాల మంది సభ్యులు ఆరోజు మాట్లాడారు. ఈ రోజు దేశం మొత్తం చూసినట్లయితే, అటు ఉత్తర్‌ఖండ్, ఇటు జార్ఖండ్ గురించి, చిన్న రాష్ట్రాల గురించి కేంద్రంలో ఉన్నటువంటి పార్టీలు ప్రస్తావన చేస్తున్నప్పుడు ఈ రీజనల్ ఇంబ్యాలన్స్ గురించి మనం చాల జాగ్రత్తగా గమనించవలసిన అవసరం ఉంది. వాటిని దూరం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని నేను మీ ద్వారా మనవి చేస్తున్నాను. పోయిన అసెంబ్లీలో చర్చ జరిగినపుడు

అనేక విషయాల్ని ఆ రోజున ప్రస్తావనకు వచ్చాయి. Creation of regional committees, separate budget, diversion of funds, S.R.S.P. Stage-II, Icchampallly Project, implementation of Six Point Formula, education facilities to be increased. ఇలాంటి అనేక విషయాలు వచ్చినపుడు దానిని రెగ్యులర్‌గా మానిటర్ చేస్తామని ఆరోజ స్పష్టంగా హోమీ ఇవ్వడం జరిగింది. అది జరగలేదు. ఇది చాల సున్నితమైన సమస్య. గతంలో కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన గౌరవ శాసనసభ్యులు ఈ డిబేట్‌లో పాల్గొంటూ కొంత మంది వారి అనుభవాల గురించి చెప్పారు. ఆ రోజున నేను కూడ స్టూడెంట్‌గా ఉన్నాను. ఇలాంటి యాజిటేషన్స్ నివారించడం కోసం ఇంకా మనం చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. అటువంటి భావనలు కలుగకుండా ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకోవాలని నేను మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అధ్యక్ష, హైదరాబాద్ వాటర్ సప్లయ్ గురించి వస్తే, ఆరోజున మోహన్‌రెడ్డిగారు, ఇప్పుడు సీతారంగారు చెపుతున్నారు. Let us hope that there would be no difficulties. Now, let us not go into the details. రెండు, మూడు, నాలుగు సంవత్సరాలకు నీళ్లు వస్తాయని చెపుతున్నారు. జాప్యం జరిగిన మాట వాస్తవం. అది మా ప్రభుత్వం కావచ్చు, మీ ప్రభుత్వం అయినా కావచ్చు. కాబట్టి జాప్యం జరిగింది. అయినప్పటికీ కూడా డైవర్షన్ ఆఫ్ కృష్ణా వాటర్ ఫర్ 5.5 టి.ఎం.సి.ల నీటిని తీసుకొని వచ్చేటటువంటి కార్యక్రమాన్ని చేపడుతున్నారు. 5.5 టి.ఎం.సి వస్తే, this amounts to 19 million gallons per day. ఇప్పుడు మనకుండే వాటర్ సోర్సెస్ ఒక సంవత్సరం వర్షాలు పడకపోతే వుండవు. పడితే వుంటాయి. 150 ఎంజిడి. రెండూ కలిపితే 240 ఎంజిడి. 2000 సంవత్సరం నాటికి మన హైదరాబాదు జనాభా 62 లక్షలకు పెరుగుతుందని అంచనా. దానికి కావలసినది యించుమించు సరిపోతుంది. దూరదృష్టితో ఆలోచించి, సిటీకి గోదావరి వాటరును తీసుకురావాల్సిన అవసరం వుంది. That was also proposed by the experts committee. ప్రజలవద్దకు పాలన గురించి, శ్రమదానం గురించి ఎక్కువగా చెప్పదలచుకోలేదు. There has been a lot of conflicting statements from no less a person than the Chief Minister himself. మొదటి పివిపి నుంచి రెండవ పివిపి వరకూ సమస్యలను సాల్వు చేస్తామని చెప్పారు. రెండవ పివిపి తర్వాత కొంత డబ్బుతో కార్యక్రమాలు అప్పుడు చేస్తామన్నారు. మిగతావాటిని వచ్చే సంవత్సరం ప్రణాళికలో కలుపుతామని అన్నారు. ఈవిధంగా కేవలం అందరు అధికారులను తీసుకునిపోతే మూడవ పివిపి వచ్చే సరికి చాలా ప్రాంతాలలో అధికారులు అక్కడకు రాని పరిస్థితి వుంది. కేవలం ప్రజలను తప్పుదారి పట్టించడానికి అని ఆ భావన. శ్రమదానం వల్ల కొంత మంచి జరిగింది. రూ. 6కోట్ల పథకం రూ. 60 లక్షలతో పూర్తి చేశారని అన్నారు. ఏవిధంగా అది చేశారని సభ్యులకు తెలియజేస్తే మంచిది. పెద్ద పెద్ద ఖర్చులు లేకుండా చేయవచ్చు. Things like this we will certainly welcome. చీఫ్ సెక్రటరీ గారు వచ్చి కుండలకు రంగు వేయడం శ్రమదానం కాదు. ఒక ఉదాహరణ Why were you so critical about this Shramadanam.? హైదరాబాదు మెట్రోవాటర్‌కు సంబంధించిన 60మంది అధికారులు, సిబ్బంది 2

7.30 ది.

ఆర్టీసీ బస్సులలో రోజుకు 3వేల రూపాయల అద్దె కొప్పున రూ. 6వేలు కిరాయి కట్టి 60 మందిని కలిసి 6 లారీల చెత్త ఎత్తిపోశారు. ఇది పేపర్లలో కూడా వచ్చింది, వాస్తవం. ఇది శ్రమదానంకాదు. This is not a Shramdanam. This is only publicity stunt and this is very unfortunate. ఈ విధంగా కొన్ని విషయాలు సభ్యులు చెప్పినవి మనవి చేయదలచుకున్నాను. ప్రొద్దుటూరు పాలపాడి విషయం చెప్పారు. బహిరంగ సభలో ముఖ్యమంత్రిగారు రూ. 50 లక్షలు యిస్తామని చెప్పారు. ఇటీవల వీరారెడ్డి గారు రూ. 20లక్షలకు చెక్కు పంపించామని చెప్పారు. సంవత్సరం క్రితం ముఖ్యమంత్రిగారు రూ. 50 లక్షలస్తామని చెబితే, What is the result? The otherday, Rs. 25.00 lakhs were sent through the Collector. కల్వకుర్తిలో లిఫ్టు ఇరిగేషనుకు ఫౌండేషన్ స్టోను వేస్తామని అన్నారు. రక్షించారు వేయకుండా. వేసినా జరగదు కాబట్టి. అనంతపురంలో 22 సబ్ స్టేషన్లు యిస్తామన్నారు, అట్లాగే వుంది. ఇవన్నీ ముఖ్యమంత్రిగారు బహిరంగంగా చెప్పిన ప్రకటనలే. మార్కాపురంలో సబ్‌స్టేషన్లు యిస్తామని అన్నారు. లేదు. దిండి ప్రాజెక్టులో డబ్బు యిస్తామన్నారు, అదీ జరగలేదు. ఉరవకొండలో హంద్రీనీవాకు రూ. 40కోట్లు యిస్తామని రూ. 25కోట్లు కేటాయించారు. ఘండికోటకు రూ. 50కోట్లు అని రూ. 30కోట్లు కేటాయించారు. ముఖ్యమంత్రిగారు చేసిన బహిరంగ ప్రకటనలకు అర్థం లేకుండా, విలువ లేకుండా పోతే ప్రజలకు నమ్మకం కలగదు. అధ్యక్షా, చివరకు 2 విషయాలు. సిఇఆర్‌పి విషయంలో నాకు బాగా గుర్తు వుంది. రూ. 2వేల కోట్లతో వరల్డ్ బ్యాంకుకు ప్రపోజలు తీసుకొని పోతే...

(అంతరాయం)

సలహాలు అడుగుతారు చెప్పనివ్వకపోతే ఎట్లా అధ్యక్షా... తుఫాను వచ్చినపుడు, టెంపరరీగా ఉపశమనం కలిగిస్తే కాదు. పెరమనెంటుగా చేయాలని చెన్నారెడ్డిగారు ఆరోజు అమెరికాకు వైద్యం నిమిత్తం వెళ్లినపుడు వరల్డ్ బ్యాంకు అధికారులతో మాట్లాడినపుడు మొదటిదఫాగా రూ. 750 కోట్లు వారు యిచ్చిన దాని విషయంలో ఫాలో అప్ చేయాల్సిన అవసరం వుంది. They did not say that this is the end. దానిని యింప్లిమెంటు చేశాక, వాళ్లకు పోజ్ చేసే అవకాశం వుంది. 1990-91 వార్షిక ప్రణాళికతోబాటు రూ. 65కోట్లతో మారుమూల ప్రాంతాల అభివృద్ధి చేయడానికి, దానిని ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ఉంది. మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. You evolve a plan for the development of remote areas. రిమోట్ ఏరియా డెవలప్‌మెంటుకు చర్యలు తీసుకోకపోతే దుర్భర పరిస్థితులు, శాంతిభద్రతల సమస్యలు వస్తాయి. We have to develop the remote areas. ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలి. ఆరోజు ప్లానింగు కమీషను వారు చెప్పిన విషయం. Over and above the plan we are prepared to take up this plan. ఈ ప్రపోజల్ వారు అంగీకరించారు. 3 సంవత్సరాలు చేయండి. ఒక్క సంవత్సరంలో చేసినా యిస్తాం అని చెప్పారు. రూ. 400 కోట్లు తక్కువ అవుతుందని కాకుండా, యిలాంటి ప్రపోజల్సు తీసుకుని You please approach the planning Commission. అధ్యక్షా, ఎన్నాళ్లు ప్రభుత్వంలో

వున్నామన్నది కాదు. క్రెడిబిలిటీ చాలా ముఖ్యం. ప్రజలు చూస్తూ వుంటారు ఏం చేస్తున్నారో. We want you to succeed. Let me tell you (Dr. Sivaram) because let us understand the spirit of democracy and let us understand what we own to the people of this country, people of the state. మేము, మీరు అని కాదు. ఎవరు మంచి పనిచేసినా తప్పకుండా సక్సీడ్ కావాలని కోరుకుంటున్నాం. గత 7 సంవత్సరాలలో జరిగిన కార్యక్రమాల వల్ల రాష్ట్రం వెనుకబడిపోయింది. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు I agree that he is a young-

740 రా. ster. I also agree that he wants to do lot of things. నేను గతంలో కూడా శాసన సభలో మాట్లాడినప్పుడు చెప్పాను. వారిని చూస్తే నాకు చాలా సంతోషంగా ఉంది. I like his optimism. But I told at that point of time that saying is different from doing. Even today, I want to repeat it. I appreciate all his enthusiasm. There is some thing which is called mid course correction. ఇప్పుడు మనం అది చేసుకోకపోతే, we land ourselves into a lot of difficulties. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రులు ఏవిధంగా మారారో దానికి కారణాలు వేరే అయినా రెండు సందర్భాలలో తెలుగుదేశం పార్టీలో ముఖ్యమంత్రులు మారడానికి ఆర్థిక మంత్రులే కారణం అయ్యారు. రాజు గారు చాలా మంచి వ్యక్తి. I was surprised. He was surviving with latest Inter-Net latest computer. కమిటీరూము నెం. 3లో కంప్యూటర్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌లో నా తరువాత సెషన్‌లో ఆర్థిక శాఖా మంత్రిగారు వచ్చారు. లేటెస్టు కంప్యూటర్ వారు తెచ్చుకొన్నారు. దానిని చూసిన తరువాత నాకు ఆశ్చర్యం వేసింది. వారిని అడిగితే వారు ఇప్పటి వరకు కంప్యూటర్ వాడలేదనే మాట చెప్పారు. ముఖ్యమంత్రిగారు ఒక్కరే కంప్యూటర్ మానిటర్ చేస్తే సరిపోదు, వీరు కూడా చేయాలి. Let him trust himself. We would like to cooperate with the Hon'ble Finance Minister. The Chief Minister need not fear because he has a very good man. Thank you very much.

(శ్రీ) పి. అశోగ్గజపతిరాజు :- అధ్యక్షా, నాకు హౌస్ మూడు బాగా అర్థం అయినది. అంతేకాదు ప్రొద్దుట నుంచి 11గంటల సేపు కూర్చొని చర్చలో పాల్గొన్న గౌరవ సభ్యుల ఓపికకు సహనానికి నా ప్రత్యేక ధన్యవాదాలు తమరి ద్వారా తెలుపుకొంటున్నాను. ఈ అప్రొప్రియేషన్ బిల్లు ఎందుకు ప్రవేశ పెడతారో గౌరవ సభ్యులకు ప్రత్యేకంగా మాజీ మంత్రులకు తెలియనిది కాదు. The theme of the debate, the scope of the debate. తమరికి తెలియనికాదు. To brush up my own memory.

(Interruptions)

I sat since morning without interrupting anybody. I want to request this august House..

(Interruptions)

అయ్యా చాలా క్లుప్తంగా మాట్లాడతాను. I will not take even a second more than what is necessary. The debate on Appropriation Bill is restricted to matters of Public impossance or administration policy implied in the

grants covered by the bill and which have not already been raised while the relevent demands for grants were under discussion. The various poitns that have been discussed at leagth during the course of the debate relating to the various demands for grants cannot be the subject matter of discussion on Appropriation Bills. Subjects on which cut motions were moved and negatived during the discussion on demands for grants are not permitted to be discussed again during the discussion on Appropriation Bills. Whatever is not relevent to the discussion on demands for grants is also not relevent to the debate on the Appropriation Bills. The matters of detail which have not gone into during the discussion of a Appropriation Bill. గౌరవ సభ్యులకు ప్రత్యేకంగా సీనియర్ సభ్యులకు ఇది తెలియని విషయం కానే కాదు. అయితే ఎందుకు దానిని మరచిపోయారో నా లాంటి మనుష్యులకు డౌటు వచ్చింది. Is it because we are fond of our voices or we want to take the time of the House or we want to send the Finance Minister to the hospital as a nervous wreck? I do not know what the intention is. But, Sir, if repitition was the reason of this debate, I think we have amply succeeded. నా ప్రత్యేక ధన్యవాదాలు to the ruling party. In parliamentary practices, the time is divided between the party in power and opposition in proportionate to their strength in the House. Time taken by the Ministers is counted within the time allocated to the power. My special thanks to the Members of the ruling party for giving up their right or rather allowing the opposition to misappropriate their time during the Appropriation Bill. ఇది కూడా గౌరవ సభ్యులకు తెలియనిదికాదు. ప్రత్యేకంగా మాజీ మంత్రులకు తెలియనిది కాదు మాజీ లెజిస్లేటివ్ ఎఫైర్సు మంత్రిగారికి తెలియనిది కాదు.

శ్రీ పి. జనార్దనరెడ్డి :- అధ్యక్షా, మీ అధ్యక్షతన బిజినెస్ అడ్వయిజరీ కమిటి మీటింగు జరిగింది. ప్రభుత్వం పైన గౌరవంతో కాదు, మీ పైన గౌరవం కొద్ది మీరు ఆదివారం రోజున కూర్చిందామంటే ఉదయం 8.30 నిముషముల మంచి ఇప్పటి వరకు కూర్చిన్నాము. ఇప్పుడు అప్రాప్రియేషన్ బిల్లు మీద చర్చ జరిగింది. ప్రతిపక్ష స్థానంలో అశోక్‌గజపతిరాజుగారు ఉన్నప్పుడు మాట్లాడడం జరిగింది. ఇంతకు ముందే సాంప్రదాయం ఉన్నది. ఆయన ఏవిధంగా మట్లాడారో ఒకసారి ప్రొసీడింగ్స్ చూసినట్లయితే ఆయనకు అర్థం అవుతుంది. దాని మీద రూలింగ్ ఇవ్వండి. హాస్పటల్‌కు ఆయన పోతారో మమ్ములను పంపిస్తారో అర్థం కాని పరిస్థితి ఉంది. మంత్రిగారికి ప్రాబ్లెమ్ తెలియచేస్తున్నాను. ఇట్లా మాట్లాడడం మంచి పద్ధతి కాదు. మేము పేషెన్స్‌తో ఇంత సేపు కూర్చొన్నందుకు అభినందించవలసింది పోయి ఇట్లా మాట్లాడడం మంచిది కాదు. వారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్ని గెలిటిన్ చేశామో ఏం మాట్లాడనిచ్చారో మరచిపోవద్దు.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు జనార్థనరెడ్డిగారు ప్రాబ్లెమ్ చేశారు. He is well within his rights to protest. కాదు అనడానికి, I do not

dare. In democracy they are entitled to express their protest. తమరి ద్వారా గౌరవ సభ్యునికి చిన్న మనవి - give me ten minutes time without any interruptions. తరువాత మీ ఇష్టం నాయనా? ఇంటరప్ట్ చేస్తూ వెళితే....

MR. SPEAKER :- At an appropriate time, I will give ruling.

7.50 ర. **శ్రీ పి. అశోక్‌గజపతి రాజు** :- ఎవరికి బాధ కలిగించడం నా ఉద్దేశ్యం కాదు. We don't want to create problems to others. Because, I am also a human being. ప్రజాస్వామ్యానికి ఒక క్రొత్త అర్థం ప్రజల దగ్గర వస్తుందేమోనని భయపడుతున్నాను. భయం దేనికంటే, ఇది ఒక ఫ్యాషన్ అయిపోతుందేమోనని. ఏ మంత్రి మాట్లాడినా మధ్యలో దూరాలనేది ఒక లెజిస్లేచర్ ఫ్యాషన్ అయిపోతే, మా కంటే ఎక్కువ ప్రాబ్లమ్స్ స్పీకరు గారికి వస్తాయి. అలాగే రాకూడదని నాకు కూడా భయం ఉంది. అయితే 'రికార్డ్స్ ఆఫ్ యాక్ట్స్' మనం ఈ సెషన్‌లో సృష్టించాము. అప్రాప్రియేషను బిల్లుపైన ఇంత సుదీర్ఘమైన చర్చ- 18 మంది గౌరవసభ్యులు వారి విలువైన సలహాలు ఇవ్వడం సంతోషదాయకమైన విషయం. టీడియస్ రెపిటిషన్ మాత్రం రిప్లయిస్‌లో రాకూడదని అనుకుంటున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- ఆయన ఎన్నిసార్లు రెపీట్ చేశారో ఒకసారి అడగండి.

రామారావుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత వాగ్దాన భంగం చేశారు. 1994 డిసెంబరు 12వతేదీన - అధికారం చేపట్టిన తరువాత, ప్రమాణస్వీకారం చేసిన తరువాత జనవరి 1, 1995 తేదీన వాణిజ్య శాఖమంత్రి శ్రీ అశోకగజపతిరాజు సర్‌ఛార్జిని 10 పర్సెంటువున్నదాన్ని 20 పర్సెంటు చేసి 46 నిత్యావసర వస్తువుల ధరలు పెంచడం జరిగింది. సర్‌ఛార్జి పెంచడం వల్ల వస్తువులు ధరలు పెరిగాయి. 185 కోట్లు పన్ను వేశారని యీ సందర్భంగా జ్ఞాపకం చేస్తున్నాను. 1995 ఆగస్టు 5వతేదీన యీ ఎలక్ట్రిసిటీ ఛార్జీస్‌ను పెంచడం జరిగింది. దాదాపు 330 కోట్ల రూపాయల పన్ను వేయడం జరిగింది. ఆర్.టి.సి. రేట్లు 1995 ఆగస్టు 5వ తేదీన పెంచడం జరిగింది. 1996 ఆగస్టులో తిరిగి పెంచారు. 150 కోట్ల వరకు పెంచారు. ఆర్డినరి బస్సుకు 4 పైసలు పెంచారు. లగ్జరీ బస్సులు, డీలక్సు బస్సులకు 5-6 పైసలు పెంచి రాష్ట్రంలో ప్రజల మీద పన్నులు వేశారు. మోటరు వెహికిల్స్ రిజిస్ట్రేషన్ ఛార్జీస్ పెంచారు; ఎలక్ట్రిసిటీ ఛార్జీస్ పెంచారు; అన్ని పెంచిన తరువాత మళ్ళీ పన్నులు వేయాలనే అభిప్రాయంతో వున్నారు. ప్రజల దగ్గర స్పందన అని, పత్రికా విలేకరుల సమావేశంలో కన్‌సిడర్‌చేశామని అన్నారు. మేధావులతో పరిశీలన చేశాము, లెజిస్లేటర్స్‌తో కన్‌సిడర్ చేశామని అన్నారు. అశోకగజపతిరాజుగారు చేసిన స్పీచ్ గురించి ఒక మాటను మనవి చేస్తున్నాను. యీ సందర్భంగా జ్ఞాపకం చేయకతప్పదు. రిసోర్సెస్‌ను మొబిలైజేషన్ గురించి చెప్పారు. "besed on the feed-back from the public" That is the contention which I want to impress upon you Sir. ఫలానావారి మీద ఎక్కువ వేయాలి, తక్కువ వేయాలని ప్రజలు చెప్పరు. కాబట్టి ప్రజలకు సమాధానం చెప్పవలసిన అవసరం వున్నది. Valuable opinions of the House in the last Session. ప్రజలు, రైతాంగంగాని పన్ను వేయమని చెప్పలేదు. నీటితీరువా, విద్యుచ్ఛక్తి రేట్లు, రెండురూపాయల కిలో బియ్యం మూడున్నరకు చేయమని చెప్పలేదు. యివన్నీ కూడా వాస్తవ విరుద్ధంగా వున్నాయి. సేల్సు టాక్సు బిల్లు గురించి మనవి చేస్తున్నాను. మీకు ఎంత డబ్బు వస్తుంది? టర్నోవరు టాక్సు 120 కోట్లు వస్తుందని అన్నారు. మీరు అపొజిషన్ పార్టీలో వున్నప్పుడు యిది అన్యాయం, అక్రమం మీరు తీసివేయాలి తీవ్రంగా కోరడం జరిగింది. తెలుగుదేశం పార్టీ ఈనాడు ప్రభుత్వంలో వుండి, 1శాతం నుంచి 5 శాతం వరకు పెంచారు. యీ బిల్లులో పెట్టవలసిన అవసరంలేదు. డిస్కషన్ చేయవలసిన అవసరం వున్నది. 5(సి) తీసుకోండి? మీరు ప్రొవిజన్ ఎందుకు చేశారు. 5(ఎ) ఆఫ్‌ది ఏక్ట్ కొత్తగా ఎమెండుమెంటు పెట్టి తీసుకొచ్చారు. Sir, Section - 5(a) and 5(b) of the Act were further amended to increase the rate of taxation, which will affect the common man. It has been decided to levy Turnover Tax at the rate of 12.5%. We strongly oppose it. By this, they are getting Rs. 195.00 crores, which is a burden on the common man. ఈవిధంగా మోసం

9.30 రా.

చేశారు. ఎ. షెడ్యూలుతో, బి.షెడ్యూలుతో పన్నులు పెంచారు. ఆబ్జెక్ట్సులో ఒక కార్యక్రమం చెప్పారు. ఇది వాల్యూ ఏడెడ్ టాక్సు వేశారు. యీ వాలూ ఏడెడ్ టాక్సు వేయడానికి వీలు లేదని ఆబ్జెక్షన్ చెప్పడం జరిగింది. ఎక్స్‌పరిమెంటల్ బేసిక్‌మీద వేశారు. బాడ్ ఎఫెక్ట్ అనే మాట

వస్తున్నది. కొత్తగా, It is affecting already 19 Commodities. Now, the turnover Tax at the rate of 12.5% is going to be fixed. మొత్తం సర్‌ఛార్జి, సేల్స్ టాక్సు పెంచడం వల్ల నిత్యావసరవస్తువుల ధరలు పెరిగి పోవడంవల్ల మహిళలపై భారం పడుతుంది కాబట్టి మేము యీ బిల్లును అపోజ్ చేస్తున్నాము అనే మాట మనవి చేస్తున్నాను. యీ టాక్సును ఉపసంహరించుకోవాలని కోరుచున్నాను. ఇలాగే ఇంకొక టాక్సు వున్నది. హోటల్స్ లాడ్జింగ్, ఫుడ్ దీనికి సంబంధించి మీకు తెలుసు. రాష్ట్రంలో లాడ్జెస్‌లో రేట్లు ఏవిధంగా పెరిగాయో మీకు తెలుసు. 10 సంవత్సరాలలో కంటె, లాస్టు ఇయర్ నుంచి డిస్‌ప్రపోర్షనేట్‌గా అనాడు 100 వుంటే అది 1000 రూపాయలకు పెంచడం జరిగింది. There is no control over that. కొత్తగా మీరు ప్రవేశపెట్టింది ఏమిటంటే, సి.డి ఆర్. హాస్పిటల్స్, కార్పోరేట్ హాస్పిటల్స్, అపోలో హాస్పిటల్స్ స్పెషల్ హాస్పిటల్స్ వున్నాయి. వాటి మీద కూడ వేశారు. చాలా అన్యాయం. అందువల్ల యీ టాక్సును కూడా ఉపసంహరించుకోవాలని మనవి చేస్తున్నాను. యీ టాక్సు వల్లకూడా దాదాపు 50-60 కోట్లు వస్తుంది. లగ్జరీ సిగరెట్లు వచ్చాయి కాబట్టి టాక్సు అక్కడ వేస్తున్నామనే మాట చెప్పారు. బీడీ కాల్చుకునేవారిపై లగ్జరీ టాక్సు వేయడం చాలా అన్యాయం. 20-30 రూపాయల సిగరెట్లు వుంటే వేయండి? బీడీల మీద పన్ను వేయడం న్యాయంగా లేదని మనవి చేస్తున్నాను. మసాలా, పాన్‌మసాలల మీద కూడా వేశారు. పెద్ద పెద్ద ధనిక వర్గాల మీద, పెద్ద పెద్ద భూస్వాముల మీద, ఆస్తులు వున్నవారిమీద వేయండి? కాని కామన్‌మాన్ మీద పన్నువేయడం ద్వారా వచ్చే ఆదాయం కూడా గవర్నమెంటుకు చాలా తక్కువగా వుంటుంది. యిది తగ్గించుకోవాలని మనవిచేస్తున్నాను. సామాన్యమానవుడు ఉపయోగించే కలర్‌టీవీ, టెలిఫోన్‌మీద కూడా లగ్జరీ టాక్సు వేస్తున్నారు. కార్పోరేట్ హాస్పిటల్స్‌లో కొన్ని కండిషన్స్‌మీద వేస్తున్నారు. లగ్జరీ టాక్సు సమాన్యప్రజానీకంతోబాటు హోటల్స్, లాడ్జెస్ రేట్స్ కార్పోరేషన్స్ వసూలు చేస్తున్నారు. రేట్లు పెరగడానికి అవకాశం వున్నది అని మనవి చేస్తున్నాను. ఈ లగ్జరీ టాక్సు బిల్లును కూడా అపోజ్ చేస్తున్నాము. దీనిని విత్‌డ్రా చేసుకొనవలసిందిగా మనవిచేస్తున్నాను. మూడవ బిల్లు ప్రొఫెషనల్ టాక్సుకు సంబంధించింది. యీ ప్రొఫెషనల్ టాక్సు గురించి చదివి వినిపిస్తాను. డ్రైవర్సు, డాక్టర్సు, జర్నలిస్టులు, జెన్సిస్, ఫోటోస్ కాపీస్ తీసే జిరాక్స్ వారి మీద కూడా ఎక్కువ వేశారు. 550 రూపాయలు కట్టాలి. వీడియో కాసెట్స్, లైబ్రరీకి సంబంధించి 660 కట్టాలి. ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్, ట్రైనింగు ఇన్‌స్టిట్యూషన్స్‌కు 750 కట్టాలి.

(శ్రీ) **సి.హెచ్. విద్యాసాగరరావు** :- వెంకటరెడ్డిగారికి మనవి చేసేది ఒకటి. మన ముందున్న నాలుగు బిల్లు అని ఎప్పుడో ఎప్రొప్రియేషన్ బిల్లులో వున్నాయి. పాసు అయ్యాయి. ఇండస్ట్రీ తప్ప అన్ని సబ్జెక్టులను చర్చించడం జరిగింది. డిసెంబరులో ఎప్పుడో వచ్చాయి. మొత్తం బిల్లులకు వ్యతిరేకిస్తున్నారు. దీనికి ఇంకా సమయం తీసుకోకుండా తొందరముగిస్తే బెటర్. Already the Appropriation Bill has been voted. I hope he will finish his speach early. నిన్న మొన్న వచ్చి వుంటె అది వేరే విషయం.

శ్రీ గాదె వెంకటరెడ్డి :- చాలా వున్నప్పటికి కూడా కండ్యూసివ్‌గా మాట్లాడి తొందరగా పూర్తి చేయాలనే అభిప్రాయం వున్నది. ఈ రాష్ట్రంలో అన్‌ఫార్చ్యునేట్‌గా, పేదవారిపై విచక్షణ లేకుండా ఎవరు అయితే ఆఖరుకు ఎస్‌టిడి బూత్స్ పెట్టుకుంటారో, ఫిజికల్లి హాండికాప్డ్, చిన్నా పెద్దలకు 350 రూపాయలు ప్రొఫెషనల్ టాక్సు వేశారు. ఒకటి కూడా వదిలి పెట్టలేదు. టాక్సులు వేయడం చాలా అన్యాయమని మీకు మనవి చేస్తున్నాను. యీ టాక్సును కూడా మీరు ఉపసంహరించుకుని సామాన్య మానవునికి ఆదుకోవడానికి ప్రయత్నించాలి. ఇకపోతే మోటార్ వెహికల్స్ టాక్స్ గురించి చెప్పాలి. గతంలో ఎంట్రీ టాక్స్‌కు సంబంధించినంతవరకు ఆంధ్ర రాష్ట్రంలో ధర్నాలు జరిగాయి, చాలా ఎజిటేషన్ జరిగింది. మేమంతా ఉద్యమం చేశాం. మా ప్రభుత్వం రాగానే ఎంట్రీ టాక్స్‌ను రద్దుచేస్తామాన్నాం. అందువల్ల మేము అధికారంలోకి రాగానే మొట్టమొదట చేసిన పని 1990లో ఆంధ్ర రాష్ట్రంలో ఎంట్రీ టాక్స్‌ను తీసివేయడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక ఆర్.టి.సి. ఛార్జెస్ పెంచారు, ఎలక్ట్రిసిటీ ఛార్జెస్ పెంచారు, మొత్తంపై పెంచిన పన్నుల వల్ల అదనపు రాబడి 2150 కోట్లు అని అశోక్‌గజపతి రాజుగారు అంటున్నారు, కాని ప్రజలపై ఇంకా ఎక్కువగా 3500 కోట్ల మేరకు పన్నుల భారం పడే పరిస్థితులు ఉన్నాయని మనవిచేస్తున్నాను. ఇంకా ప్రజలపై అదనపు భారాన్ని మోపే పరిస్థితి ఉంది. ఇంకా డెఫిసిట్‌లోనే ఉన్నాం కాబట్టి ఇంకా పన్నులు వేయక తప్పదని ముఖ్యమంత్రిగారు అంటున్నారు. 24వ తారీఖున జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఏ ఏ పన్నులు విధించాలో నిర్ణయం చేశారు. ఆ పన్నులు ఏవిధంగా ఉండాలన్న విషయంకూడా బడ్జెట్‌లో ప్రస్తావించడం జరిగిందని కూడా మనవిచేస్తున్నాను. ఆ పన్నులు 1.8.96 నుంచి అమలులోకి వచ్చేవిధంగా ఆర్డినెన్స్ ఇష్యూ చేయడం జరిగింది. నీటితీరువాను ఏవిధంగా నిర్ణయం చేశారో మనకు తెలుసు. ఒక పంటకు ఒక ఎకరానికి ఒక బస్తా ఇవ్వాలని, రెండు పంటలైతే రెండు బస్తాలు ఇవ్వాలని నిర్ణయంచేశారు...

9.40 రా.

(అంతరాయం)

శ్రీ కె. హరీశ్వర్‌రెడ్డి :- సబ్జెక్టు మీద మాట్లాడాలి...

శ్రీ గాదె వెంకటరెడ్డి :- ఎవరయ్యా మాట్లాడేది, ఏం మాట్లాడాలో మాకు తెలుసు. నీటి తీరువా పెంచాలని మంత్రివర్గంలో చేసిన నిర్ణయం పత్రికాముఖంగా వచ్చిన తరువాత పెంచిన పన్నుల్ని తగ్గిస్తున్నామని శాసన సభలో చెపితే అసలు ఇప్పుడు అది ఉందా? అసలు ఉంటేకదా తగ్గించడానికి? పన్ను లేనప్పుడు తగ్గిస్తున్నామని చెప్పడం ఏం న్యాయమని అడుగుతున్నాను. బై ఎలక్షన్స్‌ను దృష్టిలో పెట్టుకొనే ప్రజలను మోసం చేసి ఈ రకమైన ప్రకటనలు చేస్తున్నారు. అందువల్ల ఇది ఉందా లేదా అవేది స్పష్టంగా ప్రకటించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. మీరు విత్‌డ్రా చేసుకొని వుంటే ఆ మాట స్పష్టంగా చెప్పండి. ఆవిధంగా స్పష్టంచేయకుంటే అది ప్రజలను మిస్‌లీడ్ చేయడమేనని మనవిచేస్తున్నాను. అందువల్ల ఈ బిల్లును కూడా మీరు విత్‌డ్రా చేసుకొమ్మని మనవిచేస్తున్నాను. నీటి తీరువాగాని, అదేవిధంగా ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. గాని,

ఎ.పి.ఎస్.ఇ.బి.గాని - ఏదైనాసరే రైతులపై, ప్రజలపై మోపిన పన్నులను ఉపసంహరించుకొమ్మని మనవిచేస్తూ ప్రజలపై వేసే ఈ టాక్స్‌లను ఆపోజ్‌చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :- అధ్యక్షా, మోటార్ వెహికిల్స్ ఎంట్రీ టాక్స్‌ను 4 నుంచి 8 శాతానికి పెంచారు. దీనిని మా పార్టీ వ్యతిరేకిస్తున్నది. అలాగే సేల్స్ టాక్స్ ఉంది. 10 లక్షల కన్నా తక్కువ టర్నోవర్ ఉన్నవారిపై కూడా టర్నోవర్ టాక్స్ విధిస్తామన్నారు. ఈనాడు ధరలు విపరీతంగా పెరిగిపోయాయి, కాబట్టి చిన్న చిన్న (ట్రేడర్స్) టర్నోవర్ కూడా 10 లక్షలవరకు ఉంటుంది కాబట్టి వారిపై కూడా భారం పడుతుంది. అందువల్ల ఈ బిల్లునుకూడా మా పార్టీ తరపున వ్యతిరేకిస్తున్నాం. అదేవిధంగా విలాస్ హోటళ్లు, ఆసుపత్రులు మొదలైన వాటిపై విచక్షణారహితంగా పన్నులు వేశారు, కాబట్టి దీనినికూడా మేము వ్యతిరేకిస్తున్నాం. అదేవిధంగా ఉద్యోగులపై ప్రొఫెషనల్ టాక్స్‌ను విధించారు. ఎక్కువ జీతాలు తీసుకొనే ఉద్యోగులపై టాక్స్ వేయవచ్చు, కాని విచక్షణా రహితంగా నెలకు 2500 రూపాయలు సంపాదించే ఉద్యోగులపై కూడా ఈటాక్స్ వేస్తున్నారు. ఈనాడు ఎవరికి కూడా 2500 రూ.ల కన్నా తక్కువ జీతం లేదు. కాబట్టి చిన్న ఉద్యోగులపై దీనివల్ల భారం పడుతున్నది కాబట్టి ఈ బిల్లునుకూడా మేము వ్యతిరేకిస్తున్నాం. ప్రజలపై భారంవేసే ఈ 4బిల్లులను కూడా మేము వ్యతిరేకిస్తున్నాం. వీటిపై చర్చించే అవకాశం కూడా లేకుండా పోయింది. మీకు మెజారిటీ ఉంది కాబట్టి ఎట్లాగైనా పాస్ చేసుకొంటారు. ఏమైనప్పటికీ విచక్షణా రహితంగా టాక్సులను విధించి బిల్స్‌ను పరిశీలించే అవకాశం కూడా లేకుండా చేశారు కాబట్టి మా పార్టీ తరపున ఈ 4బిల్లులను వ్యతిరేకిస్తున్నాం.

శ్రీ ఎం.ఎ.గఫూర్ :- అధ్యక్షా, ఇన్ని బిల్స్‌ను ఒకేసారి ప్రవేశపెట్టి హడావిడిగా చర్చించి పాస్ చేయమనడం సరైందికాదు. ఇంత హడావిడిగా బిల్స్‌ను పాస్ చేస్తున్నందుకు మా పార్టీ తరపున నిరసన తెలుపుతున్నాం. ముఖ్యంగా వృత్తి పన్నుగురించి ఆందోళన చేస్తున్నారు, ఈవిధంగా పన్ను విధించడంపై చాలా వ్యతిరేకత ఉంది. వృత్తి పన్నులను విపరీతంగా పెంచడం జరిగింది. ఈనాడు 1500 రూపాయల జీతంతో ఒక చిన్న గుమస్తా తన కుటుంబాన్ని కూడా పోషించుకోలేని పరిస్థితులూ ఈవిధంగా పన్ను విధించడం సమంజసంగా లేదు. దీని మార్జిమం లిమిట్ 2500 కు పెంచారు, మాకు అభ్యంతరంలేదు. కాని వెయ్యి, 1500 రూ.లు సంపాదించుకొనే గుమాస్తాపై కూడా పన్ను విధించే పద్ధతిలో ఆలోచించడం మంచిదికాదు. ఈ దేశంలో సక్రమంగా పన్నులు చెల్లించేది ఎవరంటే ఉద్యోగులే, ఎందుకంటే ప్రభుత్వమే వారికి జీతాలు చెల్లిస్తుంది కాబట్టి వారి ఆదాయం అందరికీ తెలిసేదిగా ఉంటుంది. కాని వ్యాపారం చేసేవారి ఆదాయం ఎంత వుంటుందో వారు సరిగాలెక్క చూపరు, వారి పన్నులు ఎగవేయడానికి అవకాశం ఉంది, కాని ఉద్యోగికి ఆ అవకాశం లేదు. అందువల్ల మీరు పై స్థాయి ఉద్యోగులనుంచి మార్జిమం పన్ను వసూలు చేయండి, కాని 2వేల రూపాయలలోపు ఆదాయాన్ని పొందేవారిని వృత్తి పన్నుమంచి మినహాయించవలసిందిగా మా పార్టీ తరపున సూచిస్తున్నాం. ఈనాడు లీగల్

ప్రొఫెషన్‌లో బ్రతకలేక ఆ ప్రొఫెషన్‌ను వదలిపెట్టిపోయేవారు ఎంతో మంది ఉన్నారు. ఇలాంటి పరిస్థితి ఉన్నప్పుడు వారిపై కూడా టాక్స్ వేయడం న్యాయం కాదు. •కాబట్టి వారిని కూడా మినహాయిస్తూ ఈ బిల్లును సవరించాలని మనవిచేస్తున్నాను. ఇదివరలో 20 రూపాయలు చెల్లించేవారిపై ఇప్పుడు 80 రూపాయల పన్ను పడుతోంది, అంటే ఒకేసారి నాలుగురెట్లు పెరిగింది. ఒకేసారి నాలుగురెట్లు పెంచడం న్యాయం కాదు. ఈ బిల్లును సవరించుకొనే అధికారం ప్రభుత్వానికి ఉంది కాబట్టి ఉద్యోగులపై అధిక భారం పడకుండా చూడాలని కోరుతున్నాను. ఈ ప్రభుత్వానికి వెన్నుముకగా వున్న మిడిల్ క్లాస్, లోయర్ మిడిల్ క్లాస్ వారికి సంబంధించి ఈ వృత్తి పన్నును పెంచకూడదని మనవిచేస్తున్నాను.

ఇక కార్పోరేట్ హాస్పిటల్‌కు వచ్చే ఇన్‌కం మీద పన్ను వేయండి. కాని రోగులపై ఆ పన్నుల భారం పడకుండా చూడండి. ఎందుకంటే తప్పనిసరిగా రోగులు ఎయిర్ కండిషన్డ్ రూముల్లో ఉండవలసిన కొన్నిరోగాలు ఉన్నాయి. కాబట్టి అలాంటి వాటిని మినహాయించండి. అదేవిధంగా లాడ్జెస్ మీద పన్నులు వస్తే వేయండి. కాని రోగులపై భారం పడే పన్నులు వేయకండి, కార్పోరేట్ హాస్పటల్స్ ఇన్‌కంపై పన్నులు వేయండి అని నేను మనవి చేస్తున్నాను.

9.50 రా. **శ్రీ బద్దం బాల్‌రెడ్డి** :- అధ్యక్షా, ఒకేసారి 4బిల్స్‌ను పెట్టి హడావిడిగా చర్చించి పాస్‌చేయమంటే కష్టతరమైన విషయం. ఈవిధంగా చేస్తే ప్రజలకు న్యాయం చేయలేం, కాబట్టి హోర్రీ బర్రీగా ఈబిల్స్‌ను పాస్ చేయడాన్ని మాపార్టీ తరపున వ్యతిరేకిస్తున్నాం. ఈనాడు పేదవాళ్లు మన దేవుళ్లు అంటున్నాం, అలాంటప్పుడు అలాంటి పేదవారికి నైవేద్యం పెట్టే బదులు ఈవిధమైన పన్నులు భారాన్ని మోపితే ఎట్లా అని ప్రశ్నిస్తున్నాను. రోజు రోజుకు పన్నులు పెంచుకొంటూ పోతున్నారు. ఒక రోజున ఆర్డినెన్స్ ద్వారా పన్నులు పెంచి, 30 రోజులు అసెంబ్లీ నడిచిన తరువాత చివరి రోజు అయిన ఈనాడు అన్ని బిల్లులు ఒకటేసారి పెట్టి పాస్ చేయమంటే ఎట్లా అధ్యక్షా? క్లాజు వైజు చర్చ జరగాలంటే ఇబ్బంది అవుతుంది. సమయం కూడా లేదు.

అధ్యక్షా, టర్నోవర్ ట్యాక్స్ వేశారు. ఈరోజు పాన్ డబ్బా వాడు కూడ నెలకు 10వేల రూపాయలు సంపాదించే పరిస్థితి ఉన్నది. వాళ్ల మీద కూడా టర్నోవర్ ట్యాక్స్ వేసే ప్రమాదం ఉంది. అందరి మీద టి.ఓ.టి. వేస్తున్నారు. గతంలో ఈ విషయమై ఆందోళన జరిపితే విరమించుకొన్న సంగతి గుర్తు చేసుకోండి. మీరు పెంచిన పన్నులు ఉపసంహరించుకోవలసిందిగా కోరుతున్నాను.

లగ్జరీ ట్యాక్స్ వేస్తామని మరో బిల్లు తెచ్చారు. ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. కాని ఆ రోజు రోగినికూడ మీరు బాధపెడుతున్నారు. డబ్బు కట్టాలనే పరిస్థితిలో హాస్పిటల్స్‌పైన కూడ లగ్జరీ ఛార్జీలు పెంచబోతున్నారు. దానివల్ల రోగులకు ఎంత నష్టం కల్గుతుందో అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. ఇప్పుడు ఉన్న కార్పోరేట్ హాస్పిటల్స్ రోగులకు సరైన సౌకర్యాలు కల్పించలేని పరిస్థితిలో ఉన్నాయి. అదే విధంగా హోటల్స్ మీద కూడా లగ్జరీ ఛార్జీలు వసూలు చేయబోతున్నారు. ఏ రాష్ట్రం అయినా బాగుపడాలంటే టూరిస్టులు ఎక్కువగా రావాలి. మన రాష్ట్రంలో మంచి హోటల్స్ ఉన్నా కూడా విపరీతమైన ట్యాక్స్‌లు వసూలు చేస్తే, వచ్చే

టూరిస్టులు కూడా రారు. దానివల్ల మన రాష్ట్రం ఆర్థికంగా మెనుకబడిపోతాది. కర్ణాటక, రాజస్థాన్, హర్యానా, ఢిల్లీ రాష్ట్రాలు బాగా ఎందుకు అభివృద్ధి చెండాయి? అక్కడకు టూరిస్టులు విదేశాల నుండి వస్తారు. కాని మన దగ్గరకు చాల తక్కువగా వస్తున్నారు. కాబట్టి ప్రతి దాని మీద లగ్జరీ ట్యాక్స్ వేయడం మంచిది కాదు. దానిని విరమించుకోమని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ప్రొఫెషనల్ ట్యాక్స్ విషయానికి వస్తే, అధ్యక్షా, ఈరోజు చిన్న ఉద్యోగి కూడా 2500 రూ.ల తక్కువ కాకుండా నెలకు సంపాదిస్తున్నాడు. అంటే ప్రతి ఒక్క చిన్న ఉద్యోగి మీద కూడా మీరు వృత్తి పన్ను వేయబోతున్నారు. గతంలో లాయర్స్ 100రూ.లు కడితే, ఇప్పుడు 1000రూ.లు కట్టవలసి వస్తాది. ఈ బిల్లు వల్ల మీరు కూలీ చేసే వారి మీద, లేబర్ పనిచేసే వారి మీద కూడా బలవంతంగా ఈ వృత్తి పన్ను రుద్ది వసూలు చేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. కాబట్టి ఈ బిల్లును కూడా మా పార్టీ తరపున ప్రత్యేకంగా వ్యతిరేకిస్తున్నాను.

ఇకపోతే మోటార్ వెహికల్స్ మీద ఎంట్రీ ట్యాక్స్ విధిస్తూ మరో బిల్లు తెచ్చారు. 4 శాతం నుండి 8 శాతానికి పెంచుతామంటున్నారు. ఇతర రాష్ట్రాల్లో కొనుగోలు చేసి, ఇక్కడకు తీసుకొని వచ్చే వెహికల్స్ మీదమీరు ఎంట్రీ ట్యాక్స్ వేస్తున్నారు. అసలు ఇతర రాష్ట్రాలకు వెళ్లి ఎందుకు కొనవలసి వస్తున్నదో ఆలోచించారా? అక్కడ మన కంటే ట్యాక్స్ రేట్లు తక్కువగా ఉండబట్టే అక్కడకు వెళ్లి కొంటున్నారు. వాటి మీద మళ్లీ మీరు ఈ రోజు పన్ను వేస్తామంటున్నారు. అది ఎంతవరకు సమంజసం అని నేను అడుగుతున్నాను. ఈ బిల్ వల్ల చాల మందికి భారం అవుతాది. అధ్యక్షా, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలకు భిన్నంగా అన్నిటి మీద పన్నులు వేస్తున్నారు. కిలో రెండు రూ.ల బియ్యం పథకం వల్ల 1500 కోట్ల రూ.లు, ప్రొహిబిషన్ వల్ల మరో 1500 కోట్లరూ.లు మొత్తం3వేల కోట్ల రూపాయలు ప్రభుత్వ బొక్కసానికి నష్టం కల్గిందని చెప్పి ఏ వస్తువును వదిలిపెట్టకుండా అన్నిటి మీద పన్నులు వేస్తున్నారు. ఆ 3వేలకోట్ల రూ.ల నష్టాన్ని భర్తీ చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. నిజంగా ఇప్పుడు ఈ ప్రభుత్వం ఏవిధంగా తయారయింది అంటే, గతంలో ఔరంగజేబు జుట్టు పన్ను వసూలు చేసినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆర్థిక మంత్రి అశోక్‌గజపతిరాజు, ఈయన కూడ చక్రవర్తి కాబట్టి, ఎన్ని పన్నులు వేస్తున్నారో అర్థం కావడంలేదు.

కాబట్టి సేల్స్‌ట్యాక్స్ బిల్లు, ఎంట్రీ ట్యాక్స్‌బిల్లు, లగ్జరీ ట్యాక్స్ బిల్లు, ప్రొఫెషనల్ ట్యాక్స్ బిల్లులన్నింటిని మా పార్టీ తరపున వాటివి పూర్తిగా వ్యతిరేకిస్తూ వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ, సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ గడ్డె రామ్మోహనరావు :- అధ్యక్షా, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ వాలుగు బిల్లులను మా పార్టీ అయిన డి.పి.ఎఫ్. తరపున సమర్థిస్తున్నాం...

(సభలో నవ్వులు)

మా పార్టీ అనగానే ఎందుకు నవ్వులు అధ్యక్షా, మా పార్టీలో 7గురు ఎం.ఎల్.ఏలున్నారు. అంతకంటే తక్కువగా బి.జె.పిలో ముగ్గురు, ఎం.ఐ.ఎం. పార్టీలో ఇద్దరు ఉన్నారు. మేము వ్యక్తిగతంగా గెలిచిన వాళ్లం. ఎవరి బొమ్మలు పెట్టుకొని గెలవలేదు. మేము ఈ బిల్లుల్ని సమర్థిస్తున్నాం. కాని ఒక చిన్న పాయింట్. రొయ్య పిల్లల మీద కూడా 10శాతం ట్యాక్స్ వేశారు. అంటే హ్యాచరీస్‌లో తయారయ్యే పిల్లల మీద వేశారు. అయితే రొయ్యిపిల్లలు అటు హ్యాచరీస్‌లోనూ, ఇటు సముద్రంలోనూ దొరుకుతాయి. మరి ఏవిధంగా అవి ఎక్కడి రొయ్యపిల్లలు అని గుర్తిస్తారు? రొయ్యపిల్లల మీద గుర్తులు వుండవుకదా. కాబట్టి అధికారులు ఎవరూ కూడా దాని మీద ట్యాక్స్ వేసే పరిస్థితి ఉండదు. కాబట్టి ఈ ట్యాక్స్ వల్ల ప్రభుత్వానికి ఆదాయం రాకపోవచ్చు. కాబట్టి ఆ ట్యాక్స్‌ను రద్దు చేయమని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్ :- అధ్యక్షా, ఎంట్రీ ట్యాక్స్ 8 పర్సెంట్ వేస్తున్నారు బాగానే ఉంది. కాని మన మెంబర్స్‌కు సంబంధించినంతవరకు మెంబర్స్‌కు వెహికల్స్ మిలటరీ వాళ్లు ఇస్తారు. వాళ్లు మద్రాస్, ఢిల్లీ రాష్ట్రాల నుండి తెప్పిస్తారు. ఫార్స్‌బుల్‌గా అక్కడి నుండి తెప్పించి ఇక్కడ డెలివరీ ఇస్తే ఇక్కడ మళ్లీ ట్యాక్స్ కట్టవలసి వస్తుంది. కాబట్టి అట్లా కాకుండా ఇక్కడే డెలివరీ ఇప్పిస్తే సరిపోతుంది. కాబట్టి మెంబర్స్ విషయంలో ఎగ్జంప్షన్ ఇప్పిస్తారా?

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి :- ట్యాక్సెస్ అన్నది తప్పేదికాదు. అయితే అధికారులు దుర్వినియోగానికి పాల్పడకుండా వేసిన ట్యాక్స్‌లు సక్రమంగా వసూలు చేసేటట్లుగా మీరు అన్ని చర్యలు తీసుకోవాలి. ప్రొఫెషనల్ ట్యాక్స్ వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తాది. అదే విధంగా ట్రాక్టర్స్, వెహికైడ్స్, ఇన్‌స్టెక్షైడ్స్ మీద కూడ పన్నులు వేసేశారు. దయచేసి వీటికి టోటల్ ఎగ్జంప్షన్ ఇవ్వాలి. ఈరోజు అన్నిరాష్ట్రాల్లో కూడ ట్రాక్టర్స్ మీద కేవలం 3శాతం మాత్రమే పన్ను ఉంది. కాబట్టి మనం ఈ విషయంలో తొందరపడి నిర్ణయం తీసుకొంటున్నామో అనే విషయాన్ని ఫైనాన్స్ మినిస్టర్ దృష్టికి తీసుకొని వస్తున్నాను. కాబట్టి ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ట్రాక్టర్స్ మీద 8శాతం, టి.ఓ.టి.8శాతం ఈ రెండింటిని తప్పకుండా తగ్గించి, రైతులకు అసలు ట్యాక్స్ లేకుండా చేసే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను.

శ్రీమతి వై. సీతాదేవి :- అధ్యక్షా, ప్రొఫెషనల్ ట్యాక్స్ బిల్ ఒక రకంగా మంచి బిల్లే. గతంలో చాల కాలం రివిజన్ చేయకపోవడం వల్ల ఇప్పుడు ఒకేసారి ఎక్కువ అమౌంట్ కలెక్టు చేస్తున్నామనే ఉద్దేశ్యం ప్రజలందరికీ కల్గుతున్నది. బిల్స్ అయితే తెచ్చారు కాని, అక్కడక్కడ కొన్ని మార్పులు చేయవలసిన అవసరం ఉంది. అది ఏమిటంటే, బిల్‌లోని 9వ పేజీలో ''ఓనర్స్ ఆఫ్ టూరింగ్ టాక్సీస్''ల మీద మీరు సంవత్సరానికి 1000 రూ.ల పన్ను వేస్తున్నారు. అయితే ఈ టూరింగ్ టాక్సీలన్నవి రూరల్ ఏరియాల్లో ఉంటాయి, కాబట్టి 1000 రూ.లను 500 రూ.లకు చేసినా సరే లేకపోతే పూర్తిగా తీసేసినా మంచిదే. రెండవది, వీడియో పార్లర్స్ మీద కూడా సంవత్సరానికి 500 రూ.లు వేశారు.

ఈ వీడియో పార్లర్స్‌కు వెళ్లేది ఎక్కువగా చిన్నపిల్లలు. కాబట్టి దానిని 300 రూ.లకు చేయండి. అదే విధంగా కేబుల్ టి.వి. ఆపరేటర్స్ మీద సంవత్సరానికి 2500 రూ.లు పన్ను వేశారు. ఇప్పటికే ఆపరేటర్స్ తమ మీద పన్నులు అధికంగా వేస్తున్నారని చెపుతున్నారు. దీని వల్ల ప్రజల మీద కూడా భారం పడుతుంది. కాబట్టి 1000 రూ.లు అయినా చేయండి లేకపోతే పూర్తిగా అయినా తీసివేయండి.

10.00 రా. 10వ పేజీలో కోఆపరేటివ్ సొసైటీస్ గురించి చెబుతూ, Cooperative societyies registered under the Andhra Pradesh Cooperative Societies Act, 1964 engaged in any profession, trade or colleges. ఇందులో స్టేట్ లెవెల్ సొసైటీస్‌కు వేశారు, బాగానే వుంది. కాని కోఆపరేటివ్ షుగర్ మిల్స్, స్పిన్నింగు మిల్స్ అన్నీ నష్టాల్లో నడుస్తున్నాయి. వాళ్ళు ఎలా కడతారో నాకు అర్థం కావడం లేదు. డిస్ట్రిక్ట్ లెవెల్ సొసైటీలు, మండల్ లెవెల్ సొసైటీలున్నాయి. The whole of the section 17 should be removed. In section 20(b) you have leaved again on Ayurvedic, Homeopathic and Unani systems of medicine. ఇవి కంప్లీట్‌గా డిలిట్ చేయండి. హైదరాదు ఎగ్జామరేషను గురించి 11వ పేజీలో, two years or more, but less than five years.. దానికి రూ. 1000 వేశారు. దానిని రూ. 550 వేర్ యూనం చేయమని, 5 సంవత్సరాలు, లేక ఆపైన దానికి రూ. 2,500 వేశారు, దానిని రూ. 1500 సంవత్సరానికి చేయవచ్చు. అదే విధంగా రూరల్ ఏరియాలో Two years but less than 5 years కి రూ. 250 చేయమని, 5 సంవత్సరాలు లేక ఆ పైదానికి యింకా 10 సంవత్సరాల లోపు దానికి రూ. 1000 నుంచి రూ. 550; 10సంవత్సరాలకు పై దానకి రూ. 1000 చేయమని కోరుతున్నాం. ఒక విషయం మరచిపోయారు. పేజీ 12లో జర్నలిస్టులు అన్నారు. In section 20 (e); there are free-lance journalists as well as other journalists. You can write journalists employed by recognised papers.

In page 13 you have said "persons owning marriage halls". Yes, but they should belong to private persons. Kalyanamandapams maintained by T.T.D. and Endowments department should be exempted. దయచేసి ఆ మార్పులు తీసుకువచ్చి ప్రొఫెషనల్ టాక్సును కూడా పరిశీలించాలని, బిల్లును పూర్తిగా సమర్థిస్తూ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు :- అధ్యక్షా, తమద్వారా ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. ఎంట్రీ టాక్సు వేయం అంటూనే ఎంటర్ అయిన ప్రభుత్వం యిది. టర్నోవరు టాక్సు విషయం మరి అశోక్‌గజపతిరాజు గారి కొచ్చిన అయిడియా ఎవరిదో మరి. ఆయన టర్నోవరు టాక్సు లేనపుడు, తర్వాత పెట్టినపుడు గట్టిగా మాట్లాడి, వేవ్ ఆఫ్ చేయాలని ఆందోళన చేసినపుడు రాజాచెల్లయ్య కమిటీని వేశాక వారి అభ్యర్థన మేరకు విత్‌డ్రా చేయడం జరిగింది. ఆనాడు ఈ స్థానంలో కూర్చుని ఎంతో ఆవేదన చెందిన మహానుభావుడు. మరి ఈనాడు ఈటాక్సుతో ముందుకు వచ్చారు మరి వారి ఆవేదన మరిచిపోయారా? తోటిశాసన సభ్యులు, మిత్రపక్షాలతో సహా వ్యతిరేకిస్తున్నాం. టర్నోవరు టాక్సు 10 శాతం అయితే, డిస్ట్రిబ్యూషనుకు 1శాతం, హోల్‌సేల్‌కు 1శాతం, రిటెయిలుకు 1 శాతం మొత్తం

13 శాతం దాకా భరించాల్సిన అవసరం ఉంది. No doubt, he is thirst of money. But for every thing... ఆయన అన్నమాట గుర్తుంచుకోవాలి. వ్యాపారస్తులతో మాట్లాడి విషయాలు తెలుసుకోవాలి. వాల్యూయాడెడ్ టాక్సు గురించి 19 గమోడిటీస్ ఐడెంటిఫై చేసి, దానికి రూ. 180 కోట్లు వస్తాయని వచ్చారు. ఇన్ ప్రిన్సిపుల్ వారిచ్చిన మానిఫెస్టో ప్రకారం యిది ధర్మం కాదని మనవి చేస్తున్నాను. సోదరులు గోపాల కృష్ణారెడ్డిగారు కూడ ఈ ప్రొఫెషనల్ టాక్సు విషయంలో హెరాస్‌మెంటు వుంటుందని, తగ్గించడం మంచిదని, సలహా యిచ్చారు. ఏది ఏమయినప్పటికీ రూ. 250 నుంచి ఒక్కసారి రూ. 2.500 లకు ప్రొవిజన్ వుంది కదాని ఒక్కసారి పెంచితే ఎట్లా సాధ్యం? ఎట్లా ప్రాక్టికబుల్ అవుతుంది? ఇది చాలా దురదృష్టకరమైన విషయం. ఎంట్రీ టాక్సు ఒక్కసారిగా 4 శాతం నుంచి 8 శాతం పెంచడం చాలా దురదృష్టకరం. కార్పోరేట్ ఆసుపత్రుల విషయంచాలా దురదృష్టకరం. చివరికి పేషంట్లు మీదకు కూడా దృష్టి వెళ్లిందంటే, అది మరి అశోక్‌గజపతిరాజు గారికి ఎవరిచ్చిన సలహాయో, గఫూర్‌గారు చెప్పారు ఆసుపత్రుల మీద వేస్తే ఫర్వాలేదు అని. అయితే అది కూడా రోగుల మీద, ప్రజల మీదనే పడుతుందని మనవి చేస్తున్నాను. ఏ సమాజానికి మాట యిచ్చారో, ఎవరికి సౌఖ్యం కలగజేస్తామన్నారో ఆ ప్రజానీకం మీదనే పన్ను వేసి, వాళ్లు భరించేలా చేస్తున్నారు. వారన్న మాట మరచిపోయారు. సమయంకాని సమయంలో బిల్లులు అర్ధాంతరంగా పెట్టారు. సౌమ్యుడైన స్పీకరుగారు కూడా సీరియస్‌గా టైము అయిపోయింది కాబట్టి సహకరించాలని మా చేత కఠినంగా కూర్చోబెట్టించారు. అవసరమైతే మిగతా వ్యాపారస్తులతో మాట్లాడి చేయాలి గానీ, హేస్టీగా పెడితే మంచిది కాదు. ఆఖరుకు చుట్టల మీద గుట్కాల మీద వేసే పరిస్థితి వచ్చింది. గుట్కాను ప్రొహిబిషనులోకి తీసుకువచ్చి, ఆపాల్సినది పోయి దాని మీద పన్ను వేస్తున్నారు. ఇది బాధగా వుంది. దయచేసి అశోక్‌గజపతిరాజు గారు పునరాలోచించాలని చివరగా కోరుతున్నాను.

శ్రీ టి. భద్రయ్య :- అధ్యక్షా, ఈరోజు వేసిన ప్రొఫెషనల్ టాక్సు ఏడ్వకేట్సుకు కూడా వర్తిస్తుంది. అందులో ఎస్.సి.; ఎస్.టి. ఎడ్యుకేట్సున్నారు. 7-8 సంవత్సరాల వరకూ ఎఫ్‌రోలు అయ్యేక ప్రాక్టీసు లేని వాళ్లు వున్నారు. 3 సంవత్సరాల వరకూ వారికి ప్రభుత్వమే ఫైనాన్సు అసిస్టైన్సు యిచ్చిన విషయం కూడా మీకు తెలుసు. నేను కూడా ఒక జూనియర్ అడ్వకేటుగా కొన్నాళ్లు చేసిన అనుభవం వుంది. అందువల్ల చెబుతున్నాను. ఎస్.సి, ఎస్.టి లకు పన్ను నుంచి మినహాయింపు యివ్వాలని కోరుతున్నాను.

10.10pm. Sri P. Ashok Gajapathi Raju :- Mr. Speaker Sir, I will started with profession tax. On profession tax we expected an additional revenue of Rs. 40.00 crores. This is to augment the revenues of the local bodies. No fresh category was brought under the purview of profession tax. More over, at the lowest bracket profession tax was in existence. At the lowest bracket, those with thousand rupess monthly income were earlier subject. We have raised the exemption limit to Rs.

1500/- per month. So, those who are earning above Rs. 1500/- per month will be subjected to this tax.

Sir, between Rs. 1500/- and Rs. 2000/- monthly income in Andhra Pradesh under the new act they are asked to pay Rs. 16/- per month in Maharashtra Rs. 30/- p.m., in Karnataka Rs. 10/- p.m., in Tamilnadu Rs. 7/- p.m. Between Rs. 2000/- and Rs. 3000/- in Andhra Pradesh they have to pay Rs. 25/- per month..

Sri K. Bapi Raju :- Who asked about this comparitive figures? You would have compared this before you came to power.

Sri P. Ashok Gajapathi Raju :- Bapi Raju Garu does not require any comparision. But the people of Andhra Pradesh do require a comparison.

(Interruptions)

Our idea was that taxation should not be excessive. I will be very, very thankful if you can stop him (Sri K. Bapi Raju) from being a jack in the box.

Between Rs. 2000/- and Rs. 3000/- monthly income they have to pay Rs. 25/5 p.m. in Andhra Pradesh, Rs. 30/- in Maharashtra, Rs. 50/- in Karnataka and Rs. 18/- in Tamilnadu, From Rs. 3000/- to Rs. 4000/- income bracket in Andhra Pradesh they have to pay Rs. 35/- p.m., in Karnataka Rs. 40/- p.m., in Maharashtra Rs. 60/- p.m. and in Tamilnadu Rs. 40/- p.m. In the Rs. 4000/- to Rs. 5000/- income bracket they have to pay Rs. 45/- p.m. In Andhra Pradesh, Rs. 60/- p.m. In Karnataka, Rs. 60/- in Maharashtra and Rs. 40/- p.m. in Tamilnadu. From Rs. 5000/- to Rs. 6000/- income per month they have to pay Rs. 60/- per month in Andhra Pradesh, Rs. 60/- p.m. in Karnataka, Rs. 70/- p.m. in Maharashtra and Rs. 75/- p.m. in Tamilnadu. Finally, between Rs. 6000/- p.m. to Rs. 10000/- p.m. We are charging Rs. 80/- per month in Andhra Pradesh.

Sir, why I have mentioned this is that no new category is being brought under the profession tax clause. During the budget speeches, the whole of this House was finding fault with civic amenities in local bodies; right from drinking water, dains etc. I would like to submit that this tax is not excessive and as mentioned, we will get an additional revenue of Rs. 40/- crores during this financial year.

Then, if we come to entry tax, they were very, very bitter about it. Once upon a time there was an entry tax. At that point of time the products included were tobacco, non-levy sugar etc. There was difficulty with that. So the previous government decided to do away with it. So they have done away with it. Now, we have introduced entry tax on motor vehicles. Hon'ble Members will appreciate that those who can

buy motor vehicles in our country, if we take American poverty line we are below it, even I am below it, but in the Indian context the people who could afford to buy motor vehicles can afford to pay tax. If you are not going to charge a section which can afford to use motor vehicles then I do not see which section can be charged.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :- అధ్యక్షా, ఇతర రాష్ట్రాలలో ఎలా ఉన్నాయో చెప్పమనండి.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు :- అధ్యక్షా, కర్నాటకలో, తమిళనాడులో ఎంట్రి ట్యాక్స్ ఉన్నది. ఇవి కొత్త విషయాలు కావు. గౌరవ సభ్యులు చంద్రశేఖర్‌గారు ఒక విచిత్రమైన విషయం చెప్పారు. ఇతర రాష్ట్రాలలో ఒక సెకండు హాండు జీపు కొంటే మన రాష్ట్రానికి తీసుకొస్తే ఎంట్రీ ట్యాక్సీ పడుతుందని చెప్పారు. If the military sells a jeep which is less than 16 months old and if it comes to Andhra Pradesh, definitely it will come under the purview of entry tax. Beyond 16 months there would not be any entry tax. We do not want to tax second-hand vehicles. We are very clear. The idea is to protect our General Sales Tax. Suppose, I buy a vehicle in Yanaam where the general sales tax is a bit low and I bring it to our state, obviously, I have to pay the entry tax. We have to protect our General Sales Tax. I am sure, Hon'ble Members will agree with me when I levy this entry tax. We are expecting Rs. 33.00 crores revenue on levy of entry tax.

With regard to luxury tax, this tax has been in existence in our state. Two new things have come in there. Hotels have been having it for extremely long time. There are certain commodities which are being taxed in few other states and we thought we could make some money our of it. Even West Bengal had put luxury tax on cigarettes. So we thought we will follow suit as far as cigarettes are concerned. Further, tobacco products are not essential for life and we have put tax on that. In corporate hospitals, we are not taxing medicines and medical profession. But those who take luxury rooms which are charged Rs. 500/- and above per day will have to pay this tax. Because Hon'ble Members through out the budget session had been saying that government medical services are collapsing, we have raised money to improve the conditions of the government hospitals. I feel that the well-to-do sections ought to sacrifice a little bit for the sections which are Weaker. We feel, that is the section that can pay the tax. Therefore, we have levied luxury tax. We anticipate a revenue of Rs. 16.00 crores this year.

Then, Sir, we come to the turn-over tax. Turn over tax is nothing new to our state. There is only a small difference between the turn over tax brought in by Sri K. Prabhakar Rao, then Commercial Taxes Minister in the congress party government, Here, we have taken care to reduce

the prices by removing tax on taxed stuff. I am sure, Bapi Raju is not mistaken. He was also Commercial Taxes Minister. That is the only difference. I do agree that this is passed on to the consumers. But, sir, when we want to raise taxes, we had a lot of inter-action with our friends here, a section through the white-papers and also with the business people. When those sections were given a choice between V.A.T. and Turn Over Tax, they preferred Turn Over Tax. So it was just a choice. It was a means to raise revenue. But declared goods like rice, pulses, dal, oil seeds, groundnuts, sunflower, coconut, cotton, iron and steel, coal copper and wheat ect., were exempted from turn over tax. This is besides the V.A.T. items and petroleum, drugs, medicines, insecticides and fertilisers. Then, we have also given consumer concessions so that the silk cloth which is only manufactured on the powerloom becoms taxable. The handlooms are exempted. We have taken care to exemt weavers from turn over tax. About Kalankaari printings, I have already mentioned to the House. I said that they are exempted from this tax. We have been responsive to people. We do not want taxation to be excessive. But we need taxation if we want to make development meaningful in our state, if you want to extend welfare, if you want to cater to our people, create infrastructure to lot of our people.

With regard to turn over tax, it was mentioned that the poor people will get affected because they have turn over of more than Rs. 10.00 lakhs. Sir, according to our commercial statistics we have 2,20,000 dealers with a turn over of less than Rs. 10.00 lakhs per annum. Our intention is not to get on to the small turn over. They are exepted from it.

10.20 ర. శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :- రు. 10.00 లక్షల కన్నా ఎక్కువ ఉన్నవారి మీద టర్నోవర్ టాక్సు పడుతుందా?

శ్రీ పి. అశోక్‌గజపతి రాజు :- నేను బిలో చెబుతున్నాను. అది చాలా తక్కువ ఉంటుంది. బికాజ్, అక్కడ నుంచే మాకు రెవిన్యూ వస్తుంది. రు. 10.00 లక్షల టర్నోవర్ క్రిందన మాకు రెవిన్యూ తక్కువ. రు. 10.00 లక్షల టర్నోవర్ పైన ఉన్న డీలర్స్ మన రాష్ట్రంలో ఎప్రాక్సిమేట్‌లీ 80,000 సో 80,000లు కూడా టాక్సు పే చేయకూడదంటే, I think that is ridiculous. Because they are comfortablly well of. When you compare against the American tycoon and Indian tycoon, yes, he may be poor. But that is not our intention. Our intention is to get money from the persons who are capable to pay tax. This is what has happened.

With regard to abuse, we would like to arrest it. We had also interacted with various organisations from trade and industry and asked them to identify the areas where the abuse is existing and how to areest it.

An Hon'ble Member has asked about the agricultural implements like tractors. This we can consider. Fertilisers and pesticides were already exempted. With regard to prawns we will examine.

My good friend, Gade Venkat Reddy Garu read out all the four acts. If I start reading all the four acts, I think it will be wasting the time of the House. Those who are against it they are against it, those who are for it they are for it. But we endeavoured to see that taxes are not excessive and these taxes are used for a common good. I request through you, this august House to pass these legislations.

SRI GADE VENKAT REDDY :- Speaker Sir, the Andhra Pradesh Taxes on Trades, Profession Tax and Employment Act క్రింద వారు అంతా అడిగారు, వేరే విషయం. కాని ఆబ్జెక్ట్స్ అండ్ రీజన్స్‌లో అది లేదు. లోకల్ బాడీస్‌కు ఇస్తామనే మాట మంత్రిగారు చెబుతున్నారు. అసలు, there is no such word in the objects and reasons that the entire taxes will go to the local bodies. అనే మాట లేదు. మంత్రిగారు లోకల్ బాడీస్‌కు పోతుందని చెప్పారు. మీరు ప్రొఫెషనల్ టాక్సులో చెప్పారు. ఫలానా వారు, ఫలానా వారి మీద వేశారు, సామాన్య ప్రజానీకంమీద వేశారు అన్నాను. మీకు అర్థం కాలేదేమో చూడండి. మీరు ఇవి విత్‌డ్రా చేసుకోండని చెప్పాను కాని సెక్షన్లు చదివి చెప్పే అలవాటు నాకు లేదు. రూల్స్ చదివి చెప్పే అలవాటు అశోక్ గజపతిరాజు గారికే ఉంది. You must give an assurance that the entire taxes collected on profession taxes and all other things will go to the local bodies because the same was not mentioned in the objects and reasons. ఇది లేదు, మీరేమి చేయబోతున్నారో మళ్లీ రిపీట్ చేయవలసిందిగా మనవి చేస్తున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU :- He has asked that where the money collected on profession taxes will go. In the past the money collected on profession taxes has gone to the local bodies and in future also it will go to the local bodies.

శ్రీ కె. నుబ్బరాజు :- అధ్యక్షా, ఒకే ఒక క్లారిఫికేషను. ఈ మాసం లోనే యునైటెడ్ వీవర్స్ ఫ్రంట్ అనే పేరుతో రాష్ట్రంలో ఉన్న వస్త్ర వ్యాపారులు లక్షల సంఖ్యలో మన రాజధానికి వచ్చారు. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రిగారుకూడా అంతకు ముందు హామీ ఇచ్చి ఉన్నారు. పత్రికా ముఖంగా కూడా వచ్చింది. పార్లమెంటు సభ్యురాలు కూడా బహిరంగంగా ముఖ్యమంత్రిగారి ప్రకటన పేరుతో చెప్పి ఉన్నారు. ఈ బిల్లులో అవన్నీ ఉన్నాయి. పట్టువస్త్రాలు, బ్లాంకెట్స్, రగ్గులు, కర్టెన్లు వంటివి ఉన్నాయి. ఈ రకమైన వీవర్లు రద్దు చేయాలని చెప్పినా, హామీ ఇచ్చిన తరువాత కూడా అవి పొందుపరచబడ్డాయి. వాటి మీద ఏ రకమైన చర్యతీసుకుంటున్నారు? ఉపసంహరిస్తారా? చుట్టలకు సంబంధించి గౌరవ మంత్రిగారు హామీ ఇచ్చి ఉన్నారు. ఇందులో మెన్షన్ అయి ఉంది. మాకు ఈ రోజు కూడా కొన్ని ప్రాంతాల నుంచి ఫోన్లు వచ్చాయి. మాకు రికార్డెర్‌గా ఏమీ రాలేదు, మీరు ఇవ్వకపోతే - అనే పద్ధతిలో బలవంతంగా వసూలు చేసే పద్ధతి ఉంది. దీనికి సంబంధించి క్లారిఫికేషను కావాలి.

శ్రీ జి. మల్లేష్ :- అధ్యక్షా, వృత్తి పన్ను విధించడం ద్వారా ఈ రాష్ట్రంలో ఉండే లక్షలాది కార్మికుల మీద పన్ను వేయబోతున్నారు. ఇది సముచితమైన నిర్ణయంకాదు, పునరాలోచించవలసిన అవసరం ఉంది. గతంలో ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉండే కాలంలో కోల్‌మైన్స్‌లో ఉండే వర్కర్లకు, భూ గర్భంలో చావు బ్రతుకుల మధ్య పనిచేసే వారికి మినహాయింపు ఇస్తామని అన్నారు. మరి మన ప్రభుత్వం మినహాయిస్తుందా? ఇద్దరు దంపతులను ఏకం చేసే, శుభ కార్యాలకు ఉపయోగించే కళ్యాణ మండపాల మీద కూడా పన్ను వేయడం ద్వారా నూతనంగా పెళ్లి చేసుకునే వారితో సహా ''ఇందుగలడందులేడనే'' పద్ధతిలో అన్నిటి మీదా పన్నులు వేశారు. కనీసం వాటి మీద రద్దుచేస్తారా?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- నేను మీ ద్వారా అడుగుతున్నాను ఆర్థిక శాఖామంత్రిగారిని. ఇప్పుడు వచ్చిన బిల్స్ క్రొత్తగా వచ్చినవికాదు. అమెండ్ చేసినవి. ఇప్పటికే ప్రజలు పన్నులు కట్టి కట్టి భారం మోయలేకపోతున్నారు. అమెండ్ చేసినవి విరమించుకోమంటున్నాను. పూర్తిగా విరమించుకోమనడంలేదు. ఇప్పుడు క్రొత్తగా వేసినవి విరమించుకోవాలి. ఎందుకంటే ఇవి పేదవారికి సంబంధించినవి. వారు భారంమోయాలి. ఎవరు పన్ను కట్టినా వసూలు చేసేది పేదవారి దగ్గరే కదా? హాస్పిటల్‌కు పోతే, పేషెంటు మీద వసూలు చేస్తారు. ప్రతిదీ పేదవారి మీద భారం పడుతుంది కాబట్టి మళ్లీ ఉపసంహరించుకోవలసిందిగా కోరుతున్నాను. ఇప్పుడున్న పన్నులతో ప్రభుత్వం సాఫీగా నడపవచ్చు.

శ్రీ పి. అశోక్ గజపతి రాజు :- అధ్యక్షా, అంతకు ముందర కూడా హ్యాండ్‌లూమ్ క్లాత్ పైన టాక్సు లేదు, కర్టెన్స్ ఎట్సెట్రా పైన కూడా లేదు. The pure silk manufactured on powerlooms only will be taxable at the last point పైన టాక్సు ఉంది. చుట్టలు, బీడీలపై లేదు. ప్రొఫెషనల్ టాక్సుల గురించి పెద్దలు చెప్పారు. అది ఉపసంహరిస్తే బాగుంటుందని అన్నారు. నా అభిప్రాయంలో మీకు ఎక్కడ ఎక్సెసివ్‌గా అనిపిస్తోందో దయచేసి నాకు చెప్పండి. ఏ ఇన్‌కమ్ క్యాటగిరీ? దయచేసి చెప్పండి. మీకు ఇన్‌కం క్యాటగిరీస్ ఇచ్చాను. Which income category do you think? Before 1st August, 1996 those who earned even Rs. 1000/- per month and above are paying profession tax. From the month of August, the exemption limit has gone up.

10.30pm Sir, as regards income brackets, please tell us in which category it is excess. If you think a person who earns between Rs. 6,000/- to Rs. 10,000/- per month cannot pay Rs. 80/- per month, if you think a person who earns between Rs. 5,000/- to Rs. 6,000/- per month cannot pay Rs. 60/- per month, if you think a person who earns between Rs. 4,000/- to Rs. 5,000/- per month cannot pay Rs. 45/- per month, if you think a person who earns between Rs. 3,000/- to Rs. 4,000/- per month cannot pay Rs. 35/- per month, if you think a person who earns between Rs. 2,000/- to Rs. 3,000/- per month cannot pay Rs. 25/- per month and if you think a person who earns between Rs. 1,500/- to Rs. 2,000/- per month cannot pay Rs. 16/- per month? Are you

interested in depriving our income from these sectors? You please decide and tell me.

MR. SPEAKER :- The question is :

"That the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1996 be taken into consideration".

(Pause)

The motion was adopted and the Bill was considered.

శ్రీ గాదె వెంకటరెడ్డి :- సార్, మేము ఎందుకు అపోజ్ చేస్తున్నామో తెలియజేస్తాము. సామాన్య ప్రజానీకం త్రాగే బీడీలపైన, చుట్టలపైన, పన్నులు వేశారు. ఇప్పుడు తీసేశామంటున్నారు. తక్కినవాటిపైన వేసిన ట్యాక్స్ అంతా విత్‌డ్రా చేసుకోవాలని అంటున్నాము.

Clauses 2 to 26

MR. SPEAKER :- There are no amending to Clauses 2 to 26, Clause (1) Enacting Formula and Long Title.

The question is:

"That Clause 2 to 26, Clause (1), Enacting Formula and long Title do stand part of the Bill".

(Pause)

MR. SPEAKER :- The motion was adopted and Clauses 2 to 26, Clause (1), Enacting Formula and long Title were added to the Bill.

Sri P. Ashok Gajapthi Raju:- Sir, I beg to move:

"That the Andhra Pradesh General Slaes Tax (Amendment) Bill, 1996 be passed".

MR. SPEAKER :- Motion moved.

The Question is:

"That the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1996 be passed".

(Pause)

శ్రీ గాదె వెంకటరెడ్డి :- అధ్యక్షా, ఈ ప్రొఫెషనల్ ట్యాక్స్ అనేది విచక్షణారహితంగా సమాజంలోని అన్ని వర్గాలపైనా వేశారు. కాబట్టి మేము వ్యతిరేకిస్తున్నాము. మేము ఉపసంహరించుకోమని చెప్పినా, మీరు ఉపసంహరించుకోలేదు కాబట్టి మేము డివిజన్ ప్రెస్ చేస్తున్నాము.

(At this stage Sri Gade Venkat Reddy pressed for divsion. The House divided thus)

Ayes	:	98
Noes	:	08
Neutrals	:	16

The motion was adopted and the Bill was passed.

(2) 1996 ఆంధ్రప్రదేశ్ హోటళ్లు మరియు వసతిగృహాలలో విలాసాలపై పన్ను (సవరణ) బిల్లు

MR. SPEAKER :- The Question is:

"That the Andhra Pradesh Tax on Luxuries in Hotels and Lodging Houses (Amendment) Bill, 1996 be taken into consideration".

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

MR. SPEAKER :- There are no amendments To Clauses 2 to 23, Clause (i) Enacting Formula and Long Title.

The Question is:

"That Clauses 2 to 23, Clause (i), Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 23, Clause (i), Enacting Formula and Long Title were added to the Bill.

SRI P. ASHOK GAJAPATHI RAJU :- Sir, I beg to move

"That the Andhra Pradesh Tax on Luxuries in Hotels and Lodging Houses (Amendment) Bill, 1996 be passed".

MR. SPEAKER :- The motion moved. The Question is:

"That the Andhra Pradesh Tax on Luxuries in Hotels and lodging Houses (Amendment) Bill, 1996 be passed".

(Pause)

(At this stage Sri Gade Venkat Reddy pressed for division. The House divided thus)

Ayes: 114 Noes: 08 Neutrals : Nil

The Motion was adopted and the Bill was passed.

(3) 1996 ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారాలు, అజీవికలు మరియు ఉద్యోగులపై పన్ను (సవరణ) బిల్లు

MR. SPEAKER :- The Question is:

"That the Andhra Pradesh tax on Professions, Trades, Calling and Employments (Amendment) Bill, 1996 be taken into consideration".

(Pause)

The Motion was adopted and the Bill was considered.

CLAUSES

MR. SPEAKER :- There are no amendments to Clauses 2 to 4, Clause (i), Enacting Formula and Long Title

The Questing is:

"That Clauses 2 to 4, Clause (i) Enacting Formula and Long Title do stand part of the Bill".

(Pause)

The Motion was adopted and the Clauses 2 to 4, Clause (i) Enacting Formula and Long Title were added to the Bill.

SRI P. ASHOKA GAJAPATHI RAJU :- Sir, I beg to move.

"That the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and employments (Amendment), Bill, 1996 be passed".

MR. SPEAKER :- The Motion moved. The Question is:

"That the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment, Bill 1996 be passed".

(Pause)

(At this stage Sri Gade Venkat Reddy pressed for division. The House divided thus)

Ayes : 98 Noes : 08 Neutrals: 16

The Motion was adopted and the Bill was passed.

(4) 1996 ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతాలలోనికి మోటారు వాహనముల ప్రవేశముపై పన్ను బిల్లు

MR. SPEAKER :- The Question is :

"That the Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas Bill, 1996 be taken into consideration".

(Pause)

The Motion was adopted and the Bill was considered.

CLAUSES

MR. SPEAKER :- There are no amendments to Causes 2 to 31, Cluase (i) Enacting Formula and Long Title.

The question is:

"That Clauses 2 to 4, Clause (i) Enacting Formula and Long Title do stand part of the Bill".

(Pause)

The Motion was adopted and the Clauses 2 to 4, Clause (i) Enacting Formula and Long Title were added to the Bill.

SRI P. ASHOKA GAJAPATHI RAJU :- Sir, I beg to move.

"That the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and employments (Amendment), Bill, 1996 be passed".

MR. SPEAKER :- The Motion moved. The Question is:

"That the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment, Bill 1996 be passed".

(Pause)

(At this stage Sri Gade Venkat Reddy pressed for division. The House divided thus)

Ayes : 98 Noes : 08 Neutrals: 16

The Motion was adopted and the Bill was passed.

(4) 1996 ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతాలలోనికి మోటారు వాహనముల ప్రవేశముపై పన్ను బిల్లు

MR. SPEAKER :- The Question is :

"That the Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas Bill, 1996 be taken into consideration".

(Pause)

The Motion was adopted and the Bill was considered.

CLAUSES

MR. SPEAKER :- There are no amendments to Causes 2 to 31, Cluase (i) Enacting Formula and Long Title.

The question is:

"That the Clauses 2 to 31, Clause (i) Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and the Clauses 2 to 31, Clause (i) Enacting Formula and Long Title were added to the Bill.

SRI P. ASHOK GAJAPATHI RAJU :- Sir, I beg to move:

"That the Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas Bill, 1996 be passed."

MR. SPEAKER :- Motion moved. The Quesion is :

"That the Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas Bill, 1996 be passed".

(Pause)

శ్రీ గాదె వెంకటరెడ్డి :- అధ్యక్షా, ఎంట్రీ ట్యాక్స్ అనేది రిట్రోగేట్ ట్యాక్స్. గతంలో 1987-88వ సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం ఈ ట్యాక్స్‌ని ఇంపోజ్ చేసింది. అనంతరం మా ప్రభుత్వ అధికారంలోకి రాగానే దానిని విత్‌డ్రా చేశాము. మరలా మీరు ఎంట్రి ట్యాక్స్ వేస్తున్నారు. ప్రజలకు, సామాన్య మాన్యులకు కార్స్ కొనుక్కునే వారికి చాలా వ్యతిరేకం. రాష్ట్రానికి కూడా నష్టదాయకం అని భావిస్తున్నాను. ప్రజలపై ఏవిధంగా పన్నులు పడతాయో చంద్రశేఖ రావుగారు స్పష్టంగా చెప్పారు. దీని విషయమై నేను ఎక్కువగా చెప్పకుండా దీనిని మేము అపోజ్ చేస్తున్నాము. ఇంతకు ముందే చెప్పినట్లు డివిజన్‌కి ప్రస్ చేస్తున్నాము.

(The House divided thus)

Ayes: 114 Noes: 08 Neutrals : Nil

The Motion was adopted and the Bill was passed.

MR. SPEAKER :- The House is adjourned to meet again at 8.30 AM tomorrow i.e. 30-09-1996.

(The House then adjourned at 10.50 PM. to meet again at 8.30 AM on Monday, the 30th September, 1996)

9. ప్రభుత్వ బిల్లు :

1996, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకపు పన్ను (సవరణ) బిల్లు

(1996, సంవత్సరపు 25 వ నెం ఎల్. ఎ. బిల్లు)

(ఆమోదించబడినది)

10. చట్టబద్ధ తీర్మానం :

1996 ఆగస్టు 1వతేదీన గవర్నరు జారీ చేసిన, 1996, ఆంధ్రప్రదేశ్ హోటళ్లు మరియు వసతి గృహాలలో విలాసాలపై పన్ను (సవరణ) ఆర్డినెన్సు (1996 సంవత్సరపు 20వ నెం ఆంధ్రప్రదేశ్ ఆర్డినెన్సు) ను ఈ సభ నిరాకరిస్తున్నది.

11. ప్రభుత్వ బిల్లు :

1996, ఆంధ్రప్రదేశ్ హోటళ్లు మరియు వసతి గృహాలలో విలాసాలపై పన్ను (సవరణ) బిల్లు (1996, సంవత్సరపు 26 వ నెం ఎల్. ఎ. బిల్లు).

(ఆమోదించబడినది)

12. చట్టబద్ధ తీర్మానం :

1996 ఆగస్టు 1వతేదీన గవర్నరు జారీ చేసిన, 1996, ఆంధ్రప్రదేశ్ వృత్తులు వ్యాపారాలు, ఆజీవికలు మరియు ఉద్యోగములపై పన్ను (సవరణ) ఆర్డినెన్సు (1996 సంవత్సరపు 21వ నెం ఆంధ్రప్రదేశ్ ఆర్డినెన్సు) ను ఈ సభ నిరాకరిస్తున్నది.

13. 1996, ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారాలు, ఆజీవికలు మరియు ఉద్యోగములపై పన్ను (సవరణ) బిల్లు (1996, సంవత్సరపు 27 వ నెం ఎల్. ఎ. బిల్లు)

(ఆమోదించబడినది)

14. చట్టబద్ధ తీర్మానం :

1996 ఆగస్టు 1వతేదీన గవర్నరు జారీ చేసిన, 1996, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతాలలోనికి మోటారు వాహనముల ప్రవేశముపై పన్ను ఆర్డినెన్సు

(1996 సంవత్సరపు 22వ నెం ఆంధ్రప్రదేశ్ ఆర్డినెన్సు) ను ఈ సభ నిరాకరిస్తున్నది.

15. ప్రభుత్వ బిల్లు :

1996, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతాలలోనికి మోటారు వాహనముల ప్రవేశముపై పన్ను బిల్లు (1996, సంవత్సరపు 28 వ నెం ఎల్. ఎ. బిల్లు)

(ఆమోదించబడినది)

"Published under Rule 310 ofthe Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Government Regional Press, VIJAYAWADA".